RNI No. APTEL/2003/12253

# భావవీణ

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

# BHAVA VEENA

Journal of Telugu Literary, Culture & Language Study

Vol : 16 Issue No. 11(2) Monthly November 2019 ISSN No. : 2456-4702 Rs. : 15/-

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Approved Journal
No. 42500



జానపద కళాబ్రహ్మ

## కర్నాటి లక్ష్మీనరసయ్య




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

**Journal of Telugu Literary, Culture & Language Study**

(తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao

E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 16 - Issue. 11(2) - November 2019 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



## EDITORIAL BOARD

*Chief Editor*

**PITTA SANTHI**

***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***

**C/o. Dr. Busi Venkataswamy**

Holy Homes Apartment, Postal colony ,

4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

## ADVISORY COMMITTEE

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

## ASSOCIATE EDITORS

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr.D.ESWARA RAO,** M.A.,
Associate Professor, Dept.of English,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A.(San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet,
GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# కర్నాటి లక్ష్మీనరసయ్య

బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, రంగస్థల నటుడు, సినిమా నటుడు, జానపద కళాబ్రహ్మగా సుప్రసిద్ధులైన వారు శ్రీ కర్నాటి లక్ష్మీనరసయ్య. చదివింది మెట్రిక్యులేషనే అయినా అసాధారణ ప్రజ్ఞాపాటవాలతో, బహుముఖీన ప్రతిభతో కళారంగానికి ఎనలేని సేవ చేశారు. తెలుగు, హిందీ, ఉర్దూ భాషలలో పాండిత్యం గల కర్నాటి లక్ష్మీనరసయ్య నిండు పంచెకట్టుతో, స్ఫూరద్రూపంతో చెరగని చిరునవ్వుతో ఆత్మీయతా భావనా మనస్సుతో, పదహారణాల తెలుగుదనపు దేదీప్యమానంతో కనిపిస్తూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సంచరించే మహోన్నత చైతన్యమూర్తి, ఆదర్శవాది అంతకంటే మానవతావాది అనటంలో అతిశయోక్తి లేదు.

జానపద కళాబ్రహ్మగా ప్రసిద్ధి చెందిన కర్నాటి లక్ష్మీనరసయ్య మంచి ప్రయోక్త, గొప్పవక్త, గంభీర వాచస్పతి, గంధర్వులను తలపించే గాయకుడు, అన్నిటికి మించి జనజీవనంలో మమేకమైపోగల మంచి మనీషి. నటరాజ దత్త పుత్రుడుగా పిలువబడే కర్నాటి గారు ఎన్నో జానపద కళలను ప్రదర్శించి ఎంతోమంది శ్రోతలను, ప్రేక్షకులను దశాబ్దాలపాటు మంత్రముగ్ధలను చేశారు. బుర్రకథ, జముకుల కథ, గొల్ల సుద్దులు, జంగం కథ, బొమ్మలాట, వీధి బాగోతం, పిట్టలదొర, కోలాటం, ఒగ్గుకథ, తప్పెట గుళ్ళు వంటి అనేక ప్రాచీన జానపద కళలను ప్రదర్శించి ఆ కళారూపాలకు ప్రాణం పోశారు. పౌరాణిక, ఆధునిక వీధి నాటకాలలో అద్వితీయంగా నటించి అజరామర కీర్తిని అందుకున్నారు.

కళ కళకోసం కాదు ప్రజల కోసమని నమ్మే కర్నాటి ప్రజా నాట్యమండలి ద్వారా సామాజిక రుగ్మతలపై గళమెత్తుతూ పౌరాణిక, ఆధునిక వీధి నాటకాలతోపాటు, జానపద కళలతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు. ప్రజలను చైతన్యపర్చటం, నటన, జానపద కళారూపాలను పరిపోషించటమే ధ్యేయంగా చివరకు వృద్ధాప్యంలో కూడ నిర్విరామంగా పరిశ్రమించిన ప్రజా కళాకారుడు. కళ ప్రజల కోసమని మనసా వాచా కర్మణా విశ్వసించిన సాంస్కృతిక మేధావి.

నిజాం రజాకార్ల పోరాటంలో ఉద్యమకారులతో కలసి కదం తొక్కారు. ప్రభుత్వం అనేక నాటకాలపై నిషేధం విధించినప్పుడు ఆ నాటకాలను ధైర్యంగా ప్రజల ముందు ప్రదర్శించి జైలు పాలయ్యి జైలు జీవితాన్ని అనుభవించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్ళారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే కర్నాటి జీవితం ఎందరికో ఆదర్శప్రాయం. సమాజంలోని చెడును తొలగించి శాంతిని నెలకొల్పాలని సమత మమతలను పాదుకొల్పాలని కలలుకన్నారు. తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనప్పటికీ, ఉద్యమాల ద్వారా జైలు జీవితాన్ని గడిపినప్పటికీ దేనికి వెఱవక ప్రజానటుడిగానే అంతిమయాత్ర సాగించిన అమరజీవి. వారు ఎప్పటికీ సదా స్మరణీయులే.

- సంపాదకవర్గం

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# Contents (విషయ సూచిక)

| | | | |
|---|---|---|---|
| 1. | కాళోజీ - వచన కవిత్వం | - డా॥. జి. కిషన్ ప్రసాద్ | 6 |
| 2. | జానపద కళాబ్రహ్మ కర్నాటి లక్ష్మీనరసయ్య | - డా॥ బూసి. వెంకటస్వామి | 11 |
| 3. | "తెలంగాణ ఆధునిక పద్యకవులు - కావ్యాలు" | - బానోత్ వెంకటేశ్వర్లు | 14 |
| 4. | కపిలవాయి లింగమూర్తి - అచల తత్త్వ పరిష్కరణలు | - డా॥. వి. త్రివేణి | 18 |
| 5. | కాకిపడిగెల వారి కళా ప్రదర్శన | - ఉప్పు కనకయ్య | 25 |
| 6. | సాహిత్య బ్రహ్మ అనుమాండ్ల భూమయ్య | - మద్దిరాల సత్యనారాయణరెడ్డి | 29 |
| 7. | బి.సి. అస్తిత్వ వాదం - బహుజన దృక్పథం | - పి. బాలాంజనేయులు | 31 |
| 8. | తెలుగు సాహిత్యంలో సాహితీ దిగ్గజం జంగయ్య | - పుప్పాల రవీందర్ | 35 |
| 9. | పులుగుర్త లక్ష్మీనరసమాంబ కథలు- వస్తువైవిధ్యం | - ఆర్. బాలసుబ్రమణ్యం | 38 |
| 10. | బంజారాల జీవన విధానం - తులనాత్మక పరిశీలన | - దువ్వల రాజేశ్వర్ | 45 |
| 11. | బి. ఎస్. రాములు కథలలోని విభిన్న కోణాలు | - రంగు శ్రీకాంత్ గౌడ్ | 50 |
| 12. | "ఎచ్చరిక" కథానిక - దళిత వాదం, సామాజిక చైతన్యం | - వి. వెంకటేశన్ | 54 |
| 13. | యిక్కుర్తి గారి నాటిక "నరజాతి చరిత్ర సమస్తం" సామాజిక అంశాలు | - గౌరారపు శ్రీనివాస్ | 59 |
| 14. | తెలంగాణా కథ - మానవ సంబంధాలు | - జి. అశోక్ | 63 |
| 15. | దళిత కవిత్వంలో బాలల సమస్యల చిత్రణ | - ఐ. సజని | 66 |
| 16. | రాయలసీమ వృత్తి కథా సాహిత్యం - పరిశీలన | - కందుకూరి శ్రీధర్ | 71 |
| 17. | చింతకింది శ్రీనివాసరావు కథలు - భాషావిశేషాలు | - యస్. మాధవీలత | 77 |
| 18. | జానపద కథలు - పుట్టు పూర్వోత్తరాలు | - ఉమ్మడి రవీంద్రా రెడ్డి | 80 |
| 19. | చైతన్య స్రవంతి - తెలుగు నవలలు | - డా॥. ఎ. బాలకృష్ణ | 83 |
| 20. | అపరాజితుడు - ఓ నిసర్గ మానవుడి అపురూప జితాన్వేషణ | - డా॥. స్వర్ణలత గొట్టిముక్కల | 90 |
| 21. | ఆధునిక తెలంగాణ మొదటి గేయకావ్యం-నాగార్జున సాగరం | - డా॥. కసప నరేందర్ | 92 |
| 22. | సంచార జాతులు - సాంస్కృతిక జీవనం | - డా॥. గుడికాడి ఆంజనేయులు గౌడ్ | 99 |
| 23. | సామాజిక ప్రేమికుడు - గురజాడ | - డా॥ జి. వెంకట రమణ | 103 |
| 24. | Translating Anantajeevanam into Awakened Soil : | - *Mohan Banothu* | 106 |

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# కాళోజీ - వచన కవిత్వం

- డా॥. జి. కిషన్ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

సమాజ మార్పు కోసం నిరంతరం పోరాటం సల్పిన మహనీయుడు కాళోజీ. 'కాళోజీ'గా జగత్ప్రసిద్ధుడైన కాళోజీ నారాయణరావు సమాజంలో నేతలు మారినా పాలనా పద్ధతులు మారకపోవటాన్ని , ప్రజాదోపిడిని ఎల్లప్పుడు నిరసించాడు. నిజామాబాద్ ఆంధ్రమహా సభల్లో పాల్గొన్నది మొదలు 2002లో చనిపోయేవరకు మొత్తం ఆరున్నర దశాబ్దాల పాటు నిరంతరం ప్రజా క్షేత్రంలో న్యాయం కోసం, పీడితుల సామ్యవాదం కోసం కవితా సమర శంఖం పూరిస్తూ, ప్రజాసమతావాదాన్ని అన్ని స్థాయిల్లోను విస్తరించాడు కాళోజీ.

సామాజిక సాంస్కృతిక రంగాలను కలుపుకొనిపోయే లక్షణం తెలంగాణ కవిత్వానిది. కొన్ని సందర్భాల్లో పద్య కవిత్వాన్ని తిరస్కరించి వచన కవితను మాత్రమే గొప్పదిగా వ్యవహరించిన తీరు ఉంది. కాళోజీ, దాశరథి లాంటి వాళ్ళు పద్యం మాత్రమే కవిత్వం అన్నవాళ్ళను నిరసిస్తూ కవిత్వం రాసారు. వచన కవిత 'విద్యుత్తు' అన్న దాశరథి ఆ తరువాత హృద్యమైన పద్య కవిత్వం రాసారు. ఇటు పద్యాన్ని అటు వచన కవిత్వాన్ని తెలంగాణ కవులు సమంగా ఆదరించారు.

కాళోజీ కవిత్వంలో మూడు ముఖ్యమైన లక్షణా లున్నాయి. అందులో 'బ్రివిటీ' ముఖ్యలక్షణం. సరళమైన భాష "ఆయనసొంతం ధిక్కారం మరోముఖ్యమైన అంశం "నాది పలుకుబడుల భాష.బడి పలుకుల భాష కాదు" అని సగర్వంగా చాటుకున్న కాళోజీ ఏ ప్రాంతం వారు ఆ ప్రాంతం వాడుక భాషలోనే రాయాలని స్పష్టంగా చెప్పి నాడు. ఆచరణలో చూపినాడు. ఆదర్శప్రాయుడైనాడు.

జాతీయోద్యమంలో, గ్రంథాలయోద్యమంలో, సంఘ సంస్కరణోద్యమంలో పాల్గొన్న కాళోజీ, తెలంగాణ రైతాంగ పోరాటంలో, నిర్వహించిన పాత్ర మహత్తరమైనది. ఆ తరువాత ప్రతీ ప్రజా ఉద్యమంలోను కవిగా, ప్రజల మనిషిగా విస్తృతంగా పర్యటించాడు. గల్లీ నుంచి ఢిల్లీదాకా పర్యటించినా కాళోజీ "తెలంగాణ ప్రజావేమన' గా ప్రజా కవిగానే విఖ్యాతమైనాడు.

స్వాతంత్ర్యోద్యమాన్ని ఇతర ఉద్యమాలన్నింటి గురించి, అన్ని రకాల ప్రజా సమస్యల గురించి కాళోజీ మూడు వేలకు పైగా కవితలు రాసాడని పరిశోధకులు తేల్చారు. లభ్యమైన అయిదువందల కవితలను "కాళోజీ నా గొడవ కవితలు'గా కాళోజీ ఫౌండేషన్ ప్రచురించింది.

కొన్ని ఉద్యమాలను గూర్చి కాళోజీ రాసిన వచన కవితలను పరిశీలన చేయటమే ఈ వ్యాస ఉద్దేశ్యం.

కాళోజీ వైయక్తిక జీవితానికి, కవిత్వానికి ఏవిధమైన వైరుధ్యాన్ని చూడలేము. గాంధీవాదంలో వుండే సింప్లిసిటీ, కాళోజీ కవిత్వంలోనూ ప్రతిబింబించింది. 1970 తరువాత తెలుగు వచన కవిత్వంలోకి ప్రవేశించిన మౌఖిక సాహిత్య లక్షణాలు నలభైలనాటికే ఆయన కవిత్వంలో కుదురు కున్నాయి. తన కవిత్వానికి ప్రాంతీయతను అద్దటం ద్వారా పాశ్చాత్య రూపాన్నించి కొంతదూరంగా వుంచగలిగాడు.

తను రాసింది వచన కవిత్వమయినా మామూలు వచన కవిత్వ లక్షణాలన్ని కాళోజీ కవిత్వంలో కనిపించవు. సజీవమైన భాషను తన కవిత్వ రూపంలో భాగం చేయటం మూలంగా కాళోజీ తన సమకాలీన కవులకన్నా భిన్నంగా కనిపిస్తారని అన్నారు. బి. తిరుపతిరావుగారు.

నిజాంరాజు నిరంకుశత్వ పరిపాలనను రజాకారుల దారుణ కృత్యాలను భీతవహులైన ప్రజలు, భరించి భరించీ తిరుగుబాటు బావుటా నెగర వేశారు. ఆ పరిస్థితు లను ఆర్తితో చిత్రించి, దుష్టపాలనపై కాళోజీ ఆగ్రహ జ్వాలలు కురిపించాడు.

" స్టేటు కాంగ్రెసు లక్ష్యసిద్ధికై మనకు
మొగలయ్య చూపిన మూల్యమే పథము
శాంతిదూతలమనుచు చాలెంజ్ జేయ
సహచరుల అన్యుల సమ్మతము చేత
జయము మాకు-చావు చవట సాములకు

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


నిందమోపిన వాడే నిందితుడు కాగా
మా వూరికే మేము మరలివచ్చితిమి
మూడు నెల్లాకాంక్ష ముండమోసినది
వెళ్ళగొట్టిన వెధవే వెళ్ళిపోయినాడు" . . . . .

"1947" శీర్షికతో వ్రాసిన ఈ కవిత 3 నెలల నగర బహిస్కార శిక్ష ముగిసిన తరువాత వరంగల్లు వచ్చినపుడు కాళోజీ వెలువరించినది.

నిజాం రజాకార్లు, బ్రిటీష్ మిల్ట్రీదళాలు జనగామ తాలూకాలోని మాచిరెడ్డి పల్లె, ఆకునూరు గ్రామాల్లో స్త్రీలపై జరిపిన అత్యాచారాలను నిరసిస్తూ 'కాళోజీ' 'చాలింక' అంటూ బాధ్యతలేని ప్రభుత్వ భటులు పెట్టే బాధలు చాలింక/బాధ్యత గల పరిపాలన లేక/బ్రతికిన బ్రతుకులు చాలింక. . . . . . .

"మూతులు నాకుచు ఆత్మ వంచనతో/కట్టిన మూటలు చాలింక/కైత చేత మేల్కొల్పకున్న కాళోజీ కాయము చాలింక// అని అనటంలో ప్రజాకవుల బాధ్యత ఏమిటన్నది తనపక్షంగా చాటాడు.

అలాగే, మాతృదేశాన్ని గూర్చి మాట్లాడే మాటలు, చెప్పుకునే ముచ్చట్లు మనస్సుకి సంతోషాన్ని కలిగిస్తాయ అంటూ,

"మాతృదేశము మాతృదేశమె
స్వర్గమే అపవర్గమేయని
చాటి చెప్పెడు జన్మభూమియె
పరుల వశమున నరక కూపము
కన్న హేయము కఠినతరము అన్నాడు."

మాతృభూమి స్వర్గముకన్నా మిన్నా అన్నారు విజ్ఞులు, స్వర్గం కూడా దేశము ముందు అపవర్గం లాంటిదని, పరుల పాలనలోని జన్మభూమి నరకం కన్నా నీచం, కఠిన మనటం కాళోజీలోని దేశభక్తిని వెల్లడిస్తుంది.

ప్రజాస్వామ్యంలో నాయకులనే వారుండరనీ వారంతా ప్రజాసేవకులనీ అధికారులు జీతగాళ్ళని, విశ్వసించి ప్రబోధించిన ప్రజాస్వామ్య తత్త్వవేత్త కాళోజీ జీవితాన్ని కవిత్వాన్ని ఒకటికొకటి ముడివేసుకొని తననూ తన కవిత్వాన్ని ప్రజలకు ప్రజాస్వామ్యానికి ధారపోసిన మనిషి కాళోజీ.

తొలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమలో తాడితపీడిత ప్రజల వెతలను విప్లవశంఖమై మోగించింది. కాళోజీ ఒక్కడే. తెలంగాణ ప్రజలకు రాజకీయంగా, ఆర్థికంగా తీవ్రమైన అన్యాయం జరుగుతున్న దుర్భరస్థితులను చూస్తూ కూడా ఇతర కవి రచయితల లాగా స్వలాభం కోసం సమైక్యతా వాదాన్ని కాళోజీ వినిపంచలేదు. పైగా ధిక్కార స్వరంతో గర్జిస్తూ రాష్ట్రపతినే ప్రశ్నించినాడు.

ప్రాంతం వారీ
రక్షణపనికిరాదు అన్నపుడు
ప్రత్యేకంగా రాజ్యం
పాలుకోరడం తప్పదు
బూర్గుల నాటి ఒప్పందం
బుట్టదాఖలైనపుడు
విన్నపాలు, /విజ్ఞప్తులు
వినునాధులె లేనపుడు
తెలంగాణ సిబ్బందికి
'త్రిశంకు'గతి అయినపుడు
మాజీ స్వాతంత్ర్య సమర/యోధుడైన కాళోజీ
బేజారై అడుగుతాండు
రాష్ట్రపతీఏమంటవు?" . . . . . .అని

ప్రత్యేక రాజకీయ ఉద్యమాన్ని తమరాజకీయ ఎత్తుగడలతో వలసాంధ్ర పాలకులు చిత్తుచేసే ఎత్తులు వేస్తున్నపుడు "ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే రాష్ట్రం" అంటూ కాళోజీ ఖాళీమాటలు మాట్లాడక కోటిన్నర మేటి ప్రజల గొంతొక్కటి, గోడొక్కటి, తెలంగాణ వెలిసి నిలిచి ఫలించాలె భారతాన" అని కోర్కెను వ్యక్తం చేసి శాసించి/ కవులు అనధికార శాసనకర్తలు" అన్న దాన్ని నిజం చేశాడు.

"కలిసి కట్టు వ్యాపారము
గొలుసు కట్టు వ్యవహారము
సులువుగా సాగిస్తున్నాయి
కొలువు దీరి కూర్చున్నయి
కలిసి మనల దోస్తున్నయ్
కలము బడితె రూపాయి"

ఈ కవితలలో పౌరుల్లో 'పౌరుషాగ్నిని రగుల్కొల్పాడు కాళోజీ'' ఇందులో కలాన్ని అధికారానికి, బడితెను గూండాగిరికి, రూపాయిది ధనానికి ప్రతీకలుగా వాడాడు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. కానీ సామ్యవాద సంస్కరణలు ఆచరణలో విఫలమైనాయి. దేశం రాజకీయ నాయకుల, ధనవంతుల భోక్తం అయింది. మధ్యతరగతి పేదప్రజల స్థితి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారయింది. నీతులు కేవలం సామాన్యులకే అన్నట్లుగా వున్న పాలనా వైనాన్ని కాళోజీ ''ఓయీ'' భారతప్రధానీ! కవితగా మలిచాడు.

'ఓయీ భారత ప్రధానీ!
కొవ్వుబలసినోరికి చెప్పు
నెయ్యి మానెయ్యమని
ధనం దాచినోరికి చెప్పు
పాతర్లు తియ్యమని
. . . . . . . . . .
. . . . . . . . . .
. . . . . . . . . .
మిన్నంటిన ధరదారులకు చెప్పు
మన్నంట దిగమని
జల్సారాయుళ్ళకు చెప్పు
రమ్మీ విస్కీలు మానమని''

ఆకాశాన్నంటే ధరలతో అతలాకుతలమవుతున్న సామాన్యుడి ప్రజాజీవనం, దానికి కారణమయ్యే బ్లాక్ టేర్లు, వారికి తోడ్పడే రాజకీయ వ్యవస్థ, ఇవేమి పట్టించుకోకుండా జల్సాలు చేసుకునే బడా ధనవంతులను ఈ కవితలో కళ్ళకు కట్టించాడు.

ప్రజాస్వామ్యమంటేమిటి?
ప్రజారాజ్యమంటేమిటీ?
సౌజన్యాలకు రక్ష

సామరస్యాలకు రక్ష
సహకారాలకు రక్ష
సహజీవనానికి రక్ష
ప్రజాస్వామ్యమంటే అది
ప్రజారాజ్యమంటే అది.

''ప్రజాస్వామ్యమంటే'' కవిత ప్రారంభవాక్యాలివి, ఈ కవిత ప్రజాస్వామ్యం ఎలా వుండాలని కాళోజీ కోరుకున్నాడో విశదపరుస్తుంది.

''రాజకీయాలు క్రియాశీలంగా ఉండాలని వాటిని ''ప్రజాకీయాలు చేయాలని కాళోజీ తపన' అన్నారు యస్ జీవన్‌కుమార్ గారు. రాజకీయాలు ప్రజాకీయాలుగా ప్రజల ఆకాంక్షల వెలుగులో పరిణతి చెంది, ప్రభుత్వాలు ప్రజలలో భాగమై పనిచేయలన్నాడు కాళోజీ. ప్రజాస్వామ్యాన్ని పౌరుడ్ని కాళోజీ ఈ దృష్టికోణంతోనే వీక్షించాడు. రెండేళ్ళ విధానపరిషత్ సభ్యుడిగా, ఆయన ఏ పార్టీకి చెందక స్వతంత్ర సభ్యుడై ప్రతిపక్షానికి, విధాన పరిషత్తుకు వన్నె తెచ్చాడు. తనదైన ముద్రవేశాడు.

సామరస్యం, సహకారం, సహజీవనం, ప్రజాస్వామ్య వ్యవస్థలో కలిసి వుండాలని ''పరాభవ వసంతం''లో తెలిపాడు. దానికర్థం ప్రజాస్వామ్య భావన విస్తరించిన ఆత్మీయ మానవ విలువల మానవీయ సంబంధాల వ్యవస్థగా ఉండాలని.

''మళ్ళీ విప్లవంరావాలె'' కవితలో తిరుగుబాటు ఉప్పెన కావాలని ఉద్బోధ చేశారు. ప్రజలే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవలసింది. ''లేవండి!లేవండి! ఈ ప్రజాసామ్యాన్ని రక్షించుకొనేది, పటిష్టంగా తయారు చేసుకునేది ప్రజలు మాత్రమే అని దృఢంగా విశ్వసించాడు. ఓటు ప్రాధాన్యతను నొక్కి చెప్పాడు.

ఓటిచ్చునపుడే ఉండాలె బుద్ధి
ఎన్నుకొని తలబాదుకొన్న నేమగును!
తర్వాత ఏడ్చినను తప్పదను భయము. . . . అనటంలో

ఆయన ప్రజాస్వామ్య ఆక్షాంక్షను అర్థం చేసుకోవాలి.

''మన మెవరము-మనమెవరము
ప్రజాస్వామ్య రాజ్యాంగము
పరిపాలన గల-భారత పౌరులమా?
లేక మనం ఆకతాయి - ఆగడాల

దైనందిన చర్యలను-జడసి, దడసి
దేబెల వలె బ్రతుకుచున్న పురుగులమా" అనటంలోని భావమూ అదే.

స్వాతంత్ర్యం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని అమితంగా ప్రేమించి అవి సామాన్యునికి సంపూర్తిగా అందాలని కోరుకున్నాడు. ప్రజాస్వామ్య రక్షణకై ప్రాణతుల్యమైన ఓటును వినయోగించుమని సామాన్యుని కోరాడు. సహ జీవన రక్షణ ప్రజస్వామ్యం వర్థిల్లాలని కాంక్షించాడు.

గాంధేయవాదాన్ని ఇష్టపడినప్పటికీ సామాజిక జీవనంలో సామాన్యపౌరుల హక్కులకై, ఆ హక్కుల రక్షణకై పోరాడే విప్లవవీరుల పోరాటాలను హింస - అహింసల కొలమానంతో కాళోజీ చూడలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ పౌరుడైనా నేరం చేస్తే న్యాయబద్ధంగా, రాజ్యాంగ పరంగా శిక్షించాలి. అధికారాన్ని స్వార్థప్రయోజనాల కోసం ఉపయోగించుకొని చట్టాన్ని తమ చుట్టంగా మార్చుకొనే వైఖరులపై కవితాద్వజమెత్తాడు. పౌరహక్కుల కోసం పోరాడే పౌరులపై అణచివేత చర్యల పేరిట జరిపే ప్రజావ్యతిరేక విధానాలను అన్ని వేళలా ఎదిరించాడు.

"కిష్టాగౌడు భూమన్న
విప్లవ కాళీ సత్తా
కన్న కవలల్రా ఓరన్న
చావు అంటే భయంలేని
మొండి వాళ్ళు దండి వాళ్ళు
సాయుధ పోరాటానికి
దిగిన నాడె మొండి వాళ్ళు
. . . . . . . . . . . . .
. . . . . . . . . . . . .
. . . . . . . . . . . . .
పేదవాని కోపమంత
పెదవి చేటే కాదన్న
కసితో ముందుకు పోతే
అగ్గి రగులుతుందన్న

ఈ కవిత రైతు కూలీ నాయకులైన భూమయ్య కిష్టాగౌడ్‌లను ప్రభుత్వం ఉరితీసినపుడు రాసింది. అంటే కాళోజీకి ప్రజలేముఖ్యం వారి హక్కులే ముఖ్యం. కాని వారి వాద వివాదాలు, సిద్ధాంతరాద్ధాంతాలు పార్టీల బాగోతాలు కాదని స్పష్టమౌతోంది.

రాజకీయనేతలకు అలవడిన అవినీతి అక్రమాలను చెరిగివేశాడు. కాళోజీ. "ప్రజాకీయాలు"అనేది ఆయన సృష్టించిన పదబంధం. 'ప్రజాకీయాలు' కవితలో ఇలా అంటాడు.

"రాజనీతి
నేతలకు అలవడింది దండిగ
అదే రాజరికాల నాటిది
పంచతంత్రం బాపతుది
రాజనీతికి బదులు నేతకు
ఉండవలసింది ప్రజాభీతి"

ప్రజలు తమ శ్రమతో సృష్టించిన సంపదతో సుఃఖ భోగాలను అనుభవించిన రాజరిక వ్యవస్థలు అంతరించినా ఆ విధానాలను కొనసాగిస్తున్న నేటి పాలక ప్రజా వంచక కుతంత్రాలకు కాలం చెల్లాలని, వారు ప్రజలే తమ ప్రభువులని తెలిసి మసలుకోవాలనటమే కాళోజీ వచన కవితల సారాంశం.

కాళోజీ వివిధ కవితలలో రామచక్కదనం, రామ చక్కదనాల చిలక, బహురూపులు, పలుకు, గంపెడు బలగం, కయ్యం, చితుకు పొదుగు, కమ్మలు, తొలగి తోవెవడిచ్చు, తీసుకొని పోవలయు, గొడవ మొదలైన పదాలెన్నో కాళోజీ వచన కవితలో మనకు కనిపిస్తాయి.

కాళోజీది ఆశు కవితా మార్గం. భావక్లిష్టత, అన్వయ క్లిష్టత లేకుండా సూటిగా స్పష్టంగా కవిత్వం రాసి చూపించాడు. ప్రజల భాష అయిన మాండలికాన్ని వదల లేదు.

"ఈదరా సుద్ది ఈ సుద్ది చరరేసుద్ధి
అకుపండుద్ది 'ఊగుద్ది ఊది కాలుద్ది
బతుకు పోరుద్ది పోరుద్ది రుతుబుమారుద్ది
డోలు మోగుద్ది మోగుద్ది సందణుగుద్ది, సద్దుమణు గుద్ది"

బతుకు తాత్త్వికతను చక్కగా విడమరచి చెప్పిన తెలంగాణా జీవద్భాషాపదాలున్న వచన కవిత ఇది.

అనుకున్నది సాధించడం కోసం నిరంతర పోరాటం చెయ్యాలన్నది సారాంశం.

కాళోజీ ప్రజలకోసం
పల్లె పట్టణంబులనక
పల్లెరై తిరిగినాడు
హితుడిలా వుండీ వుండీ
భువిని విడిచి వెళ్ళినాడు"

జనావళి హృదయాల్లో జాగృతియై నిండిన ప్రజాకీయ కవి, ప్రజాభ్యుదయ రవి కాళోజీ ఆశించినట్లుగా పాఠ్యాం శాలేకాదు, ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లోని అన్ని విభాగాల్లోనూ సగభాగమైనా తెలంగాణా సంస్కృతి, జీవద్భాషా వాడుక జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆయా సంస్థలు సహకరించాలి. అపుడే తెలంగాణ భాషా సాంస్కృతిక డైరెక్టర్ అయిన మామిడి హరికృష్ణ అన్నట్లుగా

కాళోజీ-కాళోజీ
నీయాది తెలంగాణ
నీ మనాది తెలంగాణ
నీ పునాది తెలంగాణ
నీ వందేళ్ళకళ తెలంగాణ

గిప్డు
జెండాయై నిలిచింది
నీకు వందనం చేత్తాందన్నది" నిజమవుతుంది

**ఉపయుక్త గ్రంథాలు :**

1. కాళోజీ 'నా గొడవ' కవితలు
2. శ్రీ కాళోజీ సాహిత్య సమాలోచన- డా॥తూర్పుమల్లారెడ్డి
3. విమర్శిని -25
4. తెలంగాణవైతాళికుడు కాళోజీ-సంపాదకులు: డా॥ వేలూరి శ్రీదేవి
5. కాళోజీ ఉత్సవ్ - మొదటి సంచిక
6. కాళోజీ ఉత్సవ్-రెండవ సంచిక
7. సాహితీ వాహినీ -డా॥ బన్న అయిలయ్య

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# జానపద కళాబ్రహ్మ కర్నాటి లక్ష్మీనరసయ్య

**– డా॥ బూసి. వెంకటస్వామి,** శాఖాధిపతి, తెలుగు విభాగము, పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, పెదనందిపాడు, గుంటూరు.

"కళలు దైవసృష్టి కాదు, వాటిని ప్రజలు తను ఆనందం కోసం తామే తమ అవసరంకొద్దీ సృష్టించుకున్నారనీ, కాబట్టి కళ కళల కోసమూ కాదు; కాసుకోసమూ కాదు అని ప్రజల కొరకేననీ" అని అంటారు జానపద కళాకారుల్లో అగ్రగణ్యులైనటువంటి శ్రీ కర్నాటి లక్ష్మీ నరసయ్య. కర్నాటి దృష్టిలో ప్రయోజనంలేని కళ కళ కాదు. ఆయన కేవలం కాలక్షేపం కోసమో, పేరు ప్రఖ్యాతుల కోసమో లేక ఉన్న పళంగా సినిమా నటుడు అయి పోవాలనో నాటకాన్ని చేపట్టిన వాడుకాదు. జానపద కళారూపాలకు సంబంధించి కర్నాటి ఓ "జంగమ విజ్ఞాన సర్వస్వం".

కర్నాటి జానపద కళాకారుడే కాకుండా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుడు. తెలుగునాట రంగస్థల కళాకారులలో ప్రముఖుడు, జానపద కళాకారుల్లో అగ్రగణ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన ఉద్యమ నేత. ఆంధ్ర నాటక కళా సమితి వ్యవస్థాపకులు, ప్రజల హృదయాల్లో పదిలమైన స్థానాన్ని సంపాదించుకొన్న ప్రజా కళాకారుడు.

### జననం - బాల్యం :

ఖమ్మం జిల్లా మధిర తాలూకా దెందులూరులో రాజమ్మ, వెంకయ్య దంపతులకు 1925 అక్టోబరు 5న లక్ష్మీనరసయ్య జన్మించారు. అసలు పేరుతో కంటే ఇంటి పేరు అయిన 'కర్నాటి' తోనే ప్రసిద్ధులైనారు. వీరి స్వస్థలం ఒకప్పటి తిరువూరు (కృష్ణా జిల్లా) తాలూకా తునికిపాడు. అయినా వీరి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల కారణంగా కర్నాటి బాల్యంలోనే ఖమ్మం జిల్లా మధిర తాలూకా దెందులూరుకు వలస వెళ్ళింది. బాల్యం నుంచీ తాను విన్న పల్లె పనాలను పదే పదే వల్లెవేయడం, నాటకాలలోని పద్యాలను కంఠోపాఠంగా, లయబద్ధంగా నేర్చుకోవడం, తనకు నచ్చిన జానపద కళారీతులను పట్టుదలతో సాధన చేసి నేర్చుకోవడం, నేర్చిన వాటిని ఇతరులకు వినపించి వారిని ఆనందపరచడం ఆయనకు అలవాటు. కొంత మాత్మకూరులో మేనమామల ఇంట్లో ఉంటూ హిందీ నేర్చుకునేటప్పుడు 'కనకతార' నాటకంలో బాలుని పాత్ర వేయడంతో తొలిసారి రంగస్థలంపై ప్రదర్శన కావించారు.

### నటుడిగా :

యవ్వనంలో ఉండగా దెందులూరు గ్రామంలో ప్రజా నాట్యమండలి శాఖను స్థాపించి, అభ్యుదయ నాటికలు, నాటకాలు ప్రదర్శించడం ప్రారంభించారాయన. సుంకర - వాసిరెడ్డి రచించిన 'ముందడుగు' నాటకాన్ని ఖమ్మంలో ప్రదర్శించే సందర్భంలో ప్రజా నాట్యమండలి స్థాపకుడు డా॥ గరికపాటి రాజారావుతో వీరికి పరిచయం అయింది. ఆయన ప్రభావం కారణంగా నాటినుంచీ వీరి జీవితం గొప్ప మలుపు తిరిగింది. తరువాత లక్ష్మీనరసయ్య, కోడూరు అచ్చయ్య, పెరుమాళ్లు వంటి వారి శిక్షణలో రాటుదేలారు. నటుడిగానే కాకుండా, ప్రయోక్తగా, దర్శకునిగా ఎదిగారు. నటుడిగానే కాకుండా, ప్రయోక్తగా, దర్శకునిగా ఎదిగాడు. మిక్కిలినేని, రక్తకన్నీరు నాగభూషణం, రానున్న పంతులు, రామచంద్ర కాశ్యప్, కె.వి.ఎస్. శర్మ వంటి రంగస్థలి, సినిమా నిపుణుల ఆధ్వర్యంలో అనేక ప్రదర్శనలు, పోటీలలో పాల్గొన్నారు. కళాకారుణిగా ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు దిక్కులా తిరిగి, తన కళా ప్రతిభను చాటుకున్నారు. రష్యా, అమెరికా, లండన్, దుబాయ్ దేశాల్లో పర్యటించి, తన కళోపాసనకు గౌరవాన్ని ఆపాదించుకున్నారు.

### ఉపాధ్యాయుడిగా :

నరసయ్య గారు వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించు కుంటూ నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని జైలుశిక్ష

కూడా అనుభవించాడు. అప్పటి నుంచి కళారాధన చేస్తూ కళలతోనే తన అభ్యుదయ భావాలను సమ్మిళితం చేసి ప్రజల్లో చైతన్యం కలిగించిన కళామనిషి కర్నాటి లక్ష్మీనరసయ్య.

## ప్రజానాట్య మండలిలో సభ్యత్వం :

1945లో ప్రజానాట్యమండలి సభ్యత్వాన్ని తీసుకున్న కర్నాటి ప్రజానాట్యమండలి సారథ్యంలో 'ముందడుగు', 'మాభూమి', 'నిజరూపాలు', 'చచ్చింది ఎవరు?', 'జీత గాడు', 'గిత్తల భేరం' తదితర నాటకాలలో పలు పాత్రల్ని పోషించారు. 1965లో ఆంధ్ర, నాటిక కళా సమితిని స్థాపించారు. తన కళా ప్రదర్శనలతో ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ సమాజాన్ని సమదృష్టితో చూసే ఆయనకు 1983లో జరిగిన షష్ఠిపూర్తి ఉత్సవంతో 'ప్రజా నటుడు' బిరుదు లభించింది. ఆంధ్ర ఆర్ట్స్ థియేటర్ ఆధ్వర్యంలో 'తుఫాన్', 'గాలిమేడలు', 'ప్రగతి', 'మావూరు', 'శిక్ష', 'కన్యాశుల్కం' వంటి నాటకాల్లో నటుడిగా కీర్తి గడించారు.

## పురస్కారాలు :

ఆకాశవాణి నాటకాల్లో ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రలు పోషించారు. శ్రీపాద పరిషత్ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. 1987-90 సమయంలో తెలుగు విశ్వ విద్యాలయం జానపద కళల బోధను మండలి సభ్యులుగా వ్యవహరించారు. విదేశాల్లోనూ కర్నాటి ఘన సత్కారాల్ని పొందారు. 1979లో సోవియేట్ యూనియన్ పర్యటించిన ఆయన 1995లో తానా ఆహ్వానంతో తెలుగు సభలకు ఆమెరికా వెళ్ళి సత్కారం పొందారు. 1991లో నటప్రస్థాన స్వర్ణోత్సవాన్ని జరుపుకున్నారు. 1995లో కళాకారుల సమాఖ్యని స్థాపించారు. గత ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం, కందుకూరి విశిష్ట పురస్కారాన్ని అందుకున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నుంచి జీవిత సాఫల్య పురస్కారాన్ని కూడా అందుకున్నారు. 2008లో తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డును స్వీకరించారు. విజయవాడలో జానపద కళాకేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఆ సంస్థ అధ్యక్షులుగా ఉంటూ నూట ఇరవైమంది కళాకారులను తీర్చిదిద్దారు. విజయవాడ పుర ప్రముఖులు (1983)లో ప్రజా నటుడు బిరుదుతో సత్కరించారు.

## జంగమ విజ్ఞాన సర్వస్వం :

తన స్వీయానుభంతో తాను కన్నవీ, విన్నవీ, లోతైన పరిశీలనకు, శోధనా గరిమతో స్వయంగా నిర్ధారించుకున్న పలు విషయాలతో మేథోసంపన్న పండితుడు కర్నాటి, జానపద కళారూపాలకు సంబంధించి కర్నాటి ఓ 'జంగమ విజ్ఞాన సర్వస్వం'. ఏళ్ళు ముదిరినా ఎంత తరచినా తరగతి మధురానుభూతులు కదిలిస్తే జాలువారే నిండు గుండె అనుభవాల కలబోతే కర్నాటి. ఆయనొక జానపద విద్వాంసుడు. లలిత కళలు - ప్రత్యేకించి జానపద కళలలో ఆయన కోవిదుడు. 92 ఏళ్ళ వయస్సులోనూ నిత్యమూ జానపద కళలకు సంబంధించిన దాదాపు ప్రతి అంశంలోనూ లోతైన పరిశీలన చేస్తూ తన పరిజ్ఞానాన్ని అనునిత్యం మెరుగుపరచుకుంటూనే ఉండే కర్నాటిని మనం జానపద పండితుడనవచ్చు. ఇంతటి వార్ధక్యంలో సైతం జానపద కళారీతుల వైవిధ్యాన్ని, వైశిష్ట్యాన్ని స్వీయానుభవాలతో మేళవించి, గంటల తరబడి చతురతతో వర్ణించే సామర్ధ్యం ఆయన సొంతం.

జానపద కళలపై ఆయన చేసిన పలు ప్రసంగాలే కాదు. రాసిన పలు గ్రంథాలూ ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యాలు. ఆయనది శ్రుత పాండిత్యం కాదు. స్వయం సముపార్జితమైన వైదుష్యం. అందరు పండితులలో ఉండే భేషజాలు, ఆధిక్యతా భావం ఆయనలో మచ్చుకైనా కానరావు. ఎందుకంటే ఆయన తననో నిత్య విద్యార్థిగా భావిస్తారు. తన అభిప్రాయం తప్పని తెలిసిన తరువాత కర్నాటి నిర్మొహమాటంగా తన తప్పుని దిద్దుకుంటారు. కళాకారులకు సహజమైన ఏ బలహీనతకూ లోనుకాకుండా, కర్నాటి శీలరక్షణ చేసుకుంటూ ఇన్నేళ్ళపాడు ఒక నిబద్ధత కలిగిన కళాకారుడిగా మనగలగడమే కాదు, ఒకప్పటి ప్రజా నాట్యమండలి నిర్మాణంలోనూ, తిరిగి ఆ సంస్థ పునర్నిర్మాణ కృషిలోనూ ఆయన గొప్ప పాత్ర నిర్వహించారు. ప్రత్యేకించి కాలికి బలపం కట్టుకొని ఊరూరా తిరిగి,

అంతరించిపోతున్న ప్రజా కళారూపాలనూ, మరుగునపడ్డ ప్రజా కళాకారుల్ని వెలుగులోకి తేవడంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది. ఆయన ఒక ప్రముఖ బుర్ర కథకుడు, రంగస్థల, రేడియో నటుడు, ప్రయోక్త మాత్రమే కాదు. హరికథ, జముకుల కథ, ఒగ్గు కథ, గొల్ల సుద్దులు, జంగం దేవర కథ మొదలైన జానపద కళారూపాలన్నీ ఆయనకు కొట్టిన పిండే ఆకాశవాణిలో 'గ్రేడు - ఎ' ఆర్టిస్టుగా కూడా గుర్తింపు పొందారు.

చెక్క భజనలు, కోలాటాలు, సుద్దులు, చిత్ర విచిత్ర వేషాలు వంటివి నేర్చుకొని విరివిగా ప్రదర్శించారు. అల్లీముతా నాటకాన్ని ప్రపంచ తెలుగు మహాసభలో ప్రదర్శించారు. వార్ధక్యం మీద పడినా జానపద కళారీతుల వైవిధ్యాన్ని వైశిష్ట్యాన్ని స్వీయానుభవాలతో మేళవించి, గంటల తరబడి చతురతతో వర్ణించే సామర్థ్యం ఆయన సొంతం. తన సమయోచిత ప్రసంగాల ద్వారా శ్రోతలను కట్టిపడవేయగలరాయన.

## స్వాతంత్ర్య సమరయోధుడు :

ఒకప్పటి గాంధేయవాది అయిన కర్నాటి తరువాత వామపక్ష ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న సిసలైన గాంధేయవాదిగా చివరి వరకూ ఖద్దరు వస్త్రాలను తప్ప మరేయితర వస్త్రాలను ధరించలేదు. ఆ రోజుల్లో కర్నాటి నిజాం ప్రభుత్వ నిర్భంధాలకూ, రజాకార్ల దౌర్జన్యాలకూ ధైర్యంగా ఎదురొడ్డి నిలిచారు. రెండుమూడు సార్లు అరెస్టయి, మధిరలో జైలుశిక్షలూ అనుభవించారు. ఆంధ్ర మహాసభ కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొన్నారు.

## ఆశు నాటిక :

స్థానిక రాజకీయాలు, సామాజిక పరిస్థితులను తన నాటకాలలో, బుర్ర కథల్లో సందర్భానుసారం ప్రస్తావించే వారు. తాను నటించే లేక దర్శకత్వం వహించే నాటికలు, నాటకాలలో కూడా సమయస్ఫూర్తితో ఆయా సందర్భాలకు చక్కగా సరిపోయేటట్లు సంభాషణలతో తగు మార్పులు చేర్పులు చేయడంలో ఆయన కడు నేర్పరి. కర్నాటికి మంచిపేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టిన ప్రక్రియ 'ఆశు నాటిక'. ఆశు కవిత్వం లాంటిదే 'ఆశు నాటిక' కొద్ది సమయంలోనే ఆశు నాటికలు రూపొందించి, ప్రదర్శించడం ఆయనకు గొప్పకీర్తిని తెచ్చిపెట్టింది. కర్నాటి చలనచిత్ర రంగంలోనూ ప్రవేశించారు. 'నీడ'. 'ఈ చదువులు మాకొద్దు', 'పుట్టిల్లు' మొదలైన ఎన్నో చలన చిత్రాల్లోనూ కర్నాటి గుర్తుపెట్టుకోదగిన పాత్రలతో నటించారు. నాటకం, నాటిక లేదా ఏదైనా కళారూపాలకు చెందిన ఒక ప్రముఖ వ్యక్తికి సన్మానం, వృద్ధ కళాకారులకు ద్రవ్య సహాయం వంటి ఎన్నో కార్యక్రమాల్ని ఇన్నేళ్లుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారంటే వారి నిబద్ధతను ఎంతైనా కొనియాడవచ్చు.

## ముగింపు :

జానపదులంటే గ్రామీణులు. ఆ జానపదులు తమ ఆనందం కోసం సృష్టించుకున్నవే. జానపద కళారూపాలు, రోజంతా శ్రమించే ఆ జానపదులు తాము సృష్టించుకున్న ఈ కళారూపాల్ని ప్రదర్శిస్తూ కొందరు, చూస్తూ మరికొందరు తమ శారీరక శ్రమలోని భారాన్ని మరచి పోయి, ఆనందం పొందేవారు. అందుకే కళలు 'దైవ' సృష్టి కాదు, వాటిని ప్రజలు తమ ఆనందం కోసం తామే తమ అవసరం కొద్దీ సృష్టించుకున్నారని, కాబట్టి కళ కళల కోసమూ కాదు, కాసుల కోసమూ కాదు. అవి ప్రజల కొరకేనని కర్నాటి లక్ష్మీనరసయ్య గారి ధృడ అభిప్రాయం. వారి దృష్టిలో ప్రయోజనం లేని కళకళ కాదు. ఆయన అందరిలా సాధారణ నటుడు కాదు. ఆయనకు ప్రతీ విషయంలోనూ స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. కళా ప్రదర్శన ప్రేక్షకుడిలోని ఉత్తమాభిరుచిని అభివృద్ధి చేసే విధంగా ఉండాలి. అది ఏ కళా రూపమైనా నాటకం, చలనచిత్రం లేక జానపద కళారూపానికీ ఇదే వర్తిస్తుందని అంటారు కర్నాటి. 95 యేళ్ళ వయస్సులోనూ జానపద కళ కొరకు, కాళాకారుల కొరకు పరిశ్రమించిన కర్నాటి సాహితీ లోకాన్ని వీడి స్వర్గలోకపయనం అయ్యారు. ఆయన మృత తెలుగు సాహితీ, కళారంగానికి తీరని లోటు.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# "తెలంగాణ ఆధునిక పద్యకవులు - కావ్యాలు"

- భానోత్ వెంకటేశ్వర్లు, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

పద్యం అత్యుత్తమ కవితావాహిక వందల సంవత్సరాల నుండి సంప్రదాయికమైన వేద, పురాణశాస్త్ర, సాహిత్య, సామాజిక అనుభవాలను గర్భీకరించుకొని సభ్యుల నాలుకల చివర నర్తిస్తూ సందర్భోచితంగా సమయానుకూలంగా పద్యం ప్రకటింపబడుతూనే ఉంది. నవ్య సంప్రదాయ రీతులను ఆవిష్కరించడంలో కొంగొత్త ఆభరణంలా ప్రకాశించింది. అందుకే ప్రముఖ విమర్శకులు శ్రీ చేకూరి రామారావు గారన్నట్లు, "నిజానికి పద్యం తత్కాలపు అవసరాలకు తగినట్లుగా ఎప్పుడూ మారుతూనే ఉంది"

తెలంగాణా వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి గారు దాదాపు 350 మంది తెలుగు సంస్కృతకవుల పద్యశ్లోక రచనలను వారి చిరునామాలతో సహా (1181 రచనలు) "గొలకొండకవులసంచిక" పేర ప్రకటించారు. ప్రతాపరెడ్డి తమకు అందిన పద్యఖండికలను భావనా పరంగా 11 విభాగములు చేసి ఉపయుక్తములైన శీర్షికలనేర్పరిచాడు. 1934 లో ప్రతాపరెడ్డి సంకలనం చేసిన ఈ గోలకొండ సంచికకు ముందే తెలంగాణ ప్రాంతమంతా పర్యటించిన శేషాద్రి రమణ కవులు రచించిన ఒకటి రెండు కావ్యాలను మొదటి ఆధునిక పద్య కావ్యాలుగా సురవరం పరిగణించాడు.

### శేషాద్రి రమణ కవులు :

శేషాద్రి రమణ కవులు 1924 లో "ఉదయలక్ష్మి" అనే పద్యకావ్యాన్ని రచించారు. ఇది స్మృతికావ్యం. ఆనాటి ఆంగ్లభాషా కావ్య సంప్రదాయంలోని ఎలిజీ అనే కావ్య ప్రక్రియకు "ఉదయలక్ష్మి" ఉదాహరణీయం. శేషాద్రి రమణ కవుల మరొక కావ్యం "నిజాంరాష్ట్రప్రశంస". నూరు పద్యాలు కలిగిన ఈ కావ్యం 1926 లో ప్రకటించబడింది. స్వస్తాన వేషభాషాభిమానాన్ని, దేశాభిమానాన్ని, జాతీయాభిమానాన్ని నిజాం ఆంధ్రులలో ప్రబోధించటానికే "నిజాం రాష్ట్ర ప్రశంస" అనే కావ్యం ఆవిర్భవించింది. ఈ పుస్తకం "దేశభక్తికవితలసంపుటి" అని ఆనాటి చరిత్రాచార్యులు శ్రీ సిరిగూరి హన్మంతరావు గారు పీఠికలో పేర్కొన్నారు.

### గంగుల శాయిరెడ్డి :

1937లో గంగుల శాయిరెడ్డి వ్యవసాయ సంబంధమైన పద్య కావ్యాన్ని "కాపుబిడ్డ" అను పేరుతో పద్యాలలో, సులభశైలిలో నాటి కర్షక సుఖాన్ని, దు:ఖాన్ని, భార్యను, సంతానాన్ని, ఋతువులను, పంట విత్తనాలను, పైరును, పైరు చీడలను, రైతులను పండించే ప్రభుత్వ దళారులను, సమాజంలోని అంటరానితనాన్ని, ఐకమత్యాన్ని, సేద్య ప్రక్రియను, గృహాలను, గ్రామాలను, స్త్రీలను, కూలీజనాలను, రైతుకు సంబంధించిన పనిముట్లను, వర్ణించి రైతు ఏ రకంగా సుఖపడుతున్నాడో, ఎవరి వల్ల దు:ఖపడుతున్నాడో అతనికి సహాయకులెవ్వరో, సానుభూతిపరులెవ్వరో ప్రకృతి, మనుషుల వల్ల రైతు పొందే ఉపకార అపకారాలన్నింటిని చిత్రించి నాటి వర్తమాన సామాజిక స్థితిగతులను ఉటంకిస్తూ వివరించాడు.

సంప్రదాయపరంగా దైవనమస్కారం చేసి వెంటనే రైతు ఆయుధమైన నాగలిని గొప్పగా వర్ణించాడు. హలమే ధనమును, ఆయువును, కీర్తిని ఇవ్వాలని కవి ప్రార్థన. పంటవల్ల ధనము, శారీరకశ్రమవల్ల ఆయువు, పంటను ఊరిలోని పదిమందికే దానం చేయడం వల్ల కీర్తి లభిస్తుంది. కానీ మూడు కాలాలు కష్టించే రైతును సర్కారు ఎట్లా పీడిస్తున్నదో ధైర్యంగా ఎదిరించి చెప్పినాడు కవి. పారే నీటిమీద పన్ను, వాగునీటి మీద పన్ను, చెరువుమీద, భూమిమీద, పొలందున్నినా దున్నకపోయినా, పంట పండినా, పండకపోయినా పన్నులు వేసి తెలంగాణా రైతాంగాన్ని నైజాం పాలకులు ఏ విధంగా పీడించేవారో కన్నులకు కట్టినట్లు చెప్పినాడు. ప్రకృతి విపత్తులను, ప్రభువుల విపత్తులను సహించి, భరించి కర్షకుడు మండుటెండలో

మౌనివలె, వాన, చలి కాలములలో సాధువువలె, నోరార కీర్తించి, చేయెత్తి నమస్కరించి కవి గౌరవించినాడు.

## డా॥ పల్లా దుర్గయ్య :

1956 లో డా॥ పల్లా దుర్గయ్య "గంగిరెద్దు" పద్య కావ్యాన్ని రచించాడు. గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ దారులకు బిడ్డ వంటిదైన ఎద్దు, గంగిరెద్దుగా మారిన వైనం, తర్వాత దుక్కిదున్నడానికి పనికిరాని ఎద్దు గంగి రెద్దుగా మారి పూజలందుకున్న ప్రతిష్ట ఈ కావ్యంలో దుర్గయ్య చక్కగా వర్ణించాడు. పల్లెల్లో సామాన్యుడు తనకు తెలిసిన ఆట పాటలను ఎద్దుకు నేర్పి దాని ఆట పాటలతో పొట్టపోసుకునే నలుగురికీ సుపరిచితమైన సంఘటనలను కథగా మలచుకొని సుందరమైన గ్రామీణ వ్యవసాయిక వర్ణనలతో గంగిరెద్దు కావ్యాన్ని నిర్మించినాడు డా॥ పల్లా దుర్గయ్య ముఖ్యంగా హైందవులు మనో భావంలో గంగిరెద్దు, నందీశ్వరుని అవతరం. అందువలన కూడా ప్రజలు ఆ వృషభాన్ని దైవంగా భావించి పూజిం చడం సహజం. గోకులానికి చెందినదే గంగిరెద్దు, గోవును కూడా గోమాతగా, దైవంగా, సర్వదేవతలు గోవునందే ఉన్నారన్న విశ్వాసం కల్గిన వారు భారతీయులు.

భారతదేశంలో అత్యధిక శాతం గ్రామాల్లో నివసించే వారే. వారిలో వ్యవసాయ దారులే ఎక్కువ వారికి పూరి గుడిసెలు తప్ప మేడలు మిద్దెలుండవు. రోషాలు, వేషాలు ఉండవు రోషమంటే వర్షాలు పడక పంట పండకపోతే, పల్లె విడచిపోయి మరొకపని చేసుకుందామనే ఆలోచన గాని, వేషాలు అంటే ముతకపంచె, గొంగడి తప్ప సూటు, పాంటు, షర్ట్ వంటి అలంకరణలు ఉం డవని, ఎప్పటికైనా మంచి రోజులు రాకపోతాయా, అనే ఆశయే ఆస్తిగా బ్రతుకుతున్న గ్రామీణ రైతాంగాన్ని భావనా వీధిలో కన్నులకు కట్టినట్లు వర్ణించాడు దుర్గయ్య. ఆవు పడెడి కష్టాలను వర్ణించే సందర్భంలో మనకు అన్యాప దేశంగా సవతితల్లి యింట బాధలకు గురియయ్యే వనితల గోడు వినవస్తుంది. వీపున కాళ్ళతో, రెండు తోకలతో జన్మించిన గోవు వ్యవసాయానికి, దుక్కిదున్న డానికి పనికిరాదే అని వృషభం కొరకు ఎదురుచూచి అది ఈవిధంగా జన్మించినందుకు దు:ఖించే రైతును చూస్తే ఈ రోజుల్లో మగపిల్ల వాడి కొరకు ఎదురుచూసి ఆడపిల్ల పుడితే, లేదా అవిటిపిల్ల పుడితే దు:ఖించే తండ్రులు జ్ఞాపకం వస్తారు. ఇంటి నుండి పారిపోయిన ఎద్దు అష్టకష్టాలు పడుతూ కనిపించిన గోవులతో తన తల్లిని దర్శించే వర్ణన చదివినప్పుడు అనాథలైన బాలుర ఆక్రోశం వినిపిస్తుంది. ఈ విధంగా ఆలమందల వర్ణనలో, అలమ టించే అభాగ్యులను విన్పించడం, ప్రకృతిలోని వృక్ష, నదీ, ఆరామ తటాకాది వర్ణనలో సౌందర్యాన్ని దర్శించడం, పనికిరాదన్న ఎద్దుకు ఆటపాటలు నేర్పి గంగిరెద్దుగా మార్చిన వైనాన్ని చిత్రించి జాతి సంస్కృతిని పోషించడం, ఈ కావ్యం లోని నవ్యాతి నవ్యమైన కథాంశాలు.

## ఠంయాల లక్ష్మీనరసింహచార్యులు :

ఆధునిక తెలంగాణా పద్య కవుల వరుసలో అందరి కంటే ముందు నిలిచిన ప్రౌఢతరమైన పద్య ప్రబంధాలను నిర్మించిన మహాకవి "కవినాథులు" అనే బిరుదాన్ని పొందినవాడు శ్రీమాన్ ఠంయాల లక్ష్మీ నరసింహా చార్యులు వరంగల్ నివాసి. 1. "కుబ్జాకృష్ణవిలాసము" అనే అచ్చ తెనుగు మహాకావ్యం ఆరువందల గద్య పద్యములతో 1907లో రచింపబడి 1932లో ముద్రింప బడినది. భాగవతంలోని కుబ్జను కృష్ణుడు సర్వాంగ సుందరిగా తీర్చిదిద్దిన కథ ఈ కావ్య వస్తువు. దాసిగా, పరిచారికగా ఉన్న యువతిని నాయికగా చేసి కావ్యాన్ని నిర్మించడం ఈ కావ్యం ప్రత్యేకత. 2. "కేకయరాజ నందనచరిత్రము" ఇది నిరోష్ఠ్యము నిర్గద్యము. 460 పద్యములతో ఈ కావ్యమును నిర్మించినాడు. భాగవతం లోని శృతకీర్తి, దృష్టకేతు నాయికా నాయకుల శృంగార కథయే "కేకయరాజనందనచరిత్ర" 3. "శుద్ధాంధ్రరామా యణసంగ్రహం". ఈయన మూడవ అచ్చ తెనుగు కావ్యం 1925లో రచించినారు.

ఇవికాక మూడు క్షేత్ర మహాత్మ్యములను రచించి నారు లక్ష్మీ నరసింహులు 1. కోటవచంచ లక్ష్మీ నృసింహ మహత్యము, 2. వోల్పుగొండ క్షేత్ర మహత్యము, 3. లక్ష్మీపుర రంగాచార్య మహత్యం, ఇవి భక్తిని ప్రవచించే

కావ్యాలు. వర్తమాన చదువరులకు క్షేత్ర వైభవాలు, నృసింహస్వామిపై భక్తి ప్రపత్తులతో పాటు నాటి సాంఘీక, జీవన స్థితిగతులు, కాకతీయుల పాలనలోని వివిధము లైన పాలనా వ్యవహారములు, ఆచార వ్యవహారములు తెలియవస్తాయి.

**చిలుకమఖ్ఖి రామానుజాచార్యులు :**

వరంగల్లు ప్రాంతంలో అష్టవధానిగా కీత్తి పొందిన చిలుకమఖ్ఖి రామానుజాచార్యులు జఫర్‌గడ్ గ్రామంలో జన్మించారు. విశ్వనాథ సత్యనారాయణ వంటి మహా కవులు వారి పద్యవిద్యను కొనియాడి 'అపరపెద్దన' వంటి బిరుదులిచ్చారు. "కళ్యాణరాఘవం, స్తోత్రాంజలి, మధుర వేదన, రవీంద్రుని గీతాంజలి"కి పద్యానువాదం మొదలైన పద్యకావ్యాలు రచించారు.

**ఉదయరాజు శేషగిరిరావు :**

ఈయన రాసిన "మనోరమా" కావ్యంలోని పద్యాలు హృదయగమములై నాటి సారస్వత ప్రియుల జిహ్వాగ్రాన నర్తనమాడు తుండేవట. సంస్కృత తెలుగు పద్యబంధా లను చిత్రవిచిత్రంగా ప్రయోగించి నూత్న భావనలను పద్యంలో పండించి, పద్యానికి భావనుగుణంగా తీర్చి కొత్త నడకను నేర్పాడు ఉదయరాజు.

**ఒద్దిరాజు సోదరులు :**

వరంగల్ జిల్లా ఇనుగుర్తి గ్రామంలో జన్మించి తెలం గాణా ప్రాంతాన్ని తను సాహిత్య విజ్ఞాన కాంతులతో తేజ రిల్ల చేసినవారు ఒద్దిరాజు సోదరులు, శ్రీ సీతారామ చంద్రరావు, శ్రీ రాఘవ రంగారావు గారలు, 'తెనుగు' పత్రికను ప్రచురించి వెలువరించినారు. "శశవిషాణము, అనాథబాల, సాదామినీపరిణయము, నిస్వార్థదరిద్రులు, సర్వలోకేశ్వరశతకము" మొదలగున్నవి సీతారామ చంద్ర రావు రచించారు. ఈయన సోదరుడు రాఘవరంగారావు రచనలుగా "తపతీసంవరణోపాఖ్యానము, మత్కుణో పాఖ్యానము" మొదలగునవి. ఇరువురు సోదరులు పదిభాషలలో పండితులని ప్రసిద్ధి.

**దాశరథి కృష్ణమాచార్యులు :**

జీవితానుభవాలనే కవిత్వంగా, ఉద్యమమే ఊపిరిగా, ప్రత్యర్థులైన నజాం ప్రభువులనే "మా నిజాంరాజు జన్మజన్మల బూజు" అంటూ గద్దించి గడ గడలాండిం చిన, తెలంగాణా నవయుగ వైతాళికుడు దాశరథి. "అగ్నిధార, రుద్రవీణ" కావ్యాలలో అనుభవాలన్నీ, పద్య ఖండికలై తెలంగాణా ప్రజలజీవనయాన దయనీయ స్థితిని కండ్లకుకట్టినట్లు వర్ణించినవి. సంప్రదాయ కవిత్వ లక్షణాలు, అభ్యుదయభావాలు, శాంతి, అహింసల నినా దాలు, ప్రతీకాత్మక కావ్యాలు, ఉర్దూబాష సాహిత్య తర్జు మాలు దాశరధి బహుముఖ ప్రజ్ఞాపాటవాలు.

**వానమామలై వరదాచార్యులు :**

పోతన్న మహాకవి జీవితాన్ని "పోతనచరిత్రము"గా రచించి అభినవ పోతనగా బిరుదు పొందినా మహాకవి వానమామలై వరదాచార్యులు పురాణకథను, ఇతిహాస కథను తీసుకోకుండా కర్షకవృత్తిని, కవనవృత్తిని చేపట్టి స్వతంత్రంగా జీవించి భాగవత కథను తెలుగుభాషలో రమ్యాతిరమ్యంగా ఆవిష్కరించిన పోతన్న జీవితాన్ని మహా కావ్య వస్తువుగా ఎన్నుకోవడమే అధునికకథాలక్షణం. మహా కావ్య రచనకు ముందే 'మణిమాల' అనే పేరుతో ఖండ కావ్యాన్ని రచించారు.

**అందె వేంకటరాజం :**

కోరుట్ల ప్రాంతంలో జన్మించి అష్టావధానిగా కీర్తి గడిం చిన అందె వేంకట రాజం "నవోదయం, మణిమంజూష, అవధానపద్యమంజలి, కళాతపస్విని" వంటి పద్యాలు రచించినారు. పద్య, వచన, గేయ సమాహారంగా "మానస వీణ" అనే కవితా సంకలనంలో ప్రకటించారు. తన గురువైన శ్రీ వానమామలై వరదాచార్యులను గుర్తుచేసి "వరదాచార్యుల కృతుల-పరిశీలన" అనే శీర్షికతో సిద్ధాంత గ్రంథము రచించి గురువు ఋణము తీర్చుకున్న శిష్యుడు అందె వేంకటరాజం.

**వేముగంటి నరసింహాచార్యులు :**

సిద్దిపేట వాస్తవ్యులైన వేముగంటి నరసింహాచార్యులు,

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


పద్యానికి ధారాశుద్ధి కల్పించి, నవ్య పదబంధాలతో, వినూత్న భావనా చమత్కారాలతో కావ్య ఖండి కలను రచించారు వేముగంటివారు. 1. ప్రబోధము, 2. అమరజీవి బాపూజీ, 3. కవితాంజలి, 4. నవమాలిక, 5. తిక్కన, 6. వీరపూజ, 7. మణికింకిణి, 8. జీవనస్వరాలు 9. వేంకటేశ్వరవినుతి, 10. తెలుగు బాలనీతి, 11. శ్రీ వేంకటేశ్వరోదాహరణము, 12. కవితాకాహళి, 13. తెలుగు తెలివిడి, 14. చరణస్మరణగీతి, 15. శ్రీ కృష్ణ తీలామృతము, 17. ఆంధ్ర విష్ణువు మొదలైన దాదాపు 30కి పైగా పద్య కావ్యమును రచించారు.

## శ్రీగుమ్మన్నగారి లక్ష్మీనరసింహశర్మ :

"అవధానశశాంక" బిరుదాంకితులు, మెదక్‌జిల్లా సిద్ధిపేట నివాసి శ్రీ గుమ్మన్నగారి లక్ష్మీ నరసింహశర్మ ఆత్మనివేధనగా రాసిన పద్యాలను "ఆద్యమాతృక" అనే పేరుతో వచ్చాయి. "కవితాకళ్యాణి, వాగేశ్వరిస్తుతి, పద్యోద్యానము" మొదలైన పద్యకావ్యాలు గుమ్మన్న కావ్యశక్తిని చతురవచో నైపుణ్య వద్యధారకు దర్పణాలు.

## ఉత్పల సత్యనారాయణచార్య :

పద్యం వ్రాయడమే గాకుండా సహృదయుల హృదయలకు హత్తుకునేట్లుగా పంఠించే ఉత్పల సత్యనారాయణ చార్య, మృధుమధురమైన భావనలతో, రసరంజకంగా కావ్యాలను నిర్మించాడు. "ఈ జంటనగరాలు - హేమంత శిశిరాలు, పాతబస్తీవిలాసం, శ్రీకృష్ణ చంద్రోదయం" వంటివి ఈయన పద్యకవితా ప్రతిభకు ఎత్తిన దివిటీలు.

## కోవెల సంపత్కుమారాచార్యు :

ఈయన రచించిన కావ్యాలు "కాలస్పృహ, ఆముత్త, చింతయంతి, ఆంజనేయాయనమ్, చేరాకోశతమానం" మొదలైనవి పద్యకావ్యాలు.

## ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి :

వీరు బహుకావ్యకర్త, "సింహగర్జన, శ్రీచందనం" వంటి కావ్యాలు, "అమెరికాలోని పిట్స్‌బర్గ్-ప్రదేశంలోని వేంకటేశ్వరునిపై పాలెంవెంకటేశ్వర స్వామిగూర్చి, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి" గూర్చి ఇట్లా దాదాపు 9 శతకాలు రచించారు. "సుభాషితగీతాత్రిశతి" అంటూ దేశీయతా, జాతీయతా, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిఫలించే మూడు వందల పద్యాలు గ్రంథాన్ని రచించాడు. "తెలుగు పొడుపు కథలు - పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు.

తెలుగు ప్రాంతాలలో అనేకచోట్ల పద్యం తన రెక్కలను చాచి సాహిత్యాకాశంలో స్వేచ్ఛగా విహరిస్తూనే ఉంది. పద్య విద్యయందు అభిమానముండి, రచన చేయగల్గిన వారు పుంఖాను పుంకంగా శతకాలను నిర్మిస్తూనే ఉన్నారు. ఆకాశంలో చుక్కల్ని లెక్కబెట్టవచ్చుగానీ తెలుగు సాహిత్యంలో శతకాలను లెక్కించలేము. పాడుకోవడానికి, మననం చేయడానికి మరొకరితో ఏ సందర్భంలైనా ఎక్కడైనా ఉదహరించడానికి పద్యం కంటె మరొక సాహిత్య వాహిక సహృదయ సామాజికులకు లభించదు. నన్నయకు పూర్వం నుండి ఈనాటి వరకు, ఇకముందు కూడా పద్యం తన పంచవన్నెలను ప్రదర్శిస్తూనే ఉంటుంది.

ఈ అల్పమతికి తోచిన భాషలో, విన్నంత, కన్నంత, తెలియవచ్చినంతగా తేటపరచితిని. ఇంకా నా దృష్టికిరాని పద్యమహాకావ్య నిర్మాతలు, తెలంగాణాలో అనేకులు ఉన్నారు. వారి వారి సరస్వతీ సమర్పనకు నమస్కరిస్తూ లభించే కావ్యాలను తదుపరి వ్యాసంలో పరిచయం చేయ గల్గుతానని భావిస్తూ "పద్య కవితాయధ్యస్తి రాజ్యేనకిమ్"

## ఉపయుక్త గ్రంథాలు :

1) గోల్కొండ కవులసంచిక - సురవరం ప్రతాపరెడ్డి
2) కవుల కావ్యాలు - పీఠికలు.
3) శేషాద్రి రమణ కవులు, సిద్ధాంత గ్రంథము - డా॥ ఐ. కిషన్ రావు
4) ఆనంద నిలయం (వ్యసహారం) - డా॥ వజ్జల రంగాచార్య

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# కపిలవాయి లింగమూర్తి - అచల తత్త్వ పరిష్కరణలు

**– డా॥. వి. త్రివేణి,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు అధ్యయన శాఖ, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్, తెలంగాణ.

శ్లో॥ పూర్వమేవ నిరాలంబం। ఆగ్నేయం నిర్గుణం తథా॥
దక్షిణే నిత్య శుద్ధంచ। నైఋత్యో నిరుపద్రవం॥

శ్లో॥ పశ్చిమం నిష్కలంచైవ। వాయువ్యేచ నిరంజనం॥
ఉత్తరేచ నిరాకాస। మీశాన్యో నిర్మలో భవేత్॥

శ్లో॥ ఊర్ధ్వమేవ నిరాకారం। అధశ్చ నిర్వికారక॥
అంతర్బహిశ్చ సర్వత్ర। అచలోయం సనాతన॥

పూర్వం - నిరాలంబం, ఆగ్నేయం- నిర్గుణం, దక్షిణ - నిత్యశుద్ధం, నైఋతి - నిరుపద్రవం, పశ్చిమం - నిష్కళం, వాయువ్యం - నిరంజనం, ఉత్తరం - నిరాకాసం, ఈశాన్యం - నిర్మలం, ఊర్ధ్వం - నిరాకారం, అధశ్చం - నిర్వికారం, అంతరం - బహిరం, సర్వత్రం - అచలం, సర్వ దిక్కులలో ప్రతిబింబించేది అచలం. ఈ అచలం సనాతనం.

అచలం పదం స్వరూపంలో గాని, స్వభావంలో గాని పూర్తిగా మిగతా దార్శనిక సిద్ధాంతాలతో విభేదిస్తుంది. అచల తత్త్వం ప్రకారం జీవుడికి గుణాలుంటాయి. తాను చేసుకున్న కర్మల వల్ల మరల జన్మ ఉపాదులను పొందు తున్నాడు. జనన మరణాదులను అనుభవిస్తున్నాడు. ప్రకృతిని అనుసరిస్తున్నాడు. అందువల్ల జీవుడు పరబ్రహ్మం కాదు. గుణములు లేనివాడు, జన్మాదులు పొందనివాడు, మూల ప్రకృతిని అనుసరించనివాడు పరబ్రహ్మం. ఈ పరబ్రహ్మమే అచలం.

'అచలం' పద వివరణ అక్షరాన్వయంలో తెలుప బడింది.

అ- అభావం శివం అశివం నవిశ్యతే

చ- చలాచల శగహొత కేవలాత్మ:

ల- లక్ష్యాలక్ష్య రహితాతీతం కేవలం

ము- మూలాలీల రహతమె పరిపూర్ణం

అచల తత్త్వాన్ని ప్రతిపాదించినవారు శ్రీమద్రా మడుగు శివరామ దీక్షితులు. క్రీ.శ. 18వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతంలోని నల్లగొండ జిల్లా సమీపంలో సూర్యాపేట గ్రామ శివారులో ఒక బ్రాహ్మణ కుటుం బంలో జన్మించారు. బాల్యం నుండి చతుర్వేద సారాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. అందులోని 'ప్రజ్ఞానం బ్రహ్మ, అహం బ్రహ్మోస్మి, తత్త్వమసి, అయమాత్మ బ్రహ్మ' అనే మహద్వాక్యాల సారంతో తృప్తి చెందక, వీటికి అతీతంగా బ్రహ్మమొకటి ఉండి ఉండవచ్చుననే ఉద్దే శంతో సద్గురు అన్వేషణ కోసం దేశాటనను ప్రారంభిం చారు. అదే సమయంలో పండరీపుర క్షేత్రంలో సద్గురు శ్రీధరస్వామిని సేవించి, ఆ స్వామి కృపచేత 'స్వరం అచలం, అది నిరాకారం, నిరామయం' అని తెలుసు కున్నారు. పరబ్రహ్మ స్వరూపం బట్టబయలని, పరమపదం స్వచ్ఛమైందని గ్రహించి అచల సిద్ధాంతమనే ఆధ్యాత్మిక తత్త్వాన్ని రూపొందించారు. పండిత పామరులకు సైతం అందుబాటులో ఉండేటట్లుగా అతి సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా శ్రీమద్రామడుగు శివరామ దీక్షితులు గురు స్థానాన్ని వహించి, శిష్యకోటికి జన్మ రాహిత్యానికి సంబంధించిన అచల తత్త్వాన్ని బోధించారు. అప్పటి నుండి అచల తత్త్వం అనేక ప్రాంతాలలో విస్త రించి సాంస్కృతిక చైతన్యాన్ని కలిగించింది. సామాజిక పరివర్తనకు నాంది పలికింది. స్వచ్ఛమైన దార్శనిక తత్త్వాలో ఇది ఒక ఆధ్యాత్మిక ఉద్యమశాఖగా వెలు గొందింది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో శివ రామదీక్షిత అనుయాయులు అధికంగా ఉన్నారు. అచల సిద్ధాంత నేపథ్యాన్ని అనుసరించి సంప్రదాయ రచనలు చేశారు. శతకాలు, కీర్తనలు, తత్త్వగీతాలు, ఉపదేశాత్మక బోధ పాఠాలు అనేకం తెలుగు సాహిత్యంలో స్థానం కల్పించుకున్నాయి. ఆ సందర్భంలోనే కపిలవాయి లింగమూర్తి ప్రచురించిన అచల తత్త్వ పరిష్కరణలను అధ్యయనం చేయవచ్చు. శతాధిక గ్రంథకర్త కపిలవాయి లింగమూర్తి.

వారు పరిష్కరించిన గ్రంథాలలో అచలానందం, ఆత్మైకబోధ, మనోబోధ శతకం, గురుభజన కీర్తనలు, మనో బుద్ధిర్వికాసం వంటివి అచల సిద్ధాంతానికి చెంది నవి. ఇది అద్వైతం, విశిష్టాద్వైతం, ద్వైతం, శుద్ధాద్వైతం, సత్యాద్వైతం, నింబాద్వైతం, త్రైతం, కర్మ, జ్ఞాన, ధ్యాన, భక్తి యోగాలకు అతీతమైంది.

అచల పరిపూర్ణం ఒక స్వచ్ఛమైన సిద్ధాంతం. 'అచలం' అనగా చలనం లేనిది, కదలనిది, చలించనిది, స్థిరంగా ఉన్నది. 'పరిపూర్ణం' అనగా నిండుగా ఉన్నది. అంతటా స్వచ్ఛమైంది. పూర్ణం కంటే కూడా దృఢంగా ఉన్న నిండైనది. స్పష్టమైన అర్థ వివరణతో గల అచల సిద్ధాంతం ఒక భ్రాంతి రహిత సిద్ధాంతం. లేని మాయా / ఎఱుక అనేది భ్రాంతి సహిత సిద్ధాంతం. గురుతు లేనిది గురుపదం. గురుతు రహితమైంది. లేని మాయా / ఎఱుక. సూర్యో దయం అయితే చీకటి ఎలా లేకుండా పోతుందో గురు బోధ వల్ల లేని మాయా / ఎఱుక లేకుండా పోతుంది. సచల మతాలు, సచల సిద్ధాంతాలు గురుతు సహిత మైనవి. అచల తత్త్వం గురుతు లేనిది. సాధనారహిత మైంది. అచల సిద్ధాంతం మూడింటిని గూర్చి తెలుపు తుంది. 1. అచలం, 2. ఎఱుక, 3. జగత్తు. ఎప్పటికీ ఉన్నది అచలం. ఎప్పుడూ లేనిది ఎఱుక. కల లాంటిది జగత్తు.

కపిలవాయి లింగమూర్తి పరిష్కరించిన గ్రంథంలో 'అచలానందం' పరిపూర్ణమైంది. 'అచలానందం' ఆత్మ రామాయణం సహితం. అచలానందం గ్రంథకర్త చేపూరి లక్ష్మయాచారి. ఇది ఆధ్యాత్మిక సూచిక కాల జ్ఞాన సభలో 2003 జూలై నుండి అక్టోబర్‌వ వరకు నాలుగు సీరి యల్స్‌గా ప్రచురించబడింది. ఇందులో కపిలవాయి లింగ మూర్తి 'విశ్వకర్మ' వంశానికి చెందిన చరిత్రను చేర్చారు. విశ్వకర్మలు అంతారం, చేపూరి గ్రామ నివాసులుగా వ్యవహారంలో ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని బల్మూరు మండలంలోని అంతారం గ్రామం ఒకటి అయితే; మహబూబ్‌నగర్ జిల్లాలోని గంగాపురం (చేపూరి) గ్రామం మరొకటి. ఈ పుస్తకంలో అంతారం గ్రామ విశేషాంశాలు ఉన్నాయి. ఈ గ్రామం చోళుల కాలం నుండి ప్రసిద్ధిగాంచినట్లుగా చరిత్రలో ఉంది. అప్పుడు రెండు మూడు వందల విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. అక్కడ 'గోదలు' అనే ప్రాంత సమీపంలో 'ఇనుప ఖనిజం' లభించేదట. కత్తులు, బల్లెములు, బరిసెలు తయారుచేస్తూ విశ్వకర్మలు జీవనం సాగించే వారట. చేపూరి వంశ విశేషాంశాలను కూడా ఈ పుస్తకంలో చేర్చారు. చేపూరి అంటే మత్స్యపురి. చేప+ఊరు కలిపి చేపూరిగా స్థిరపడినట్లు తెలుస్తుంది. మత్స్యపురమే గంగాపురంగా వ్యవహారంలోకి వచ్చింది. అక్కడ చెన్నకేశవ క్షేత్రం ఉండేది. ఇది పశ్చిమ చాళుక్యులకు ప్రసిద్ధి. చేపూరి వారి వంశానికి మూల పురుషుడు గంగాపురి. అతని తర్వాత చెన్నయ్య చెన్నయ్యకు ఏడుగురు కొడుకులు నారయ్య, పాపన్న, ఛత్రన్న, గంటన్న, ముత్తన్న, కేశన్న, అయ్యన్న. ఇందులో ముత్తన్న సంతతి రామయ్య, తర్వాత తరాలకు చెందినవారు ఛత్రయ్య, ఎల్లయ్యలు. ఎల్లయ్య కుమారుడే పెద్ద లక్ష్మయ్య. తర్వాతి కాలంలో లక్ష్మయ్య పేరుతో ఉండడం వల్ల ఈ గ్రంథకర్తపేరు పెద్ద లక్ష్మయా చారిగా వ్యవహరింపబడింది. కపిలవాయి లింగమూర్తి గ్రంథకర్తను గూర్చి, వారి వంశ విశేషాలను గూర్చి సవిస్త రంగా పరిష్కరణ వాక్యాల్లో చేర్చారు.

పెద్ద లక్ష్మయాచారి ఆత్మ రామాయణం మొదటగా చెప్పి, తరువాత అచలానందం గూర్చి విశ్లేషించారు. పెద్ద లక్ష్మయాచారి చెప్పిన ఆత్మ రామాయణం అంతకు ముందు గుజ్జల నారాయణదాసు చెప్పిన ఆధ్యాత్మ రామా యణానికి సవరణ. ఆధ్యాత్మ రామాయణ తారకామృత సారాన్ని అనుసరించి రచించబడింది. కపిలవాయి లింగ మూర్తి ఈ పుస్తకంలో రామాయణాలకు సంబంధించి పూర్వ జ్ఞానాన్ని కలిగించారు. వాల్మీకి రామాయణం మొదటిది. దీని తర్వాత 500 సంవత్సరాలకు ఆధ్యాత్మ రామాయణం వెలిసింది. ఇందులో ఒకటి విశ్వామిత్రుడు రచించారని చెబుతారు. తర్వాత వశిష్ఠ రామాయణం. దీనినే జ్ఞాన వాశిష్టం అంటారు. వశిష్ఠ మహర్షి శ్రీ రామ చంద్రమూర్తి సంవాదం ఇందులో ఇతివృత్తం. ఆత్మ

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


రామాయణం చివరిది. జ్ఞాన వాశిష్టం నుండి పుట్టినదే ఆత్మ రామాయణం. గుజ్జల నారాయణదాసు రచించిన ఆత్మ రామాయణాన్ని చేపూరి లక్ష్మయాచారి స్త్రీల పాటలు (ఆత్మరామాయణం)గా కట్టి ఈ పుస్తకంలో పొందు పరిచారు. మంజరీ ద్విపదలో 19 స్త్రీల పాటలను రచించారు.

ఈ పుస్తకంలో ఆత్మ రామాయణం, అద్వైతం, అచలం తర్వాత అచలానందం, ఎఱుక పరిస్థితి, ఎఱుక ఉత్పత్తి, ఎఱుకను విడిపించుట, ఎఱుక విడిచిన వారి స్థితి, సహజామనస్కం వంటి మంజరీ ద్విపద గేయ కృతులను చేపూరి లక్ష్మయాచారి రచించారు. అద్వైతం, అచలం మధ్య వాచకాల నిర్వచనాలను గూర్చి వివరించారు. అద్వైతం అంటే రెండూ కానిది. ఇది వస్తు వాచకం. అచలం అంటే చలనం లేనిది. ఇది స్థిర వాచకం.

అచలం ఎప్పటికీ ఉన్నది. చెప్పడానికి, చూపించడానికి వీలుకానిది. అనుభూతికి, ఊహకు అందగరానిది. తాను లేకపోవుట, లేని జాగ్రత్త నొందుట మాత్రమే పరిపూర్ణ స్థితి. అదే అచలం.

పుట్టుట గిట్టుట లేకను
పుట్టెటి గిట్టెటి యెఱుక పొడిమియు యెఱుకన్
చట్టువలె కదలకుండును
బట్టబయల్ యిట్టి దెరిగి భావింపదగునూ। యెఱుక లేక। సేవింపదగునూ।
వట్టి యాశల చార పట్టూ బడకను
యీ గుట్టూ దేరికునోట గట్టీగ దెలసూక। భావింపదగునూ। యెఱుకలేక। సేవింపదగునూ।

(శుద్ధ నిర్గుణ తత్వ కందార్థ దరువులు)

జనన మరణాలు లేనిది పరమ పదం. జనన మరణాలు పొందేది ఎఱుక. ఏమి ఎఱుగడానికి రూప నామాలు లేక ఉండేది అచలం అది స్థిరమైంది. పరిపూర్ణమైంది. ఏమి లేనిది, ఏమి కానిది, గ్రహించేది లేనిది, తెలిసిందంతా లేనిది. లేనిదంతా తెలుసుకొనేది అచల పరిపూర్ణ తత్త్వం. అందుకే 'లేనిది' అనగా ప్రకృతి. అది అసత్యం. అనిత్యం. 'ఉన్నది' అనగా బ్రహ్మం. అది సత్యం, నిత్యం. ఇంద్రియాలకు ఏదైతే తోచడం లేదో, పంచతన్మాత్రలకు ఏదైతే అందడం లేదో అదే అంతటా ఉంది. అదే పరిపూర్ణం.

సంకల్ప భ్రాంతిలో ఉన్న మానవులం సమస్త రూప నామాలతో ఎఱుకను కలిగి మరుపు చేత ఈ ప్రకృతి అంతా సత్యమని భావిస్తున్నారు. కాని మానవులు అనుసరిస్తున్న సంకల్ప భ్రాంతి అంతా కల. కల నుండి మేల్కొంటే, కల అనుభవం ఏమీ ఉండదు. కలలో తోచే జగత్తు, కలలో తోచే శరీరాలు మేల్కొన్న తర్వాత ఏమీ ఉండవు. అంటే ఈ కనిపించే జగత్తు, ఈ కనిపించే శరీరాలు కూడా కల. ఈ కల ఎలాంటిదంటే సర్వభ్రాంతి అధ్యారోషం వంటిది. భ్రాంతి సహిత విధానమంతా లేనిది. భ్రాంతి రహిత విధానమంతా ఉన్నది. ఉన్నది ఉన్నట్టు, లేనిది లేనట్లు, ఉలుకు లేక, పలుకు లేక ఉన్నదే అచలం. సమస్త రూప నామాలన్ని భ్రమ, మాయ, మరుపు, మరుపు నుండి మేల్కొని చూస్తే అంతా ఏమీ లేదు. అదే అచలం.

ఎఱుక ఎప్పుడూ లేనిది. ఎరిగేది, వినేది, చూచేది, తెలిపేది ఎఱుక. ఎఱుకంటే సంకల్పం. సంకల్పమంటే కల్పన. కల్పన అంటే లేనిది. ఎప్పుడూ లేనిది, కాని ఉన్నట్లుగా అనిపిస్తుంది. ఉన్నట్లు అనిపించేది ఎప్పుడూ లేనిది. అదే మాయ. ఈ మాయ ఎండమావుల వలె, కుంచేటి కొమ్ములవలె, గొడ్రాలి బిడ్డవలె, రజ్జు సర్ప భ్రాంతివలె, ఆకాశ పుష్పాల వలె లేకనే ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ మాయ కలలో తోచే శరీరాల వంటిది. కలలో తోచే శరీరాలకు ఎలా మూలం లేదో, ఈ కనిపించే శరీరాలకు అలా మూలం లేదు. ఈ కనిపించే శరీరంలో ఉన్న చైతన్యం కల శరీరం వంటిది. ఈ గుర్తెరిగే చైతన్యం కల శరీరం వంటిది. అందుకే కల శరీరాలకు, ఈ శరీరాలకు భేదం లేదు. 'అచలానందం'లో ఎఱుక పరిస్థితి గూర్చి గ్రంథకర్త సవివరంగా విశ్లేషించారు.

అండ పిండంబు బ్రహ్మాండంబు లెఱుకె
బ్రహ్మాది దేవతల్ పరికింప ఎఱుకె
పంచ భూతంబు ... ఎఱుకె

దండి సూర్య గ్రహ మండలంబెఱుకె
దైత్య దానవ కోటి దైవంబు లెఱుకె
అంబుధుల్ కులగిరులన్నియు ఎఱుకె
దేహేంద్రియములన్ని తెలియగా ఎఱుకె
ఇలలోన గలిగిన కులములు ఎఱుకె
వేద వేదాంగాల పాదెల్ల నెఱుకె
సతి సోదర సంసార మెఱుకె
జీవేశ్వరులనంగ క్షితిలోన నెఱుకె
సోహంబు నాత్మయు చూడగానెఱుకె (అచలానందం)

'నేను' అన్న దానిని అద్వైతం 'ఆత్మ' అని, విశిష్టాద్వైతం 'ఈశ్వరుడు' అని, ద్వైతం 'జీవుడు' అని పేర్కొన్నాయి. ఇన్ని నామాలతో ఉన్న నేను అన్న దానిని అచలం 'మాయా / ఎఱుక' అంటుంది. ఈ మాయా స్వరూపులే అందరూ. సమస్త లోకాలు, లోకేశులు, లోకస్థులు అన్నీ మాయా ఎఱుక. ఇవన్నీ సమస్త రూప నామములు కలవి. శాశ్వతం కానివి. అయినా ఇది ఉన్నట్లు అనిపిస్తున్నది. ఈ ఎఱుకయే మాయా. ఈ ఎఱుకయే మాయ. ఈ ఎఱుక జాగ్రత లేక అజాగ్రత అన్న మరుపులో నిలిచి ఉంటుంది. ఈ మరుపులోనే తన్ను తాను మరిచి ఈ మరుపులోనే సమస్త కర్మలు చేసి, ఈ మరుపులోనే ఒక శరీరాన్ని వదిలి ఈ మరుపులోనే వేరొక శరీరంలో జన్మించి, మళ్ళీ ఈ మరుపులోనే కర్మలను అనుభవిస్తూ ఉంటుంది. ఈ మరుపు ఎంత వరకు ఉంటుందంటే ఎఱుకకు స్వజాగ్రత్త కలుగనంత వరకు ఉంటుంది. ఇది నిజమని ఎవరు భావిస్తారో వారు జన్మరాహిత్యాన్ని పొందలేరు.

చింతల తోటన యెఱుకే
చింతల పుట్టిల్లనంగ వెలసిన యెఱుకే
తంతుల పేటన నెఱుకే
పంతములకు చూడ మూల బిందువు యెఱుకే!
జగజ్జనన స్థలమన్న నెరుకే!
భ్రాంతుల కెల్లాను పట్టణమన జెల్లి
కాంతాది రూపులు గల్పించుటకు మూలబలమన్న యెఱుకే
జగజ్జనన స్థలమన్న నెరుకే!
(శుద్ధ నిర్గుణ తత్వ కందార్థ దరువులు)

సంకల్పాలకు మూలమైంది. వింతలకు పుట్టినిల్లు. పంతములకు కారణంగా సర్వరూపులలో జగత్తు అంతా తానేనని, మరియొకటి లేదని, తనకు కలిగిన మరుపుతో తాను సత్యమని భావిస్తూ ఉన్నదే లేని మాయా / ఎఱుక.

కపిలవాయి లింగమూర్తి అచల పరిష్కరణలో 'ఆత్మైక బోధ' ద్విపద ఛందస్సులో రచించబడింది. ఇందులో గురుశిష్య సంవాదం తెలుపబడింది. ఈ పుస్తకం ఫిబ్రవరి 2008లో ప్రచురించబడింది. 'ఆత్మైక బోధ' గ్రంథకర్త క్రీ.శ. 1857 పింగళ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ 14 సంపూర్ణం రోజున శ్రీ యోగానందావధూత రచించారు. వీరు నెల్లూరు ప్రాంతానికి చెందినవారు.

ఈ గ్రంథంలో గురుమతం యొక్క సోపానాలు, పంచీకరణ చక్రం, ఆకారాలు, అధిదేవతలు, వర్ణాలు, సృష్టి లక్షణం, మహావాక్యాలు, నేత్ర వివరం, అక్షి పురుష వివరం, శ్రుతి వాక్యాల వితరణ మొదలైన అంశాలను ప్రచురించారు. ఇవన్నీ వ్యాస రూపంలో ఉన్నాయి. ఈ తత్త్వ దర్శనానికి సాంఖ్యం, తారకం, అమనస్కం, అచలం అనే నాలుగు సోపానాలున్నాయి. భర్త తన భార్యకు బోధన చేసినట్లు వస్తువును మలచడం ఈ గ్రంథంలో ఒక నూతన ప్రక్రియ. ఈ విషయాలన్ని వచనంలో ఉండగా; తర్వాత ఆత్మైక బోధ ద్విపదలో రచించబడింది.

మొట్టమొదట యోగానందావధూత ఈ ఆత్మైక బోధలో గురుస్తుతి చేశారు. వీరి గురువుగారు చింతల లింగావధానులు. ఇందులో అవతారిక, గురుసేవా విధానం గూర్చి తెలుపబడింది. 'సాంఖ్య విచారం' ఈ పుస్తకంలో విస్తృతంగా యోగానందావధూత చేశారు. అగ్ని పంచకం జ్ఞానేంద్రియాలకు అనువైంది. వాని అధిపతులు శ్రోత్రం, ...క్కు, చక్షువు, జిహ్వ, ఘ్రాణం, పృథివీ పంచకం కర్మేంద్రియాలకు అనువైంది. వాని అధిపతులు వాక్కు, పాణి, పాదము, గుహ్యము, గుదము, ఉదక పంచకం అంతరింద్రియాలకు అనువైంది. వాని అధిపతులు శబ్దం, స్పర్శం, రూపం, రసం, గంధం. వాయు పంచకం అధిపతులు సమానం, వ్యానం, ఉదానం, ప్రాణం, అపానం. ఆకాశ పంచకం అధిపతులు జ్ఞానం, మనస్సు, బుద్ధి,

చిత్తము, అహంకారము. పంచేంద్రియాలు : ఆకాశం, వాయువు, అగ్ని, ఉదకం, పృథివి. కవి సాంఖ్య విచారం చేస్తూనే తారక లక్షణ, శాంభవీ ముద్రాలక్షణ, సృష్టి విధానం, పంచ భూత వర్ణాలు, మహా వాక్యాల నిర్ణయం అద్భుతంగా చేశారు.

అండ పిండ బ్రహ్మాండాల ఉత్పత్తి సాంఖ్యంలో చెప్పబడుతుంది. సృష్టి విధానం 'బ్రహ్మరో అవ్యక్తం। అవ్యక్తోమహత్। మహత్ మదాహంకార। మదాహంకారో పంచతన్మాత్రాది। పంచతద్మాత్రో పంచభూతాని। పంచ భూతేభ్యో సర్వం జగత్' అని తెలుపబడింది. ఇది జగత్తు ఆవిర్భావ క్రమం. బ్రహ్మం నుండి అవ్యక్తం (మూల ప్రకృతి). అవ్యక్తం నుండి మహత్తు. మహత్తు నుండి అహంకారం, అహంకారం నుండి పంచతన్మాత్రలు, పంచ తన్మాత్రల నుండి పంచభూతాలు, పంచభూతాల నుండి జగత్తు సృష్టించబడిందని సాంఖ్యం చెబుతుంది.

ఈ జగత్తు ఉన్నట్లు ఇదే సత్యమని, ఇదే నిత్యమని అనిపిస్తుంది. ఈ లేని జగత్తు కేవలం భ్రమల చేతనే సత్యంగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ కనిపించే శరీరాలకు మూలం ఉన్నట్లు చెప్పడం కేవలం భ్రమ. స్వప్నంలో దేహాలకు మూలం లేనట్లు ఈ గుర్తెరిగే దేహాలకు మూలం లేదు. దేహి (ఆత్మ) కలది మేడిపండు వంటిది. దేహిని కలిగిన దేహం పరా ప్రకృతికి చెందిన వేపకాయ వంటిది. దేహి దేహములు సత్యమని భావించడం భ్రమ. అలాంటి వారు ఎన్నటికీ గురుపదం ఎరుగరు.

ఈ జగత్తు కల జగత్తు. ఈ గుర్తెరిగే దేహాలు కలలో కనిపించే జగత్తుకు జాగ్రత్తలో గుర్తెరిగే జగత్తుకు తేడా లేదు. ఈ పూర్ణ సిద్ధాంతం తెలియని వారందరు నిద్రా వస్థలో కనిపించిన జగత్తు మేల్కొన్న తర్వాత ఏమీ లేదని గ్రహించి కూడా ఈ గుర్తెరిగే జగత్తును మాత్రం సత్యమని భ్రమిస్తారు. కాని కలలో కనిపించే జగత్తు బాహ్య జగత్తు. బాహ్య జగత్తులో గుర్తెరిగే జగత్తుకు తేడా ఏమీ లేదని తెలుసుకోవాలి. కల జగత్తు వంటిదే ఈ గుర్తెరిగే జగత్తు. కాని ఈ జగత్తు సత్యంగా అనిపిస్తుంది. ఈ మరుపు అనే అజాగ్రత్త వల్ల సమస్తం సత్యమని అనిపిస్తుంది. అందుకే ఎఱుక భావాన్ని తెలుసుకొని భ్రాంతి రహితం కావాలని అచల తత్త్వం బోధిస్తుంది. చరాచర సృష్టి విధానం ఎరుక స్వభావానికి చెందింది.

ఈ సందర్భంలోనే వేద వాక్యాల విశిష్టతను గూర్చి తెలియజేశారు. ఋగ్వేదం-ఐతరేయోపనిషత్తులోని ప్రజ్ఞానం బ్రహ్మ, యజుర్వేదం- బృహదారణ్యకో పనిషత్తులోని అహం బ్రహ్మాస్మి, సామవేదం - చాందో్య గోపనిషత్తులోని తత్త్వమసి, అథర్వవేదం- మాండుక్యో పనిషత్తులోని అయమాత్మ బ్రహ్మ అనే మహావాక్యాల స్వరూపాల గూర్చి వివరించారు.

'ఆత్మైకబోధ'లో యోగానందావధూత రచించిన సాంఖ్య విచారానికి చెందిన ద్విపద ఇది.

సుర చిర లోహిత శుక్ల కష్టములు
నెరి నీలమై యుండు నీలంబు గూడి
నాలుగు వర్ణముల్ నాక్షరమందు
నీలములో నున్న నిజతటి త్కాంతి
జీవాక్షరంబని చింతింపబడును
ఈ విధంబున శ్రుతి యెరుగంగ జెప్ప
నీల తోయత మధ్య నిదిగాక మరియు
అలర హిరణ్య వర్ణామ శ్రుతియు
మొర పెట్టు చుండును ముదితరో వినవె
అరసి నీకొక సమ్మతదియు జెప్పెద
పరగ కృష్ణచ్ఛాయ ప్రకృత్యక్షరంబు
గలపుర్ష కృష్ణసం గళమని శృతియు

(ఆత్మైక బోధ)

'మనోబోధ శతకము' ఏప్రిల్ 2010లో కపిలవాయి లింగమూర్తి పరిష్కరించారు. గ్రంథకర్త గురవయకవి. వీరిది వీరాత్రేయ గోత్రం. దత్త యోగీంద్రాల సంప్ర దాయం. వీరిది లక్నవరం నివాసం. పూర్వ నామం పెనుమళ్ళ. ద్వైతాద్వైత ప్రతిపాదితమైంది 'మనోబోధ శతకము'. ఈ పరిష్కరణ గ్రంథానికి దండరుల శ్యాంసుందర్ ముందుమాట వ్రాశారు. దీనిని వారు నివేదనగా తెలియజేయడం విశేషం. ఇందులో కవి జననం విశేషాలు, పాండిత్య విలువ, గొప్పతనం, అసలు

గురువయ కవి శతకంలో ప్రయోగించిన ప్రత్యేక శబ్ద జాలం, క్రియలు, యణాదేశం, దేశీయ యాశులు, సామెత, జాతీయాలు అర్ధ వివరణలతో తెలియజేశారు.

ఈ శతకంలో మొత్తం 102 పద్యాలున్నాయి. శార్దూల మత్తేభాలతోనే ఈ పద్యాలన్నీ రచించబడ్డాయి. అచల తత్త్వాన్ని నిర్దేశించే పద్యం ఇది.

మ. పరిపూర్ణ్ణండ మృత ప్రదాత పరమ బ్రహ్మంబు
గల్గంగనిన్
మరుగన్న కీటు బుద్ధి బుట్టె తగు నామత్రంబునీ
బుద్ధిము
న్నరయన్ నిక్కమె గ్రుడ్డికంతటికిని మంట్యద్దంబనే
సామ్యమున్
పరసం బిట్లక నైన నెంచి మనసా సర్వేశు చింతిం
చుమా!

(మనోబోధ శతకము)

అచలతత్త్వం సాధన చతుష్టయ సంపత్తిని అభ్యసన కావిస్తుంది. 1. నిత్యానిత్య వస్తు వివేకం, 2. ఇహ మూత్రార్థ ఫల భోగ విరాగం, 3. శమాది షట్క సంపత్తి, 4. ముము క్షత్వం. ఈ సాధన భ్రాంతి రహిత స్థితిని తెలుపుతుంది.

'గురుభజన కీర్తనలు' జనవరి 2009లో కపిలవాయి లింగమూర్తి ప్రచురించారు. అచల సిద్ధాంత వేత్తలు తత్త్వాలు రచించడం వ్యవహారంలో ఉంది. బోధనతో పాటుగా అచలగురు భజన కీర్తనలు రచించారు. నాగర్ కర్నూలు జిల్లాలోని తూడుకుర్తి గ్రామానికి చెందిన చిగుళ్ళ పల్లి సుశీలమ్మ ఈ గురుభజన కీర్తనలను రచించారు. 1988 తర్వాత సుశీలమ్మ పతి వియోగాన్ని అనుభవిం చింది. అప్పటి నుండి అచల తాత్త్విక కీర్తనలు అల్లడం మొదలుపెట్టారు. సుశీలమ్మ తండ్రి వల్లంకొండ మల్లయ్యగారి మీద అమితమైన గౌరవభావం కలది. అందుకే ఈ పుస్తకంలో కపిలవాయి లింగమూర్తి వల్లం కొండ మల్లయ్యగారి జీవిత చరిత్రను, వంశావళిని సంగ్ర హంగా తెలియజేశారు. ఈ పుస్తకంలో మొత్తం 60 కీర్తనలు ఉన్నాయి. చిగుళ్ళపల్లి సుశీలమ్మ ఆశువుగా, అలవోకగా వల్లెవేసే కీర్తనలను కపిలవాయి లింగమూర్తి పరిష్కరణ చేసి ప్రచురించారు. వీటికి మందడి సుబ్బారెడ్డి, కొత్త రామచంద్రయ్య, బండారు బుచ్చిరెడ్డి తాళయుక్తం చేర్చారు. ఇవన్నీ ఆటతాళం, ఆదితాళం, ఏకతాళం, జుల్వ తాళంలో కూర్చబడ్డాయి. సుశీలమ్మ మౌఖిక సంకీర్తనా చార్యులుగా ప్రసిద్ధి పొందారు.

తెలంగాణలో సంకీర్తనాచార్యుల సంఖ్య అధికంగానే ఉంది. భజన కీర్తనలు ముక్తి మార్గాన్ని నిర్దేశిస్తాయి. సంకీర్తనల ఆవశ్యకతను గుర్తించిన ఎందరో కవులు రాగ, తాళ, లయబద్ధమైన పాటలను రచించారు. కీర్తనం అంటే పాట. పాటకు పరవశించని హృదయం ఉండదు. రాగ బద్ధమైన, భావయుతమైన పాట ఎనలేని గౌరవాన్ని పొందుతాయి. అచలంలో గురుతత్త్వ కీర్తనలు కూడా అనేకం వెలిశాయి. చిగుళ్ళ సుశీలమ్మ నుడివిన గురుభజన కీర్తనల్లో ఒకటి.

ఏకతాళం
మూడు దినాల ముచ్చటరా
యిది ముక్తికి దారి కనుగొనరా
తూడుకుర్తిలో నిలిచిన వాని
వేడుకొంటె అది తెలుపునురా
కుల గోత్రములు జూడకురా
గురుడె దైవమని నమ్ముమురా
దార పతాదులు ఎవ్వరురా
నీ ద్రవ్యము గోరే వారలురా
తూరుపు దివ్వె నిలిచెనురా
పడమటి మోమై పిలువుమురా
చల్లని తండ్రి అతడురా
శాంత మూర్తియై నిలిచెనురా
కాంతిబింబమై ఉన్నడురా
కరుణా చరణము జూపునురా
ఇతరుల సంపద గోరకురా
యిచ్చేవాడు అతడేరా

(గురుభజన కీర్తనలు)

కపిలవాయి లింగమూర్తి మనోబుద్ధిర్వివాదము (పరమపద సోపాన మార్గం) అనే అచల విచార గ్రంథాన్ని

పరిష్కరించారు. దీనిని చిత్రభాను కార్తీక 2002లో ప్రచురించారు. దీనిని అమరాబాదుకు చెందిన చేపూరి పెద్ద లక్ష్మయ్య రచించారు. ఈ పుస్తకంలో శ్రీ చేపూరి పెద్ద లక్ష్మయ్య జీవన విశేషాలు తెలిపారు. మీ జ్యోతిష్యంలోనే గాక వైద్యంలో, వేదాంతంలో ప్రావీణ్యులు. ఇందులోనే 'మనమతాలు-అచలం' అనే విషయాలను కపిలవాయి లింగమూర్తి పొందుపరిచారు. 22 విషయాలకు సంబంధించిన లక్షణాలను పద్యరూపంలో రచించారు. వీటన్నింటికి కపిలవాయి లింగమూర్తి చక్కని వ్యాఖ్యను చేశారు. కర్మయోగ, జ్ఞానయోగ, భక్తియోగ, వైరాగ్యయోగ లక్షణాలు, ఆచార, సదాచార, దురాచార లక్షణాలు, గురు, శుశ్రూష, సత్కర్మ, అహింస గాయత్రి, శమాది షట్క, రాజయోగ, సాంఖ్యయోగ, పంచీకరణ, సూక్ష్మ శరీర, కారణ శరీర, పరమాత్మ, అమనస్క, సుగుణ, తారక, ఎఱుక, నిర్గుణ లక్షణాలను ఈ పుస్తకంలో విపులంగా చర్చించబడ్డాయి.

సీ. వరున నిత్యానిత్య వస్తు వివేకంబు
గలిగి యుండుట యొండు ఘనముగాను
మూత్రవమనా విష్ఠముల కానలేనట్లు
నిహస్వర్గ భోగేచ్ఛలేని దొకటి
సతతంబు శమాది షట్కను సంపత్తి
నలువొందు చుండెడు నదియు నొకటి
మోక్షంబు కొఱకు నుపేక్షించుటయముము
క్షత్వంబు నొకటియు నరదినట్టి
సాధన చతుష్టయంబుల సంభవించు
నరుడె యధికారి మోక్షంబునకును నర్వుడు
(మనోబుద్ధిర్వివాదము)

తెలంగాణ ప్రజలకు ఆధ్యాత్మిక భక్తి భావాలు అధికం. జరామరణ పీడనలను తొలగించుకోవడం కోసం మోక్ష మార్గాన్ని అన్వేషించారు. అంతర్ముఖమైన సాధనా ప్రవృత్తిని అనుసరించారు. గృహస్థ జీవనంలోనే ఉండి యోగులుగా తమ జ్ఞానాన్ని సమాజపరం చేయడానికి ప్రయత్నించారు. తెలంగాణ జీవన శైలిని అధ్యయనం చేసిన తత్త్వ బోధకులు లౌకిక జీవన పోరాటాల నుండి ముక్తిని పొందే శాంతి మార్గాన్ని ఉపదేశించారు. తెలంగాణ విభిన్న రాజకీయ, చారిత్రక, సామాజిక పరిస్థితుల కారణంగా అచల తత్త్వం అనువైన సిద్ధాంతంగా విలసిల్లింది. అచల తత్త్వ గురువు రచించిన ఎన్నో రచనలు ఇంకా వ్రాత ప్రతులలోనే ఉన్నాయి. అజ్ఞాత కవులు రచించిన అచలతత్త్వ రచనలు ఇంకా ప్రచురణకు నోచుకోలేక పోయాయి. ఇప్పటికీ చాలా బోధనలు, కందార్థదరువులు, తత్త్వగీతాలు మౌఖిక రూపంలోనే ఉన్నాయి. కపిలవాయి లింగమూర్తి అచల గురువులతో అనుబంధం ఎక్కువ. అచల సిద్ధాంతంలోని తాత్త్వికతను గూర్చి కూలంకుషంగా తెలిపినవారు. శతాధిక గ్రంథాలను రచించి ప్రచురించే క్రమంలోనే అనేక పుస్తకాలను పరిష్కరించి సంపాదకత్వం వహించారు. అందులో కపిలవాయి లింగమూర్తి ప్రచురించిన అచల తత్త్వ పరిష్కరణలు ఉత్తమమైన ఆధ్యాత్మిక మార్గాన్ని నిర్దేశిస్తున్నాయి.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# కాకిపడిగెల వారి కళా ప్రదర్శన

- ఉప్పు కనకయ్య, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్, తెలంగాణ.

కాకి పడిగెలవారు ఉప కులమునకు చెందిన వృత్తి కళాకారులు. వీరు ముదిరాజ్ కులము వారికి ఉప కులస్తులయిన పాండవ కథకులు. వీరు తరతరాల నుండి ఈ కళా ప్రదర్శనమునే నమ్ముకొని, కళారూపాన్ని కాపాడుకుంటూ బ్రతుకు జీవనం గడుపుతున్నారు. వీరిక కళా తృష్ణ, కళా ప్రదర్శన అపురూపమైనది. నేటి తరం వారు కళల పట్ల ఆసక్తిని కనబర్చలేకపోయినా కూడా వారి తర్వాత తరం వారి చేత కూడా ఈ కళా ప్రదర్శన నిలవాలనే తపన కూడా వారిలో కనబడుతుంది. కళా ప్రదర్శన ఇవ్వడంలో ఒక నైపుణ్యం సంపాదించేందుకు గాను, వీరి పిల్లలను కూడా వెంట తీసుకొని వెళ్ళి కళా ప్రదర్శనలు ఇవ్వడం మనం గమనిస్తాం. పిల్లలు కూడా వారికి గల మక్కువ ప్రకారంగా కళా ప్రదర్శన ఇవ్వడం లోని మెళకువలను నేర్చుకుంటారు. తెనుగు లేదా ముదిరాజు కులం వారు కూడా వీరిని ఆదరిస్తూ, కళా ప్రదర్శనలను తిలకిస్తున్నారు. ప్రదర్శనలను ఇస్తూ ఆనందంగానే జీవితాన్ని గడుపుతున్న ఈ కాకిపడిగెల వారి కళా ప్రదర్శన ద్వారా ప్రేక్షకులకు లాభం కలుగుతుంది. ముఖ్యంగా ప్రేక్షకులకు ఆనందంతో పాటు, లౌక్యం, విజ్ఞానం, తాత్త్వికత, ఆధ్యాత్మికత వంటి అనేక ప్రయోజనాలు ఒక ప్రదర్శనను తిలకించడం ద్వారా సమకూరుతాయి. ఇంత గొప్ప విషయమైన కాకిపడిగెల వారి కళా ప్రదర్శన గురించి పాఠకులకు తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

ప్రదర్శనల కోసం వీరికి హక్కు గల గ్రామంలో దిగిన తర్వాత ముదిరాజు లేదా తెనుగు కుల పెద్దమనిషి వద్దకు వెళ్ళి తాము వచ్చిన విషయం చెబుతారు. ప్రదర్శనకు ముందు, ప్రదర్శన సమయంలో, ప్రదర్శన తర్వాత కూడా తమకు కావాల్సిన వసతి సౌకర్యాలను అడిగి పొందుతారు. కథా ప్రదర్శనలకు అనుమతి దొరికిన తర్వాత వారు పొందవలసిన త్యాగం, పైసలను గురించి మాట్లాడుకొని, ఒప్పించుకుంటారు. ప్రదర్శనలు ముగిసిన అనంతరం కొన్ని రోజుల పాటు ఆ గ్రామంలోనే ఉంటారు. కులం వారు లేదా తెనుగు కుల పెద్ద నిర్ణయించిన కథలను చెప్పడానికి సిద్ధంగా ఉంటారు. వారు కోరుకున్న పాండవుల ఇతివృత్త కథలను చెప్పి, ప్రేక్షకులను ఆనంద పరుస్తారు. కథ చెప్పడానికి కావాల్సిన సంఖ్య గల కళాకారులు అందుబాటులో లేకపోతే గుంపులో పెద్దవారు, ముదసలి వారైన సందర్భంలో వారి చుట్టరికంలోని మరో కళాకారున్ని రప్పించుకొని కథలను చెప్పుతారు. కథలను చెప్పడానికి తీసుకోదలచిన "త్యాగం" రూపాయలను నిర్ణయించుకున్న తర్వాత, ఒక మంచి రోజున కథను చెప్పడం ప్రారంభిస్తారు. వీరు సాధారణంగా కథలను పగటి పూటలలోనే ఎక్కువగా చెబుతారు. ఉదయం పది గంటల సమయంలో కథను ప్రారంభించి, సాయంత్రం అయిదు గంటల వరకు కథ చెప్పడాన్ని ముగిస్తారు. కొన్ని గ్రామాలలో ప్రేక్షకులు పగలు పనులకు వెళ్తారు కాబట్టి ముదిరాజుల కోరిక మేరకు రాత్రి పట కూడా కథలు చెప్పుతారు. రాత్రి కథలను చెప్పితే రోజు విడిచి రోజు కథలను చెబుతారు. విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలలో కథలను పగటి పూటనే చెప్తుంటారు. పటం సహాయంతో చెప్పే కథలు ఎక్కువగా పగటి పూటనే ప్రదర్శిస్తూ ఉంటారు. అయితే వీరి కళా ప్రదర్శనలు మనకు మూడు సందర్భాల్లో కనిపిస్తుంటాయి. తమకు హక్కు గల గ్రామాలకు మూడు సంవత్సరాలకు ఒక మారు వెళ్ళి త్యాగం తీసుకొని కథలను చెప్తుంటారు. అలాగే ముదిరాజు కుటుంబాలలో ఎవరైనా చనిపోయినప్పుడు ఆ కుటుంబం వారి కోరిక మేరకు మాసికము రోజున కథను చెప్తుంటారు. ఇంకా త్యాగం కథలు చెప్పడం అయిపోయిన తర్వాత కూడా తెనుగు కులంలో ఎవరైనా తమ కోరిక మేరకు కథలను చెప్పమంటే చెబుతారు. ఇలా మూడు రకములయిన సందర్భాల్లో వీరి కళా ప్రదర్శనలను మనం తిలకించగలం.

త్యాగం తీసుకొని చెప్పే కథలు సుమారుగా అయిదు రోజుల పాటు చెబుతారు. ముదిరాజుల కోరిక మేరకు పదిహేను రోజుల పాటు చెప్పిన సందర్భాలు కూడా ఉంటాయి. పాండవుల ఇతివృత్త కథలను ఘట్టాల వారీగా విభజించి, తెనుగు కులస్తులు ఎన్ని రోజులు కథలను కోరుకుంటే అన్ని రోజుల పాటు కథలను చెప్పుతూనే ఉంటారు. ఇతివృత్తపరంగా పాండవుల పుట్టుక నుండి కురుక్షేత్ర యుద్ధం వరకు అవసరమైతే మహాప్రస్థానం వరకు కథా ఇతివృత్తాలు కొనసాగుతూనే ఉంటాయి. కథలన్నీ చెప్పడం పూర్తయిన తర్వాత "పెద్దమ్మ తల్లి" పండుగను చేస్తారు. పెద్దమ్మ తల్లి ముదిరాజుల యొక్క కుల దైవం. కథలను చెప్పేటప్పుడు పాండవుల కథలతో పాటు తెనుగు కులం పుట్టుక ఇతివృత్తం గల కథలను కూడా చెబుతారు. ప్రధానంగా వీరు చెప్పే కథల పేర్లు ఈ విధంగా ఉన్నాయి. ముదిరాజుల కుల కథ, పాండవుల జననం కథ, ధర్మరాజు జూదం, పాండవ వనవాసం కథ, విరాటపర్వము, ద్రౌపతీ స్వయం వరం, బకాసుర వధ, కీచక వధ, గారముళ్ళకోట, సుభద్రా పరిణయం, కర్ణ కళ్యాణం, సహదేవ కళ్యాణం, గోవుల చెర, శశిరేఖా పరిణయము, సత్యనవలోక, రంభ ఊంపాల కథ, మాయా బజారు, గదా యుద్ధం, భీష్మ మరణం, భీమ విషపన్నం, పద్మవ్యూహం, దుర్యోధన మరణం, కురు క్షేత్రం, అల్లీ రాణి, లక్కా గృహం, హిడంబాసుర వధ, రాజసూయయాగం, భీమాంజనేయ యుద్ధం, శ్రీ కృష్ణ రాయభారం పై కథలన్నీ కూడా చెబుతుంటారు. పైన సూచించిన ఒక్కొక్క కథను ఒక్క రోజు లేదా రెండు రోజులు చెబుతారు. ఒక రోజు కథను చెప్పడం అనగా ఒక పగలు లేదా ఒక రాత్రి పూట కథను చెప్పడాన్ని ఒక రోజుగా భావిస్తారు. కథను చెప్పడానికి పటమును కూడా ఉపయోగిస్తారు. పటం ఆధారంగా కథాగానం చేసేఏ పద్ధతిని "పటం కథ" అని కూడా అంటారు. కుల చరిత్ర చెప్పే సమయంలో, మరియు మహాభారత ఇతివృత్త కథలను చెప్పడానికి పటాన్ని ఉపయోగిస్తారు. ఈ "పటం" పైన కుల చరిత్ర బొమ్మలు, మరియు పౌరాణిక, మహాభారత పాత్రల బొమ్మలు చిత్రించబడి ఉంటాయి. తమ గాన సరళితో పాటు పటంలోని బొమ్మలను కర్ర సహాయంతో చూపుతూ ప్రేక్షకులకు కథను విడమర్చి చెబుతారు. మనదేశంలోని వివిధ రాష్ట్రాలలో కూడా పటం కథలు చెప్పే పద్ధతులు కూడా ఉన్నాయి. పటాన్ని నకాశి వాళ్ళ చేత తయారు చేయించుకుంటారు. పటం యొక్క బొమ్మలు పాడయిపోతే ఆ పటాన్ని గంగలో కలిపి, కొత్తపటాన్ని తయారు చేయించుకుంటారు. కాకిపడిగెల వారు, ముదిరాజుల కోరిక మేరకు ముదిరాజుల వాడలోని నాలుగు బజారుల కూడలి యందున లేదా విశాలమైన ప్రదేశంలో లేదా కుల పెద్ద ఇంటి ముందు వేదికను ఏర్పాటు చేసుకుంటారు. ఎండకాలంలో అయితే ముదిరాజు వాడలోని చెట్ల క్రింద వేదికను ఏర్పాటు చేసుకుంటారు. పూర్వకాలంలో అయితే పాండవుల వలె అయిదుగురు అన్నదమ్ములు ఉన్న ఇంటిలోని వారిని అడవికి పంపించి, వేదికకు కావాల్సిన కట్టెలను కొట్టి తెమ్మనే వారు. కానీ నేటి కాలంలో ఎవరు వెళ్ళి కట్టెలు కొట్టి తెచ్చినా కూడా తెనుగు కులస్తుల సహకారంతో కాకిపడిగెల వారు వేదికను ఏర్పాటు చేసుకుంటున్నారు. అడవి నుండి తెచ్చిన కట్టెలతో నాలుగు గుంజల పందిరి వేసి, దానిపైన అడ్డంగా కట్టెలను పరిచి పైన, పక్కకు చాందినీ పరదలు లేదా షామియానా పరదలు కప్పుతారు. వేదిక వెనుక పైన ఒక కట్టెను అడ్డంగా కట్టి ఉంచుతారు. దీనిని పటాన్ని వేలాడదీయడానికి ఉపయోగిస్తారు. గత కాలంలో అయితే వేదిక పందిరిపైన తాటి కొమ్మలు కప్పి ఉంచేవారు. వేదికకు ముందర చాపలు పరచి ఉంచుతారు. వేదికకు ఒక పక్కన ఒక బల్లను వేసి ఉంచుతారు. ఆ బల్లపైన వాయిద్య కారులైన వంతలు కూర్చోవడానికి వీలుగా అమర్చుతారు. ఆ బల్లపైన హార్మోనియం, మరియు మిగితా వాయిద్య పరికరములను పెడతారు. ఈ కళా ప్రదర్శన వేదిక తూర్పు ముఖంగా గానీ, ఉత్తరం ముఖంగా గానీ ఉండేటట్లు నిర్మించుకుంటారు. నగారా, మద్దెల, డోలు, తాళాలు, హార్మోనియం, కాళ్ళ గజ్జెలు వంటి వాయిద్య కథ జరుగుతున్నప్పుడు, ద్రోణ,

భీష్మ, దుర్యోధన వంటి పాత్రలు చనిపోయినప్పుడు యాట పిల్లను లేదా కోడిని కోస్తారు. లేదా కొబ్బరికాయను కొడతారు. కీచక వధ కథలో కీచకుడు, బకాసుర వధ కథలో బకాసురుడు చనిపోతున్నప్పుడు ఆయా పాత్రలను శాంతి పర్చడానికి కొబ్బరికాయలను కొడతారు. ఇకపోతే కర్ణ కళ్యాణం, సహదేవ కళ్యాణం, శశిరేఖా పరిణయం కథలు జరిగినప్పుడు, అందులో పాత్రల పెండ్లి తర్వాత కట్నములు, చదివింపులు చేయమని కోరుతూ ప్రేక్షకుల నుండి కట్నములు, ఒసుకులు స్వీకరిస్తారు. ప్రధాన కథకుడు కథను వివరిస్తూ పోతుంటే, వంత లేదా సహకథ కుడు అవునవును, అవును అంటుంటాడు. ప్రధాన కథ కుడు వంత మధ్య సమన్వయంతో వచన సంబాషణలతో కథ కొనసాగుతూ ఉంటుంది. వచనంలో కథ కొనసాగు తున్నప్పుడు వాయిద్యకారులు వంతలుగా వ్యవహరిస్తారు. అలాగే "ధాటి"లో కూడా కథా గానం కొనసాగుతూ ఉం టుంది. ఈ ధాటిలో ప్రధాన కథకుడు పాట పాడు తుండగా, వంతలు "ఆ రామా రామా ఓ రామా" అంటుం టారు. పరికరాలను ఉపయోగిస్తూ కథలను చెబుతారు.

ప్రదర్శన కోసం ప్రత్యేకమైన వేషధారణ అంటూ ఉండదు. ప్రధాన కథకుడు తెల్ల ధోవతీ, తెల్ల అంగీ ధరించి ఉండాటు. రంగు తువ్వాల నడుక కట్టుకొని ఉంటాడు. వంతలు, సహ కథకులు, వాయిద్య కారులు తాము ధరించిన దుస్తులతోనే కథా ప్రదర్శనలో పాల్గొం టారు. వంతలుగా, వాయిద్య కారులుగా, స్త్రీ కళాకారులు కూడా కాకి పడిగెల బృందాలలో ఉన్నవారున్నారు. ప్రధాన కథకుడు వేదికపైన పటాన్ని వేలాడదీసి, పటం ముందు కొబ్బరి కాయను కొడతాడు. అలాగే పాట పాడుకుంటూ కాళ్ళకు గజ్జెలను కట్టుకుంటాడు. పటం పక్కన నిలబెట్టి ఉన్న చేతి కర్రను పెట్టుకొని మొదట గణపతి ప్రార్థన చేస్తాడు. హార్మోనియం శృతికి అనుకూలంగా రాగ యుక్తంగా పద్యాన్ని పాడుతారు. ఆ తరువాత శారదాదేవిని తలుస్తూ ప్రార్థిస్తారు. కొందరు కాకిపడిగెల వారు సరస్వతీ దేవిని స్తుతిస్తారు. వినండి జనులారా మా కథ విన సొంపుగా ఉంటుంది. మీరందరూ పాండవుల కథలు విని ఆనందించాలి. అయ్యలారా వినండి వీనుల విందు గానూ కనండి కన్నుల కింపుగాను అంటూ ప్రేక్షకులను వేడుకుంటారు. ప్రధాన కథకుడు కథా గానం చేస్తుంటే వంతలు వంత పాడుతుంటారు. వాయిద్య సహకారం అందిస్తున్న వారే వంతలుగా కూడా వ్యవహరిస్తుంటారు. సహాయ కథకులు, ప్రధాన కథకునికి ఆయా ప్రవేశ నిష్క్రమణల సందర్భంలో సహకరిస్తూ కథాగానాన్ని కొన సాగిస్తుంటారు. ప్రధాన కథకుడు కథను వచనంలో వివ రిస్తుండగా వంతలు లేదా సహాయ కథకులు, వచనానికి అనుకూలంగా ఉండే సందర్భం చూసుకొని, చాకచక్యంగా ద్వంద్వార్థాలతో కూడిన పదజాలాన్ని ఉపయోగిస్తూ హాస్యాన్ని పండిస్తారు. సమయానుకూలంగా కథా గమనంలో పాత్రల ప్రవేశ సందర్భంలో వంతలు లేదా సహకథకులు, ఆ పాత్ర యొక్క సంభాషణను కొనసాగిస్తూ కథను నడిపిస్తారు. తాగుతూ విశ్రాంతి తీసుకొంటున్న ప్పుడు సహకథకులు, ప్రధాన కథకుని పాత్రను పోషిస్తూ కథను నడిపిస్తారు. ప్రధాన కథకుడికి రెండు, మూడు రోజుల విశ్రాంతి అవసరమైనప్పుడు కూడా సహ కథకుడే రపధాన కథకుని పాత్రను పోషిస్తూ, కథా గమనానికి భంగం వాటిల్లకుండా చూసుకుంటాడు. కథకులు కథలు చెప్తున్నప్పుడు, ముఖ్యపాత్రలు, దేవుళ్ళ పాత్రలు ప్రవేశించేటప్పుడు కొబ్బరి కాయను కొడతారు. గ్రామ దేవతల ప్రవేశ సమయంలో నిమ్మకాయలను కొరికి పారే స్తారు. పద్మవ్యూహం కథలో అభిమన్యుడు చనిపోయే ముందు "యాట" పిల్లను లేదా కోడిని కోస్తారు. అదే విధంగా "కురుక్షేత్రం" కథ జరుగుతున్నప్పుడు ద్రోణ, భీష్మ, దుర్యోధన వంటి పాత్రలు చనిపోయినప్పుడు యాట పిల్లను లేదా కోడిని కోస్తారు. లేదా కొబ్బరియాను కొడతారు. కీచక వధ కథలో కీచకుడు, బకాసుర వధ కథలో బకాసురుడు చనిపోతున్నప్పుడు ఆయా పాత్రలను శాంతి పర్చడానికి కొబ్బరికాయలను కొడతారు. ఇకపోతే కర్ణ కళ్యాణం, సహ దేవ కళ్యాణం, శశిరేఖా పరిణయం కథలు జరిగినప్పుడు, అందులో పాత్రల పెండ్లి తర్వాత కట్నములు, చదివింపులు చేయమని కోరుతూ ప్రేక్షకుల

నుండి కట్నములు, ఒసుగులు స్వీకరిస్తారు. ప్రధాన కథకుడు కథాగానం చేస్తున్న సందర్భాలలో వచనం, ధాటి, దరువు, శృతి పాటల్లో కథాగానం సాగుతుంది. వచనంలో ప్రధాన కథకుడు కథను వివరిస్తూ పోతుంటే, వంత లేదా సహకథకుడు, అవునవును, అవును అంటుంటాడు. ప్రధాన కథకుడు వంతల మధ్య సమన్వయంతో వచన సంభాషణలతో కథ కొనసాగుతూ ఉంటుంది. వచనంలో కథ కొనసాగుతున్నప్పుడు వాయిద్య కారులు వంతలుగా వ్యవహరిస్తారు. అలాగే "ధాటి"లో కూడా కథా గానం కొనసాగుతూ ఉటుంది. ఈ ధాటిలో ప్రధాన కథకుడు పాటపాడుతుండగా, వంతలు "ఆరామా రామా ఓ రామా" అంటుంటారు.

వంతలు పాటను పునరావృత్తి చేస్తూ రాగయుక్తంగా పాడుతుంటారు. ఈక్రమంలో పాటకు అనుకూల వాయిద్య సహకారం అందుతుంది. కథను ఎక్కువగా నడిపించడంలో "ధాటి" ఆధారమనే మనకు అనిపిస్తుంటుంది. రాగ, తాళ విషయాలకు సంబంధించిన విషయం ఆబట్టి ప్రేక్షకులకు వినసొంపుగా ఉంటుంది. పాట పాడుతూ, ఆ రామా రామా ఓ రామా అంటూ కథా క్రమాన్ని నడుపడాన్నే ధాటి అంటారు. ఆ తరువాతది "దరువు" ఈ దరువులనే బాణి కూడా చాలా ముఖ్యమైనది. యుద్ధ సమయాల్లో ప్రమాణ విషయాన్ని వివరించడానికి కథకులు "దరువు" అనే బాణి ద్వారానే కథను వివరిస్తారు. "యుద్ధమైన" అని ప్రధాన కథకుడు అనగానే వంతలు "చాల్ బాయ్" అంటుండే విషయాన్ని దరువు అనే పద్ధతి అంటున్నాం. ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేపే సమయాల్లో కూడా దరువు అనే పద్ధతినే ఎంపిక చేసుకుంటారు. పాటలు పాడుతూ శోక రసాన్ని అద్భుతంగా పండిస్తారు. యుద్ధ సమయంలో ఆయా పాత్రలు చనిపోతున్నప్పుడు శోకరసం మూలంగా ప్రేక్షకుల కళ్ళలో నీళ్ళను మనం చూడగలం. త్యాగం కథలు చెప్పడం పూర్తయిన తర్వాత పెద్దమ్మ తల్లి పండుగను చేస్తారు. వేదిక ముందు అలికి ముగ్గురు వేస్తారు. వేదికకు మామిడాకు తోరణాలు కడతారు. ముదిరాజుల కుల పెద్ద యొక్క భార్య "బోనం" చేస్తుంది. ఈ బోనాన్ని పసుపు కుంకుమ, వేపాకుతో అలంకరించుతారు. ఘటపు కుండ లేదా కల్లు కుండ తెచ్చి అక్కడ ఉంచుతారు. కుల పెద్ద మనిషి ఈ ఘటపు కుండను ఎత్తుకుంటాడు. కొందరు కుల స్త్రీలంతా బోనాలు ఎత్తుకొని పెద్దమ్మ తల్లి ముందు పెడతారు. బోనంలోని అన్నాన్ని తీసుకొని మోదుగు ఆకు, లేదా మర్రి ఆకుపడులలో పెడుతారు. కొబ్బరికాయలు కొడతారు. కోడిపిల్లలు, యాటపిల్లలు కోసుకుంటారు. కాకిపడిగెల వారు పెద్దమ్మ తల్లి ముందు పాటలు పాడుతారు.

**ప్రార్థన :**

ఆది దేవత నువ్వేగా పెద్దమ్మ తల్లి ॥ ఆ ॥
కోడి పుంజులు నీకేగా ఆది పెద్దవ్వ ॥ కో ॥
ఊదిబత్తులు పెద్దమ్మ, గుగ్గిలం పొగలు మాయమ్మ
బుగ బుట లేపిరి మాయమ్మ
అందరి దేవత నువ్వే ఆది పెద్దమ్మ

అంటూ వీర రసంతో పాటను గానం చేస్తుంటారు. కొందరు ముదిరాజు స్త్రీలకు దేవుడు వస్తుంది. అదే విధంగా ముదిరాజు స్త్రీలు హారతి పట్టగా, ఈ కళాకారులు పాటలు పాడుతారు.

**మంగళహారతి పాట :**

"మంగళమనీ పాడరే
మాయమ్మ జననీ
తృప్తి చెందుము ఓయమ్మ
తూలుతూ ఉన్నం మాయమ్మ
మంగళమనీ పారే
మాయమ్మ జననీ"

అంటూ మంగళ హారతులు పాడుతారు. త్యాగం కథాగాన ప్రదర్శనను ముగించుతారు. ఒక వేళ పెద్దమ్మ తల్లి గుడిని కొత్తగా కడితే గుడి ముందర బోనాలు పెడతారు. అక్కడ కూడా బోనం చేయడం, మంగళం పాడడం ఉంటుంది. ఈ ప్రదర్శన అనంతరం పెద్దమ్మతల్లి పండుగరోజు తిని, తాగుతూ కార్యక్రమాలతో ముగిస్తారు.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



# సాహిత్య బ్రహ్మ అనుమాండ్ల భూమయ్య

- ముద్దిరాల సత్యనారాయణరెడ్డి, పరిశోధక విద్యార్థి తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

ఎంతో మదనపడితే తప్ప సాహిత్యం కవి హృదయం నుండి బయటకు రాదు. అలాంటి సాహిత్యాన్ని అనుమాండ్ల భూమయ్య అవలీలగా రాయగల నేర్పు ఉన్న ప్రసిద్ధ కవి. భూమయ్య కేవలం కవిత్వమే కాకుండా, తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధి చెందిన విమర్శను కూడా రాశాడు. ఆయన పరిశోధకుడిగా, కవిగా, రచయితగా, విమర్శకుడిగా, వ్యాఖ్యాతగా, విశ్లేషకుడిగా అనేక ప్రక్రియల్లో పరకాయ ప్రవేశం చేసిన ప్రసిద్ధమైన సాహిత్యానికి సృష్టించాడు అందుకే ఆయనను సాహిత్య బ్రహ్మ అని అంటున్నాను. భూమయ్యది కవితాత్మ కాబట్టి ఆయన ఆలోచనలు కవితా ద్రవ్యాల చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి కాబట్టి అభివ్యక్తి భావు కత్వంతో కూడి ఉండటం సహజం అని ఆచార్య గల్లా చలపతి అన్నారు. ఆయన విశ్లేషించిన విమర్శ రీతుల్లోను కళాత్మకత అంతర్లీనంగా ఉండి, విమర్శకు కొత్త సౌందర్యాన్ని కలిగిస్తుంది. విమర్శించడానికి ఎన్నుకున్న కావ్యమైనా, కథయైన, నవలయైన, ప్రాచీనమైన, ఆధునికమైనా వాటి ఉపరిస్పర్శనమో, పరామర్శనమో, పరిచయమో, ప్రశంసనమో చేయడు. ఆ రచనలోని అంతర్యామేమిటో పసిగట్టి ఆ మూలం గుట్టును విప్పే ప్రయత్నం చేశాడు అనుమాండ్ల భూమయ్య అని డా॥ గంగ్ర లక్ష్మణరావు అన్నారు.

ఆచార్య అనుమాండ్ల భూమయ్య కరీంనగర్ జిల్లా వెదురుగుట్ట గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు అనుమాండ్ల లసుమయ్య, శాంతమ్మలు. ఈయనకి ఇద్దరు సోదరులు, ముగ్గురు సోదరీమణులు కలరు. ప్రాథమిక మాధ్యమిక విద్యా మొత్తం కరీంనగర్‌లో పూర్తి అయిన తరువాత ఎం.ఏ. తెలుగు 1973లో ఉస్మానియా విశ్వవిద్యాల ఆర్ట్స్ కాలేజిలో పూర్తి చేశాడు. 1976లో ఎం.ఫిల్‌లో చేరి 'కొఱవి గోపరాజు కవిత్వం'పై అవార్డ్ తీసుకొని, కాకతీయ విశ్వవిద్యాలయం నుండి 1980లో నాయని సుబ్బారావు కృతులపై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. 1973లో ఎల్.బి. కాలేజ్ వరంగల్‌లో జూనియర్ లెక్చరర్‌గా చేరి అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా, రీడర్‌గా ప్రొఫెసర్‌గా 1983 నుండి 2007 వరకు పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. 2005లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకొని, 2009 జూన్‌లో పదవి విరమణ పొందారు. అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వైస్ చాన్సలర్‌గా 2008 నుండి 2011 వరకు కొనసాగారు. మొత్తం తన జీవితంలో 36 సంవత్సరాలు అధ్యాపక వృత్తిలోనే జీవనం సాగించారంటే మామూలు విషయం కాదు. ఇంకా డీన్‌గా, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్‌గా, పాఠ్యప్రణాళిక సంఘ అధ్యక్షునిగా వివిధ పదవులు నిర్వర్తించారు ఈయన మొత్తం 32 గ్రంథాలను ప్రచురించారు. ఇంకా ఏడు జాతీయ సెమినార్‌లను విజయవంతంగా నిర్వహించారు. వీరి పర్యవేక్షణలో 14 ఎం.ఫిల్‌లు, 12 పి.హెచ్‌డి పట్టాలు వెలువడ్డాయి.

ఇక అనుమాండ్ల భూమయ్య రచనలు పరిశీలిస్తే మన ఒక సాహిత్య సముద్రమే కనిపిస్తుంది. ఆయన తన జీవిత కాలంలో ఎక్కువ సంపాదన పుస్తకాలు అచ్చు వేయడానికి ఖర్చు పెట్టారు. అలుపెరగని వీరుడిలా సాహిత్య పుస్తకాల ప్రచురణ వెలువరిస్తూనే ఉన్నాడు. సూర్యుడైన అలసి అస్తమిస్తడేమో గాని భూమయ్య గారి కళానికి అలసట అంటే ఎమిటో తెలియదనే విషయం ఆయన సాహిత్య పుస్తకాలు చూస్తే మనకర్థమవుతుంది. ఆయన అనేక పుస్తకాలకు వ్యాఖ్యానాలు ముందు మాటలు రాశారు. ఎవరు అడిగినా కాదనకుండా ముందు మాట రాసే మృదుస్వభావి అనుమాండ్ల భూమయ్య. మొదట ఆయన పద్యకృతులను పరిశీలస్తే, జీవితానికి సంబంధించిన అనేక విషయాలు తెలుస్తున్నాయి. వేయి నదుల వెలుగు, వెలుగు నగల హంస, అగ్ని వృక్షాము, చలువ పందిరి, జ్వతిత కౌసల్య, త్రిజట, అరుణాచాల

రమణీయము, అమృతసేతువు మొదలైన రచనలు తెలుగు సాహిత్యంలోఎంతో ప్రసిద్ధి చెందాయి. ఒక్కొక్క రచన ఒక పురాణంలా ఉంటుంది. జీవితంలో ఉన్న తత్త్వనంత రంగరించి ఈ పద్య కృతులను వెలువరించాడు. అలాగే అష్టావక్రగీత, గురుదత్త శతకము అనే అనువాద పద్య కృతులను కూడా వెలువరించారు.

ఆయన రచనలలో పాడుకోవడానికి వీలుగా ఉండే గేయ కృతులను కూడా రాశాడు. ఈ గేయాలలలో కూడా వేదాంతానికి, జీవితానికి సంబందించి అనేక మంచి నీతులను పేర్కొన్నారు. ఆనందగీతి, శివానందగీతి, శాంత గర్భ అనే గేయ కృతులను వెలువరించాడు. అలాగే సౌందర్యలహరి గీతాలు, అపరోక్ష అనుభూతి, గేయామృత స్రవంతి మొదలైన అనువాద గేయకృతులను కూడా వెలువరించి, అనువాద సాహిత్యంలోనూ పై చేయి సాధించారు. అనువాద సాహిత్యంలోనూ మంచి మంచి రచనలను ఏరి కోరి అనువదించే వారు. నిరంతరం ఏదో ఒక వ్యాపకంగా సాహిత్య సృష్టి చేస్తున్నారు.

అనుమాండ్ల భూమయ్య గారి సాహిత్యంలో ముఖ్యంగా చెప్పుకోవలసినవి సాహిత్య పుస్తకాలు. ఈ పుస్తకాల వల్లనే ఆయన పుస్తక ప్రపంచంలో సూర్యుని వలె వెలిగిపోతున్నారు. అందరు జీవితంలో నాలుగు రాళ్ళు వేనకేసుకుంటే భూమయ్య మాత్రం నాలుగు పుస్తకాలను వెనకెసుకున్నారనేంతగా పుస్తకాల ముద్రణ కావించారు. కొరవి గోపరాజు సాహిత్య విశ్లేషణ, నాయిని సుబ్బారావు కృతులు, పరిశీలన అనే సిద్ధాంత గ్రంథాలను పుస్తకాలరూపంలో వెలువరించాడు. అక్కడి నుండి ఆయన పుస్తకాల ప్రవాహం ప్రారంభమైంది. వేయి పడగలు - ఆధునిక ఇతిహాసం, వ్యాస భారతి, ఆద్యుడు, కట్టమంచి, మాలపల్లి అభ్యుదయ మహాకావ్యం, వ్యాస భూమి, కర్పూర వసంతరాయలు కథా కళా ఘంకృతులు, తెలంగాణ భావవిపంచిక, గొలకొండ కవులు సంచిక, తెలంగాణ చైతన్య స్ఫూర్తి ప్రజల మనిషి, అంతర్వీక్షణం, నాయినితో కాసేపు, ఆధునిక కవిత్వంలో దాంపత్యం, ఆంధ్రపురాణం, భారతీయ సంస్కృతి వైభవం, వేమన అనుభావ సారం, సౌందర్యలహరి భావ మకరంధం మొదలైన పుస్తకాలనే కాకుండా ఇంకా అనేక వ్యాసాలును కూడా వెలువరించాడు. ఇంకా అనేక కవిత్వ పుస్తకాలను గేయాలను సి.డిల రూపంలో కూడా వెలువరించారు.

ఇంతటి సాహిత్య సృష్టి సహజంగా ఒక వ్యక్తి వల్ల జరిగే పనికాదు. ఒక విశ్వవిద్యాలయం చేయవలసిన పనిని కేవలం ఒక్క భూమయ్య చేశాడంటే సాహిత్యంపై ఆయనకున్న మక్కువ, ఆసక్తే ఇంత కార్యానికి పూనుకునేలా చేశాయి. సాహిత్యలోకం తనకంటూ ఒక ప్రత్యేక పాఠక లోకాన్ని కలిగి ఉన్నారు. ఆయన కలం నుండి ఇన్ని రచనలు జాలువారాయి కాబట్టి ఆయనను మనం దరం సాహిత్య బ్రహ్మ' అని కీర్తించటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మంచి సాహిత్యం మంచి సమాజాన్ని నిర్మిస్తుంది. అలాగే ఒక మంచి వ్యక్తి కలం నుండి జాలువారిన మంచి రచనలు చాలా మంది ఆదర్శంగా నిలుస్తాయి. ఆ వ్యక్తే అనుమాండ్ల భూమయ్య అనడంలో ఎలాంటి సందేహం లేదు.

## ఉపయుక్త గ్రంథాలు :

1. విమర్శ, విద్యా సార్వభౌమం
2. జ్వలత కౌసల్య
3. అరుణాచల రమణీయము
4. వ్యాస భారతి, వ్యాస భూమి.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# బి.సి. అస్తిత్వ వాదం - బహుజన దృక్పథం

**- పి. బాలాంజనేయులు,** పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

1984లో ఏప్రిల్ 14న భారతదేశంలో బహుజన సమాజ్ పార్టీ ఏర్పడిన తర్వాత సామాజిక రంగంలో 'బహుజనులు' అనే భావన బాగా వ్యాప్తిలోకి వచ్చింది. మనువాద వ్యవస్థ వల్ల కష్టనష్టాలకు గురైన షెడ్యూల్డ్‌కులాలు, షెడ్యూల్డ్‌తెగలు వెనుకబడినతరగతులను, మైనార్టీలను అందరిని కలిపి బహుజనులవుతారని బహుజన సమాజ్ పార్టీ తమ ప్రణాళికలో ప్రకటించింది. రాజకీయంగా బహుజనులంటే పై వర్గాలని ఆ పార్టీ పిలిచింది. అయితే నేడు వారందరిని అలా పిలవడం లేదు. ఒక్కొక్క అస్తిత్వ వాదంగా అవి ఛిన్నమయ్యాయి.

ప్రారంభ దశలో చూస్తే యస్.సి., యస్.టి., బి.సిలు తమ గురించి తమ కష్టాల గురించి చిక్కనవుతున్న పాట, పదునెక్కిన పాట... చిత్తరువు వంటి దళిత సంకలనాలను వెలువరించారు. అంతవరకు దళిత కవులు, బి.సి. కవులు, దళితుల పట్ల జరుగుతున్న అణచివేతను రాశారు. అయితే కంచికర్ణకోటేషు కారంచేడు, చుండూరు, పందిరి కుప్పం, వేంపెంట మొదలైన చోట్ల దళితులపై జరిగిన ఊచకోతలు దళితుల అస్తిత్వాన్ని ప్రశ్నించాయి. ఈ నేపథ్యంలో దళితుల అస్తిత్వం గురించి, ఆత్మ గౌరవం గురించి రాయడం మొదలు పెట్టారు. అలా దళితవాదం ఒక ప్రత్యేక ఉద్యమంలా ఏర్పడింది. ఈ విషయాన్ని ప్రస్తావించడానికి కారణం ఏమిటంటే తెలుగు దళిత సాహిత్య ఆవిర్భావం కాలంలో ఒక విశాల ప్రాతిపదికగా సంఘటితమైన యస్.సి., యస్.టి., బి.సి., మైనార్టీ కవులు నిర్దిష్టతల వైపు విడిపోయి చైతన్యాలవైపు సొంత అస్తిత్వాలవైపు మళ్ళాయి. ఎవరు దళితులు ఎవరు రాసింది దళిత కవిత్వం అనే విస్తృత చర్చల అనంతరం ఈ నిర్థిష్టతలు ఏర్పడటం గమనించవల్సిన అంశం. యస్.సి., యస్.టి., బి.సి. మైనార్టీలు రాసింది దళిత కవిత్వం అనే విశాలార్థం ప్రచారం జరిగింది. 'చిక్కనవుతున్నపాట' సంకలనంలో యస్.సి.ల ఊచకోతల మీద అనేక మంది బి.సి. కవులు నిజాయితీగా స్పందించి కవిత్వం రాయడం గమనించవచ్చు. అయితే అంతవరకూ ఎస్.సి.ల సమస్యలను తమగొంతుకతో పలికించిన బి.సి.లు, యస్.సి లకే కాదు తమకు సమస్యలు ఉన్నాయని వాటి గురించి తాము కూడా గానం చెయ్యవల్సిన అవసరాన్ని బి.సి. రచయితలు గుర్తించారు.

ఈ అంశంపై సతీష్ చందర్ ఆలోచనాత్మకమైన చర్చ లేవనెత్తాడు బి.సి.లు ఆకలితో చనిపోతే యస్.సి.లు అవమానాలతో చనిపోయారని చెప్తూ, తమ అనుభవాల్ని రాయవల్సిన బి.సి. కవులు, యస్.సిల అనుభవాల్ని రాసి, తమ అనుభవాల్ని దాచి పెట్టారని సతీష్ చందర్ ఆరోపించారు. పేరు చివర బ్రాహ్మణ శబ్దాలను పెట్టుకున్నా, జంధ్యాలను ధరించినా, నీచవృత్తులూ, అవమానాలు బి.సి.లకు తప్పలేదని చెప్పాడు. ఈ అవమానాల దొంతరల నుంచి ఆవిర్భవించిన బి.సి. కవులు, విమర్శకులు తమలోని పులుపును చంపుకోవాలి గాయాలను ధైర్యంగా బయటపెట్టాలి. యస్.సి.లకన్నా తాము ఒక మెట్టుపైన అనే నడమంతరపు అగ్రవర్ణత్వపు ముసుగు చించి అవతల పారెయ్యాలి. అన్న సతీష్‌చందర్ మాటలు బి.సి. కవులను పునరాలోచింపజేశాయి. ఈ నేపథ్యంలో సమాజంలో యస్.సి.లు సగభాగమైన బి.సి.లు తమ అస్తిత్వం గురించి ఆలోచించారు యస్.సి.లు దళితవాదంగా, ముస్లిం మైనార్టీ వాదంగా తమ గురించి చెప్పుకుంటే బి.సి.లు, బి.సి.వాదంగా లేదా బహుజనవాదంగా రాసుకుంటూ రావడం ప్రారంభమైంది. తరతరాలుగా బహుజనులపై ఆధిపత్యం చెలాయిస్తున్న సబ్బండ వర్ణాల గొంతుకులకు అక్షర రూపమైంది. భావ వాదం, అభ్యుదయ వాదం, విప్లవ వాదం, దిగంబర వాదం, స్త్రీ వాదం, దళిత, గిరజన ప్రాంతీయ అస్తిత్వ వాదాలు ఎలా తమ అస్తిత్వ గొంతులను పెకలిస్తూ సాహిత్య ఉద్యమాలను సృష్టించాయో బహుజన వాద

ధృక్పథంతో ఒక్కసారిగా కదిలిన కలాలే. బహుజన వాద సాహిత్య కలల రూపంగా బి.సి. వాద అస్తిత్వం సాహిత్య ఉద్యమంగా రూపుదాల్చింది.

బి.సి. వాదం ఆవిర్భావంతో తెలుగు సాహిత్యంలో బహుజన వర్గాలు తమ వేర్లను తాము వెతుక్కుంటూ సాహిత్య కోణం నుంచి ప్రశ్నల వర్షం కురిపించారు. తమ మూలాల నుంచి తమ మూల్గుల నుంచి స్వరం కదిపారు. అనేకమంది ఆర్థికంగా బి.సి.లోని అనేక కులాలు బలహీనంగా ఉన్నాయి. బి.సి.ల సంస్కృతి, కళలు మరుగున పడిన విధానం, ప్రపంచీకరణలో కులవృత్తులపై, బి.సి.ల బతుకులపై ప్రభావం చూపిన విధానం. వీటన్నింటిని బి.సి. రచయితలు కథల రూపంలో తీసుకొచ్చారు. అలాగే కవిత్వ రూపంలో వెంటాడేకలాలు - వెనుకబడిన కులాలు' అన్న బి.సి. కవిత్వ సంకలనంగా రూపుదాల్చింది. బి.సి.లకు సంబంధించి సర్వసమగ్రంగా అన్ని కులవృత్తులకు సంబంధించిన కలాలు లేకపోయినప్పటికి. బి.సి. కవిత్వంలో తొలి కవిత్వ సంకలనంగా ఈ సంకలనం బహుజన సంతకం చేసింది. ఆ తర్వాత వందలాది కవితలు బి.సి.వాదంతో ముందుకు వచ్చాయి.

అలాగే వృత్తిదారుల సాధకబాధకాలను చిత్రిస్తూ అనేక కథలు వచ్చాయి. వాటిలో కొన్నిటిని గమనిద్దాం. బాల సుధాకరమౌళి రాసిన 'మానిగంప' కథలో పారిశ్రామిక ఉత్పత్తుల మూలంగా ప్లాస్టిక్ రంగ ప్రవేశం చేసి కుమ్మరుల జీవితం ఏ విధంగా అతలాకుతలమయిందో చిత్రించడం జరిగింది. వారి వృత్తి జీవితంలో ప్రపంచీకరణ ప్రవేశించి బతుకుదెరువు లేకుండా చేసిన వైనాన్ని ఈ కథలో గమనించవచ్చును. కుండస్థానంలో అనేక రకాల ప్లాస్టిక్ వస్తువులు రావడంతో ప్రజలదృష్టి ఆ వస్తువులపై మళ్ళింది. మట్టితో తయారు చేసే వస్తువులకు విలువ లేకుండా పోయింది. ఉన్న ఊరిలో వృత్తితో అవకాశాల్లేక కుటుంబమంతా వలసవెళ్ళి బతకాల్సిన స్థితి ఏర్పడింది. ప్రపంచీకరణలో మానవుడు ఆధునికతకులోనై జీవన విధానంతో పాటు అభిరుచులు మారడంతో మట్టితో తయారు చేసే వస్తువులకు కాలం చెల్లింది. దీంతో వీరి జీవనం కష్టతమైంది. అలాగే వ్యవసాయ కార్మికుల తర్వాత గణనీయమైన సంఖ్యలో నున్న కార్మికులు చేనేత కార్మికులు మొన్నమొన్నటి దాక గ్రామసీమలో ఒక వృత్తిగా కుటీర పరిశ్రమగా కొనసాగిన చేనేత ఆధునిక నాగరికత ప్రసాదించిన భారీ నూలు వస్త్రమిల్లులతో ఎన్నో ఒడుదుడుకులకు లోనయ్యింది. ఫలితంగా చేనేత వృత్తిని నమ్ముకొని జీవికను సాగిస్తున్న చేనేత కార్మికుల కుటుంబాల జీవన స్థితిగతులు తలక్రిందులయ్యాయి. నేత పని తప్ప మరో పని చేతకాని చేనేత కార్మికుడు బ్రతుకుదెరువు వేటలో కుటుంబాలతో సహా కన్న తల్లిలాంటి సొంత ఊరును విడిచి పట్టణాలకో, నగరాలకో వలస వెళ్ళి క్రొత్త సమస్యలతో, కష్టాలతో వుంటున్నారు. అలాంటి నేపథ్యంలో వారి గురించి వచ్చిన కథ 'వలస' ఈ కథలో రచయిత రెండు తరాలకు చెందిన చేనేత కుటుంబాల వలసను గురించి వివరించారు. మొదటి తరంలో ఒక చేనేత కుటుంబం తమ స్వగ్రామంలో నేత వృత్తితో బ్రతకలేక, తాము కాపురముంటున్న చిన్న ఇంటిని నూలు వ్యాపారికి తాకట్టుపెట్టి బ్రతుకుదెరువుకై పట్టణం చేరుకుంది. ఇది రెండవ తరంలో మారుతున్న పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలు సంక్లిష్టమవుతున్న ఆర్థిక స్థితిగతులలో బ్రతుకు బండిని సజావుగా నడపలేక మరింత మెరుగైన జీవితాన్ని అన్వేషిస్తూ పట్టణం నుండి నగరానికి వలస వెళ్ళింది. ఈ కథ వలసలోని పరిణామ క్రమాన్ని చక్కగా ప్రతిబింబించింది. వలస అనేది కేవలం వ్యక్తిగత సమస్యగా కాక ఒక సామాజిక సమస్యగా భావించి ఆ సమస్య వెనుక నున్న సాంఘిక, ఆర్థికశక్తులను రచయిత తన కథలో చర్చించాడు. పాఠకులకు వలస సమస్యను గురించి సంపూర్ణ అవగాహనను కలిగించాడు. వృత్తి పనివారల పట్ల ఒక శాపంగా పరిణవించిన ఈ సమస్య నుండి వారి జీవితాలను రక్షించడానికి ప్రభుత్వ కృషి, సహాయం ఎంతో అవసరం.

అలాగే ప్రపంచీకరణ పర్యవసానాలను ఆవిష్కరించిన తెలుగు కథల్లో ఒక మణిపూస 'నాలుగో నాటకం' అపురూపమైన కళా ప్రదర్శనాలను చేస్తూ పొట్టనింపుకునే

బిక్షకవృత్తుల వారు తెలుగు సమాజంలో చాలా మంది ఉన్నారు కృత్రిమ నాగరికతను అనివార్యంగా అనుసరిస్తున్న నేటి తరానికి వీరు తెలియకపోవచ్చు. తెలిసినా వీరి విద్యలను విద్యలుగా అంగీకరించకపోవచ్చు. కాని ఒక నాటి సమాజంలో పండుగలు పబ్బాలు వంటి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో తెలుగు నేలపై పల్లె పల్లెనూ ఆనంద కాంతులతో పల్ల వింపజేసిన అద్భుత కళాకారులు ఈ బిక్షక వృత్తులవారు. జీవిత నాటక రంగస్థలంపై వీరు తెరమరుగవ్వడం ప్రారంభించి చాలా కాలమైంది. అయితే ప్రపంచీకరణ కారణంగా ఈ కళలు ఈ కళాకారుల జీవితాలు ఒక్కసారిగా విధ్వంసానికి గురవుతున్నాయి. రాసాని ఈ అంశాన్నే 'నాలుగో నాటకం' కథలో చిత్రించాడు. ఈ కథలో ప్రధాన పాత్రలు మూడు ఒకడు ఎలుగొడ్డోడు, రెండోవాడు ముడ్డిగంటోడు, మూడోవాడు గురవయ్య. కథలో మొత్తం ఈ ముగ్గరికి సంబంధించిన మూడు నాటకాలు కన్పిస్తాయి. రంగస్థలంపై కన్పించకుండా కథను నడిపిస్తున్న ప్రపంచీకరణ నాలుగో నాటకం. నాలుగో నాటకం మన ఉనికిలోకి వచ్చేసరికి ముందున్న మూడు నాటకాలకు శాశ్వతంగా తెరపడటం ఈ కథలోని వాస్తవిక విషాదం. అందుకే రాసాని గారు ఈ కథకు 'నాలుగో నాటకం' అని పేరు పెట్టారని భావించవచ్చు. సమాజంలో చాలామంది గుర్తించని బడుగుల జీవితాన్ని కథా వస్తువుగా స్వీకరించి ప్రపంచీకరణ దెబ్బకు బడుగుల జీవితాలు ఎంత నిర్ధాక్షిణ్యంగా విధ్వంసం అవుతున్నాయో రచయిత రాసాని గారు ఈ కథలో గొప్పగా చిత్రించాడు.

బహుజనులు వృత్తులను మాత్రమే పోగొట్టుకునే కథలు రావడం జరిగింది. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారి ఉనికి ఎలా ఉంది ఎందుకు ఈ రంగాల్లో వెనుకబడి ఉన్నారు. ఎందుకు రాలేకపోతున్నారు. లాంటి అంశాలపైన కథలు చాలా తక్కువగా వచ్చాయి. ఈ అశాలపై కథలు రావాల్సిన అవసరాన్ని బి.సి. రచయితలు గుర్తించి రాయడం ఎంతైనా అవసరం.

## బహుజన దృక్పథం :

ప్రపంచ సాహిత్యమంతా ప్రధానంగా రెండు మార్గాల్లో నడుస్తుందని చెప్పే వీలుంది. ఒకటి సమాజాన్ని కొన్ని ఆధిపత్య వర్గాలకు అనుకూలంగా మార్చుకోవడానికి సాహిత్యాన్ని ఒక సాధనంగా వాడుకునే దృక్పథం. దీన్ని బావవాద దృక్పథం అంటారు. రెండు సమాజం శ్రమ విభజనపై ఆధారపడి ఉందని భౌతిక పరిస్థితులే ఆ సమాజస్థితిగతుల్ని నిర్దేశిస్తుంటాయని, ఇలా నిర్దేశించడంలో పాలకుల, ఆధిపత్య వర్గాల, వర్ణాల ప్రభావం పనిచేస్తుందని చెప్పేది రెండవ దృక్పథం. దీన్ని సామాజిక వాస్తవిక దృక్పథం అని అనొచ్చు. బహుజనదృక్పథం దీనికి దగ్గర్లోనే వుంటుంది. సామాజిక వాస్తవిక వాదులు భావవాద దృక్పథంతో వెలువడే సాహిత్యాన్ని తిరోగమన సాహిత్యమని, భౌతికవాద దృక్పథంతో వెలువడే సాహిత్యాన్ని పురోగమన సాహిత్యమని వ్యాఖ్యానిస్తారు. భౌతికవాద దృక్పథంతో సాహిత్యాన్ని పరిశీలించే ధోరణి మార్క్సిజంలో కనిపిస్తుండడం వల్ల కేవలం దీన్నే ఒక ప్రధాన దృక్పథంగా భావించడం జరుగుతుంది. దీనిలో వర్గం పునాదిగా ఉంటుంది. ఉపరితలాంశాలన్ని, సాహిత్య కళారూపాలతో సహా వర్గసమస్య పరిష్కృతమైతే మిగతా అన్ని సమస్యల పరిష్కారం దీనితో ముడిపడి ఉందని భావిస్తుంది.

బహుజన దృక్పథంలో వర్గ సమస్యలున్నా దేశీయ వాస్తవిక సామాజిక దృష్టి వల్ల కులం, వృత్తులు ప్రాధాన్యాన్ని వహిస్తాయి. వర్గ వివక్షని కులవివక్షని పక్క పక్కనే పెట్టి చూస్తే కులవివక్ష మానసిక క్షోభను కలిగిస్తూ, ఆత్మగౌరవ సమస్యని ముందుకు తెస్తుంది. కేవలం వర్గసమస్యతో మాత్రమే చూస్తే పాక్షికకోణం అవుతుంది. అందువల్ల కుల-వర్గ సమస్యల సమ్మేళనంతో విశ్లేషించేది బహుజన దృక్పథం. ఇటువంటి దృష్టి మార్క్సిస్టు సాహిత్యంలోను కనిపిస్తున్నా కులాన్ని ఉపరితలాంశంగానే పరిగణించడం వల్ల మార్క్సిస్టులు దానికి ప్రాధాన్యాన్నివ్వరు. బహుజనవాదం కులం వల్ల కలిగే పీడనికి ప్రాధాన్యతనిస్తుంది. భూమి సమస్య, వృత్తి, కులవృత్తులు, వీరి సమస్త జీవన విధానమంతా కులంతోనే ముడిపడి వుందని వాదిస్తుంది.

సాంఘికంగా విద్యాపరంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాజకీయాధికారం అనివార్యంగా ఉంటుంది. రాజకీయాధికారం ద్వారానే సాంఘికసాధికారత, సామాజిక న్యాయం, సామాజిక మార్పు సాధ్యమని బహుజన దృక్పథం చెబుతుంది. కావున బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నత వర్గాలతో సమాన స్థాయికి చేరడానికి చాలా అడ్డంకులు దాటవల్సివుంది. తరతరాలుగా వీరికి కొన్ని బలహీనతలుంటాయి. కాబట్టి ఏ కులము ఎక్కువ కాదు. ఏ కులము తక్కువకాదు. అన్ని కులాలు సమానమే అన్న భావనతో బహుజనకులాలు మెలగాలి. అన్ని రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాహిత్య సాంస్కృతిక రంగాల్లో చలనం సృష్టించాలి. సామాజిక చలనాన్ని నిర్దేశంచ గలగాలి. సమర్థవంతమైన నాయకత్వ పాత్ర నిర్వహించ గలగాలి. రాజకీయరంగంలో పనిచేసే వాళ్ళ ఐక్యతకు కృషి జరగాలి. సామాజిక రంగంలో విడతీతలను అర్థం చేసుకొని పరస్పర గౌరవంతో మెలగాలి. సాంస్కృతికంగా చూస్తే బహుజన వర్గాల్లోని కళలు సంస్కృతిని ఒకరి నొకరు గౌరవించుకోవాలి. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని ఉమ్మడి ఐక్యపోరాటం చేస్తే బహుజన రాజకీయాధికారం సులభసాధ్యం అవుతుంది.

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు కవిత్వోద్యమాలు - తెలుగు అకాడమి
2. బహుజన సాహిత్య దృక్పథం - డా॥ దార్ల వెంకటేశ్వరరావు
3. సీమ కథ అస్తిత్వం - డా॥ కిన్నెర శ్రీదేవి
4. నాలుగో నాటకం - వి.ఆర్. రాసాని
5. మానిగంప - బాల సుధాకరమౌళి
6. వలస - జూకంటి జగన్నాథం

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


# తెలుగు సాహిత్యంలో సాహితీ దిగ్గజం జంగయ్య

- ఫుప్పాల రవీందర్, పరిశోధక విద్యార్థి, అధ్యక్షులు, పరిశోధ విద్యార్థి సంఘం, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్, తెలంగాణ.

మానవ విలువలకు ప్రపంచంలో ప్రాముఖ్యత ఎక్కువ. ఇవీ జంగయ్యను ఉన్నత శికరాల వైపు నడిపించాయి. ఇవి ప్రశంసలే అనుకోండి. కాని నిజాలు నిదానంగా తెలుస్తాయి అన్నట్టు ఆయన రచనలను చదివితే అర్థం అవుతుంది. తన మూలాలను ఏనాడు మరచిపోలేదు. తనవాళ్లనే కాదు ఏ రచయిత కనపడ్డా వెన్నుతట్టి ప్రోత్సహించే గుణం ఆయనలో విలువెత్తునా ఉంది. సమాజాన్ని చూడటమే కాదు నిజజీవితంలో అనుభవించిన యదార్థ సంఘటనలే ఆయన రచనల్లో వస్తువులై ధర్వనమిస్తాయి. ఆయన అనుకోవచ్చు, నా జీవితాన్ని, నా అనుభవాలను రాసుకున్నాను అని, కానీ ఆయన అందది జీవిత రహస్యాన్ని రాసాడు. ఆయన రచనలను చదివిన ప్రతీ ఒక్కరూ అనుకున్నారు, మా జీవితాలే రాసాడని. జంగయ్య అక్టోబర్ 01.1942లో జన్మించారు. నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్ మండలం లింగారెడ్డి గూడెం జన్మస్థానం. తల్లిదండ్రులు రైతు కూలీలు. అవమానాల బతుకు దిద్దిన ఓనమాలతో సాతాని చదువు చదివారు. అందరితో కాకుండా పిల్లలకూ దూరంగా కూర్చోబెట్టేవారు. అప్పటి అమానీయ చూపులే అతనిలో ఓ కొత్త ఆలోచనను పుట్టించాయి. ప్రశ్నింప చేసాయి. “చాకిరి చేస్తూ అవమానాలకు గురవుతున్న నా తోటి మానవులను చూసి ఆత్మ ఘోషిస్తుంది. వాటిని తట్టుకోలేక అరిచిన అరపులే నా కవిత్వం, నా కథలు, నా సాహిత్యం” అంటాడు జంగయ్య. తన చుట్టూ ఉన్న దుర్భర జీవితాలను చూసి రాయటం మొదలు పెట్టాడు. మొదటికథ 1971లో “మనస్సు” తరుణి పత్రికలో రావటంతో ఈయన సాహిత్య ప్రస్థానం మొదలైంది.

అంబేద్కర్ శీర్షికలో ..... “ఒక్క చూపుడు వేలితోనే / కుల రక్కసిని కూల్చావు / ఒక్క కలంత పోటుతేనే / మా నుదుటి రాతలు మార్చినావు / ఉన్నవాళ్లకు లేనివాళ్ల / ఊడిగం ఇక ముగియనుంది / బాబా, ఇంకో పదేళ్లు / నీవు బతికి ఉంటే / భారతావని బతుకంతా మారి పోయేది!” అని నిక్కచ్చిగా చెప్పాడు. చీకటి నుండి నడి పించే ఆశాకిరణమని, ఈ సమాజాన్ని మేల్కొలపటానికి అంబేద్కర్‌ని అక్షరీకరించాడు.

ఇటు శిల్ప మర్మజ్ఞత సమపాళ్లలో మేళవించిన విశిష్ట రచన జాతర మోతుబరులైన రైతులు. వారి కుటుంబం లోని స్త్రీలు, నౌకర్లు, కూలీలు, వృత్తిపని వాల్లు, పోలీసులు, పూజరులు మొదలైన వారితో ఇందులోని గ్రామీణ వ్యవస్థకు నిండుదనం చేకూరింది. అవసరమైన విమర్శలు చేయటం, కుంచిత స్వభావంతో సాహిత్య యుద్ధాలు చేయటం ఇతనిలో మచ్చుకు కూడా కానరావు. ఇక వ్యక్తిగత ఈర్ష్యద్వేషాలు ఆయనకు పరమ శత్రువులు. ఈ సుగుణాలు ఆయనను సాహిత్యంలో అందనంత ఎత్తుకు తీసుకెళ్లాయి. ఇది తెలుగు సాహితీకారులకు మార్గదర్శకంగా ఉంటుంది. బ్రాహ్మణవాదాన్ని తట్టుకొని నిలువగలిగాడు. దళితులలో చైతన్యం అణువనువునా నింపిన మొదటి వ్యక్తి. అప్పటివరకు ఎవరూ పరిశోధన చేయని ఒక కొత్త ప్రక్రియను వ్యాసపరిణామాన్ని ఎన్నుకొని తెలుగు సాహిత్యంలో ఒక ద్రష్ట కాగలిగాడు.

ఆయన ఏ రచనను చదివినా ఒక కొత్త ఒరవడి, ఒక కొత్త నేపథ్యం, ఒక కొత్త వస్తువు, ఒక నైపుణ్యవంతమైన ఆలోచన, ఒక వినూత్నమైన పరిష్కారం, ఒక ప్రయోజన కరమైన చైతన్యం ఇట్లా చెప్పుకుంటు పోతే ఆయన రచనల్లో ఎన్నో లక్ష్యార్థం వైపు పయనించే సుగుణాలు, మానవ విలువలు భోదపడుతాయి. మానవ విలువలకు ప్రపంచంలో ప్రాముఖ్యత ఎక్కువ. చరిత్రను ఆకళింపు చేసుకొని ఈ సమాజాన్ని మేల్కొలపటానికి అక్షరీకరించాడు. ఈయన ఈ విషయంలో ఒక చారిత్రక పురుషుడు.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


ఆధునికులు మానవ విలువలను పెంచే దిశగా పమనించాలని కోరుకునే ఒక సాహిత్య మరమనిషి, నిద్ర లేపుతాయి, భోదిస్తాయి. ఏ విషయాన్నైనా అవగాహన చేస్తాయి. ఒక తాటి మీదకు తెస్తాయి. సున్నితంగా ప్రశ్నింప చేస్తాయి. సమస్యలను పరిష్కరిస్తాయి. ప్రయోజనాలను అనుభవింప చేస్తాయి. మనుగడ వైపు నడిపిస్తాయి. మానవ విలువలను పెంచుతాయి. సంఘాన్ని బలవత్తరం చేస్తాయి. ఇవే మనిషి జీవనానికి కావలసిన వనరులు. ఇవే వాడకు, ఊరకు, మండలానికి, జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి, ప్రపంచానికి నిత్యావసర వస్తువులు కూడా.

"ఆయన ఆఫీసులో ఉద్యోగిగా సంపాదించుకున్న అపారమైన అనుభవాన్ని రంగరించి ప్రజల మేలు కొలు పటానికి సాహిత్య రంగాన్ని ఎంచుకున్నట్లు చెప్పాడు. జనంలో మార్పు ఉద్యమాలతోనే వస్తుందని, ఉద్య మాలు లేకుంటే చరిత్ర నిర్మాణం జరగదన్నారు. దోపిడీ, దగా, మోసం, మాఫియాల విషవలయం నుంచి మనిషిని కాపాడటం సాహిత్యం లక్ష్యంగా ఉండాలన్నారు. మనిషి - మనిషి మధ్య పరాయితనాన్ని తగ్గించి ప్రేమను పెంచేదిగా ఉండాలనే ఆయన ఆలోచనలు" జ్ఞానోప దేశాలుగా పని చేస్తూనే ఉంటాయి. మనిషిగా పుట్టిన ప్రతీ ఒక్కరూ సంఘంలో సాంఘీక గౌరవం పొందాలనే తపన అందరి రచయితలలో ఉండదు. ప్రజానీకానికి ఏదో ఒక సందేశం అందించాలనే కోరికతో రాసిన రచయితలు చాలా అరుదు. ఇలాంటి వారికి మిన హాయింపుగా జంగయ్య పేద ప్రజలకు ఉండే సమస్యలు పరిష్కారాలను వెదికే ఒక గొప్ప పరిశోధకుడుగా ఎది గాడు. ఇటాంటి రచనే చీమలు, చీమలు సామాజిక స్థితిగతులకు నిలువుటద్దం.

బోయ జంగయ్య ఎంత నిరాడంబరుడో సాహితీ కారు లందరికీ తెలుసు. అదేవిధంగా ఆయన రచనలు సాదా సీదాగా ఉంటాయి. అలంకరణల జోలికిపోడు. తన కథలు సాహితీ కారులకు ఎలా అర్థం అవుతాయో అదే విధంగా తమ సామాజిక వర్గానికి కూడా అర్థం కావాలనే ఉద్దేశంతో కథలు రాసినట్లు అనిపిస్తుంది. ఎందుకంటే అతి సామాన్యులకు కూడా కథలోని మర్మమేమిటో తెలియాలనే తపన ఉన్న మంచి రచయిత జంగయ్య. తెలుగు సాహిత్యంలో ఉన్న అన్ని కోణాల్లో అన్వేషణ చేసే సాహిత్యకోవలోకి చెందినవారిలో ప్రథములు. కథల్లో ఆత్మ విమర్శనం కంటే అవతలి వాళ్లను అవలోకనం చేయుటంలో ఆయనకు ఆయనే సాటి. ఈ విషయంలో తనవాళ్లకు వచ్చే అష్టకష్టాలను, అనేక ప్రతి కూలాంశాలను తిప్పికొట్టడానికి సంయమన పద్ధతిని భోదించటంలో కూడా ఆయనకు ఆయనే సాటి. దళిత రచయితలకు కూడా ఆయన ఎన్నో మెలకువలను నేర్పే మంచి నేర్పరి. సంఘంలోని మూఢవిశ్వాసాలను, దుర్మార్గాలను, అణచి వేతను, అమానీయ చర్యలను సంఘటనలను చిత్రీకరిం చాడు. పేదప్రజలు బానిసతనం నుండి ఎలా విముక్తి పొందాలో ఈనేక మార్గాలను చెప్పుతూ పోవడం ఆయన కథా రచనల్లో ఎన్నుకున్న వస్తువు. ఎన్నుకున్న వస్తువుకు ఆయన తక్కువ నిడివిలో ఎక్కువ సందేశాన్నిచ్చే ఆయన కథా కథనం పద్ధతి. ఎంతో గొప్ప శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉందనడంలో సందేహం లేదు. ఇదే ఆయన ప్రతీ రచయితకు ఇచ్చే సందేశం కూడా. రచయితలనే కాదు యావత్ పాఠక లోకాన్ని చీకటి నుండి వెలుగులోకి నడిపించే ఆశాకిరణం జంగయ్య. శిల్ప మర్మజ్ఞత సమపాళ్లలో మేళవించిన విశిష్ట రచనగా 'జాతర' నవల, పల్లె జీవిత ప్రతిబింబమై ఎంతో మందికి శిల్పంలో కూడా మేలుకొలుపుగా ఉంటుంది.

జంగయ్య ఇప్పపూలు లాంటి సాహిత్యం ఎంతో మందికి సాహసంతో కూడిన బలాన్ని ఇస్తుంది. సాహిత్య విశ్వరూపాన్ని తన రచనల్లో చూపించే ఒక జగత్ ద్రష్ట. దరిద్రం ప్రాతిపదిక కాక కులం ప్రాతిపదికతో సమాజాన్ని విశ్లేషించే 'జగడం' లాంటి రచనలు ఇప్పటి వరకు రాలేదు. రావు అనే చెప్పాలి. చివరిగా ఆయన కూడా కన్యాదాతగా అనుభవించాడో లేక సమాజాన్ని చదివాడో కానీ ఇది ప్రపంచం ఉన్నంత వరకు ఉండే ఒక చక్కని సాహిత్య

బిట్టు.... **డబ్బిచ్చేవాడు.... ..... ..... దాత / భూమినిచ్చేవాడు.... .... .. ధర్మదాత / అన్నీ యిచ్చి / బిడ్డనిచ్చేవాడు... .... .... / ఉష్ గడ్డిపోచ!.... ....** లాంటి ఎన్నో సాంఘీక అంశాలను చిత్రించాడు. ఇలాంటి రచనలు ఎందరివో కడుపుకోతలను అతిసున్నితంగా స్పృశిస్తాయి. ఎంతోమంది సహృదయులను స్పందింప చేస్తాయి. మంచి పరమ నిజాయితీ గల అంశాలే నేడు పాఠకలోకానికి పాఠ్యాంశాలుగా మిగిలిపోతాయనడంలో సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. బోయ జంగయ్య సాహితీ దర్పణం..
2. వెలుతురు సంకలనం...
3. మినీ కవిత సంపుటి..
4. నడుస్తున్న చరిత్ర..

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



# పులుగుర్త లక్ష్మీనరసమాంబ కథలు- వస్తువైవిధ్యం

- ఆర్. బాలసుబ్రమణ్యం, పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం, చెన్నై, తమిళనాడు.

ఆధునిక సాహిత్య ప్రక్రియలన్నింటిలో కథానిక కూడా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నది. కథానికనే ‘చిన్నకథ, కథ, కథానిక అని పర్యాయపదాలుగా ఇంచుమించు వాడుతున్నారు. పాశ్చాత్య రచయితల ప్రభావం వలన భారతదేశంలోకి ప్రవేశించిన ఆధునిక వచన సాహిత్య ప్రక్రియల్లో ‘కథానిక’ ఒకటి. “సంపూర్ణ ఆధునిక కథానికా లక్షణాలు కలిగిన రచన 1910 నుండి ప్రారంభమైనదని చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. తెలుగు సాహిత్యంలో కథానికకు శ్రీకారం చుట్టినవారు గురజాడ అప్పారావు. వీరు రచించిన తొలి కథ “దిద్దుబాటు”. ఇది ‘ఆంధ్రభారతి’ పత్రికలో 1910 ఫిబ్రవరిలో మొదటిసారి ముద్రించబడింది. ఇదే తొలి కథగా విమర్శకులు, కథా చారిత్రకులు భావించేవారు. కొంతకాలంగా తెలుగులో తలెత్తిన ఆస్తిత్వ ఉద్యమాల వెలుతురులో తేదీల ప్రకారం 1910కి ముందే కొన్ని కథలు ప్రచురితమైన విషయం బయటకు వచ్చింది. అంతకుముందు కూడా కొందరు కథా ఔత్సాహికులు ఆచంట సాంఖ్యాయనశర్మగారి లలిత, అపూర్వోపన్యాసం కథలు దిద్దుబాటుకు కన్న ముందు వెలువడ్డాయని ఇప్పటికీ చర్చలు జరుగుతున్నాయి”.(దిద్దుబాటలు - గురజాడకు ముందు కథలు). దిద్దుబాటకు ముందు వెలువరించిన కథలలో పులుగుర్త లక్ష్మీనరసమాంబ గారు రెండు కథలు రచించారు. అవి 1.వజ్రపేటిక 2. లోకబాంధవి. ఈ వ్యాసంలో వస్తు వైవిధ్యాన్ని విశ్లేషించడం ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

### వజ్రపేటిక - వస్తువు :

ఈ కథలో ప్రధానంగా నీతిని బోధించిన కథ. ఈ కథలో కథానాయకురాలు మాణిక్యాంబ. ఈమె శారద కూతురు. మాణిక్యాంబ ఒకరోజు బడిలో తన స్నేహితురాలు వేంకట నరసమ్మ మాస్టారిని అడిగి దాహం వేస్తుందని బడి వెనక ఉన్న హెడ్‌మాస్టర్‌గారి ఇంటికి వెళ్లినప్పుడు అక్కడ మాస్టర్‌గారి భార్య, తల్లి దిగులు పడుతుండడం చూసి నరసమ్మ ఎందుకు అలా ఉన్నారు అని అడుగుతుంది. వాళ్లు ఉంగరం పోయింది.ఎవరు తీసుకున్నారో తెలియదు అని చెబితే అప్పుడు నరసమ్మ మీరు చెప్పిన ఉంగరం పోతురాజు గారి కనకమ్మ చేతిలో ఒక సారి కనబడింది అంటుంది. వెంటనే మాస్టర్ గారి భార్య తన అత్తను తీసుకువెళ్లి కనకమ్మను అడగటానికి వెళ్తారు. అక్కడి నుండి నరసమ్మ నీళ్లు తాగి మాణిక్యాంబ దగ్గర కూర్చుంటుంది. కొంతసేపటికి పోతురాజు, మాస్టర్ గారి వాళ్ల భార్య అమ్మ అందరూ కలసి వచ్చి పోతురాజు నరసమ్మను గట్టిగా అరిచి పిలుస్తాడు. నరసమ్మ భయపడి అతని దగ్గర వెళ్లినప్పుడు పోతురాజు మాస్టర్‌గారి భార్య ఉంగరం కనకమ్మ చేతిలో కనపడిందని చెప్పినావంటా కదా! అని అడుగుతాడు. వెంటనే మాస్టర్‌గారి భార్య కూడా నరసమ్మ ఆ రోజు మా ఇంటికి వచ్చి చూసినావు అని చెప్పావు గదా? ఇప్పుడు వీళ్లు లేదంటున్నారు చూడమ్మా అంటుంది. నరసమ్మ ఏడుస్తూ నేను చూశాను కాని అది మీదేనా లేక ఇంకెవరిదైనానా అని తెలియదు అని ఏడుస్తూ చెప్తుంది. అంతలో మాస్టర్ వచ్చి సమయం అయిందని పిల్లలందరిని ఇంటికి వెళ్లిపొమ్మని చెబుతాడు. పోతురాజుని, మాస్టర్ భార్య, నరసమ్మను ఒక గదిలో తీసుకుని వెళ్లి మాట్లాడుతాడు. ఇదంతా చూసిన మాణిక్యాంబ స్నేహితురాలు కష్టాన్ని చూసి బాధపడి తల్లి శారదతో చెబితే శారద బాధపడకు నీకు ఒక కథ చెప్తాను అని ‘వజ్రపేటిక’ కథను చెబుతుంది.

శారద మాణిక్యాంబకు వజ్రాపేటిక గురించి చెబుతూ మొదటగా వజ్రపేటిక అంటే మనము సాధారణహుగా నగలలో అతకించి ఆభరణముగా వాడుకునేదేనా అని మాణిక్యాంబ అడిగింది. శారద అవును వజ్రమంటే ప్రసిద్ధమైనది, విలువైనటువంటిది, అందమైనటువంటి

ఒకరాయి అని చెబుతుంది. మరి పేటిక అంటే పెట్టి అని అర్థం. అని చెబుతుంది. అప్పుడు మాణిక్యాంబ వజ్రపేటిక అంటే వజ్రాలతో చేసిన పెట్టి అని అర్థమేకదా అని అడుగుతుంది. శారద మాణిక్యాంబతో శ్రద్ధగా విను చెబుతాను. ఆ వజ్రపేటిక ప్రతివారి దగ్గర ఒక్కటి ఉం టుంది. ఎందుకంటే లోకపితామహుడయిన ఆ పర మేశ్వరుడు మనమందరమూ తన బిడ్డలం కనుక మన అందరికీ ఒక్కొక్క పేటిక దయతో ఇచ్చి ఉన్నారు. కాబట్టి అందరికి ఒక్కొక్కటి ఉందని చెప్పింది శారద. అలాగే నాకుకూడా ఒక పేటిక ఉందా అమ్మా అని మాణిక్యాంబ అడుగుతుంది. నీకుకూడా ఉంది. దాని వృత్తాంతము నీకు చెబుతాను. అప్పుడు నీ పేటికను గురించి నువ్వు ఇప్పుడే తెలుసుకుంటావు. అలాగైతే త్వరగా చెప్పు అమ్మా అని మాణిక్యాంబ తన తల్లి శారదతో అడుగుతుంది.

శారద తల్లీ మాణిక్యాంబ ఆ పేటికకు మేలిమి బంగారుతో చేయబడినా మూడు తాళములు ఉంటాయి. అవి తనదైనాసరే, వేరే వాళ్లది అయినా సరే ఎవరి వద్ద ఉన్నాసరే అవి అన్నీ వారి పేటికలోనే ఉంటాయి. ఆ పేటిక ఎవరికి సాధారణముగా ఇతరులకు కనపడదు. మనం మన పేటికలో ఏదైనా భయటకు తీయవలసి నప్పుడు ఆ మూడు బంగారు తాళాలను జాగ్రత్తగా పరిశీ లించి మనకు కావలసింది మాత్రం భయటకు తీసు కోవాలి అని చెబుతుంది. ఆ తాళాలు మేలిమి బంగారుతో చేయబడినవి కనుక అవి చాలా మెత్తవిగా ఉంటాయి. ఆ మూడు తాళాలు చెడిపోయినవంటే ఆ పెట్టే ఎందుకు పనికిరాదు. ఇంకొక చిత్రమేమంటే ఆ మూడుతాళాలు ఉన్నప్పుడు అది వజ్రపేటిక అంటారు. అలా లేనట్లయితే అది గులకరాల పెట్టి అని చెప్పడానికి కూడా వీలులేదు కనుక ఆ మూడు తాళాలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ బంగారు తాళాలను జాగ్రత్తగా, విరిగి పోకుండా చూసుకొన్న వారిపై ఆ భగంతుని అనుగ్రహము ఎప్పుడూ ఉంటుంది. కొంతమంది తాము వద్దు అను కున్న దానిని వారి యజమానులు తన దగ్గర దాచి పెట్టడం వల్ల ఈ వజ్రపేటిక బరువెక్కి యజమానులను కూడా బాధకు గురిచేస్తుంది. మరికొంతమంది ఈ వజ్రపేటికను సూక్ష్మబుద్ధితో, మంచి బుద్ధితో నెమ్మదిగా తీయలేక కొంతమంది మూర్ఖులు ఆత్రముతో ఆ బంగారు తాళాలను ఊడబెరికి ఒక మూలనా పారవేసి ఈ పేటికలో ఉన్న వాటిని బయటవేస్తున్నారు. అలాంటి వారు లోకనిందులు అవుతున్నారు. వారు ఆ భగవంతుని శిక్షకు గురౌతున్నారు. ఇప్పుడు నీ స్నేహితురాలు చేసినది మొదటి తప్పు. దానికి కలిగిన శిక్షే చిన్నదిగానే ఉంటుంది. ఎందుకంటే ప్రపంచంలో చిన్నవాళ్లకంటే పెద్దవాళ్లే ఎక్కు వగా తప్పులు చేస్తున్నారు. మరి కొంతమంది తన తప్పులు తెలుసుకొని జీవిస్తున్నారు. కనుక ప్రపంచ జ్ఞానము తెలిసిన మీ మాస్టరు గారు పోతురాజు గారు చిన్న బాలిక కాబట్టి కఠినముగా శిక్షించరు బుద్ధి చెప్పి పంపిస్తారు అని మాణిక్యాంబతో శారద చెబుతుంది. అప్పుడు మాణి క్యాంబ అలాగైతే నా మిత్రురాలు నరసమ్మ ఆ బంగారు తాళాలను విరగగొట్టుకొనడం వల్లనే ఆమెకు ఇన్ని కష్టాలు వచ్చాయని చెబుతున్నావు కదమ్మ. అలాంటప్పుడు నా మిత్రురాలు ఎప్పుడు ఈ బంగారు తాళాలను విర గొట్టానని చెప్పలేదు. మాస్టరు గారి భార్య కారణం మూలానే నరసమ్మ ఈ కష్టాలు వచ్చాయని నేను కూడా అనుకంటున్నాను. మొదట్లో నువ్వు కూడా మాస్టరుగారు ఇలాంటి మాటలెందుకని చివాట్లు పెట్టి పంపిస్తారు అన్నావు కాని "నీ వజ్రపేటిక తాళాలు మూడును నేల బ్రద్ధలు చేసుకొంటివని, కూకలు వేతురని చెప్ప లేదు"(దిద్దుబాటలు - గురజాడకు ముందు కథలు, పుట : 365) అందుకే నీ మాటలు నాకు ఆశ్చర్యము కలగలేదు. ఈ వజ్రపేటిక, ఈ బంగారు తాళాలు అంటే ఏంటని నాకు తెలియజేయమని మాణిక్యాంబ తల్లి శారదతో అడిగింది.

తల్లీ మాణిక్యాంబ వజ్రపేటిక అంటే హృదయమని భావం అని చెబుతుంది. అప్పుడు మాణిక్యాంబ వజ్ర పేటిక అంటే ఏమోమో చెప్పావు కదమ్మ. ఆ మాటలకు కూడా నా మీద దయతో అర్థం చెప్పమని అడుగుతుంది. హృదయమనే వజ్రపేటిక ఒకరిది మరొకరికి కనపడదు

అని చెప్పినావు దానికి అర్థం నాకు తెలిసింది. తరువాత తనది అయినా, ఇతరులది అయినా, లేక వేరేవాళ్లది అయినా అవి అన్నీ వాళ్ల వజ్రపేటికలోనే ఉంచుకొంటారు అన్నావ్ కదా దానికి అర్థం చెప్పమని అడిగింది. అప్పుడు శారద తల్లీ తనకు సంబంధించిన విషయాలు తన హృదయములోనే పెట్టుకుంటాడు అని నీకు తెలుసు. తరువాత ఇతరుల సంగతులు తెలిసినవి కూడా తన మనసులోనే దాచుకోకుండా వేరే ఎక్కడ దాచుకుంటాడు చెప్పు సమాధానం చెప్పింది. తరువాత తన యొక్క వజ్ర పేటికలో వద్దనుకున్నవాటిని తన యొక్క యజమానులు తమ దగ్గర ఉంచుకుంటే అవి బరువెక్కి వారు బాధలు అనుభవిస్తారు అని నువ్వు చెప్పిన మాటలకు అర్థం తెలిసినది. అది ఎలా అంటే మన హృదయంలో తప్పైన సంగతిని దాచితే అది మన హృదయానికి బరువెక్కి మనల్ని బాధపెడుతుంది కదా అని నేను అనుకంటున్నాను.

అమ్మా మాణిక్యాంబ ఆ అమూల్యమైనే ఈ మూడు బంగారు తాళారు ఏంటని నేను నీకు చెబుతాను. అది నువ్వు విన్నాక నీ మనసులో కలిగి సందేహాలు అన్నీ తొలగి పోయి ఈ వజ్రపేటిక వృత్తాంతము నీకు బాగా అర్థమవుతుంది అని చెప్పి, హృదయమనే వజ్రపేటికకు ఈ బంగారుతాళాలలో మొదటిదితాళం ఏమిటంటే “ ఇది యగత్యమైన విషయమగు నాకాదా? అనునది రెండవ తాళమేదియనగా? ‘ఇది నిజమైన దగునా కాదా?’ అనునది ఇక మూడవ తాళమేదియనగా? ‘దీనివలన నెవ్వరికీ కష్టములను రావుకదా?’ అనునది”(దిద్దుబాటలు - గురజాడకు ముందు కథలు, పుట:366) ఈ వజ్ర పేటికలో ఏదయినా బయటకు తీసవలసినప్పుడు ఈ మూడు తాళాలను జాగ్రత్తగా చూసి బయటకు తీయాలి అని చెప్పెను. మొట్టమొదటి తాళం అది అగత్యమైన విషయమా కాదా అని ఆలోచించాలి. అప్పుడు అది అగత్యమైన మైన విషయమేనని నీకు నచ్చినట్లయితే నీ హృదయమనే వజ్రపేటిక యొక్క తాళమొకటి సరిగ్గా తీసావన్నమాట. అలా కాకుండా నీ హృదయమునకు అది అగత్యముకాదని అనిపించినా, నిజముకాదని, దీనివలన వేరే వాళ్లకి కష్టము వస్తుంది అని నువ్వు అనుకున్నప్పుడు నువ్వు ఇవి ఏవీ ఆలోచించకుండా హృదయములో విషయాలను బయటపెట్టినప్పుడు ఆ తాళాలను ఖండించిన వారు అవుతాము అని చెప్పెను. కనుక ఆ సంగతి బాగా తెలుసుకొని తిరుగుట మంచిదని చెప్పెను. ఈ విధంగా శారద ఈ వజ్రపేటిక కథద్వారా మాణిక్యాంబకు నీతిని బోధించినది. ఈ విషయాలన్నింటిని రచయిత్రి మన కళ్లకు కట్టినట్లు చూపించారు.

## వజ్రపేటిక- పాత్రలు :

### మాణిక్యాంబ :

ఈ కథలో కథా నాయకురాలు మాణిక్యాంబ. ఈమె ఒకరోజు బడిలో తన స్నేహితురాలికి వచ్చిన కష్టాన్ని గురించి చాల బాధపడుతుంది. ఏం చేయాలో తెలియక ఇంటికి వచ్చి ఆలోచిస్తూ ఉండగా తల్లి శారద గమనించి ఏం జరిగిందని అడిగి తెలుసుకుంటుంది. మాణిక్యాంబ తన స్నేహితురాలి కష్టాన్ని చెబుతుంది. అప్పుడు శారద మాణిక్యాంబను దగ్గర కూర్చోబెట్టుకొని ‘వజ్రపేటిక’ అనే కథను చెబుతుంది. ఈ కథలో వజ్రపేటిక అంటే హృదయం అని దానిని తెరవడానికి మూడు బంగారు తాళాలు కావాలని చెబుతుంది. ఈ కథను విని మాణిక్యాంబ తన విషయాలను బయటపెట్టవలసినప్పుడు ఇది అగత్యమైనదా, నిజమైనదా, ఇది వేరే వాళ్లకి బాధను కలిగించేలా ఉన్నదా లేదా అని తెలుకొని భయట పెట్టాలని ఈ కథ ద్వారా తెలుసుకుని అందులోని నీతిని తెలుసుకుంటుంది. కొన్ని విషయాలను చెప్పడం వల్ల ఎలాంటి సంభవాలు ఏర్పడుతాయో ఈ వజ్రపేటిక కథ ద్వారా శారద మాణిక్యాంబకు చెప్పడంతో తన స్నేహితురాలి కష్టాన్ని పంచుకుంటుంది. ఈ విధంగా ఈ కథ ప్రధానంగా నీతిని తెలియజేసిందని చెప్పవచ్చు.

### శారద :

ఈమె మాణిక్యాంబ తల్లి. మాణిక్యాంబ తన మిత్రురాలు అయిన వెంకట నరసమ్మకు వచ్చిన కష్టాని గురించి

చెప్పి బాధపడుతూ ఉంటే తనకి వజ్రపేటిక అనే కథను తనకు చెబుతానంటుంది. అసలు వజ్రపేటిక అంటే ఏమిటి దానిలో ఉన్న అర్థం ఏమిటి దానిలో దాగిఉన్న నీతి ఏంటని తనకు అర్థమయ్యేలా ఒకొక్కటిగా చెప్పడం ప్రారంభించింది. శారద తల్లీ మాణిక్యాంబ ఆ పేటికకు మేలిమి బంగారుతో చేయబడినా మూడు తాళములు ఉంటాయి. ఆ తాళాలను జాగ్రత్తగా, విరిగిపోకుండా చూసుకొన్న వారిపై ఆ భగంతుని అనుగ్రహము ఎప్పుడూ ఉంటుంది. అమ్మా మాణిక్యాంబ వజ్రపేటికి అంటే హృదయం అని అర్థం. దీనిని తెరవడానికి మూడు అమూల్యమైన మూడు బంగారు తాళాలు కావాలి అవి ఏంటని నేను నీకు చెబుతాను. అది నువ్వు విన్నాక నీ మనసులో కలిగి సందేహాలు అన్నీ తొలగిపోయి ఈ వజ్రపేటిక వృత్తాంతము నీకు అర్థమవుతుంది అని చెప్పి, హృదయమనే వజ్రపేటికకు ఈ బంగారుతాళాలలో మొదటిదితాళం ఏమిటంటే " ఇది అగత్యమైన విష యమా కాదా అని? రెండవ తాళమేమిటంటే ఇది నిజమై నదా కాదా అని? ఇక మూడవ తాళం దీనివలన ఎవవ్వ రికీ ఏ కష్టాలు కలగకుండా ఉందా అని? ఇలా ఈ మూడు తాళాలను జాగ్రత్తగా పరిశీలించాలి. నీ హృదయ వజ్రపేటికలో ఏదైనా బయటకు చెప్పవలసినప్పుడు ఈ మూడు తాళాలు జాగ్రత్తలు తీసుకుని బయటకు చెప్పాలి అని చెప్పెను. ఇలా శాదర తన కుమార్తె మాణిక్యాంబకు ఈ కథలోని నీతిని తెలియజేస్తుంది.

**వేంకట నరసమ్మ :**

ఈమె మాణిక్యాంబ స్నేహితురాలు. బడిలో ఒకరోజు వేంకట నరసమ్మకు దాహం వేస్తుందని మాస్టర్‌ని అడిగి బడికి వెనుక హెడ్‌మాస్టర్ గారి ఇంటికి వెళుతుంది. అక్కడ మాస్టర్ గారి భార్య, తల్లీ బాధపడడం చూసి ఏమైందని అడగడంతో వాళ్లుఉంగరం పోయిందని చెబుతారు. అది విని నరసమ్మ కనకమ్మ చేతిలో నేను చూసాను అని చెబుతుంది. మాస్టర్‌గారి భార్య ఆగ్రహం వ్యక్తంచేసి పోతురాజు ఇంటికి వెళ్లి అడగడంతో పోతురాజు మాస్టర్ గారి భార్య తల్లీ అందరూ కలిసి బడి దగ్గరికి వచ్చి అందరూ అరవడంతో నరసమ్మ భయపడతుంది. ఇదంతా నరసమ్మ తెలియకుండా జరిగిన పరిణామాలు. తనను వాళ్లు అడిగినప్పుడు నరసమ్మ ఏడవడం మాస్టర్ నువ్వు ఎందుకు ఇలాంటివి చెప్పడం అని చిన్నగా మంద లించి ఇంటికి పంపిస్తారు. ఇదంతా వెంకట నరసమ్మ ఒక మాట వల్ల తనకు ఎదురైన ఇబ్బందులను రచయిత్రి ఈ పాత్ర ద్వారా మనకు తెలియజేశారు.

**వజ్రపేటిక - సామాజికాంశాలు :**

ఈ కథలో మన మనసులో ఉన్న ఏ విషయమైన వెల్లడి చేసేటప్పుడు మొట్టమొదట అది యోగ్యమైన విషయమా కాదా అని ఆలోచించాలి. లేకుంటే చాలా కష్టాలు ఎదురవుతాయి. ఒక విషయాన్ని చెప్పినప్పుడు యోగ్యంగా ఉంటే ఇతరులకు చెప్పవచ్చు లేకుంటే చెప్ప కూడదు. ఈ కథలో వెంకట నరసమ్మ తనకు తెలియ కుండా చెప్పిన చిన్న మాటతో కష్టాలకు గురౌతుంది. మాస్టర్ గారి భార్య బాధపడడం చూసి జరిగిన వృత్తాంతం తెలుసుకొని ఆ ఉంగరం కనకమ్మ చేతిలో ఉందని చెప్పడంతో తెలియకుండా చెప్పిన విషయం వల్ల ఆమె కష్టాలు ఎదుర్కోవలసివచ్చింది. ఈ విధంగా కథలో కొన్ని విషయాలను చెప్పడం మూలానా ఎలాంటి ఇబ్బందులు వస్తాయని ఈ కథ ద్వారా రచయిత్రి తెలియజేశారు. మనసులో ఏ విషయాన్నైన బయటికి చెప్పదలుచు కున్నప్పుడు అది యోగ్యమైనదా, నిజమైనదా, ఈ విషయం చెప్పడం మూలానా ఎవరికి ఇబ్బంది లేదు అని తెలుసుకున్నప్పుడే ఈ విషయాన్ని బయట పెట్టాలి లేకుంటే పెట్టకూడదు. ఈ కథలో తన స్నేహితురాలి కష్టాన్ని చూసి బాధపడి మాణిక్యాంబ తన తల్లితో చర్చించి కొన్ని వాస్తవాలను, నీతులను నేర్చుకుంటుంది. రచయిత సమాజంలో వ్యక్తులందరూ చిన్న, పెద్ద తేడా లేకుండా తప్పులు చేస్తూ ఉంటారు. కాని కొందరు పెద్దలు తప్పు అని తెలిసినా కూడా అదే చేస్తుంటారు. తెలిసి చేసిన తెలియకుండా చేసిన తప్పు తప్పే కదా. కాబట్టి కొన్ని విషయాల్లో జాగ్రత్తపడాలని రచయిత్రి ఈ కథ ద్వారా తెలియజేశారు.

**లోకబాంధవి - వస్తువు :**

ఈ కథలో ప్రధానంగా స్త్రీ చదువు, మనిషి స్వార్థపు బుద్ధిని, మానవత్వాన్ని ఈ కథలో రచయిత్రి చూపించారు. లలితాంబ కథానాయకురాలు. ఈమె చదువుకొని మంచి బుద్ధిని తెచ్చుకొని సంసార బాధ్యతలను తానే నడిపించు కుంటుంది. తన భర్త పట్ల, మరదలి పట్ల ఆప్యాయంగా చూసుకుంటుంది. కాని శ్యామలా దుష్టబుద్ధితో లలితాం బను చెడ్డదానిగా చేయాలని ప్రయత్నించేది. కాని ప్రజలందరూ లలితాంబను ఊరిలోనివాల్లు, ఇంటిలోని వాళ్లు, స్నేహితులు, బంధువులు చివరకు నౌకర్లు అందరూకూడా ఏమి పుణ్యం చేసిందో ఈ లలితాంబ పక్కనే మాట్లాడుతున్నారు. తరువాత తన స్నేహితులు ఎంత బాగా కలిసి తిరుగుతున్నా కూడా నాతో చదువు కోవడం కన్నా, మాట్లాడడంకన్నా, లలితాంబతో కూర్చుని ఆమె మాట్లాడే మాటలు వినడం ద్వారా ఎక్కువ ఆనంద పడుతున్నారు. నేను ఎంత తెలివిగలదానిని అయినా, ఎంత చదువుకొన్నా ఏమి లాభం నాకంటె అందరూ లలితనే ముద్దుగా చూసుకుంటున్నారు. ఇవన్నీ తలచుకొని నా హృదయం అల్లకల్లోలంగా ఉంది. చదవ టానికి కుదరండలేదు, చదివింది జ్ఞాపకం ఉండడంలేదు. తరువాత మా అన్నగారిని కూడా మేకపిల్లను చేసుకున్నది. దాంతో ఎలాగైనా లలితపైన నిందలు వేయాలని అను కున్నది. తనమీద పగ తీర్చుకోవాలని శ్యామలా ఎలాగైనా తనకంటే మంచిగా పేరుపొందాలని దుష్ట ప్రయత్నాలు చేస్తుంది. లలితాంబ సంతోషాన్ని, పేరు ప్రతిష్టలను చెడు మార్గం పట్టించాలని శ్యామలా విశ్వప్రయత్నాలు చేస్తుంది. కాని లలితాంబ మాత్రం తనని దగ్గర కూర్చోబెట్టుకొని చదివించి మంచి మార్గంలో పెట్టాలని అనుకునేది. ఒక రోజు శ్యామలా లలితాంబను దుష్ట స్వభావరాలుగా చేయాలని. తన ఇంట్లో పనిచేస్తున్న రామస్వామిని పిలిచి పాపం నీ మీద మా లలిత నువ్వు వెండి పళ్లెం దొంగ లించావని ఎంత నింద మోపిందిరా. నువ్వు ఇన్నాళ్లు మా ఇళ్లు కనిపెట్టుకోని ఉన్నావు ఏనాడు నేనుకాని, మా అన్నయ్యకాని ఒక మాట కూడా అనలేదు. నిన్ను చూస్తూ నా కడుపు తరుక్కుపోతుంది. చూడు నేను నీకు ఒక ఉపాయము చెప్తాను అది చేస్తే నేను నీకు నాలుగు రూపాయలు ఇస్తానని చెప్పింది. నేను ఇన్నాళ్లనుండి ఈ ఇల్లు కనిపెట్టుకోని ఉన్నాను నన్ను మీరు కాని శ్యామ లమ్మగారు గాని ఎప్పుడూ నన్ను ఇంత మాట అనలేదు. అందరి నౌకర్ల కన్నా నన్ను ఎక్కువుగా కష్టపెడతారు. ఇన్నాళ్లు నేను మీకోసం, శ్యామలమ్మ కోసం ఇక్కడ ఉన్నాను, ఆ వెండి పళ్లెం నేనే దొంగలించానని నా మీద నింద మోపారు అని చెప్పి అన్నయ్య దగ్గర ఏడవమని చెప్పింది. డబ్బుకి ఆశపడి సరే అని ఒప్పుకుంటాడు.

లలితమీద నిందలు వేయడానికి వెళదామని వెళు తుంటే అంతలో రాముడూ రాముడూ అని ఆ పిలుపు అమృతధారవలె వాకిటి నుండి వినపడింది. అబ్బా లలితమ్మగారి మాట చెవిలో పడగానే ఎంత పాపిష్టోడికి అయినా మంచి బుద్ధి వస్తుంది ఆ తల్లి మాటలు వింటే పుణ్యము వస్తున్నట్టే ఉంటుంది అనుకున్నాడు. లలిత దగ్గరికి వెళ్లి తల్లీ నేను మీ ఇంటిలో వెండిపళ్లెం దొంగ తనం చేశాను. నన్ను ఎంతో ఆదరించారు మీరు. కన్న బిడ్డలాగా చూసుకుంటున్నారు. మీకు ద్రోహం చేశాను. నాకు ఎలాంటి శిక్షనైనా వేయండి అని ప్రాధేయపడతాడు. వెంటనే శ్యామలా పన్నిన కుట్రని చెప్తాడు. లలిత రామ స్వామిని పైకిలేపి నీకు మంచి బుద్ధులను చెప్పాను కథ. వాటిని అనుసరించు ఎవరు ఏమన్నా, ఏమి చెప్పినా కూడా ధర్మం ఎటుందో అటే ఉండాలి కాని అతిఆశను చూపించకూడదు అని చిన్నపిల్లవాడికి చెప్పినట్టు నీతు లను చెప్తుంది. ఈ విధంగా లలితాంబ రామస్వామిలోని, శ్యామమలోని మంచి బుద్ధులను నేర్పుతుంది.

**లోకబాంధవి - పాత్రలు :**

**లలితాంబ :**

ఈ కథలో నాయకురాలు. లలితాంబ ప్రతిరోజు ఉదయం లేచి దేవుడికి పూజచేసి ఇంట్లో పనులు అన్నీ చేసేది. శ్యామలకు చదువుకోమని కాళిదాసు రాసిన కావ్యాలు రఘువంశం, తరువాత అప్పకవి రాసిన అప్పక వీయం మొదలైన కావ్యాలను చదువుకోమని, లలిత

కూడా చదివి వాటికి భావం కూడా చెప్పేది. ఈ విధంగా శ్యామలను మంచి నడవడికలో పెట్టాలని అనుకునేది. కాని శ్యామల లలితపై కుట్ర పన్నేది. రామస్వామి లలితాంబ ఇంట్లో నౌకరిగా పనిచేసేటప్పుడు వెండి పళ్లెం దొంగతనం చేసినా కూడా ఏమీ అనకుండా నీతులను చెప్పేది. లలితాంబ గుణాలను చూసి ప్రజలందరూ మెచ్చుకునేవారు. లలితాంబ చదువుకోవడంతో ఎంతో ఆలోచన పరిధిని కలిగి ఉండేది. మూర్ఖులైన సరే తన మాటలను విని మారిపోయేటట్టు చేసేది. లలితాంబ మంచి గుణలక్షణాలు కలిగిన స్త్రీగా అందరూ మెచ్చుకున్నవాళ్లే. ఈ కథలో లలితాంబ పాత్ర ప్రతి స్త్రీకి ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు రచయిత్రి గారు.

**శ్యామలా :**

శ్యామలా కొంచెం దుష్ట స్వభావరాలు. ఈమె లలితాంబ ఉన్నతిని తట్టుకోలేక ఎలాగైనా లలితాంబ కంటే తనే మంచిదానిలాగా ఉండాలని లలితాంబను దుష్ట స్వభావారాలుగా నమ్మించాలని విశ్వప్రయత్నాలు చేస్తుండేది. లలితాంబ దగ్గర చదువుకొన్నా అంత బుద్ధి వికాసం చెందలేదని, పేరు ప్రతిష్టలు తనకు లేవని శ్యామలా దుర్బుద్ధితో లలితాంబను చెడ్డదానిగా చేయాలని ప్రయత్నించేది. కాని ప్రజలందరూ లలితాంబను ఊరిలోని వాల్లు, ఇంటిలోని వాళ్లు, స్నేహితులు, బంధువులు తరువాత నౌవర్లు అందరూకూడా ఆమెను ప్రోత్సహించే వాళ్లు. ఒకరోజు నౌకరిగా తన ఇంట్లో పనిచేస్తున్న రామస్వామిని పిలిచి లలితాంబ తనని హింసిస్తుందని, వెండిపళ్లెం దొంగతనం చేశానని, అందరి నౌకర్లకన్నా నాతో ఎక్కువ పని చేయిస్తుందని, అందరి నౌకర్లను చూసినట్లు నన్ను చూడడం లేదని మా అన్నయ్యకు చెబితే నీకు నాలుగు రూపాయలు ఇస్తానని చెప్తుంది దానితో డబ్బుకి ఆశపడి లలితాంబపైన నిందలు వేయడానికి వెళతాడు. కాని లలితాంబ మాటలతో ఆమె మంచి మనస్సులతో రామస్వామికి మంచి బుద్ధులు నేర్పించి నీతులు చెప్పి తన చెడు బుద్దినిసైతం మారుస్తుంది.

**రామస్వామి :**

ఇతను లలితాంబ ఇంట్లో నౌకరిగా పనిచేస్తుండేవాడు. కాని ఒకరోజు వెండిపళ్లెం దొంగతనం చేస్తాడు. లలితాంబ రామస్వామిని కన్నబిడ్డలా ఆప్యాయంగా, ప్రేమగా చూస్తుంది. దొంగతనం చేసింది రామస్వామి అయిన తెలిసినా కూడా పళ్లెం లేదని మామూలుగా అడుగుతుండేది. ఒకరోజు శ్యామలా రామస్వామితో లలితపైన లేనిపోని నిందలు చెబితే నీకు నాలుగు రూపాయలు ఇస్తానని అనడంతో రామస్వామి డబ్బులకి ఆశపడి ఒప్పుకుంటాడు. కాని తర్వాత లలితాంబ ఆప్యాయాన్ని చూసి, దొంగతనం చేసినట్లు అలాగే శ్యామల కుట్ర పన్నినట్టు లలితాంబ కాళ్లపై పడి ఏడుస్తూ దొంగతనం ఒప్పుకుంటాడు. తర్వాత లలితాంబ అతనిని క్షమించి మంచి బుద్ధులు కలిగేలాగా కొన్ని నీతులను చెప్పి మంచి నడవడికలో పెడుతుంది. రామస్వామి కూడా ధర్మంగా ఉంటూ విశ్వసనీయంగా ఉంటాడు. లలితాంబ తనలో మార్పును తెస్తుంది.

**లోకబాంధవి - సామాజికాంశాలు :**

ఈ కథ అసంపూర్ణమైనది. ఈ కథలో ప్రధానంగా మనిషి ప్రవర్తనలో చెడు, స్వార్థపు ప్రయోజనాలను వెల్లడించారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను కూడా చెప్పారు. ప్రధానంగా ఒక వ్యక్తి ఉన్నత స్థితిని ఓర్వలేని కొందరు వారిని ఎలాగైనా దుష్టులుగా చిత్రించాలనుకుంటారు. ఈ కథలో కూడా సమాజంలో మనిషి కొందరు అసూయతో ఉంటారో ఈ కథలో చెప్పారు. లలితాంబ మంచి సద్గుణాలు కలిగింది అందులో చదువుకున్న స్త్రీ. ఆమె అభ్యున్నతిని చూసి శ్యామలా ఆమెను చెడు మార్గంలో చూపించాలనుకొని ఆమెకంటే ఎక్కువ స్థానంలో ఉండాలని శ్యామల అనుకునేది. రామస్వామికి డబ్బులు చూపించి ఆశపెట్టి లలితాంబపై నిందలను వేయమని చెప్తుంది. చివరికి లలితాంబ మంచితనం వల్ల రామస్వామి తన చేసిన దొంగతనాన్ని, ఒప్పుకొని తరువాత శ్యామల కుట్రను వివరిస్తాడు. అప్పుడు లలితాంబ రామస్వామికి హితబోధన చేసి మంచి మార్గంలో నడిచే

టట్టు చేసింది. ఆమెలో ఉన్న గొప్పతనాన్ని ప్రజలందరూ మెచ్చుకునేవాళ్లు. ఈ విధంగా రచయిత్రి దుష్ట స్వభావ వ్యక్తుల యొక్క ప్రవర్తనను చిత్రించారు. సమాజంలో శ్యామలా, రామస్వామి లాంటి వారెందరో ఉంటారు. వారిలో మార్పును రప్పిస్తే అందరూ సమానంగా ఉం టారని చెప్పారు. ఈ కథలో మనిషి యొక్క స్వార్థ ప్రవర్తనను తెలియజేశారు.

**ముగింపు :**

పులుగుర్త లక్ష్మీనరసమాంబ గారు వజ్రపేటిక, లోక బాంధవి రెండు కథలు రచించారు. వజ్రపేటిక కథలో మనిషి తన హృదమంలో దాచుకున్న విషయాలను బయటికి చెప్పవలసి వచ్చినప్పుడు అది యోగ్యమైనదా, నమ్మకమైనదా, అది ఇతరులను బాధపెట్టేలా ఉందా అని ఆలోచించి చెప్పాలి. అలా ఆలోచించకపోతే దాని వల్ల ఎన్నిసమస్యలు ఎదురవుతాయో ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు. రెండో కథ లోకబాంధవి. ఇందులో చదువు వల్ల కలిగిన ప్రయోజనం దానివల్ల మంచితనం, సంస్కారం ఇందులో వివరించారు. ఒక వ్యక్తి ఉన్నతిని చూసి ఓర్వలేని దుష్టస్వార్థపు మనుషులను కూడా మంచితనంతో, ప్రేమాను రాగాలతో మార్చగలమని ఈ కథద్వారా రచయిత్రిగారు వెలిబుచ్చారంటే అతిశయోక్తి కాదు.

**ఆధార గ్రంథాలు :**

1. దక్షిణామూర్తి, పోరంకి - కథానికా స్వరూప స్వభావాలు, విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, హైదరాబాద్, ముద్రణ: 1988.
2. వి.వివనామూర్తి - దిద్దుబాటలు - గురజాడకు ముందు కథలు, తానాప్రచురణ, యు.ఎస్.ఎ.2015.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# బంజారాల జీవన విధానం - తులనాత్మక పరిశీలన

- దువ్వల రాజేశ్వర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, తెలంగాణ విశ్వవిద్యాలయం, నిజామాబాద్, తెలంగాణ.

ప్రపంచంలోనే ఆఫ్రికా ఖండం తరువాత గిరిజనులు ఎక్కువగా నివసించేది ఆసియా ఖండంలోని భారత దేశంలోనే. భారతదేశంలో 20శాతం భౌగోళిక ప్రాంతాన్ని గిరిజనులు ఆక్రమించి, నివసిస్తున్నారని గణాంకాల అంచనా. కాని, ఆశ్చర్యకరమైన విషయమేమంటే, భారత దేశంలో ఉన్న ఖనిజ సంపద వనరుల్లో డెబ్బై శాతం పైబడి ఆయా అటవి ప్రాంతాల్లోనే నిక్షిప్తమై ఉన్నాయి. భారతదేశంలోని దాదాపుగా అన్ని రాష్ట్రాల్లోనూ గిరి జనులు నివసిస్తున్నారు. ఈశాన్య భారతంలో అధిక శాతం గిరిజనులున్నారు. భారతదేశంలోని గిరిజనులను భౌగోళిక ప్రాంతం మరియు చారిత్రక నేపథ్యం దృష్ట్యా పరిశీలించి నపుడు నాలుగు మండలాలుగా విభజించవచ్చును. 1) ఉత్తర ఈశాన్య మండలం 2) మధ్య మండలం 3) దక్షిణ మండలం 4) అండమాన్ నికోబార్ మండలం. ఈ నాలుగు మండలాల్లో దక్షిణ మండలాన్ని పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు న్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో బగత, చెంచు, గదబలు, గోండ్, కొండదొర, కొండరెడ్డి, కోలాములు, మన్నెందొర, సుగాలి/ బంజారా/నాయక్, వాల్మీకి, యానాది, కోయ, ఎరుకల తదితర తెలగులున్నాయి. వీరంతా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కు వగా తూర్పు కనుమలు, నల్లమల కొండ లోయలు, అటవీ ప్రాంతాల్లో నివాసాలేర్పరచుకున్నారు. అడవులు ఎక్కువగా ఉన్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లో గిరిజన జనాభా ఎక్కువ. మహారాష్ట్ర సరిహద్దుగా గల నిజామాబాద్, ఆదిలాబాద్, జిల్లాల్లో కూడా గిరిజన జనాభా ఎక్కువే. వారిలో సుగాలి/ బంజారా/నాయక్ తెగలు ముఖ్యమైనవి. ఈ బంజారా తెగల్లో వర్గాలున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో బంజారాలు వివిధ వర్గాలుగా నివసిస్తున్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో మాత్రమే బంజారాలతో పాటు మథుర (లబాన్) బంజారాలు నివసిస్తున్నారు. వీరంతా కలిసే నివసిస్తున్నప్పటికీ జీవన విధానంలో మార్పులున్నాయి. వేషధారణ, బంజారాలకు భిన్నంగా ఉంటుంది. ఒక ప్రత్యేకమైన తెగగా మథుర/లబాన్ బంజారాలను చెప్పు కోవచ్చు. ఈ రెండు జాతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసినపుడు వైవిధ్యభరితమైన అనేక తేడాలు కనిపిస్తాయి.

నిజామాబాద్‌లోని బంజారాలు ఉత్తర భారతదేశం నుండి వచ్చి స్థిరనివాసరం ఏర్పరచుకున్నట్లు చరిత్ర కారులు చెబుతున్నారు. వీరు పోటో ఆస్ట్రలాయిడ్ జాతికి చెందిన వారని శాస్త్రయుక్తంగా ఆంత్రోపాలజిస్టులు గుర్తించారు. వీరు మొదట సంచార జీవనం చేస్తూ, పశు వులను మేపుతూ, అడవుల్లో సంచరించేవారు. క్రమ క్రమంగా ఆయా ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పచుకొని వ్యవసాయం చేయడం మొదలుపెట్టారు.

లబాన్ బంజారాలు అక్బరు పరిపాలనా కాలంలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో అధిక పన్నులు విధించడంతో, ఆయా ప్రాంతాలను వదిలి వారికి అనువైన ప్రాంతాలను ఎంచు కొని నివాసాలు ఏర్పర్చుకున్నారు. లబాన్ బంజారాలపై అధిక పన్ను విధించడానికి కారణం ఉంది. సముద్ర తీర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్, ఒరిస్సాలలో ఉన్న బంజారాలు నాగరిక సమాజానికి దగ్గరై, తీర ప్రాంతాల్లో తయారైన లవణాన్ని అమ్ముతూ గ్రామాల్లో సంచరించే వారు. బంజారాలు అమ్మే ఉప్పుపై పన్ను, సహజ వనరు లైన కుంకుడు కాయలు, తేనె, ఔషధ మూలికలు (చెట్ల నుండి తీసినవి) తదితరాలపై ఆర్థిక పన్నులు వసూలు చేసేవారు. ఆ పన్నులను కట్టలేక గ్రామాల్లో లవణాన్ని

అమ్ముతూ, సంచరిస్తూ వారికి అనువైన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. "అవణ్" పదమే రూపాంతరం చెంది, లబాన్‌గా మారి ఉంటుందని విశ్లేషకుల, పరిశోధకుల అభిప్రాయం.

లబాన్ బంజారాల వృత్తి పశుపోషణ. ఇప్పటికీ కొన్ని కుటుంబాల్లో వందలాది ఆవులున్నాయి. బంజారాలు ఎస్.టి.లుగా గుర్తించబడితే, లబాన్ బంజారాలు బి.సి.(డి) వర్గంలో గుర్తించబడుతున్నారు. సమాన స్థాయిలో జీవనాన్ని గడుపుతున్నా మమ్మల్ని ఎందుకు ఎస్.టి.లుగా గుర్తించడం లేదని "చద్మల్" తదితర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బన్ అంటే ఉర్దూలో అడవి అని అర్థం. జారా అంటే జీనేవాలే అని అర్థం. జంగల్ మే జీనేవాలే. అంటే అడవిలో బతికే వాళ్ళని అర్థం. బంజారాల ప్రధాన వృత్తి పశుపోషణ. వీరు దాదాపు భారతదేశమంతా విస్తరించి ఉన్నారు.

**బంజారా, లబాన్ సంస్కృతి, సాహిత్యం :**

సంస్కృతి అనేది తరతరాల మానవుల యొక్క అనుభవసారం. "మానవుని సామాజిక జీవితంతో ముడిపడిన నమ్మకాలు, కట్టుబాట్లు, నీతి నియమాలు, ఆచార వ్యవహారాలు, ప్రవర్తనా విధానం, ఆలోచనా సరళి తదితర విధివిధానాలను విశ్లేషించే, ఆచరించేదే సంస్కృతి". "జంతువుల్లో లేని, మనవుల్లో మాత్రమే కనిపించే ఆభరణం సంస్కృతి". ఈ సంస్కృతితోని అంతర్భాగాల గురించి క్లాక్ విస్లర్ అనే శాస్త్రవేత్త అభిప్రాయం ఇలా ఉంది. "భాష, ఆహారం, గృహం, రవాణా సదుపాయాలు, రక్షణ, వేషభాషలు, పరిశ్రమలు, మతం, కళలు, పుక్కిటి పురాణాలు, శాస్త్రీయ విజ్ఞానం, కర్మకాండ, మూఢ నమ్మకాలు, కుటుంబ వర్గాలు, వివాహం, సామాజిక నియంత్రణ, ఆస్తి విలువ, మారకం, ప్రభుత్వం, చట్టం మరియు యుద్ధాలతో సంస్కృతిక నిర్మాణం జరుగుతుందని". ఇతని అభిప్రాయంలో ఉన్న అనేక విభిన్న అంశాల్లోని సంస్కృతి, సాహిత్యం బంజారా, లబాన్ బంజారాల్లో విస్తృతంగా ఉంది. అయితే, సంస్కృతి నుంచి పుట్టిన నాగరికతకే ఒక ప్రమాణం ఉంటుంది. కాని, సంస్కృతికి ఏ ప్రమాణాలు లేవు. దేశ, కాలాలను బట్టి ఒక సమాజంలో, సమూహంలో, సంస్థలో తరతరాలుగా విస్తరిస్తూ ఉంటుంది.

**బంజారా - లబాన్ భాష - వ్యాప్తి :**

ప్రపంచంలోని పది భాషా కుటుంబాల్లో బాగా విస్తృతించినది, పెద్దదైనది ఇండో-ఆర్యన్ భాషా కుటుంబం. బంజారా భాష ఈ భాషా కుటుంబానికే చెందుతుంది. లిపి రహిత హష. భాషా శాస్త్రవేత్తలు భౌగోళికంగా, వర్ణ, పద నిర్మాణాన్ని అనుసరించి ఇండో-ఆర్యన్ భాషా కుటుంబంలోకి చేర్చారు. బంజారా-లబాన్ బంజారాలు ఒకే ప్రాంతంలో నివసించడం వల్ల కొంతవరకు పద నిర్మాణంలో పోలికలు కనిపిస్తాయి. మొదట వాళ్ళకు బతుకునిచ్చిన పశు సంపద, వ్యవసాయ పదాలను పరిశీలిద్దాం.

| **బంజారా** | **లబాన్ బంజారా** |
|---|---|
| ఐలత్ - ఎద్దు | నార్యా - ఎద్దు |
| బేస్ - బర్రె | బేస్య - బర్రె |
| బక్రీ - మేక | గోకడీ - మేక |
| నాగర్ - నాగలి | నాంగర్ - నాగలి |
| కురాడీ - గొడ్డలి | కరాడీ - గొడ్డలి |
| అంగర్ - అగ్గి | ఆగ్ - అగ్గి |
| లకడీ - కర్ర | లాక్‌గో - కర్ర |
| ఖడ్ - గడ్డి | ఘాస్ - గడ్డి |

**వస్త్రధారణకు చెందిన భిన్నమైన భాషా పద రూపాలు :**

| | |
|---|---|
| ఝుగలా - అంగీ | జిగిలియో - అంగీ |
| సాడీ - చీర | సాడో - చీర |
| కాళీ - జాకెటు | పోల్కా - జాకెటు |
| ఘాగ్రా - లంగా | ఘాగ్రా - లంగా |

**బంజారా - లబాన్ బంజారాల గృహ నిర్మాణం :**

బంజారాల గృహ నిర్మాణం వారి సామాజిక, ఆర్థిక

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

పరిస్థితులను ఆధారం చేసుకొని నిర్మించబడుతుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని సూచిస్తూ గృహ నిర్మాణం చేయ బడుతుంది. అర్ధ చంద్రాకారం, చతురస్రాకారం, దీర్ఘ చతురస్రాకారంలో గుడిసెలను నిర్మించుకుంటారు. ఈ గుడిసెలకు మట్టిగోడలు గాని, మట్టి పూతతో చేసిన తడికెలు లేదా వెదురు గోడలుంటాయి. గుడిసె పైకప్పు అడవుల్లో గడ్డితో కప్పుతారు. ఎండా కాలంలో చల్లదనాన్ని పొందడానికి గడ్డి తోడ్పడుతుంది.

**బంజారా-లబాన్ బంజారాల ఆర్థిక వ్యవస్థాపన :**

అటవీ సంపద దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అడవులు వాతావరణాన్ని, వర్షపాతాన్ని నియంత్రిస్తాయి. అడవుల్లో లభించే కలప, ఇతర ఉత్పత్తులు వివిధ పరిశ్రమలకు ముడి సరుకుగా ఉప యోగపడతాయి. అనేక జీవ, జంతుజాలాలకు ఆవాస మయిన అడవులు పర్యావరణ సమతూకాన్ని కాపాడు తాయి. మందుల తయారీకి అవసరమయిన అనేక మూలికలు మనకు అడవుల నుంచే లభిస్తున్నాయి. బంజారాల ఆర్థిక వ్యవస్థ బలపడటానికి అనేక అటవీ ఉత్పత్తులు తోడ్పడుతన్నాయి.

చీపుళ్ళు, విస్తర్లు, ఆకులు, చింతపండు, బంక, తునికాకు, తేనె, కరక్కాయలు, కుంకుడు కాయలు, సీతాఫలాలు తదితర అనేక ఉత్పత్తులు అవి సరియైన పక్వానికి వచ్చిన తరువాత దేవతలను ప్రార్థించి, పూజించి సేకరించి అమ్ముతారు. ఈ సహజ వనరులను అమ్ముకోగా వచ్చిన ఆదాయంతో జీవనం గడుపుతారు. బంజారాలు పశుపోషకులు కాబట్టి సంచార జీవనానికి స్వస్తి చెప్పిన తరువాత స్థిర నివాసాలు ఏర్పరచుకొని పశుపోషణ, వ్యవసాయం చేస్తున్నారు. పాల ఉత్పత్తిలో ప్రధాన పాత్ర పోషిస్తూ, ఆర్థిక స్వావలంబనే పొందుతున్నారు. వీరి సంస్కృతిలో భాగంగా వివాహ సమయంలో వరునికి ఆవు లను కట్నంగా ఇస్తారు. పశుపోషణ ఆధారం చేసుకొని జీవనం గడపడానికి ఒక ఆధారాన్ని కల్పిస్తారు. వ్యవ సాయంలో ప్రధాన పంటలు జొన్న, మొక్కజొన్న, చెరుకు, వేరుశనగ తదితరాలు. నిజామాబాద్ జిల్లాలో ముఖ్య పంట చెరుకు. ఈ చెరుకు నాటే సమయంలో, పక్వానికి వచ్చిన తరువాత చెరుకు కొట్టే సమయంలో లబాన్ బంజా రాలు చెరుకు పండించే ప్రాంతాలకు వలస వెళుతారు. చెరుకు తోటల్లో పనికి పూర్తిగా లబాన్ బంజారాలే వెళు తారు. సంవత్సరంలో రెండు మూడు నెలలు చెరుకు ద్వారా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకుంటారు.

**బంజారా-లబాన్ బంజారాల వివాహ పద్ధతులు :**

పూర్వకాలపు కన్యాశుల్క ఆచారం నుండి నేటి వర కట్నపు ఆచారం వరకు కట్నం తీసుకోవడం గాని, ఇవ్వడం గాని లబాన్ బంజారాల్లో లేదు. లబాన్ బంజారాల్లో బాల్య వివాహాలు లేవు. బంజారా - లబాన్ బంజారాలు వివా హాన్ని సంప్రదాయ బద్ధంగా ఐదు రోజులు చేస్తారు. మేన రికపు వివాహాలు చేసుకుంటారు. పెళ్ళికి ముందు వరున్ని వధువు ఇంట్లోనే నెల రోజులుంచుకొని అతని గుణ గణాలను పరీక్షిస్తారు.

**బంజారా - లబాన్ బంజారాల కుటుంబాలు :**

బంజారా, లబాన్ బంజారాల్లో ఉమ్మడి కుటుంబాలే క్కువ. తండ్రే ఇంటి పెద్ద. పితృస్వామ్య వ్యవస్థం. బహు భార్యత్వం లేదు. ఒకవేళ సంతానం కాకుంటే, యుక్త వయస్సులో భార్య మరణిస్తే మళ్ళీ వివాహం చేసుకునే సాంప్రదాయం ఉంది. ఆపద ఏ ఒక్కరికి వచ్చినా అంద రిదిగా పంచుకొని పరిష్కారం చేసుకుంటారు. వివాద రహిత సమాజం బంజారా - లబాన్ బంజారాలది.

**బంజారా-లబాన్ బంజారాల మూఢ నమ్మకాలు :**

బంజారా, లబాన్ బంజారాల్లో దయ్యాలున్నాయనే నమ్మకం ఉంది. వీరు అడవుల్లో నివసించడం వల్ల రాత్రిపూట ఆహారాన్వేషణకు వెళితే ప్రమాదంలో చిక్కు కుంటారని, ఈ నానుడి పుట్టి ఉండవచ్చును. మంత్రాలు, బాణామతి, పాములు, తేళ్ళు, విష పురుగులు కరిస్తే మంత్రాల ద్వారా నయమవుతుందనే గట్టి నమ్మకం

వీరిలో కనిపిస్తుంది. పాములు, విషపు పురుగులు కరిస్తే మంత్రాల ద్వారా నయమవుతుందనే గట్టి నమ్మకం వీరిలో కనిపిస్తుంది. పాములు, విషపు పురుగులు కరిస్తే చెట్ల పసర్ల ద్వారా నయం చేస్తారు.

**బంజారా-లబాన్ బంజారాల శాస్త్రీయ విజ్ఞానం :**

అడవుల్లో లభించే వనరుల నుండి జ్వరం, పసరికల వంటి రోగాలను నయం చేస్తారు. ఆవు మూత్రంతో ఇల్లు అలకడం వల్ల రోగాలు రాకుండా ఉంటాయని వీరి నమ్మకం. ఆయుర్వేద వైద్యానికి ప్రాధాన్యమిస్తారు.

**బంజారా-లబాన్ బంజారాల పుక్కిటి పురాణాలు:**

రాముడు, శ్రీకృష్ణుడు, బాలాజీ, పూరీ జగన్నాథుడు, రామ్‌సింగ్ బాబా, కాళూబాబా, సేవాలాల్ మహరాజ్‌లకు సంబంధించిన చాలా నీతి కథలు వీరు చెబుతారు. ఒక్కో కథ సుదీర్ఘంగా, చమత్కారంగా సాగుతుంది.

**బంజారా-లబాన్ బంజారాల కళలు - వృత్తులు :**

పాటలు, అల్లికలు, కుట్లు, కేశాలంకరణ రకాలు, గృహాలంకరణ, వస్త్రాలంకరణ, జానపద బాణీలో నృత్యాలు, బాండ్‌మేళాలు వంటి అనేక కళలు బంజారాల్లో ఉన్నాయి. గృహాలంకరణయే ఎంతో అందంగా తీర్చిదిద్దినట్లుంటుంది. వారు ధరించే వస్త్రాలు భిన్నంగా ఉన్నా, రంగు రంగుల దారాలతో కుట్టిన అద్దాయి వస్త్రానికి మరింత అందాన్ని చేకూరుస్తాయి. కులవృత్తులను పరిశీలించినపుడు లబాన్ బంజారాల్లో మంజ్య, పత్తి, తగ్రియ, రవిడియా, తీర్థ్య, జమ్మేత్ తదితర కులవృత్తుల వారున్నారు. బంజారాల్లో రాథోడ్, మాలోత్, రామావత్, బూక్యా, ఇస్లావత్ తదితర వర్గాలున్నాయి. వీరిలో కమ్మరి, వడ్రంగి, కుమ్మరి, కంసాలీ, పురోహితులు వంటి వృత్తుల వారున్నారు.

ఎ. బంజారాలు - లబాన్ బంజరాలు పెండ్లి సమ యంలో పాడుకునే పాటలు : బంజారాలు లబాన్ బంజారాలు పెండ్లి సమయంలో పాడుకునే పాటల వ్యక్తీకరణలో తేడాలుంటాయి. బంజారా పాటలను పరిశీలిస్తే ఇలా ఉంటుంది.

బి. బంజారాలు / లబాన్ బంజారాలు హోళీ, రాఖీ సంబరాలు చేసుకునే సమయంలో పాడే పాటలు ఈ విధంగా ఉంటాయి.

బంజారా : "రాజీ రాజ్ కూనె కెలాచకో
హోళీ అయి రామ్‌రే రాజా బోలో కేలోరే -
లబాన్ బంజారా : "జోలాయిడే సోనో రూపో
హేరే హేరియా సోనో -

**బంజారా - లబాన్ బంజారాల వేషధారణ :**

లబాన్ బంజారాలను గుర్తించడానికి బీడ్, ఛెట్ల, ధర్‌లు ముఖ్యమైన ఆధారాలు. ఇవి చెవికి ధరిస్తారు. ఇవి చాలా బరువుగా ఉంటాయి. వెండితో గాని, బంగారంతో గాని చేయబడి ఉంటాయి. "చుండై" జుట్టుకు ధరించేది. జుట్టుపైన నడినెత్తిపై ప్రత్యేకాలంకరణ వీరికి ఉంటుంది. బంజారాల్లో కేవలం తలపై నుండి ముసుగుంటుంది. చేతులకు ప్రత్యేకంగా గాజులు ధరిస్తారు.

పై అంశాలే కాకుండా రక్షణ, సామాజిక నియంత్రణ ఆహార పద్ధతులు, పండుగలు, బంజారా, లబాన్ బంజారాల సంస్కృతి బంజారేతర సంస్కృతుల సంపర్కం, పరిణామాలు, మతం ఆస్తి విలువ - మారకం, బంధుత్వాలు, వివిధ వర్గాలు, కర్మకాండలు, చిత్రణ స్వాతంత్ర్యం తరువాత బంజారాల జీవన మార్పులు తదితర అనేక అంశాలు పరిశీలనలోకి తీసుకొని పరిశోధించవలసిన అవసరం ఉంది.

**ముగింపు :**

భారతదేశంలో 1990 తర్వాతే వ్యక్తి ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణరేటు అత్యధిక వృద్ధిలోకి వచ్చింది. అలాగే బంజారాల్లో కూడ 1980-90 నుండే జీవన ప్రమాణ స్థాయిలో ఘననీయమైన మార్పులొచ్చాయి. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంజారాల అభివృద్ధికి తోడ్పడ్డానికి అత్యధికమైన ప్రాధాన్యతనిచ్చి ఆర్థిక ఫలాలను అందజేయాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితి

మార్గదర్శక సూత్రాలను అనుసరించి, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజల జీవన ప్రమాణస్థాయి పెరుగుతూ వస్తుంది. అందులో భాగంగానే బంజారాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, వారి జీవన ప్రమాణాన్ని పెంచే క్రమంలో ఆర్థికంగా పెద్దపీట వేశారు. మనమంతా 21వ శతాబ్దంలో ఆర్థిక అసమానతలను తొలగించుకొని పంచవర్ష ప్రణాళిక పద్ధతుల్లో నాగరిక సమాజాన్ని సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకొని సహకరించుకుంటూ ముందుకు వెళ్ళినపుడే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుంది.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# బి. ఎస్. రాములు కథలలోని విభిన్న కోణాలు

- రంగు శ్రీకాంత్ గౌడ్, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ.

## బి.ఎస్. రాములు జీవిత విశేషాలు :

బి.ఎస్. రాములు కరీంనగర్ జిల్లాలోని జగిత్యాలలో క్రీ.శ. 1949 ఆగష్టు 23న తేదిన పద్మశాలి మధ్యతరగతి తల్లి బేతిలక్ష్మిరాజు, తండ్రి మిట్టపెల్లి నారాయణ గార్లకు రెండవ సంతానంగా జన్మించాడు. తండ్రి బొంబాయి మిల్లు కార్మికుడిగా ఉన్నప్పుడు బీజకుట్టు వ్యాధితో సరైన వైద్యసదుపాయాలు లేక చనిపోయాడు. తల్లి బీడీ కార్మికురాలిగా బీడీలు చేసి ముగ్గురు పిల్లలను పెంచి పోషించింది.

బి.ఎస్. రాములు జీవితంపై తెలంగాణ ప్రాంతంలోని వివిధ ఉద్యమాల ప్రభావం ఉంది. ఆర్.ఎస్.ఎస్. ముఖ్య శిక్షక్‌గా పనిచేశారు. శ్యామలను అర్ధాంగిగా స్వీకరించాడు. వామపక్ష భావాలు గల కల్లూరి నారాయణతో ప్రభావితు డయ్యాడు. హాస్టల్ వార్డెన్ ఉద్యోగంలో చేరాడు అలా ఉద్యోగం చేస్తూనే అవినీతి అధికారాల్ని వ్యతిరేకిస్తూ వార్డెన్స్ యూనియన్‌ను ఆర్గనైజ్ చేశాడు. ఆర్.ఎస్.యూ విద్యార్థి యువజన సంఘాల నిర్మాణంలో కీలకపాత్ర పోషించాడు. పలు సైద్ధాంతిక వ్యాసాలు, పుస్తకాలు రాశాడు. తెలంగాణ రచయితలు, కళాకారులు, మేధావుల ఐక్యవేదిక కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

దాదాపు 150కి పైగా కథలు, ఆరు నవలలు, 150 సిద్ధాంత వ్యాసాలు, 150 సాహిత్య వ్యాసాలు, పది తాత్విక గ్రంథాలు రాశారు. 1990లో విశాల సాహిత్య అకాడమీ ప్రారంభించారు. అకాడమీ కింద పలు సాహిత్య సభలు సిద్ధాంత అధ్యయాలు చేపట్టి ప్రస్తుత రచయితలకు మార్గదర్శకం చేశారు. మద్యపాన, అవినీతి వ్యతిరేక ఉద్యమాలను చురుకుగా ముందుండి నిర్వహించారు. కులాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సాహించారు. 2002లో సామాజిక తాత్విక విశ్వవిద్యాలయాన్ని స్థాపించి పలు పుస్తకాలు, సాహిత్యాన్ని ప్రచురించారు.

1984లో అరెస్టు కావడంతో వారంపాటు లాకప్‌లో, 20 రోజులు కరీంనగర్ జైలులో శిక్ష అనుభవించారు. రాములు పలు అవార్డులు అందుకున్నారు. బీడీ కార్మి కులపై వెలువడిన 'బతుకుపోరు' నవలకు పురస్కారం లభించింది. కొండా లక్ష్మణ్‌బాపూజీ ఫౌండేషన్ పురస్కారం, త్రిపురనేని రామస్వామి చౌదరి పురాస్కరంతో పాటు పలు అవార్డులు అందుకున్నాడు. 2007 సం॥లో నిజాం కాలేజిలో కేసిఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ సంబురాల్లో తెలంగాణ తల్లిని రూపొందించినందుకు స్వర్ణకంకణం ధారణంతోపాటు ఆయనకు ఘనసన్మానం జరిగింది.

బి.ఎస్. రాములు జీవితం కూడా సామాన్యంగానే ప్రారంభమై అనుభవాలను సంతరించుకుంటూ నిరం తరం ఎదుగుతూ ముందుకు సాగుతూ వచ్చాడు. సామా జిక పరిణామాలన్ని ఆయన జీవితంపై అనేక ప్రభావాలు పడ్డాయి. వాటన్నిటి గుండా పయనిస్తూ తనదైన ప్రత్యేక ఆలోచనలను సమాజానికి అందించారు.

## విభిన్నకోణాలు :

నేటి తెలుగు సాహిత్యం భారతీయ సాహిత్యాన్ని ఎంతో సుసంపన్నం చేస్తుంది. తెలుగు కథ భారతీయ సాహి త్యాన్ని ప్రపంచ సాహిత్య స్థాయిలో నిలబెట్టి స్థాయికి ఎదిగింది. సాహిత్యంలో సామాజికన్వేషణ దృష్టితో కథలను ఎన్నిక చేయడం వల్ల బి.ఎస్. రాములు సంకలనాలలో జీవితంలోని వైవిద్యం ఎంతో గొప్పగా ఆవిష్కరించ బడింది. కథకుల నేపథ్యం వారి కథల్లోనే వారికి నచ్చిన కథలు, వారికి నచ్చిన ఇతర కథకుల కథలు, ఆయా కథకుల పరిణామక్రమం గూర్చి స్పష్టమైన అవగాహనను ఇచ్చి, కొత్తగా కథలు వ్రాస్తున్న వారికి మార్గదర్శక మవుతాడు బి.ఎస్. రాములు.

బి.ఎస్.రాములు కథలన్నీ నేటి తెలుగు జాతి జీవితాన్ని విభిన్న పార్శ్వాలలో చిత్రించినవే. రచయిత భాష,

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


జాతీయత, సంస్కృతి, పరిణామాలు, పరిపక్వతలు వీరి కథల్లో వ్యక్తమవుతున్నాయి. నూతన రంగస్థలాన్ని సన్నివేశాన్ని, పాత్రలని, దర్శకత్వాన్ని వీరి కథలు ఆవిష్కరిస్తున్నాయి.

బి.ఎస్. రాములు ఆధునిక యుగంలో విప్లవ దళిత బహుజన దృక్పథాలతో అనేక కథలు వ్రాశారు. కథా రచనకు అవసరమైన తాత్విక దృక్పథాన్ని అందిస్తూ కథలబడి కథా సాహిత్యంను వ్రాశారు. కథలబడి వలన ఎందరినో కథకులుగా తీర్చిదిద్ది స్ఫూర్తినిచ్చారు. నిరంతరం పత్రికలలో వ్యాసాలు వ్రాస్తున్నారు. సామాజిక కథను సాహిత్య కథగా మలచడానికి కృషి చేశాడు. ఇతని కథలలో ఒక సామాజిక తత్వవేత్త సమాజం గురించి సాహిత్యం ఆధారంగా పడే తపన స్పష్టంగా కనిపిస్తుంది. సమాజ పరివర్తనకు సాహిత్యాన్ని సాధనంగా చేసుకోవాల్సిన అవసరాన్ని వీరి కథలు తెలియజేస్తున్నాయి.

ప్రాంతీయ ఆస్థిత్వ దోరణలో బి.ఎస్. రాములు ఒక స్పృహతో, చైతన్యంతో చిత్రించిన కథలను, సాహిత్యాన్ని, ప్రాంతీయ స్పృహను, చైతన్యాన్ని చిత్రించిన సాహిత్యమని వర్గీకరించారు. ఒకే ప్రాంతంలో ఉన్నప్పటికీ ఆర్థిక సామాజిక, సాంఘిక అసమానతలు కొనసాగాయి. కొందరు పొట్ట కూటి కోసంఆలోచిస్తే, కొందరు కోల్పోయిన వృత్తులను నిలబెట్టుకోవడం కోసం, మరికొందరు ఆధునిక విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను, పారిశ్రామికీకరణను అందిపుచ్చుకోవడం కోసం, వనరులపై ఆధిపత్యం కోసం పోరాడేవాళ్లే ప్రాంతీయ ఆస్తిత్వం ఉన్నట్లు, ప్రాంతీయ పోరాటాలు గురించి వీరు తెలియజేశారు.

ప్రాంతీయు ఆస్తిత్వం అనేది ఆ ప్రాంతంలోని ఆధిపత్య వర్గాల, కులాల ఆధిపత్యంలో కొనసాగే అవకాశాలుంటాయి. వృత్తి ఉపాధి జీవన ప్రమాణాల కోసం ఆత్మగౌరవం కోసం స్వేచ్ఛా సమానత్వం, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాహిత్య రంగాలల్లో చేసే కృషిని అస్తిత్వ వాదాలుగా కుల ఉద్యమాలుగా, స్త్రీ ఉద్యమాలుగా, చేసే ఉద్యమాలుగా పేర్కొంటూ ప్రధాన సమాజ నాయకత్వం వారి ప్రాంతీయ అస్తిత్వం మాత్రమే అభివృద్ధికరమైనదని తెలియజేశారు. బి.ఎస్. రాములు ఒక ప్రాంతంలోని జీవితం అక్కడి ప్రకృతి సంపద, వ్యవసాయ పద్ధతులు, కుల వృత్తులు, విద్యా వ్యసవ్థ నీటి పారుదల సౌకర్యాలు, మతం, కులం, వృత్తి, సమాజంపై సంస్కృతిపై మానవ సంబంధాలపై ప్రభావం వేస్తూ, కథ, నవలలో నిర్దిష్ట స్థల, కాలాలను, పాత్రలను, సంస్కృతిని చిత్రించినపుడు అదంతా ప్రాంతీయ అస్తిత్వంలో భాగమవుతుందని చెప్పారు.

తెలంగాణ సామాజిక పరిణామ దోరణలో భూస్వామ్య వ్యవసాయ సమాజం, మద్య తరగతి సమాజం పరస్పరం ప్రభావితమవుతున్న తీరును ప్రధానంగా చేసుకున్నారు. కుల వృత్తులు గిట్టుబాటు కాకుండా పోవడం వల్ల పెరుగుతున్న వలసలు సృష్టిస్తున్న పరిణామాలు వీరి కథల్లో మరో ప్రధానమైన అంశం. గ్రామాలకి, చిన్న పట్టణాలకు మద్య వారధి నిర్మిస్తాయి బి.ఎస్. రాములు కథలు.

స్మృతి కథలో వెనకటి సమాజం ఎలా ఉండేదో తెలియచేశాడు బి.ఎస్. రాములు. భూస్వామ్య సమాజం మారుతున్న క్రమాన్ని మెరుగు అనే కథలలో అపూర్వంగా చిత్రించారు. విప్లవం చేయని వారిలో కూడా విప్లవ ప్రభావం తెచ్చిన పరిణామాలు ఈ కథల్లో కనబడతాయి. భూస్వామ్య సమాజం, సంస్కృతి వాటి పరిణామాలు, ఆర్థిక నేపథ్యం, వాటి కుల పునాదితో సహా సమగ్రంగా స్మృతి కథల సంపుటిని మన ముందు ఉంచారు. ఈ స్మృతి కథా సంపుటి సామాజిక చరిత్రను పునర్నిర్మిస్తున్న సామాజిక, చారిత్రక కథనం.

దక్షయజ్ఞం కథలో భారతదేశంలో అతిపెద్ద రాజ్యమైన నైజాం రాజ్యంలో భూమి పన్ను, పంటపన్ను వసూలు చేయడానికి పెట్టుకున్న అధికార యంత్రాంగం, జమీందారులుగా, భూస్వాములుగా మారడాన్ని, తెలంగాణా భూస్వామ్య సమాజాన్ని దాని పుట్టు పూర్వోత్తరాలను, సమాజంలో భూసంబంధాలు మారిన క్రమం వీరి కథల్లో నూతన కోణాల్లో చిత్రించబడ్డాయి. మరియు పేద కులాల నుండి విప్లవంలో చేరిన వారి అభివృద్ధికి బదులుగా

జీవితం ఓడిపోయే క్రమాలు ఇచ్చిన విప్లవ వ్యూహం ఎత్తుగడలను సమగ్రంగా చిత్రించారు.

కులాతీత వివాహాలు బి.ఎస్. రాములు కథలలో చాలా గొప్పగా వర్ణించడం జరిగింది. పెళ్ళి గురించి, కుటుంబ వ్యవస్థ గురించి పలు కోణాల్లో కొత్త విషయాలను మన ముందు ఉంచారు. మెరుగు, అయిదవవాడు, కామన్‌వెల్త్, తెల్లబట్ట కథల్లో వైవాహికేతర లైంగిక సంబంధాలను, వాటి పరిణామాలను చిత్రించారు. అగ్ర కులాల్లో పెరిగిన ఆర్థిక చైతన్యం తిరిగి అగ్రకులతత్వాన్ని పెంచిన తీరును కులాతీతంగా పెళ్ళి జరగాల్సిన క్రమాన్ని ఎలా అడ్డుకుంటుందో మన ముందు ఉంచుతారు.

"వారసత్వం' కథలో మేన సంబంధాలు, గ్రామీణ జీవితాల పట్ల చిన్న చూపును తెలియజేస్తూ ఈనాటి అమ్మాయిలు నగరాలలో ఉండి పల్లె సంబంధాల్ని నిరాకరించడం తెల్పుతుంది. "దక్షయజ్ఞం" కథలో కథానాయకుడు పెంటయ్యను ప్రేమించిన సరవ్వ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్‌ను చేసుకోవడం ఒక కులాతీత, వివాహాలకు ప్రతీక, వివిధ విప్లవ పార్టీలలో పనిచేసే కార్యకర్తలు కులాతీత వివాహాలు చేసుకుంటున్నారని తెల్పుతుంది. ఇతని కథలు పెళ్ళి పట్ల ఆధునిక సమాజంలో వస్తున్న నూతన ఆలోచన దృక్పథాలను సూచనగా చెప్పవచ్చు. ప్రేమలు,కులాతీత ప్రేమలు, గ్రామీణ స్త్రీల ఆలోచనలలో మార్పు, వివిధ రాజకీయ పార్టీలలో పనిచేసే యువతీ యువకులు ప్రేమించి పెళ్ళి చేసుకుంటున్న తీరు, పెళ్లిపట్ల, పెళ్ళి తరువాత కలిగే అనుభవాలు, ఆలోచన విధనాం "సహజీవనం" "ప్రేమికులు" వేదవతి' అయిదవవాడు. వరలక్ష్మీ, ప్రేమధార కథలలో చిత్రించారు.

బి.ఎస్. రాములు సృజనాత్మక కథా రచయిత ఆలోచనాపరుడిగా తెలుగు చరిత్ర, తెలంగాణా ప్రాంతీయ చరిత్ర, ప్రేమలు, చదువులు, స్త్రీ పురుష వివక్ష, ఉద్యమాలు, వాదాలు, సమస్యలు అన్నింటిని తరచి తరచి చూస్తాడు. జీవన విధానాల్లో, ప్రమాణాల్లో, దార్శనికతలో వచ్చిన, వస్తూన్న మార్పుల్ని గమనిస్తాడు. తన సృజనాత్మకత రచనల్లో సమాజంలోని మనిషి చరిత్రను కథలో చిత్రించాడు. "గెలుచుకున్న జీవితం" కథా సంపుటంలోని కథలు ప్రేమ భిన్న పార్శ్వాలను చిత్రించారు. తల్లి ప్రేమ, స్త్రీ పురుష ప్రేమ, రాజకీయాల ప్రేమ, సమాజ ప్రేమ, ఈ ప్రేమలన్నీ మనం సాధారణంగా అనుకునేట్లు సరళమైనవికావు. బతుకును గెలిచే క్రమంలో వేదన, ఘర్షణ తప్పవు అని ఈ కథలు తెలుపుతాయి. ప్రపంచంలో చాలా మంది పేదవారు ఉన్నారు. వారు ఆర్థికంగాలేని పదేలు, మన భారతదేశంలోని పేదవారికి, ఇతర దేశల పేదవారికి తేడా ఉంది. కొన్ని చోట్ల వర్గభేదం ఉంటె ఉండవచ్చు కాని మన దేశంలో ఉన్న కుల పేదరికం మరెక్కడా లేదనుకుంటాను. ఆర్థిక పరమైన పేదరికం మారితే మారవచ్చు కాని కులతత్వపు పేదరికం మారటం కష్టం. 'సదువు' కథలో ఈనాటి విద్యా వ్యవస్థ విద్యార్థుల మనస్సుల మీద ఎన్నెన్ని నీలి నీడల్ని ప్రసరింపజేస్తున్నదో ఎంతెంత గాఢంగా మచ్చల్ని ముద్రిస్తున్నదో కళాత్మకంగా చిత్రించబడింది. ఇలా రాములు గారు జీవితాన్ని అధ్యయనం చేయటం, జీవితానుభవాల సారాంశంను కథల రూపంలో సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్నాడు.

బి.ఎస్. రాములు కథల్లో తెలంగాణ చరిత్ర కళ్ళకు కట్టినట్లుగా అద్భుతంగా అభివర్ణించడం జరిగింది. "స్మృతి" కథలు సంపుటంలో కొత్త కోణాలలో తెలంగాణ చరిత్రను వివరించారు. మరియు వారసత్వం, వరుసలు, మమతలు, దక్షయజ్ఞం కథల్లో తెలంగాణ చరిత్ర చిత్రించారు. వ్యాపారం కోసం కోమట్లు, పన్నుల కోసం జాగీర్దారులు, గుమాస్తాలు, బ్రాహ్మణులు చేరి బాకీల క్రింద అమాయక ప్రజల యొక్క ఆస్తిని తమదిగా చేసుకున్నారు. భూసమస్యకు తెలంగాణలో మొదట్లో పెద్దగా ప్రాధాన్యత లేదు. విస్తారమైన భూమి, అడవులు, వాగులు, నదులు ఉండడం వల్ల ప్రతి కులం వాళ్ళు కూడా భూమిని కలిగి ఉండేవారు. భూమి లేని కులాలు అంటూ పెద్దగా ఉండేవి కావు. చదును చేసుకున్న భూములను స్వాధీనం చేసుకొని ప్రజలపై నిరంకుశ ధోరణి కలిగి ఉండే వారని తెలియజేశాడు.

తెలంగాణ వెనుకబడి పోవడానికి కారణం నిజాం ప్రభువుల కాలంలో విస్తరించిన బ్రిటీష్, ఆంధ్రులు తెలంగాణలో అన్ని రంగాలను, ఉద్యోగాలను ఆక్రమించడం వల్ల తెలంగాణ ప్రజల అభివృద్ధి నిలిచిన క్రమాన్ని "దక్షయజ్ఞ" కథలో చిత్రించారు. దొరలకు వ్యతిరేకంగా, పట్వార్లకు వ్యతిరేకంగా శాసన సభలకు పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోతారు. ఇప్పుడున్న బి.సి., ఎస్.సి. వాళ్ళల్లో చైతన్యం ఆ రోజుల్లో ఉండి ఉంటే వాళ్ళు విజయం సాధించి ఉండేవాళ్ళని "వారసత్వం" కథలో తెలుపుతాడు రచయిత.

**ముగింపు :**

బి.ఎస్. రాములు కథకుడు, నవలాకారుడు, ప్రస్తుత కథకుల కోసం చాలా సభలు, వర్క్‌షాపులు నిర్వహించాడు. ఆధునిక సమాజంలో సాహత్యాన్ని సమాజాన్ని క్లుప్తంగా అధ్యయనం చేయడం జరిగింది. కథకుడిగా తెలంగాణా ప్రజల యొక్క దీనస్థితిని అక్షరీకరించారు. వీరు 175కి పైగా కథలు, ఆరు నవలలు, నూటయాభై సిద్ధాంత వ్యాసాలు, వంటి అనేకం వ్రాసి ప్రజలను చైతన్యవంతం చేయడంలో తనవంతు కృషి చేశారు. చదువు, స్మృతి, పాలు, మమతలూ - మానవ సంబంధాలు, వేప చెట్టు వంటి కథల సంపుటాలు,బతుకుపోరు వంటి నవలలో, కథలలో వివిధ రకాల దృష్టి కోణాలతో చూసి తనవంతు కృషిగా పై సంపుటాలు వ్రాసి పేరు ప్రఖ్యాతలు సంపాధించుకున్నాడు.

బి.ఎస్. రాములు కథలు ఊహల నుండి పుట్టిన కథలు కావు ఎందరివో జీవిత చరిత్రలు, స్వీయ చరిత్రలు కలిసి ఉన్న సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక చరిత్రను నిక్షిప్తం చేసుకున్న కథా సంపుటాలలో ఆధునిక అభివృద్ధి, సైన్స్, టెక్నాలజీ జీవితంలో ప్రవేశించిన మేరకు వస్తున్న మార్పులు, సామాజిక పరిణామాలు అద్భుతంగా చిత్రించాడు. సమాజంలో ఉన్న తీరును చిత్రిస్తూ అది ఎలా ఉంటే బాగుంటుందో, ఆదర్శ సమాజ రూపురేఖలను మన ముందుచునవి బి.ఎస్. రాముల కథలు.

**ఉపయుక్త గ్రంథసూచి :**

1. తెలంగాణ తెలుగు కథ - సంపాదకులు - డా॥ పంతంగి వెంకటేశ్వర్లు
2. తెలుగు కథ - ప్రాంతీయ ఆస్తిత్వం - సంపాదకులు - వెల్దండి శ్రీధర్
3. బి.ఎస్. రాములు కథలు - ఒక పరిశీలన - కర్రె సదాశివ్
4. పరీక్షణం (వ్యాస సంకలనం) సంపాదకులు - మద్దిరాల సత్యనారాయణరెడ్డి

❁ ❁ ❁

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# బోయ జంగయ్య "ఎచ్చరిక" కథానిక - దళిత వాదం, సామాజిక చైతన్యం

- ఐ. వెంకటేశన్, పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయనశాఖ, రాజధాని కళాశాల, చెన్నై, తమిళనాడు.

కథ అనే పదము "కథ్" అనే సంస్కృత దాతువు నుండి ఉద్భవించింది. కథకు పర్యాయ పదములుగా కథ, కథానిక అను పదములు వ్యవహారములో వాడ బడుచున్నది. కథను ఆంగ్లములో "షార్ట్‌స్టోరీ" అను పదమును సమానార్థకముగా వాడబడుచున్నది. ఆధునిక కథానిక దాదాపు ఒకే కాలములో జర్మనీ, అమెరికా, ఫ్రాన్స్, రష్యా వంటి పాశ్చాత్య దేశములలో ఉద్భవిం చింది. ఆంగ్ల విమర్శకులు కథను క్రింది విధంగా కొనియాడారు.

"A short story is prose narratiav requiring from half an hour to one hours in to perusal putting the same idea.

in to different phraseology we may say that a short story is a story that can be easily read at a single sitting"

***- W. H. Hudson***

కథానిక ప్రస్థావన మొట్టమొదటిగా అగ్నిపురాణంలో క్రింది విధంగా చెప్పబడింది.

"భయానకం సుఖతరం గర్భేచ కరుణోరస
అద్భుతోస్తే సుక్లుప్తార్థ నోదాత్తా సా కథానికా"

బోయ జంగయ్య 01-09-1942వ తేదీన నల్గొండ జిల్లా, చౌటుప్పల్ మండలం, లింగారెడ్డి గూడెంలో జన్మించాడు. వీరి స్వస్థలం పతంగి గ్రామం యాదాద్రి జిల్లా. వీరి తల్లీదండ్రులు ఐలమ్మ, మల్లయ్య వీరి సాహిత్య రచన ప్రయాణం 1960లో ప్రారంభమయ్యింది. వీరి విద్యార్థి దశ నుండియే రచనలు చేయడం అలవ డింది. సమాజంలోని అణచి వేతను,అమానీయ చర్యలను వ్యతిరేకించిన కవి బోయ జంగయ్య.

## కథా వస్తువు :

సమాజంలో మనచుట్టూ కనబడే జీవన దృశ్యాలు సామాజిక వివక్షలు, ఆర్థిక దోపిడీలు, అణగారిన వర్గంపై ఆధిపత్యపోరు,అణచివేత మరియు తెలంగాణా ప్రాంతా నికి చెందిన పెంటయ్య,రాములు అనే దళితుల జీవన విధానము మొదలగు అంశాలు ఇందలి కథావస్తువు.

## ఇతివృత్తం :

బావి దగ్గర నుండి ఎత్తుకొచ్చిన నాగలిని కొట్టంలోనికి దించి తలపాగను సర్దుకుంటున్న పెంటయ్య వయస్సు సుమారు యాబది యేండ్లు మడత పోసికట్టిన దొడ్డు దోతిమాత్రం మోకాలును దాటలేదు.తన చర్మమంతా కష్టాలలో పడి ముడుచుకు పోయినట్లు ఉన్నది.

పెంటయ్య యొక్క యజమాని నర్సిరెడ్డి పటేలు. ఒకనాడు పటేలు పెంటయ్యను ఉద్దేశిస్తూ "నీకొడుకు జీతం కోసం పనిచేయనంటున్నాడు." నాకు ఇవ్వవలసిన బాకీతీర్చి మీకిష్టమున్న చోటికి పోండ్రాఅని మందలిం చాడు నర్సిరెడ్డి. ఆ మాటలువిన్న పెంటయ్య అమాయ కంగా తీర్చకుంటే తప్పదా పటేలా అంటూ చుట్టచుట్టి తన చేతపట్టుకున్నాడు. ఆ మాటలువిన్న పెత్తందారు నర్సిరెడ్డి ఇది తప్పించుకునే ప్రయత్నమేరా అంటూ పెంటయ్య వైపుకు తిరిగి చూసాడు. అయ్యో స్వామీ ఇది తప్పించుకునే ప్రయత్నం కాదు అట్టి జన్మ మాదికాదు. ఎవరి ఋణం ఎందుకు పడాలి. దేవుడిచ్చిన రెక్కలు న్నాయి. తినితినక కడుపు పట్టుకొని అప్పు తీర్చుకుంటూ అటు తన బాధలను బయట పెట్టగా పెంటయ్య కళ్ళల్లో నీళ్ళు తిరుగాడుచున్నది.నీవు తీర్చిన పోగా మిగిలినది ఏం సంగతి? అని పలకరించాడు నర్సిరెడ్డి. పెంటయ్య కుమా రుడు రాములు, పెంటయ్య నర్సిరెడ్డి దగ్గర సమా ధానంగా ఆడు నేను చెప్పగా ఇంటాడులేయా అంటూ పోతాపోతా అని ఒక్కటే పాట. నర్సిరెడ్డి పటేలు పెంటయ్యను నచ్చజెబుతూ ఇక్కడ చేసిన చేయకున్నా జీతం మాత్రం తక్కువ ఉండదు. నీడబడ్డా ఎండకాసినా దినబత్తం మాత్రం ఎక్కసబోదు. వుర్కి వుర్కి పాలు తాగడం కంటే నిలబడి నీళ్ళు తాగడం మంచిదిరా!

ఎన్నికల ఓటరుకు కార్యకర్త తన అభ్యర్ధిని గూర్చి నచ్చచెప్పినట్లుగా నర్సిరెడ్డి తన జీతగాడైన పెంటయ్యకు నచ్చచెప్పాడు.

మూడు తరాల నుండి పెంటయ్య వాళ్ళ తాత, తండ్రి, నర్సిరెడ్డి వాళ్ళతాత తండ్రి దగ్గర వ్యవసాయ కూలీగా పనిచేస్తూ ఉండేవాళ్ళు. పెంటయ్య కూడా తన బాల్యం నుండి మొదట పశువుల కాపరిగా ఉంటూ తానూ ఎదుగుతూ పనులు చేస్తున్నాడు. పెంటయ్య కొడుకు రాముడు చిన్నప్పటి నుండి తండ్రి తాతల్లాగా పశువుల దగ్గర,పొలం దగ్గర పనులు చేస్తూ ఉండేవాడు. ఒకరోజు తటాలున రాములు ఇకనేను ఈ పనులు చేయను అని అన్నాడు. అంతే పటేలుకు పట్టరాని కోపం వచ్చింది.ఐనా తన తాత,తండ్రికి రాని ధైర్యం ఇంతటి ఆలోచనా వీడికెలా వచ్చిందని ఆశ్చర్యపోయాడు నర్సిరెడ్డి పటేలు నర్సిరెడ్డి పటేలు రాములు మాటలు విని అవిగా దురా మీ తాత, తండ్రి ఏ దేశాలమీదకు వెళ్ళి బతికారు? సప్పడు సెయ్యవే అన్నాడు. పెంటయ్య నేనేం చెయ్యను పటేలా మా తాత చెబితే మా నాన్న విన్నాడు మా అయ్య చెబితే నేను విన్నా ఈనాటి వరకు మీ కాళ్ళ మీదనే పడి జీవనం గడుపుతున్నాం. అట్లే మీ వాడికి కూడా నచ్చ చెప్పురా అన్నాడు పటేలు. పెంటయ్య సెప్పిసెప్పి సగం ప్రాణం పోయింది ఇంకా ఏమైనా అంటే కయ్యిమనీ అరిచేస్తాడు. సరే ఇక మీ ఇష్టం అంటూ అక్కడ నుండి గూడెంలోకి వెళ్ళాడు నర్సిరెడ్డి పటేలు. కాసేపట్లో నర్సి రెడ్డి పటేలు కుమారుడు శీనురెడ్డి ఎదురుపడి ఏం పెంటయ్య బాగున్నావా అని అడిగాడు. ఆం బాగానే ఉన్నా ఏదో తృప్తిగా అన్నట్లుగా పెంటయ్య సమాధానం ఇచ్చాడు. పెంటయ్య తన ఇంటి వైపు నడుస్తూ తలనిండా ఆలోచనలతో తన జీవితం తలుచుకుంటూ ఇరవై యేండ్లు వెనుకపోయింది. అప్పుడు పెంటయ్య బాగా బలిష్టిగా ఉండేవాడు. ఆరోజు మాటలు కూడా ఇలాగే మాట్లాడాడు నర్సిరెడ్డి అంటూ లోలోపల బాధతో కుమిలి పోయాడు పెంటయ్య. తన కొడుకును బడికి పంపిద్దా మంటే ఎందుకురా చదువు ఆడు చదివి ఏమి మిగల పెడుతాడు. ఈ భూమి,ఈ వ్యవసాయం ఎవరికోసం మంచిగా బతుక్కోరా అన్నాడు అణచివేత తనంతో నర్సిరెడ్డి పటేలు. పెంటయ్య తన యజమాని కళ్ళను చూశాడు.అది గ్రహించిన దొర నర్సిరెడ్డి పటేలు నీవు నా కళ్ళను ఎందుకు చూస్తున్నావో అర్ధమయ్యింది. నా కొడుకుకు చదువు వద్దు అంటున్నావు మరి నీ కొడుకును మాత్రం చదువుకో మంటున్నావు అని కదా? వానికి వాడితాత సంపాదించిన ఆస్తి వుంది కాబట్టి చదువుతాడు. వద్దనుకున్ననాడు వచ్చి ఇంట్లో కూర్చొని తింటాడు ఇంకా చెప్పాలంటే ఏదో రాజకీయంలో వెళ్ళి సంపాదించుకోగలుగుతాడు. మరి మీ వాడికి ఏముందిరా. రెక్కాడితే గదరా డొక్కాడేది?అని పలికాడు నర్సిరెడ్డి పటేలు.

పెంటయ్య తన జీవన పరిస్థితి ఏమిటో అర్ధ మయ్యింది. ఆరోజు అన్నం తినేటప్పుడు తన భార్యతో చెప్పాడు. ఏలాగో కష్టపడి తన కొడుకును చదివిపిస్తాను అన్నాడు. ఆ మాటలకు తన భార్య మాత్రం ఏమీ మాట్లా డలేదు. అప్పుడు రాములు వయస్సు ఆరేండ్లే. తన తల్లి తొడమీద నిద్ర పోతున్నాడు. ఆరోజే ఏదో బడిలో చేర్పించి ఉంటే ఈ రోజు ఏదో పెద్ద అమీన్‌సాబో, పండితుడో అయ్యేవాడు అంటూ ఆలోచనలో పడిపోయాడు పెంటయ్య. నర్సిరెడ్డి భోజనం ముగించుకొని పళ్ళల్లో పుల్లలను గుచ్చుకుంటూ పందిట్లో అటూ ఇటూ తిరు గాడుతూ వీడికి ఇంతటి ఆలోచనలు ఎలా గలిగింది నా యేబది యేండ్ల కాలంలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ రాలేదు అంటూ వాపోయాడు నర్సిరెడ్డి. పెంటయ్య మాత్రం పశువులు,బర్రెలు,కూలీ వ్యవస్థలో నలిగిపోయిన జీవనాన్ని గుర్తించు కుంటూ "దూడకు ముళ్ళగోరు" అన్నట్టు మానెత్తిన అప్పుల బరువా అని వ్యదపడ సాగాడు. తప్పించుకుని పోయే కోడిపిల్లకు గద్దకు కాపలా ఉన్నట్లు నర్సిరెడ్డి రాములును చూస్తూ ఇలా పలికాడు.ఏరా ఇక నువ్వు జీతానికి ఉండవా? నిన్న అడిగినప్పుడు చప్పుడు చెయ్యలేదు, ఈ రోజు ఏమాత్రం సమాధానం లేదు. పోతే పోనీలే మా అప్పు తీర్చి మా డబ్బు చెల్లించి నీవు మీ అయ్య ఎక్కడికన్నా వెళ్ళండి. సంచినిండా డబ్బు

ఉంటే సవాలక్ష మంది జీతగాళ్ళు అన్నట్లు కూసాడు నర్సిరెడ్డి. రాములు ఏమాత్రం పలకలేదు. ఏదైనా ఉంటే తన తండ్రి పెంటయ్యకు మాత్రం చెబుతాడు. రాములు కు ఇరవై సంవత్సరాలు దాటింది. పెంటయ్యతో ధోతీపంచలు కట్టడం కొంచెం మార్చి హెర్ కటింగ్ చేయించుకొని తన జేబులో పెన్ కూడా పెట్టుకున్నాడు. ఆ ఊరి బడిపంతులు ఇంట్లో ఎండు కట్టలను మోస్తూ అక్కడే రాత్రి వేళల్లో అమ్మ, ఆవు, ఒకటి, రెండు అంటూ అక్షరాలు నేర్చుకోవడం మొదలు పెట్టాడు.

పెంటయ్యను చూచి నర్సిరెడ్డి నీవు వెళ్ళి పంతులను తొడక్కరా ఆ కాగితపు లెక్కలు వాళ్ళకు తప్ప మరెవ్వరికి తెలియదు. వెంటనే పెంటయ్య వీధిలోకి వెళ్ళాడు. పటేలు కాగితంతోను, పెంటయ్య పంతులుతోను వచ్చారు. నర్సి రెడ్డి పంతులను చూసి రండి పంతులు గారు అంటూ ఆ కాగితపు లెక్కలను పంతులు ముందు పెట్టాడు.మీ కొడుకుది ఇంగ్లీషు చదువు అందుకే మిమ్మల్ని రమ్మ న్నాను. పెంటయ్య కుమారుడు రాములు తన దగ్గర బాకీ అయిన లెక్కలను సరిచూద్దామని మిమ్మల్ని రమ్మన్నాను.పంతులు పెంటయ్యను చూచి ఏరా ఎందుకు అంత తొందర వీడేనా నీ కుమారుడు అని అడిగాడు. అవును అన్నట్టు తలూపాడు పెంటయ్య.

పంతులు కాగితపు మడతలను విప్పాడు అవి రంగు మారి బాగా చినిగిపోయే స్థితిలో ఉన్నది. అప్పుడు పెంటయ్య తాత పటేలు గారి తాతకు తన పెండ్లికి తీసుకున్న అప్పుకు బదులుగా వ్రాసిచ్చిన పత్రం అది. ఆ కాగితము వయస్సు పెంటయ్యకంటే ఐదేండ్లు ఎక్కువ. దాన్ని పంతులు పెంటయ్యకు, పటేలుకు చూపిస్తూ అప్పటి రాత విధానము సిరాలో రాసిన అక్షరము అంటూ పక్కనపెట్టాడు పంతులు. మరో కాగితం దానికంటే తక్కువ వయస్సు అదికూడా బాగా రంగుమారిపోయింది. ఇది పెంటయ్య తండ్రి పెంటయ్య పెళ్ళికి తీసుకున్న అప్పు కాగితము.దాని మీద పెంటయ్య వేలిముద్ర కూడా ఉంది. ఇవన్నీ చూసి పెంటయ్య మొత్తం ఎంతబాకీ అని అన్నాడు. పటేలు నర్సిరెడ్డి పంతులుగారిని చూస్తూ మొత్తం లెక్కబెట్టి వానికి లెక్కచెప్పండి అన్నాడు. మరోసారి మొత్తం కాగితాలను చూసి పంతులు ఇలా పలికాడు.

మొదటి కాగితంలో తీసుకున్న అప్పు అసలు ఇరవై ఐదు రూపాయలు వడ్డీ రెండు కుంచాల ధాన్యం నెలకు అంటూ అరవైయేండ్లకు లెక్క గట్టాడు. రెండవ కాగితంలో తీసుకున్న అప్పు యాభై వడ్డీ పావలా చొప్పున ముప్పై యేండ్లకు లెక్కగట్టాడు. మూడో కాగితంలో తీసుకున్న అప్పు ఇది 1977వ సం॥రం లోనిది. అప్పు రెండువందలు వడ్డీ నెలకు నూటికి మూడురూపాయలు అంటూ మొత్తం లెక్కచేసాడు.ఇక ఇవన్నీ కలిపి మొత్తం ఎంత లెక్క పెట్టండి అన్నాడు నర్సిరెడ్డి పటేలు.

మొత్తం రెండువందల రూపాయలు అంటూ కాగి తాన్ని ఒకదానిపై ఒకటి పెట్టి దాని పై ఒక పెన్ను పెట్టాడు పంతులు. పెంటయ్య నోరు తెరిచాడు రాములు రెప్పలు వాల్చకుండా కాగితంవైపు చూస్తున్నాడు. రాములు మనస్సులో రకరకాల ఆలోచనలు పుట్టాయి. ఈ కాగితాలు ఇన్నేండ్లు ఎందుకున్నట్లు ఈ ఇంటి మీద వాన కురవలేదా? పోనీ ఆ ఇల్లు ఎప్పుడూ కాలిపోలేదా పుట్టపెరిగినట్లు పెరిగిన ఈ అప్పును ఇన్నాళ్ళు ఎందుకు దాచిపెట్టినట్లు సరే చేసిన అప్పును తీర్చుదాం మరి మేం చేసిన కష్టాలన్నీ ఎటుపోయినట్లు. ఏటా ఇచ్చే మడి గింజలు అప్పుకింద మల్లేసామని ఎప్పుడూ తీసుకోలేదని పెంటయ్య రాములుకు చెప్పాడు. మరి బాకీ ఏమీ తగ్గలేదా అని రాములు ప్రశ్నించాడు.

మా తండ్రిగారు పెంటయ్యకు పెండ్లప్పుడు అమ్మ మ్మోళ్ళు ఇచ్చిన ఆవు, దూడ అవన్నీ కూడా నీకెందుకురా అని కాజేసుకున్నాడు పటేలు. మరి వాటి లాభాలన్నీ ఎక్కడపోయినట్టు వీటిలో వచ్చిన లాభాలన్నీ డబ్బులేగా మరి వాటి విలువలను బట్టి అప్పు తగ్గలేదా ఇట్లే మా కష్టాలన్నీ లెక్క గడితే అప్పు ఎక్కడిది అని శ్వాస పీల్చు కుంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు పెంటయ్య కుమా రుడు రాములు. పంతులుగారు మా తాత, మా తండ్రి, నేను తరతరాల పాటుపడ్డ రెక్కల కష్టం ఏమైనా మిగి లిందా చూడండి?

పంతులు మళ్ళీ కాగితం వెనక చూసాడు. కొంత ధాన్యం ఇచ్చినట్లు వాళ్ళు మళ్ళీ దాన్ని తీసుకున్నట్టు రాసివుంది అన్నాడు పంతులు. వాళ్ళు అప్పులు తీర్చినా మళ్ళీ ఏ పండక్కో ఏ పురుడుకో బాకీ అవుతూ వచ్చారు అన్నాడు నర్సిరెడ్డి. అప్పుడు తన తండ్రి మాటలు గుర్తుకొచ్చిన పెంటయ్యకు ఈ పటేలు తండ్రి పెద్ద పటేలు పెండ్లపుడు రెండు దున్నలు, ఒక బర్రె తనకు గుర్తు తెలిసే వరకు రెండుదొడ్ల పశువులు, అవి ఇప్పుడు మూడు దొడ్ల పశువులు ఇరవై ఎకరాల నేల, అవి ఇప్పుడు యాభై ఎకరాల నేలగా మారింది. తనకు బాగా తెలివి వచ్చాక రెండు బావులు ఇవ్వన్నీ నేను గుర్తు ఎరిగినవి. తండ్రి, తల్లీ, తన భార్య పిల్లలందరూ కష్టించి పనిచేసిన ఆస్తిని లెక్కగడితే ఈ నాడు మాబాకీ ఎప్పుడో తీరిపోయేది. వాళ్ళకు ఆస్తి పెరిగితే మాకు అప్పులు పెరిగాయా! అని పలుసార్లు అడిగానా ఈ మాట ఒక్కసారే జవాబులు ఇచ్చింది. రేపు మాకు పుట్టబోయే బిడ్డలు కష్టం చేసిన ఈ అప్పు మాత్రం తీరదు అంటూ రాములు నేలను చూస్తూ పలికాడు. ఈ మాటలు పటేలు రొమ్మును గుచ్చినట్టు అయ్యింది. ఐతే మీ రెక్కల కష్టం వలన మా ఆస్తి పెరిగిందా అన్నాడు నర్సిరెడ్డి మరి కాదా అన్నాడు రాములు. నర్సిరెడ్డి చూస్తూ చూడండి పంతులు వీళ్ళ తమాషా.

నర్సిరెడ్డి అదేమిలేదులే ఇతగాని బిడ్డ మొగుడు ఏ దుబాయో పోయాడంటా అంతో ఇంతో సంపాదించుంటాడు అందుకే చేతులో గడియారము, సంకలో రేడియో ఇవన్నీ చూసి ఇతనుకూడా పయనమయ్యాడు. అరే తెలుసుకో "దుబ్బ ను సరిగా దున్ననివాడు దుబాయ్ వెళ్ళాడట" పోతేపోనీ మా డబ్బు కట్టి మీరు ఏమూలకన్నా వెళ్ళండి కాని ఇక్కడ సాగినట్టు దుబాయ్‌లో సాగదు. ఇక్కడ ఇష్టమున్న మాటలు మాట్లాడవచ్చు,ఇష్టమున్నచోట బతకవచ్చు, ఇష్టమున్న మతం మారవచ్చు అక్కడ అవన్నీ సాగవు. ఎక్కువ మాట్లాడితే పొటేలును నరికినట్టు నరుకుతారు తుర్కోళ్ళు.

ఏ మతమైతే మాకేం? కష్టం సేస్తేనే గదా కడుపు నిండేది? అంటే ఇక్కడ ఆకలితో చస్తున్నారా? ఇక మీరేచెప్పండి పంతులుగారు న్యాయం ఎక్కడైనా పో కష్టం తప్పదు పంతులు కొంతసేపట్లో అందరిమద్య నిశ్శబ్దం ఏర్పడింది.

నర్సిరెడ్డి తన కుమారుడు శీనురెడ్డి వద్ద కాడికి పోయి ఆ ముసలి ఎద్దుకు కాస్త గడ్డి పోసి, నీళ్ళు పెట్టిరా అన్నాడు. జీతగాడితో చెప్పలేక శీనురెడ్డి దాన్ని అమ్మక ఇంక ఎన్నాళ్ళు ఉంచుతారు అని అడగక ఒరే నాయనా అది ఎంత కష్టంచేసిందో తెలుసా అని పంతులు వైపు చూస్తూ నర్సిరెడ్డి ఇలా పలికాడు.ఏడేళ్ళక్రితం తొమ్మిది వందలకు కొన్న పొలాన్ని దున్నడమేకాకుండా బండి లాగింది, బంతితొక్కింది దాని వలన నాకు ఎంతో కష్టం కలిసి వచ్చింది అందుకే దాన్ని సచ్చేదాక అమ్మకుండా ఉంచాను అన్నాడు పటేలు.అంతే మరి పంతులు పటేలు మాటలు రాములు మెదడులో కొత్త ఆలోచనలు తెచ్చిందిపెంటయ్యకూడా కాస్త ఆలోచనలో పడ్డాడు.

పెంటయ్య రాములుతో అయ్యచెబితే వినవా? మన బ్రతుకు ఎద్దుకన్నా అద్వానం అన్న విషయాన్ని తెలుసు కున్నావా! తొమ్మిది వందలు పెట్టి ఏడేండ్ల క్రితం కొన్న ఎద్దు అయ్యగారికి ఎంతో కష్టాన్ని తెచ్చిందట కాని మూడు తరాలనుండి మనుషుల కష్టం చేస్తునే వున్నాము అది ఆయనకు కలిసి రాలేదు. మాకు అప్పు పెరుగుతునే వుంది. రేపు సచ్చినా కూడి అప్పు చేయాలి అంతటి హీనమైన బ్రతుకు మాది. పంతులు నిగూడమైన ఆలోచనలో పడ్డాడు. పెంటయ్య చీకటిబ్రతుకులో ఓ సూర్యుడు ఉదయించినట్లు అయ్యింది.అంతేగాదు తనకొడుకు రాములు పెంటయ్యకు సూర్యుడిలా కనిపించాడు.

మాలెక్క సరిగాతేలిందా సరేసరి అప్పటివరకు పనిలోకి రాము అంటూ రాములు, పెంటయ్య అక్కడ నుండి వెళ్ళిపోయారు. భూకంపం వచ్చిన తన ఇల్లు, తన భూములు, తన పశువులు అన్నీ అందులో కొట్టుకొని పోయినట్లు అయ్యింది వాళ్ళ మాటలు పటేలుకు అంతటితో నోటిలో మాటలు రాక వాళ్ళు ఇద్దరు పోయిన వైపు చూస్తూ తన అధికారాన్ని, అణచివేతను, తన తప్పులను ఆలోచించి బాధపడసాగాడు నర్సిరెడ్డి పటేలు.

## దళిత జీవనస్థితి, వాదం :

బోయ జంగయ్య 'ఎచ్చరిక' కథానిక ద్వారా పెంటయ్య, రాముల దళిత జీవన స్థితిగతులను వివరించాడు. మూడు తరాల నుండి పెంటయ్య వాళ్ళ తాత తండ్రి యొక్క కష్ట జీవనమును అధికార వర్గీయులైన నర్సిరెడ్డి పటేలు యొక్క భూస్వామ్య వ్యవస్థకు అర్పించి తన జీవనమును వాళ్ళ ఆధిపత్యానికి భానిసలు కావడం ఇక్కడ దళిత విధానమును దళిత వ్యవస్తలోని దీనమైన పరిస్థితులను తెలియపరుస్తున్నది అదేవిదంగా అణచి వేతకు గురై తన జీవనాన్ని పోగు చేసుకున్న జమిందారు పటేలు దగ్గర ఇక బానిసులై బ్రతకరాదని నిర్ణయించి వారి అప్పులను తీర్చాలని ఓప్రక్క, మరోప్రక్క తమ శ్రమను ఇన్నాళ్ళు దోచుకున్నారని వాటికి ఫలితమేదని ప్రశ్నించడము దళిత ఉద్యమంగా కవి చిత్రించి చెప్పడ మైనది.

పెంటయ్య జీవితము, తన తండ్రి జీవితమే గాక, తన కుమారుడి జీవితాన్ని కూడా బానిసలుగా వాడు కున్నారని ఇకపై అలాంటి వ్యవస్థకు దూరం కావాలన్నది కవి వాదన. దళితులలో విధ్యా మార్పులు వచ్చినప్పుడే వాదం ఉద్యమంగా మారి చైతన్యాన్ని పెంచుతుందని చెప్పడానికి "ఎచ్చరిక " కథానికలో పెంటయ్య రాముల జీవన పరిస్థితులు మరియు అధికార వర్గానికి చెందిన పటేలు యొక్క ఆధిపత్య పోరు, అణగారిన వర్గానికి చెందిన పెంటయ్య కుటింబీకుల శ్రమదోపిడీ ఓ నిదర్శ నీయం. నర్సిరెడ్డి కుమారుడు శీనురెడ్డి దొడ్డిలో గల ముసలి ఆవుకు నీళ్ళు పెట్ట మనడం అందుకు విసిగిన శీనురెడ్డి ఇంకనూ ఎందుకు వీటిని అమ్మలేదని ప్రశ్నిం చడం అందుకు సమాధానంగా వాటివల్ల తనకు ఎన్నో లాభాలు చేకూరిందని, వాటివల్ల తన పనులు స్వల్ప మయ్యిందన్న వైఖరి, అదే మార్గంలో మూడుతరాలుగా పని చేస్తున్నా పెంటయ్య కుటుంబం వల్ల తన ఆస్తి పెరిగిందని ఇప్పుడువాళ్ళు ఈ వ్యవసాయ భూమిని వదిలిపెట్టి వెళితే నష్టం జరుగుతుందన్న పక్షపాత ధోరణి ఇక్కడ దళితవాద ఉద్యమాన్ని లేవనెత్తుతున్నాయి. మరి పెంటయ్య కుమారుడు రాములు విద్యా బుధ్ధులు నేర్చు కోవడం వలన చైతన్యంపొంది తన శ్రమను దోపిడీ చేసారని వాటికి ఫలితంగా తమ అప్పులను సరిపెట్టు కోవాలని వాదించడం, తమ కష్టాలకు ఫలితమేదని పటేలును రాములు నిలదీయడము దళితవాద ఉద్యమంను ప్రస్తావిస్తున్నది.

## సామాజిక చైతన్యం :

నర్సిరెడ్డి పటేలు తన దగ్గర అప్పుతీసుకొని బాకీ అయిన పెంటయ్య, ఇక తన కుమారుడు రాములు నర్సిరెడ్డి పటేలు దగ్గర జీతానికి ఉండడనడము వారిలో కల్గిన సామాజిక చైతన్యము - మూడు కాగితాల్లో తమ అప్పులను వ్రాసి తమ పటేలు దగ్గర మూగబోయిన మా కష్టాలు ఏమైనాయి అని ప్రశ్నించడము సామాజికమైన చైతన్యమును తెలియపరుస్తున్నది. ఎచ్చరిక కథానికా ద్వారా దళితులై జీవన పరిస్థితులకు అనిగి పై వర్గాల వారి అణచివేతకుగురైన వాళ్ళకు సామాజికంగా విధ్యా బుద్దులతో ఎదిగి ప్రజాచైతన్యము కల్గి తమ కష్టాలకు ఫలితము దక్కించుకునే విధంగా పోరాడాలి. అందకు విద్యయే మూలధారము అన్న విషయాన్ని సమాజానికి తెలియజేయడము. ప్రజలందరూ చైతన్యవంతులు అవ్వాలని హెచ్చరించడము ఈ కథాంశము నందలి సామాజిక చైతన్యమును తెలియపరుస్తున్నది.

దళితులు విద్యావంతులైనప్పుడే సమాజంలో మార్పు కలుగుతుందని ఎచ్చరిక కథానికలో బోయ జంగయ్య వివరించడమైనది. ప్రజలందరూ సామాజికంగా ఎదగాలని అందులో దళితులు ఎచ్చరికలో ఉండి తమ హక్కులను రక్షించుకోవాలని కవి నిగూడంగా చెప్పడమైనది. దళితుల జీవన విధానంలో మార్పు రావాలంటే విద్యావంతులై చైతన్యం పొందాలి.

## ముగింపు :

దళితుల శ్రమను దోచుకుంటున్నవారి పై ఆదిపత్యం జరగాలంటే దళితులు విద్యావంతులైనప్పుడే అది సాధ్య మని అప్పుడే శ్రమ, దోపిడినీ అరికట్టవచ్చని బోయ జంగయ్య వాదము.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ
UGC Approved Journal No. 42500

# యిక్కుర్తి నరసింహారావు గారి నాటిక "నరజాతి చరిత్ర సమస్తం" సామాజిక అంశాలు

- గౌరరపు శ్రీనివాస్, శాఖాధిపతి, తెలుగు విభాగం, ఎ.జి. & యస్.జి. సిద్ధార్థ డిగ్రీ కళాశాల, ఉయ్యూరు, కృష్ణా జిల్లా.

యిక్కుర్తి నరసింహారావు గారు 1949 ఏప్రిల్ 23వ తేదీన వీరరాఘవరావు శకుంతలమ్మ పుణ్యదంపతులకు జన్మించారు. శ్రీకాంతమ్మతో 14-7-1975న వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. కృష్ణా జిల్లా ముసునూరులో MEO గా చేస్తూ 2007వ సంవత్సరంలో పదవీ విరమణ చేశారు.

**ఉపోద్ఘాతము :**

తెలుగు సాహిత్య చరిత్రలో నాటక సాహిత్యానికి ఒక ప్రత్యేకమైన శైలి.నాటకం దృశ్యకావ్యం. అందుకే ఎన్నో భాషలలో నాటకానికి ప్రత్యేక స్థానం వుంది. నవరసాలను అలవోకగా రంగస్థలంపై ప్రదర్శించి ప్రేక్షకుల (పాఠకుల) హృదయాలను రంజింపచేయగల సత్తా నాటకానికి వుంది. నాటకం కాలంతరాలలో విభిన్న రూపాలలోకి మారినా దాని ఉద్దేశ్యం మూలసూత్రం మాత్రం సమాజ హితమే.

తెలుగు సాహిత్యంలో ఎన్నో ఇతివృత్తాలతో నాటకాలు వచ్చాయి. ఎందరో కవులు నాటకాలను రచించారు. ఎన్నో గొప్ప నాటకాలు, నాటికలు జనాదరణ పొందాయి. గురజాడ అప్పారావు గారి కన్యాశుల్కం వంటి సామాజిక నేపథ్యం కలిగిన నాటకాలు మన తెలుగు సాహిత్యానికి దిశానిర్దేశం చేశాయి. సాహిత్యంలో నాటకం కూడ తనవంతు పాత్రను ప్రత్యేకంగా సంతరించుకుంది. నేటి సినిమాలకు నాటకం మూలం అని మనందరికి తెలిసిన విషయమే కదా!

అటువంటి పరంపరలో మన యిక్కుర్తి నరసింహారావు గారి కలం నుండి జాలువారిన నాటికలు ఎంతో ప్రాముఖ్యాన్ని పొంది సమాజ హితాన్ని చాటాయి. అందులో ఎంతో సంపాదించాయి. నాటిక సాహిత్య ప్రక్రియలో తనదైన ముద్రను వేసుకున్నారనుటలో అతిశయోక్తి లేదు.

సమాజాన్ని ఇతివృత్తంగా చేసుకొని సాగిన వారి నాటక సాహిత్యం గొప్ప మేలుకొలుపుగా అందించారు. వారు రచించిన నాటికలలో సమాజంలోని కష్టాలు, పేదరికం, వెనుకబాటుతనం, నిరక్షరాస్యత, సామాజిక చైతన్యం వంటి అంశాలు కనిపిస్తాయి. బొమ్మలాట, సర్వేజనా సుఖినోభవంతు, నరజాతి చరిత్ర సమస్తం, ఉట్టి, సుఖీభవ నాటికలు సమాజాన్ని పేరేపించేవిగాను, ప్రభావితం చేసేవిగాను కనిపిస్తాయి. వారి ప్రతినాటిక ఏదో ఒక పరమార్థాన్ని కలిగిస్తుంది.

సమాజాన్ని నిశితంగా పరిశీలించిన వాని జీవితానుభవాలు స్పష్టంగా గోచరిస్తాయి. సమాజం ఎంతగా మానవుల జీవితాలపై ప్రభావం చూపుతుందో విశదీకరిస్తాయి. ప్రతి నాటకం చిన్న చిన్న ఇతివృత్తాలతో నిండినదైనా గాని అందులో విశేషమైన ప్రయోజనాన్ని చూపించారు. యిక్కుర్తి గారి నాటికలు ఏదో తెలియని గొప్ప చైతన్యాన్ని కలిగించాయి. సాధారణమైన అంశాలతో విశేషమైన ప్రయోజనాన్ని వారి నాటికలు కలిగిస్తాయనడంలో సందేహం లేదు. వారి నాటికలను నిశితంగా పరిశీలిస్తే మనకు అందులోని సామాజిక స్థితిగతులు దర్శనమిస్తాయి.

## నరజాతి చరిత్ర సమస్తం :

**ఇతివృత్తం :**

ఏ దేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం "నరజాతి చరిత్ర సమస్తం" పరపీడన పరాయణత్వం అన్న శ్రీశ్రీ గారి కవితా పంక్తుల నుండి స్వీకరించిన ఈ నాటిక శీర్షికలోనే సమాజంలోని అసమానతలను రచయిత చూపించారు.

ఈ నాటికలో ఒక రిక్షా తొక్కి కుటుంబాన్ని పోసించుకునే ముసలితాత. మంచం మీద జీవితం సాగిస్తున్న భార్య. పెళ్ళీడుకొచ్చిన కూతురు. పెళ్ళయి పెళ్ళాం వదలివేసిన తాగుబోతు కొడుకు. జులాయి బావమరిది, సమాజంలోని కుళ్ళును, కుతంత్రాలను చూడలేక

కల్తీసారాతో తన ఆవేశాన్ని జోకొడుతూ మార్చురీలో పనిచేసే తమ్ముడు భూషణం.

ముసిలాడు గుడిసె వేసుకోవడానికి ప్రభుత్వం వారు ఇచ్చిన పట్టా భూమి వాడి ఆస్థి. ఏదో జీవితాన్ని అలా గడిపేవాడు. అనుకోకుండా పట్టా భూమి ఉన్న పూరి గుడిసె ఊరు బాగా పెరగడం వలన నడిసెంటర్‌గా మారుతుంది. దానివల్ల గుడిసె స్థలానికి విలువ పెరుగుతుంది.

ముసలోడి స్థలానికి చుట్టుప్రక్కల ఉన్న వారి భూముల్ని రాయుడు బలవంతంగా, డబ్బులిచ్చి తన పేరున రాయించుకుంటాడు. ముసిలోడు భూమిని కూడా కబలించాలని ప్రయత్నం చేస్తాడు రాయుడు. పేదలకు ప్రభుత్వం వారు ఉచితంగా ఇచ్చే భూములను సైతం పెత్తనందార్లు అయిన రాయుడు లాంటి వారు దౌర్జన్యంగా వారి వద్ద నుండి ఆక్రమించుకోవడం, దాని వల్ల పేదవారు పడే మానసిక వేదన, ఎదిరించే తత్త్వం రచయిత ఇందులో చక్కగా చూపించాడు.

ముసిలోడు కూతురు అమ్ములును వాడి బావమరిది వాడుకుని వదిలి వేయటం, ఆశ అవసరం చూపి పేదవారి బతుకులతో ఆడుకునే ఎందరో కామందులు, ధనాంధుల, మదాంధుల క్రూరమైన చర్యలను రచయిత ఈ నాటికలో కఠినంగా ప్రశ్నించాడు. ఎన్నో సంవత్సరాలు గడిచినా కూడా ఇంకా బానిసలుగా మనం బ్రతకవలసిందేనా అని సూటిగా రచయిత వేసిన ప్రశ్న పాఠకులను ఆలోచింపచేస్తుంది. ఈ నాటిక చివర్లో ఆ సంపన్నుడైన రాయుడు తలను నరికి చేత్తో పట్టుకొని పోలీసు స్టేషన్‌లో లొంగిపోతాడు దాసు. దాసు బడుగు బలహీన వర్గాల వారు చేయవలసిన కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. మొదటి నుంచి చివరి వరకు చక్కటి కథనం పట్టు సడలనివ్వకుండా కొనసాగి నాటకం చివర్లో భీభత్సరసాన్ని తారాస్థాయికి తీసుకువెళుతుంది. ఈ నాటిక ద్వారా యిక్కుర్తి గారు సమాజంలోని కొన్ని అసమానతలను సంస్కరించడానికి ప్రయత్నించారు.

**ఆర్థిక పరిస్థితులు :**

సమాజం వెనుకబాటుతనానికి ప్రధాన కారణం ఆర్థిక స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేకపోవడం, చదువు, సంస్కారవంతమైన మంచి జీవితం చిన్నతనం నుండి కుటుంబాలలో లేకపోవడం కూడా ఒక కారణం. అందువలన మన సమాజంలో ఆర్థికపరమైన అస్థిరత్వం ఎప్పుడూ వుంటుంది. దాని వల్ల వెనుకబాటుతనం కనిపిస్తుంది.

రచయిత ఈ నాటికలో చూపించిన అనేక అంశాలు మనం ఆలోచించవలసినవి. ఆలోచింపచేసేవి. ఒక కుటుంబం బ్రతకడానికి అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోతే అది పేదరికం. ఈ నాటికలో ముసిలోడు రిక్షా కార్మికుడు. కొడుకు సోమరిపోతు, మందుకు బానిస, భార్య మంచంలో పడి వుంది. ఇక్కడే ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. ఇలాంటి దుస్థితికి కారణాలు మనం సరిగా వెతకలేముగాని దాని నుండి బయట పడేమార్గం అన్వేషించవచ్చని రచయిత సూచించడు.

“నువ్వేమో తిండి తిప్పలు లేకుండా టీ తాగి బతుకుతుంటివి. తలుసుకుంటే నాకేడుపొత్తున్నదయ్యా!” అమ్ములు తన తండ్రితో ఈ మాటలు అంటుంటే గుండె తరుక్కుపోతుంది. ఏమిటి దుస్థితి ఎప్పటికి మనం ఆనంద శిఖరాల వైపు అడుగులు వేసేదని రచయిత మనలను ప్రశ్నించినట్లుంది.

రాయుడు లాంటి పెత్తందార్లు పెదవాళ్ళ స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకోవడం, తమ అప్పులు, ఆర్థిక బాధలు తట్టుకోలేక చివరకు దాసు లాంటి వారు మోసాలు చేసి రాయుడికి బానిసగా మారడం ఇవన్నీ డబ్బు కోసమే జరిగే దుర్మార్గాలు. అందులో ముసిలోడు, ఏ పాపం తెలియని అమ్ములు లాంటి అమాయకులు ఎందరో బలైపోయారు.

మనిషిని ఆర్థికి పరిస్థితులు బలి పశువులుగా మారుస్తాయి అన్నది నిజం. పరపీడన వున్నంత కాలం పేదవాడి బ్రతుకు భారమేనని రచయిత ఆర్థిక పరిస్థితుల వల్ల జరిగిన అనర్థాలను ఇందులో చక్కగా చూపించారు.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

## పెత్తనందారీ వ్యవస్థ - దోపిడీలు :

సమాజం వెనుకబడి పోవడానికి కారణం పెత్తనందారి దోపిడీ వ్యవస్థ. ఈ నాటకంలో రాయుడు భూస్వామి, పేదవారి దగ్గర తక్కువ ధరలకు భూములు కొనడం అవసరమైతే బెదిరించడం వంటి నీచమైన పనులు చేసైనా డబ్బు సంపాదించడం అతని నైజం.

రాయుడి పేదవాడికి ఇచ్చిన ఇళ్ళ స్థలాలను ఆక్ర మించడం ప్రారంభించాడు. దాసులాంటి అవకాశ వాదులు, డబ్బుకోసం ఏమైనా వేయడానికి వెనుకాడరు. అమ్ములును లోబరుచుకుని ముసిలోడు భూమిని తక్కువ ధరకు దౌర్జన్యంగా రాయుడికి అమ్మమని ఒత్తిడి చేస్తాడు.

రాయుడు దాసు లాంటి వారికి లంచాలిచ్చి తమ పనులను యధేచ్ఛగా చేసుకుంటే పేదవాడు రాయుడితో పడలేక భూములు వదలి వెళ్ళిపోతారు. కాని ముసిలోడు దాసుతో ఈ ఇల్లు నేను ప్రభుత్వానికి ఇస్తాను. రాయుడు లాంటి వారికి మాత్రం ఇవ్వనని తేల్చి చెబుతాడు.

నిరక్షరాస్యత, పేదరికం వల్ల ఎంతోమంది తమ హక్కులను కోల్పోతున్నారు. ధైర్యంగా సమస్యను ఎదిరించలేక నష్టాలలో మునిగిపోతున్నారు. దాసులాంటి చెంచాగాళ్ళు రాయుడి పేరు చెప్పుకొని పేదవాడి దగ్గర దౌర్జన్యాలు చేయడం వంటి సమాజంలో జరిగే ఎన్నో విషయాలను రచయిత ఇందులో చక్కగా చూపించారు.

ప్రభుత్వం ఇచ్చిన భూములను సైతం లాక్కునే నైజం కలిగిన మనుషులున్న వ్యవస్థను చూసి రచయిత స్పందించిన తీరు పాఠకులను, శ్రోతలను కూడా ఆలో చింపజేస్తుంది. చిన్న చిన్న పాత్రల ద్వారా గొప్ప సందేశాన్ని ఈ నాటకం ద్వారా రచయిత చూపించారు. చివరకు భూషనం ఒక నాటకం ఆడి ముసిలోడి భూమిని రక్షించి అతనిలో మార్పును తెస్తాడు.

## కులం - అసమానతలు :

ఈ నాటిక ద్వారా సమాజంలోని కుల వివక్షతను రచయిత ప్రశ్నించారు. ఏ సమాజంలోనైనా కులం అస మానతలు ఉంటే మానవ మనుగడ సాధ్యం కాదని, ఎక్కడైతే సమాంతర న్యాయం వుంటుందో అక్కడే అభి వృద్ధి వుంటుందని తెలిపారు.

ఈ నాటికలో రాయుడు పెత్తనందారి భూస్వామి. అతడు దౌర్జన్యంతో పేదలను ఆస్థులను ఆక్రమించు కోవడం చేసేవాడు. తినడానికి తిండిలేక, ఇల్లు లేక పేదరికంతో మ్రగ్గిపోయే ఎందరో లేనివాళ్ళు కులాల పేరుతో వెలివేయబడి జీవించడం వారిపై జరిగే కుట్రలు, దుర్మార్గాలు ఇందులో రచయిత చక్కగా ఆలోచింప చేసేదిగా చూపించారు.

ఈ నాటికలో పేద బడుగు వర్గానికి చెందిన ముసి లోడికి ప్రభుత్వం వారు ఉచితంగా భూమి ఇస్తుంది. కాలంతరాలలో ఆ భూమికి మంచి ధర వస్తుంది. పేదవారని, వెనుకబడిన కులాల వారని ఎదిరించలేని వారిపై దౌర్జన్యం చేసి వారిని భూములను ఆక్రమించు కునేవారు ఇలాంటి ఎన్నో సంఘటనలను, సన్నివేశాలను చూసిన రచయిత వాటిని యదార్ధంగా ఇందులో చూపిం చారు. ఇది వాస్తవ పరిస్థితి అని రచయిత ఎలుగెత్తి చాటారు. ఈనాడు కూడా అలాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే వున్నాయి. "కులం పునాదుల మీద మనం ఒక జాతిని, నీతిని నిర్మించలేము అంటారు బి.ఆర్. అంబేడ్కర్. అవును ఇది నిజం అని నిరూపించారు రచ యిత యిక్కుర్తి వారు.

కాలానుగుణంగా సమాజం చైతన్యవంతంగా వుండా లని అప్పుడే ప్రజలు ప్రశాంతంంగా జీవిస్తారని రచయిత అభిప్రాయపడ్డారు. ఇందులో దాసులాంటి స్వార్ధపరుల వల్ల ఎందరో పేదవారి కుటుంబాలు నాశనమౌతున్నాయని ఆయన ఆవేదన చెందాడు. ఇందులో అంతర్లీనంగా పేదరికాన్ని కులం అసమానతలను రాయుడు లాంటి పాత్రను చాలా సున్నితంగా రచయిత వర్ణించిన తీరు ప్రశంసనీయం.

## సందేశం :

'నరజాతి చరిత్ర సమస్తం' నాటిక ద్వారా రచయిత గొప్ప సందేశాన్ని ఇచ్చాడు. ముసిలోడు ఎంతో కష్టపడి పనిచేసేవాడు. రిక్షా తొక్కుతూ తన కుంటుంబాన్ని

కాపాడుకున్నాడు. భార్య, కూతురు, కొడుకు జీవితాలను తనకున్నంతలో చూశాడు. తన భూమిని దాసు రాయుడు పేరుమీద లాక్కుపోతే అవసరమైతే ప్రభుత్వానికి ఇస్తాను గాని మీకు ఇవ్వనంటాడు. ఎలాంటి పరిస్థితిలోనైనా ధైర్యాన్ని వీడకూడదని ముసిలోడు నిరూపించాడు.

దాసు ఊసరవెల్లి డబ్బులిస్తే ఎలాంటి దుర్మార్గమైన పనులు చేయడానికి వెనుకాడడు. తన స్వార్థంకోసం అమ్మలును లోబరుచుకుని కడుపు చేస్తాడు. పెళ్ళి చేసుకోమంటే భూమి ఇవ్వాలని షరతు పెడతాడు. కోటేశు పెళ్ళాన్ని గురవాయి గాడికి డబ్బులకు అమ్మివేస్తాడు. తన అక్కను విషమిచ్చి చంపాలనుకుంటాడు. ఇన్ని దుర్మార్గాలు చేసి డబ్బు సంపాదించి రాయుడిలాగా బ్రతకాలని ఆశపడే దాసుని భూషణం తెలివితేటల్తో దండించి చివరకు వాడిని రక్షిస్తాడు. దాసు రాయుడిని చంపి వేస్తాడు.

డబ్బుకోసం ఆశపడిన దాసులాంటి నీచులు నేటి సమాజంలో కూడా వున్నారని వారితో జాగ్రత్తగా వుండాలని రచయిత దాసు పాత్ర ద్వారా సందేశం ఇచ్చాడు. అంతే కాకుండా అమ్ములులాంటి అమాయకురాలు దాసు లాంటి వలలో చిక్కుకుని పెళ్ళికి ముందే కాలుజారి పడే అవస్థలను చూచి స్త్రీలను హెచ్చరించాడు.

భూషణం తాగుబోతు అయినా చివరకు వీరందరి జీవితాలను సరిచేస్తాడు. తన తెలివి తేటలతో దాసును, రాయుడిని ఆటకట్టిస్తాడు. రచయిత ఈ పాత్రల ద్వారా, చక్కని సన్నివేశాల ద్వారా చక్కని సందేశాన్ని మనకు అందించారు. ఈ నాటకం ఎన్నో ప్రదర్శనలు అందుకుని ప్రశంస లందుకుంది. ఎందరికో మార్గ నిర్దేశకం చేసింది. నాటక దృశ్యకావ్యంగా ఆలోచింపచేసింది. ఇలా రచయిత చక్కని సందేశాన్ని అందించారు. ఈ నాటిక ఆకాశవాణి విజయ వాడవారు 1989లో ప్రసారం చేశారు.

**ఆధార గ్రంధాలు :**

యిక్కుర్తి నరసింహరావు గారి - నరజాతి చరిత్ర సమస్తం.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# తెలంగాణా కథ - మానవ సంబంధాలు

**– జి. అశోక్,** పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

గోదావరి జలాలను తెలంగాణా రాష్ట్రంలో కృష్ణానదీ పరివాహక ప్రాంతంలోని జనగాం, తిరుమలగిరి మెట్ట ప్రాంతాలకు తరలించే ఉద్దేశ్యంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంధానంగా చెపట్టిన జల ప్రాజెక్టు మధ్యమానేరు రిజర్వాయర్. మానేరు నదిపై మాన్వాడ గ్రామం వద్ద జరుగుతున్న ఈ నిర్మాణం వల్ల తెలంగాణా లోని కరీంనగర్ జిల్లా నడిబొడ్డునున్న కొదురుపాక, రుద్రవరం, సంకెపల్లి, శాబాస్‌పల్లి, వరదవెల్లి, అనుపురం, చీర్లవంచ, చింతల్‌ఠాణా గ్రామాలు పూర్తిగా ముంపుకు గురౌతాయి. వీటి పరిసరగ్రామాలు అనేకం పాక్షికంగా మునిగిపోనున్నాయి. భూకంపం, సునామీలకంటే తీవ్రమైన విపత్తును తమ గ్రామాలు ఎదుర్కోబోతున్నాయని తెలిసి ఆ ప్రాంత ప్రజల నెత్తిన పిడుగు పడింది. సమీప కాలంలోనే జిల్లా చరిత్రలో పేరు మోసిన గ్రామాలు కొన్ని కాలగర్భంలో కలిసిపోనున్నాయి. తాము పుట్టిపెరిగిన ఊరు, ఇండ్లు, భూమిజాగలు ముంపుకు గురయ్యి శాశ్వతంగా వేరుపడిపోతామని, బంధుమిత్రుల బలగ మంతా కుక్కలు చింపిన విస్తరిగా మారబోతున్నదని తెలిసి ఊర్లకు ఊర్లు తల్లడిల్లాయి. ఆకలి చచ్చిన ముసలి వాళ్ళు సగం కడుపుకు కూడా తినటం మానేశారు. మంద మీద పులిబడ్డట్టు ఊర్లన్ని ఆగమయ్యాయి. ప్రజలు అనేక విధాలుగా తమ నిరసనను తెలియజేశారు. తెలంగాణా కథా సాహిత్యం ఈ బ్రతుకుపోరును సజీవంగా చిత్రించింది.

ఎనభైవేల ఎకరాలకు సాగునీరందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి వరల్డ్ బ్యాంకు ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం కూడా సిడబ్ల్యూసి క్లియరెన్స్ ఇచ్చింది. వెయ్యికోట్లతో చేసేపని ఇది. భూసేకరణ చేసాక నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అభివృద్ధిని అర్థం చేసుకోకుండా అల్లర్లకు దిగొద్దు అని ప్రభుత్వపు పెద్దలు నమ్మబలికారు. ప్రజల కోపం కట్టలు తెంచుకుంది. ఎదురుచూస్తున్న పోలీసోల్లకు పనిదొరికింది. ఆపై ఊర్లకు రాజకీయ నాయకులు, అదాలత్ వాళ్ళు, భూపోరాటమోళ్ళు, అడ్వకేట్లు, రావటం మొదలైంది. ఊర్ల పరిస్థితి గారెడోడు అంగట్ల గట్టేసిన ముంగిస పిల్ల లెక్క మారింది.

ప్రాజెక్టు నిర్మాణం గురించి ముందే తెలుసుకున్న దొరలు, భూస్వాములు, కల్లబొల్లి మాటలు జెప్పి యాల్లపొద్దుగాల భూములమ్ముకొని పట్నంలోపడ్డారు. చేటెరుగని జనం దొరల భూములుగొన్న తర్వాత ఊర్లు మునుగుతాయని తెలిసి గొల్లుమన్నారు. భూములు, ఇండ్ల ధరలు ఆకస్మాత్తుగా పడిపోయాయి. ముంపు గ్రామాల సామాజిక స్థాయి దెబ్బతిన్నది. మనుషుల విలువ, సంసారాల విలువ, మానవ సంబంధాల విలువ ఒక్కసారే కుప్పకూలింది.

ప్రాజెక్టు నిర్మాణంవల్ల ముంపు గ్రామాల ప్రజలకు సామాజిక భద్రత కరువయింది. మానవ సంబంధాలు బెడిసికొడుతున్న తరుణంలో ప్రజలు చెప్పరాని ఆత్మన్యూనతకు గురయ్యారు. కళదప్పిన గ్రామాలు పిల్లిబట్టిన కోడికన్న అధ్వాన్నమయ్యాయి. ముంపు గ్రామాలలోని యువకులకు పిల్లనిచ్చేందుకు ఎవ్వరూ రాలేదు. ఖాయం చేసుకున్న సంబంధాలు నిర్దాక్షిణ్యంగా విచ్ఛిన్నమయ్యాయి. కులానికి, తలానికి దూరమై చెల్లాచెదురవుతున్న మనుషులపట్ల తోటి సమాజానికి చులకన భావం ఏర్పడింది. ఈ పరిస్థితికి తెలంగాణా కథలు అద్దం పట్టాయి.

‘అంత మంచిగనే అయిందే. ఆల్లచ్చి ఇరవైవేలుబోసి వరపూజ జేసిరి. మేం పూలుపండ్లు బెట్టత్తిమి. పిలగాడు కరెంటుమోటార్ల మెకానిక్ పనిజేత్తడని, ఇల్లుంది, ఐదెకరాల భూముందని ఆల్లుగుడ సంబురపడ్డరు. గిప్పుడు వూరు బోతుందని తెలువంగనే ఎవుసం ఎవరు జేత్తరు, ఎవుసం లేకపోతే కరెంటుమోటార్ల పనేడుంటది.

ఇల్లు, భూమి అంత మునిగితె మా పొల్లనెట్ల సాత్తరు? మీ సంబంధం వద్దంటుండ్రు'

'మరి పెట్టువోతలన్నయినయి గాదె?'

'నీ.. మీ వూరి సంబంధమే వద్దంటుండ్రంటె పెట్టువో తలకచ్చిందా! ఇరవైవేలు వాపసిచ్చినం, గదే మనసున వడ్తలేదు....' (ముంపు కథ ? కె.వి. నరెందర్, తెలంగాణ సోయి ప్రత్యేక సంచిక పుట 4)

వచ్చిన సంబంధం విచ్చుకపోయేసరికి ఊర్లో తలెత్తుకుని తిరుగబుద్ధి గాని యువకుడు భీవండికి వలసవెళ్ళే ఆలోచన చేయడం ముంపు ప్రభావపు తీవ్రతను తెలియ జేస్తున్నది. సంబంధాలు తప్పిపోవటం కంటే ఘోరమైన విషయం సంసారాలు విడిపోవటం, అత్తగారి వూరు మునిగిపోనున్నదని తెలిసి ఇల్లుటం వచ్చిన అల్లుడు విడుపుకాయిదం తీసుకున్న సందర్భం కూడా ఈ కథలో చెప్పబడింది.

ఈ కథలో గుంటుకల కొమురయ్యకు ఒక్కతే బిడ్డ రుక్కవ్వ. తాను సూడసక్కంగుంటది. కొడుకుల్లేరని జగిత్యాల నుంచి ఇల్లుటం దెచ్చుకున్నడు. రుక్కవ్వ అందం, కొమురయ్య ఆస్తిజూసి పరంధామయ్య ఇల్లుటం వచ్చి ఏడాది సంసారం జేసనంక, ఊరు మునుగుతుందని తెలువంగనే విడాకులు కావాలన్నాడు. ఎవరెన్ని జెప్పినా పరంధాములు తనపట్టు వీడలేదు. పెండ్లిలో పెట్టినవన్నీ యిచ్చుకుంటూ పదివేలు దండుగుగట్టి రుక్కవ్వను వదిలించుకునేందుకు సిద్ధమయ్యాడు. ఎవరి ఆవేదనతో సంబంధం లేకుండానే విడుపు కాయిదం సిద్ధమైంది. ఇద్దరి సంతకాలు తీసుకుని పెద్దమనుషులు చెరో కట్టెపుల్ల ఇచ్చి విరవమన్నరు. పరంధాములు పుటుక్కున విరిచాడు. రుక్కవ్వకు కడుపుల్నుంచి దుఃఖం తన్నుకరాగా ఏడుస్తూ పుల్లిరిచి ఐదు దోసిల్ల మన్నువోసి తలకాయగొట్టుకుంట కూలవడింది. ఆ దృశ్యం పంచాయితిలో కూర్చున్న పెద్దమనుషులతో సహా ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇది ఒక్క రుక్కవ్వ కథే కాదు, ఈ పరిస్థితి ఎదుర్కన్న అనేకమంది స్త్రీలది. విడిపోయిన అనేక కుటుంబాలది.

పంచాయితీ అయికాకముందే అక్కడికి మరో పిడుగు లాంటి వార్త చేరింది, సుద్దాల రాయమల్లు పురుగుల మందుతాగి సచ్చిపోయాడని, దొర భూమికొనడానికి రాయమల్లు ఫైనాన్సులో అప్పుదెచ్చాడు. ఊరు మునిగి పోతుందని తెలువగానే భూమి ధర పడిపోయింది. ఫైనాన్సు వాళ్ళ బాధ ఎక్కువయింది. అడ్డికి పావుశేరు అప్పుదెచ్చిన పాపానికి రాయమల్లు దిక్కుతోచక బలవంతంగా ప్రాణం తీసుకున్నాడని తెలిసి డ్యాం పాడైపోను పచ్చని సంసారాలు పాడెగట్టెవట్టెనని రాయమల్లు శవం కాడ ఏడ్వనోల్లు పాపాత్ములయింద్రు. తల్లి స్పృహ తప్పింది. భార్య కొట్టుకునుడు జూసిన జనం గుండెలు తరిస్తలేవు. ఊరు ఊరంతా అభద్రత నెలకొంది. ఇది ఆ గ్రామాల రైతుల పరిస్థితి.

మరీ విషాదం ఏమిటంటే అదే కథలో ఓరుగంటి నర్సవ్వ భర్త మస్కట్‌పోవటానికి లక్షన్నర అప్పుజేసాడు, చేసిన అప్పు దీరకముందే మస్కట్‌లోనే ప్రాణం బాగలేక చనిపోయాడు. ఇక్కడ నర్సవ్వ ఏడ్చిఏడ్చి పీనుగలాగా అయింతర్వాత శవండబ్బాతో బాటు లక్ష రూపాయలు వచ్చాయి. అప్పులు గట్టి మిగతాపైసలతో దగ్గరివాళ్ళు ఇంతభూమి కొనిచ్చారు. పిల్లలు చిన్నవాళ్ళు. ఊరు ఆధీనం చూసుకొని బ్రతుకుదామనుకొన్న నర్సవ్వకు ఊరు మునుగుతుందని తెలియగానే ఎక్కడికిపోవాల్నో, ఎట్లబ్రతుకాల్నో తెలియక గోడుగోడున మనిషిమనిషికి శోకంబెట్టుకుంట ఏడస్తుంటే, ధైర్యం చెప్పటం ఎవ్వరి తరం గావటంలేదు.

ఎవరి భూములు పారుతాయి? ఎవరి భూము పోతాయి? ఎక్కడి ప్రపంచబ్యాంకు ఆమోదం? ఎక్కడి కేంద్ర ప్రభుత్వ క్లియరెన్స్? ఎక్కడి రాష్ట్రప్రభుత్వ సర్వే.... ఎక్కడి రాయమల్లు, రుక్కవ్వ, నర్సవ్వ, పెండ్లీడు యువతీ యువకుడు? ఏమిటీ విపత్తు.. మానవ సంబంధాల్ని, మానవుడికి తనమట్టి సంబంధాన్ని బలవంతంగా తెంపేస్తున్న ఆధునికాభివృద్ధికి ఎన్నిజీవితాలు, కుటుంబాలు బలిహారం కావాలి? ఎన్ని ఊర్లు జలస్థాపితం కావాలి? అని మానవత్వమున్న వాళ్ళంతా మౌనంగా

రోధించారు. ఊరు అవుటాఫ్ రోగం వచ్చినోనిలెక్క నిర్జీవమైపోయింది. శిథిలమైపోయింది. చిల్లరగత్తుక మైంది. ఉపాయమున్నోడు ఉపాసముండడని వ్యాపార లక్షణం ఉన్నవాళ్ళు ముంపు సమస్యను సొమ్ముజేసు కోవటం మొదలుపెట్టారు. అందరికంటె ముందు హుశారై ఊర్లో భూములన్నీ అమ్ముకున్న దొర, కొద్దిరోజుల్లోనే రియల్ ఎస్టేట్ రంగంలో దిగి కరీంనగర్‌ను ఆనుకొని వున్న చింతకుంటలో తక్కువధరకు చేస్తూ చెలకలు కొని ప్లాట్లు బెట్టి ముంపు గ్రామాల్లో ప్రచారం మొదలు బెట్టాడు. అనతికాలంలోనే లక్షల పెట్టుబడికి కోట్లు గడించాడు. ఈ ఆధునిక వ్యాపారం కూడా కథలో చెప్ప బడింది. భూమిని, మానవసంబంధాలిన నమ్ముకున్న వాళ్ళకు ముంపు ఒక శాపం. ముంపు బారిన పడ్డ కుటుంబాల ఉనికిని అది తరాలపర్యంతం సంక్షోభానికి గురిచేస్తుంది. తీరని క్షోభ కలిగిస్తుంది. వ్యాపారాన్ని నమ్ముకున్న వాళ్ళకు ముంపు వరంలాంటింది. కోట్లకు పడగలెత్తిస్తుంది. ఆధునిక కాలపు అభివృద్ధి ధృక్పథంలోని అసమతుల్యాన్ని, అమానవీయతను ముంపుకథ చక్కగా రికార్డు చేసింది. తెలంగాణా సాహిత్యంలో ఇలాంటి కథలు అనేక. ప్రతి కథా శిథిలమైపోతున్న జీవితాల్ని, కునారిల్లు తున్న కుటుంబాల్ని, విచ్ఛిన్నమైపోతున్న మానవ సంబం ధాలను వర్ణించాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. జయశంకర్ కె, సింహాద్రి ఎస్ (2001), తల్లడిల్లుతున్న తెలంగాణా, సెంటర్ ఫర్ తెలంగాణా స్టడీస్, హైదరాబాద్
2. ప్రతాపరెడ్డి, కాసుల (2001), భౌగోళిక సందర్భం, తెలంగాణా సాంస్కృతిక వేదిక ప్రచురణ, హైదరాబాదు
3. సిద్ధారెడ్డి, నందిని (సంపా) తెలంగాణ సోయి ప్రత్యేక సంచిక

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# దళిత కవిత్వంలో బాలల సమస్యల చిత్రణ

- ఐ. సజని, తెలుగు అధ్యాపకులు, ఎన్.పి.సావిత్రమ్మ మహిళా కళాశాల, చిత్తూరు.

ఉల్లాసంగా ఉత్సాహంగా 'ప్రపంచమే నా ఇల్లు ............ ప్రజలంతా నా వాళ్ళు' అన్నంత అమాయకంగా సాగేది బాల్యం. "పాపంపుణ్యం, ప్రపంచమార్గం, కష్టం, సౌఖ్యం, శేషార్థాలూ, ఏవీ ఎరుగని పూవులు" బాలలు. 'మెరుపు మెరిస్తే, వాన కురిస్తే, ఆకసమున హరివిల్లు విరిస్తే, అవి తమకేనని మురిసే అమాయకమైన, స్వచ్ఛమైన మనసు నిండినవారు బాలలు. బాల్యం అనేది తాపీగా, ప్రశాంతంగా, సహజంగా ముందుకు సాగవలసిన వికాస దశ. ఈ దశలో దీనికి విరుద్ధంగా జరిగితే అంద మైన బాల్యం అందకపోవడమే కాకుండా ఆనందమయం కావల్సిన భవిష్యత్తు అందకారమవుతుంది.

"వర్షపు చినుకు కాలిన పెనం మీద పడితే ఆవిరై పోతుంది, తామరాకు మీదపడితే కాసేపు బిందువుగా ఉనికిని సంతరించుకొని ఆ కాసేపు ముత్యంలా ప్రకాశిస్తుంది. అదే చినుకు స్వాతి కార్తెలో ముత్యపు చిప్పలో పడితే ముత్యమే అవుతుంది" పిల్లలు కూడా ఆకాశం నుండి జారిపడే వర్షపు చినుకులాంటి వాళ్ళు. ఏ రంగూ, రుచి, వాసన లేనివాళ్ళు. వాళ్ళు పెరిగిన వాతావరణం వాళ్ళ భవిష్యత్తును నిర్దేశిస్తుంది, నిర్ణయిస్తుంది.

జీవితంలో బాల్యదశ ఉషోదయం వంటిది. కానీ నేడు అస్తమించిపోతున్న బాల్యం మనకు బాలకార్మికుల లోనూ, వీధి బాలురలోనూ, అనాథ పిల్లలలోనూ, బానిసపు జీవితాలలోనూ, పాలేరుగానూ, గొర్రెల కాపర్లగానూ, ఇంకా ఎన్నో రూపాలలో మనకు కనిపిస్తోంది. మనిషి కళ్ళతోనే కాకుండా మనసుతో కూడా చూడడడం అల వాటు చేసుకున్నవారే ఈ సమస్యలను సాహిత్యంలో చిత్రించగలిగారు, మనకు చూపించగలిగారు.

"కళ్ళు తెరచినప్పటినుండి/ కన్నీళ్ళే కళ్ళల్లో నింపుకున్న దాన్ని / అమ్మా అమ్మాకి బదులు / దొర దొరసానీ అని ఏడ్చిందాన్ని" అంటూ బడుగు వర్గంలో పుట్టిన ఒక పసిపిల్లను పనిపిల్లగా చేసుకున్న అగ్రకులస్థుల అమానుషాన్ని తెలుపుతుంది. "బాసనలు తోమి బండలు బారిన / చేతులే నా పనిముట్లు

దొరల నల్లరాతిగుండెల్లో / నా తొలి పొంగులు చెమ్మలు చెమ్మలుగా రెక్కలిప్పాలంట

పండక్కి పరికిణీ కొనుక్కోవచ్చు / పందిరి మంచం పక్కకిరావే అంటే, నిజమేననుకున్నా

నామందారాన్ని కసిగానలిపి / నన్ను ఒట్టితుట్టెగా ఒదిలివేస్తాడని/ తెలీని వయస్సునాది" అని ఆ పనిపిల్ల జీవితాన్ని దొర ఏవిధంగా నాశనం చేసాడో తెలిపి ఆమె శీలానికి అతను కట్టే విలువను

"రగిలే నా గుండె ఖరీదు / పిచ్చికాయితం అని, చేతిలో పెట్టి, పచ్చిగా చూసి/ నాపైనే ఊసింది దొరసాని" అంటూ దొరే కాదు, దొరసాని ఒక స్త్రీ అయివుండి కూడా భర్తను సమర్థిస్తూ పనిపిల్లదే తప్పని అవమానించడం ఎంత అమానుషమైనదో చక్కగా తన కవిత "పనిపిల్ల"లో చిత్రించారు జి.విజయలక్ష్మి గారు.

"చింకిచాప మీద కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ ఏడుస్తున్న ఆ పిల్ల ఈదురుగాలిలలో ఈదుతున్న దీపంలా వుంది" అంటూ పాములోళ్ళ పిల్లకు పుట్టిన ఒక పసిపిల్ల భవిష్యత్తు ఎలా మారుతోందో తెలిపిన కథ "ఒక పాము లోళ్ళ పిల్ల" కవిత.

"ఈ పిల్ల నాలుగైదేళ్ళు పోయాక / కసరత్తుల్ని గుప్పెట్లోకి తీసుకుని / వాళ్ళ కడుపుకింత కూడు పెడుతుంది" అనే ఆశ ఆ పిల్లకు సంబంధించిన వాళ్ళం దరికీ అనిపిస్తుంది. ఆ పిల్ల పుట్టుకతోనే వాళ్ళ బతుకుల్లో హోలీ రంగుల్ని చిమ్మింది, జడివానై కురిసింది. చీర ఉయ్యాల్లో ఊపుతున్నప్పుడే ఒక తీగమీద నుండి మరో తీగమీదకు పాకి పోయేందుకు తర్ఫీదునిస్తున్నట్లుగా,

ఆ పాములోళ్ళపిల్ల పాముపిల్లయ్యేంతవరకూ / నీతికొలిమిని రగిలించేంత వరకూ / కళ్ళగంతల్ని పీకేసి

కులం గుండెల్లో చురకత్తులు దించేవరకూ / ఈ ఫీట్లన్నిటికీ ఈ రాక్షసలోకం / ఆనందం చప్పట్లు కొడుతూనే వుంటుంది" అంటూ ఇలాంటి వారి జీవితాలు మారి నపుడే సమాజం మారుతుందని, ఈ కవితలో పాములోళ్ళ కులంలో పుట్టిన ఒక బాలిక దయనీయ స్థితిని ఈ మాన వీయ సమాజం పట్టించుకోకపోగా వారి ఫీట్లకు ఆనంది స్తోందని 'జుగాష్‌వెలి' గారు ఒక పాములోళ్ళ పిల్ల కవితలో పొట్టకూటికోసం బాల్యం ఎలా దహించుకుపోతోందో ఈ కవితలో చిత్రించారు.

"సదువుకోసం నా కొడుకుని పట్నం మంపితే / ఊరు బొచ్చంతా ఎవడు గొరుగుతాడ్రా? ఊరురొచ్చంతా ఎవడు కడుగుతాడ్రా" అని, "ఊరు ఊరంతా ఏకమై నా కత్తితో నా తలే గొరిగినపుడు / అప్పుడు తెలిసింది / ఉరుము రిమి మంగలోడి మీద పడటమంటే" అంటూ ఆనాటి ఊరి పెద్దలే కొన్ని కులాల వారి పిల్లలను చదవనీయ కుండా ఎలా అడ్డుపడ్డారో 'కొండమంగలి కత్తి' కవితలో చిత్రించారు ఉ.సా.

"ఎదుకన్ను ఆకాశం నుంచి జారిపడుతున్న / ఒంటరి కన్నీటి బిందువునైన

ఎగిరి గంతులేసే ఈడులో / తుమ్మముల్లుకు కుచ్చిన / రింగన్న పురుగులా విలవిలలాడిన" అంటూ

తన పుట్టుకే "సహజ సంకెళ్ళతో పుట్టిన వాడినేమో/ బొడ్డుపేగుతోనే

గుంజకు కట్టేసినట్టుంది నన్ను - గొడ్లచావిడే / యావజ్జీవకారాగారమైంది" అని తన బాల్యం గొడ్ల చావిడి లోనే గడిచిపోయింది అలాంటి పరిస్థితి తర్వాత తరాల వారికి రాకూడదంటూ "రేపు నేను మా అయ్యలాగే / నా వాళ్ళను కప్పంగా చెల్లించుకోలేను" అని "ఎన్నో ఈరి గాడినో" అనే కవితలో ఎం. వెంకట్ బాల్యపు నీడలను చిత్రించారు.

"గొడ్లను అల్లించడం, మల్లించడంతో కాలాన్ని తిప్పి / బురద మళ్ళల్లో మోకాల్లో తుదిగి / కాలచక్రానికి కీ ఇస్తాడు

పంట చేల కంచెగా కాపుకాసే ఆ జంగిడి బర్ల పిల్లోడి / చొక్కాల్లేని వీపు గతకాల చరిత్ర పెద్దబాలశిక్ష అంటూ జంగిడిబర్ల పిల్లోడి బాల్యం గొడ్లను కాయడంలో ఎలా గడిచిందో, దానికంతా కారణం ఎవరో చెప్తూ వాడి బళ్ళో అన్ని పీరియడ్లకు వాడే పంతులు అంటూ వాడి బాల్యాన్ని గూర్చి ఆవూరి చెరువుగట్టూ, దేవాలయం చివరిమెట్టూ, రచ్చబండ కింద జాగా... ఇలా దేన్నడిగినా సాక్ష్యం చెప్తుందని

"21వ శతాబ్దంలోకి ఎట్నుంచి పోవాలో / ఆజంగిడి గొడ్ల కాసే కుర్రాడే చెప్పాలి" అంటూ బతుకు గొడ్లు కాయడం చేసిన అవ్యవస్థను కూల్చే భవిష్యత్తు వేటగాడు ఆ పిల్లాడు కావాలని ఆశిస్తూ

"పేరు మారిన నిర్భంధాన్ని / తప్పుపట్టిన చట్టాల్ని నేరస్థులను

వాడు రికార్డు చేస్తూనేవున్నాడు / నేరాన్ని చీల్చే సూత్ర ధారుడే ఆ గొడ్ల పిల్లాడు" అంటాడు కవి జూలూరి గౌరీ శంకర్ తన "జంగిడిబర్ల పిల్లోడు" కవితలో.

"పంచముడికి ఆస్తే వుండరాదన్న ధర్మశాస్త్రరీత్యా / దొరలకొట్టాల్లో నగదు పొదుగున్న పాడి బర్రెనై పడుండ వాణ్ణి

"మీరు గవర్నమెంటు అల్లుళ్ళురా" అని మా కరణం గారు కులం సర్టిఫికేట్ మీద సంతకం పెట్టకపోతే ఫీజులు కట్టలేక నాలాగే నా కొడుకును కూడా పాలేర్ని చేసినవాణ్ణి" అంటూ ఆనాటి అగ్రకులస్థులు దళిత బాలల చదువుకు అడ్డుపడి, వారి బాల్యాన్నీ, వారి శ్రమను ఏ విధంగా దోచుకొనేవాళ్ళో తన కవిత 'జమాబంది'లో చిత్రించారు 'మద్దూరి నగేష్‌బాబు'.

"ఆమె బాల్యం పశువుల్ని వెంబడించే / పేడతట్టల్లో పోగుపడింది

చిన్నతనంలోనే బలవంతంగా / అమ్మతనం ఆపా దించుకొని / అమ్మకన్న బిడ్డలకు అమ్మైంది" అంటూ ఎదుగుతున్న చేతులు / కలవారెళ్ళల్లో అంటూ తపేలాలు గానో పంట పొలాల్లో కలుపుతీసే కొడవలి కక్కులుగానో రూపొందుతాయి" అని బాల్యంలో ఒక దళిత బాలిక పడే కష్టం, అగ్రకులస్థులు........ ఆమె బాల్యాన్ని బానిసగా ఎలా మార్చారో చిత్రించారు.

"తల్లి నా బుక్కులకోసం / నీదిద్దులు పెట్టి/ అన్నా! నువ్వన్నా చదువుకోరా / మనకట్టాలు తీరతాయి" అంటూ బడుగువర్గాలలో జన్మించిన పిల్లలందరికీ చదువుకునే స్థోమత లేకపోవడంతో అన్న చదువుకోసం చెల్లి వెన్నెలమ్మ తన చదువుమాని, చెవిలో కమ్మలు తీసి అమ్మి.. ఆ డబ్బుతో అన్నకు పుస్తకాలు కొనిచ్చి ఒక్కరైనా చదువుకుంటే బాగుపడచ్చని తన చదవును త్యాగం చేస్తుంది వెన్నెలమ్మ. ఇలా బాల్యం ఎలా దీనస్థితిలో గడిచిందో 'వెన్నెలమ్మ' కవితలో చిత్రించారు కత్తి పద్మారావు.

"అందరిలాగే మా అమ్మ నవమాసాలు మోసి నను కన్నది అనే వార్త కనుమరుగు కాకమునుపే మావూరి కామందు 'కావలివాణ్ణి' కాపలా పెట్టి లాంచనాల కోసం కసాయిగా వ్యవహరించాడు

"మా అమ్మచెప్పగా నాకు జ్ఞాపకం / మా అమ్మ నన్నుకన్నది ఆమె మాతృత్వం కోసం కదట

పెరిగితే బానిసచాకిరికీ / బాకీ చేయాలనే బాధతో పరితపించిందట".

లోతైన సంద్రంలో తిమింగలాలుంటాయి అని తెలియకుండానే మింగుతాయని తెలియని అమాయ కత్వంతో పెంచి పెద్దజేసి దొరకు అప్పజెప్పినపుడు వలవలా రాల్చే కన్నీరు నా విముక్తికి 'సాక' పోసింది అని చెబుతూ

"దొరతనం దర్పానికి నన్ను దొండపండులా నలిపి

నా బాల్యాన్ని పక్షిపొడిచిన పండులా చేసారు" అంటూ తన బాల్యం దొరచేతిలో ఎలా గాయపడిందో చెబుతూ

"నా అక్షర అభ్యాసం బాంచెన్‌దొర - తో మొదలై చిత్తందొర" చిలక పలుకులుగా మారాయని "నా బాల్యం నన్ను రెచ్చగొట్టింది" అనే కవిత ద్వారా రాచమల్ల కుమార స్వామి తన బాల్యపుదశను దోచుకున్న దొర అహంకారాన్ని తెలిపి, చాకిరీ చేయడానికే పుట్టినట్లు తన బాల్యాన్ని దోచుకోవడం, ఆ తర్వాత తన విముక్తికి తనను రెచ్చ గొట్టిందని చెప్పారు.

"వాడు పలకా బలపం పట్టియే అక్షరాన్ని దిద్దలేదు కానీ/ అన్నం గిన్నెల్ని తోమడంలోనూ / సాంబారు గంటెల్ని కడగడంలోనూ వాడేఫస్టు / గ్లాసులు కడుగుతున్నప్పుడో / టీకప్పుల పరిమళంతో ముంచెత్త వస్తున్నప్పుడో / యే రెసిడెన్షియల్ కుర్రాడు వాడి గోల్డ్ మెడల్ని కొట్టేయలేడు" అంటూ శైశవ జలపాతమింకా వాణ్ణి వీడకముందే ఏడేడు అగ్నికణికల్ని దాటి పాలరాతి హోటల్‌ను తుడిచే పవిత్ర వస్త్రంలా మారిన ఒక వలసబాలుణ్ణి గూర్చి, చదువు కోవాల్సిన వయస్సులో పనివాడిగామారి హోటల్లో వాడు చేసేపనిలో నైపుణ్యాన్ని సాధించాడని, "వాడికి బడి అంటే తెలియదు బతుకుతప్ప, అ ఆలమర్మం తెలియదు పని నేర్పే పాఠం తప్ప"

"వాడు దాచుకున్న కాలం నిల్వంతా / చినిగిన చొక్కా ఎంగిలి పరమాన్నమే

వాని లేలేత మౌనమంతా / హోటల్ నగర స్థావరం లోకి" అంటూ ఆ బాలుడికి చినిగిన చొక్కా, ఎంగిలి అన్నం తప్ప వేరే ఏమీ దక్కలేదని ఆ బాలుడి దీన వ్యధను తెలియజేసాడు.

కానీ నగరానికి వలసొచ్చాక "వలస వచ్చిన శిథిలా వశేషం వాడి బాల్యానిదేనని, విధ్వంసమవుతున్న బాల్య ప్రపంచపు రూపాన్ని వాణ్ణి చూసే గీయవచ్చునని, వలస దాడితో వచ్చిన తెల్లవాడిమీదుండే మమకారం పట్నాలలో ఎప్పుడో మాయమైపోయింది. ఇప్పుడు "నగరమంటే అత్యంత ఆధునిక కర్మాగారం/ బాల్యం తెచ్చుకున్న ముడి సరుకు/ మనముందు నిల్చున్న ఈ వెనుకబడ్డ వలస బాలుడు/ మరో కొత్త సరుకు ఉత్పత్తికి పనికి వచ్చే ముడి పదార్థం మాత్రమే" అని ఆ బాలుని బాల్యం ఒక కొత్త సరుకు తయారుచేసే ముడి పదార్థంగా ఎలా మారిందో చక్కగా ఈ "బాల్యం ఒక ముడిపదార్థం" అనే కవితలో చిత్రించారు నాళేశ్వరం శంకరం గారు.

"చలి కబలించిన కళేబరం / గని ప్రసవించిన నల్ల శిశువు / మురుగు కాలువలో చిదిమేసిన పరిమళం

నాగలి కర్రంలో దిగబడిన పుర్రె / ఢిల్లీ నడిబొడ్డులో ఆవుమేస్తున్న పిండం..." అంటూ జన్మించిన శిశువును నగరాలలో ఎలా పారేసి వెళ్తున్నారో వాటి దుస్థితి ఏమిటో ఈ కవిత ద్వారా కళ్ళకు కట్టినట్లు చిత్రించారు కత్తి పద్మారావు తన స్వాగతం కవితలో.

కాస్త గంజితాగి కాసేపు మంచంలో తాత దగ్గర పడుకున్నప్పుడు ఆకాశం వైపు నక్షత్రాలను చూస్తూ మా తాత ఎన్నో నాగలోకం కథలు చెప్పేవాడు. తాత ఒళ్ళో వుంటే చదువెలా వస్తుందని బడిలో అయ్యోరి దగ్గరికి పంపితే అక్కడ పుస్తకం జూసి పాఠాలు చెప్పే అయ్యోరికి ఒకటే అరుపులు కరుపులు, పుస్తకం చూడకుండా పాఠాలు చెప్పే తాతెప్పుడు తలనిమురుతూ ప్రేమతో కథలన్నీ చెబుతాడు, పంతులెపుడూ వాతలేస్తాడు. మా తాతకున్నంత ప్రేమ ఈ పంతులుకుంటే మా అన్నోళ్ళెందరో "ఒడంటే ఇష్టపడి, బడంటే భయపడేవాళ్ళు కాదు" అందరూ భయపడకుండా చదువుకునేవాళ్ళని

"పంతులికి గొంతుంటే/ తాతకు గుండెవుంది / పంతులు కుర్చీలో పెత్తనం / తాత ఒడిలో అమ్మతనం

ఆకలవడం, ఆకాశంవైపు చూడ్డం రానోడికి / మన కథ అర్థం కాదని..." అంటూ ఎక్కువమంది వెనుకబడిన కులాలకు సంబంధించిన పిల్లలు చదువుకోకపోవడానికి కారణం ఆ కాలంనాటి బడి పంతులు భయం అని, బడంటే అమ్మఒడిలా ఉండాలని, ఇప్పుడు పిల్లల్ని కొట్టరాదని వచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులు ఎప్పుడో రావల్సినవని తన కవిత "ఒడిబడి" ద్వారా తెలియజేశారు కె. పద్మారావు గారు.

"అమ్మ ఎండు మిరపకాయలు కాల్చి పచ్చిపులుసు చేసి బువ్వ కలిపి నోట్లో పెట్టినపుడు, కుడుములు తినిపించినపుడు, ఎర్ర పచ్చడితో పొలం బువ్వ కలిపి పెట్టినపుడు, చింతచిగురు మునిపంట కొరికినపుడు, జేజిముడి కందులు నోట్లో పోసినపుడు ఆకలికి అర్థం తెలియలేదు కానీ,

"నేను గవర్నమెంటు హాస్టల్లోజేరి / పురుగులుతేలే బువ్వ / రుచీపచీలేని పప్పుశారుతో

తింటున్నప్పుడు / కలిపి పెట్టటానికి - కడుపుకొట్టటానికి మధ్యలోనే / 'ఓనమాలు' వున్నాయని ..." అంటూ హాస్టళ్ళలో వార్డెన్లు ఏ విధంగా విద్యార్థుల కోసం వచ్చిన సరుకులను వారికి కేటాయించకుండా వారికి నాణ్యతలేని తిండిని పెట్టి ఎంత నీచానికి దిగజారుతున్నారో 'ఓనమాలు' కవిత ద్వారా వ్యక్తం చేశారు కత్తిపద్మారావు.

"చెంపలు ఏడ్చి ఏడ్చి ఏటిపాయల్లా చారికలు గట్టాయి, మెడచుట్టూ పేరుకుపోయిన మట్టి చెమట బిందువుల్ని దిగమింగుతుంటే, తల గోరింటాకు రెమ్మలా దుమ్ము ధూళితో ఎర్రగా నిండిపోయింది, నిమురుదామంటే ఆ ధూళి చేతికంటి ఎర్రగా మారుతుంది, ఆ బాలుడి మెడలో వేలాడే ఒక సత్తుబిళ్ళ భయాన్ని పోగొట్టే కొరివి దీపంలా వుంది. "పీక్కుపోయిన పొట్ట / రొట్టె ముక్కకో సవాల్ .... / ముంబయి జాతర్లో మార్వాడి బొమ్మ / వజ్రాల ముంగెరతో చిరిగిపోని చిరురూపం/ కాలే కొలిమిలో లేస్తున్న నిప్పురవ్వ... " అని ముంబయి మురికివాడల్లోని ఒక పిల్లవాణ్ణి చూసి హృదయం చలించి కత్తి పద్మారావు 'చారిక' అనే కవితలో ఆ పిల్లవాని పరిస్థితిని పట్టించుకోని ఈ సమాజం గూర్చి చక్కగా చిత్రించారు. ఇక కాసుకోండి, మంటలు చుట్టుముట్టితే బాధ్యత మాది కాదు అని పట్టించుకోని ఈ లోకం తీరును చక్కగా చిత్రించారు. స్కూలుకెళ్ళి చదువుకోవాల్సిన పన్నెండేళ్ళ వయస్సులో ఒకమ్మాయి సిమెంటు తట్ట నెత్తిన పెట్టుకుని కాళ్ళకు చెప్పులు కూడా లేకుండా ఇనుపసువ్వల మీద నడుస్తున్నప్పుడు ఆ అమ్మాయి కాళ్ళకు చిల్లులు పడ్డాయి. అందుకు హృదయం ద్రవించి కరిగి కన్నీరైన కవి కత్తి పద్మారావు ఆ అమ్మాయికి కన్నీళ్ళతో నమస్కరిస్తూ "చెమట చుక్కలు ముఖంపై చేరి ముక్కుమీద నుండి సూర్యున్ని అడ్డుకుందట. ఆ చెమట బొట్లు రచయిత గుండెల్లో సెగలు రేపిందట. "అమ్మా! చెల్లీ / పడిపోతావు జాగర్తమ్మా! అంటూ జాగ్రత్తలు చెబుతూ సిమెంట్ తట్టను ఇసిరి క్రషర్‌లోకి చిమ్మినపుడు ఆ అమ్మాయి తల కాలిన గుడిసెలా నల్లగా మారిందని, కాళ్ళకు ఇనుపసువ్వ గుచ్చుకున్నప్పుడు ఆమె పాదాలకు దిండుగా అరచేతులను పెట్టాలనే ఆరాటం తనలో కలిగిందని, సూర్యుడు నడినెత్తికి వచ్చినా మేస్త్రి శీనుగాడు "మొయ్యండి, మొయ్యండని" కేకలువేసి మరీ సమయం కూడా చూసుకోకుండా పనులు చేపిస్తుంటే...

"నీ నాలుక తడారినపుడు / కురిసిన నా కళ్ళ నీళ్ళు కాలువగట్టి

నీ నాలుక కొసలో / ఊటనవ్వాలనుకొన్నాను'' అంటూ బాధతో తన కన్నీళ్ళను నీరుగా చేసి ఆ అమ్మాయి దాహాన్ని తీర్చాలన్నంతగా తపనపొందాడు కవి.

"అమ్మా! అలసి బొబ్బలెక్కిన నీమునికాళ్లను / నా గుండెలమీద పెట్టి / నీవు నిద్రపోతే / నీ రుణం తీర్చు కుంటా" అంటూ కాంక్రీటు పని చేస్తున్న ఒక దళిత బాల కార్మికురాలిని చూసి కరిగి కన్నీరై కవితలా ద్రవించి మన కళ్ళకు కట్టినట్లు బాలకార్మికులకు కలిగే కష్టాలను ఎన్నో చట్టాలు వచ్చినా ఇంకా మారని లోకం తీరునూ చక్కగా చూపించారు కత్తిపద్మారావు తన 'ఇనుప సువ్వలమీద చెల్లి' కవితలో. భావి భారత పౌరులైన బాలలకు ఈ సమస్యలే లేకుండా చేయగలిగిన నాడు ఈ లోకమంతా సమత, సంతోషాలను సాధించిన ఆనందనందనమే అవుతుంది. అప్పుడే ఈ లోకం గురజాడ అప్పారావు గారు కలలుగన్న అందమైన లోకంగా మారుతుంది.

"యొల్లలోకం ఒక్క ఇల్లై / వర్ణ భేదములెల్లకల్లై / వేలనెరుగని ప్రేమ బంధము / వేడుకలు కురియ

మతములన్నియు మాసిపోవును / జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును

అంతస్వర్గ సుఖంబులన్నవి / యవని విలసిల్లున్'' ... సమస్యలనుండి బయట పడినపుడే వారు సమ సమాజాన్ని నిర్మించగలరు. అది జాతి, కుల, మత, వర్గ, భాషాభేదాలు ఏవీ వారికి అడ్డుగోడలు కానపుడే ఈ దేశ భవిష్యత్తు వారిచేతిలో సుభిక్షమై వెలుగుతుంది.

"మనం ఒంటరిగా లేం, విశాల విశ్వం మనతో స్నేహ పూర్వకంగానే వుంది. కలలు కని సాకారం చేసుకునే వారికి అది చక్కగా ఉపయోగపడుతుంది'' అన్న మన మాజీ రాష్ట్రపతి, సైంటిస్టు ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ గారి మాటలు నిజమయ్యే రోజు రావాలని, వస్తుందని.. అందుకు ప్రతిఒక్కరూ తమవంతు కృషిచేయాలని ఆశిస్తూ...

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# రాయలసీమ వృత్తి కథా సాహిత్యం - పరిశీలన

- కందుకూరి శ్రీధర్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

రాయలసీమను మౌర్యులు, పల్లవులు, శాతవాహనులు, చాళుక్యులు, విజయనగర రాజులు పరిపాలించారు. క్రీ.శ 1336-1650 వరకు అధికారంలో ఉన్న విజయనగర సామ్రాజ్యంలో రాయలసీమ రత్నాలసీమగా, రాయలేలిన రత్నగర్భగా కీర్తించబడింది. చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం రాయలసీమలోని జిల్లాలు. రాయలసీమ జిల్లాలకు "దత్తమండలాలు", "సీడెడ్ జిల్లాలు" అని పేర్లు కూడా ఉన్నాయి. రాయలసీమ అనే మాటను మొట్టమొదట ప్రయోగించిన కావ్యం రాయవాచకం (క్రీ.శ్. 1590-1602) ఇందులో "రాయల వార్ణిషమ" అనే ప్రయోగం ఉంది. 16,17శతాబ్దాలలో నడిమింటి వేంకటపతి రచించిన "అభిషిక్త రాఘవము" అనే ప్రబంధంలో మట్ల అనంతరాజు పౌరుష వర్ణనా సందర్భంలో ఈ "రాయలసీమ" అనే ప్రయోగం ఉంది.

"గాయకుల శ్వరాయ బలభానుల మట్ల అనంత
రాజ కాక్షేయక ధారద్రెవ్విరని చెప్పెదరింతయు
కాక వేలపున్ 'రాయలసీమ'లోన చతురంగ
బలంబుల తోడ వైరము లేపాయక యున్న
వారు సరిపాళెము వైచినమట్ల జగ్రమున్"

రాయలసీమ ప్రాంతం క్రీ.శ. 1565 తల్లికోట యుద్ధం తర్వాత క్రీ.శ 1677-1678 వరకు శివాజీ పాలనలో ఉండేది. తర్వాత నిజాం పాలనలోను, ఆపైన మైసూర్ రాజ్యంలో హైదరాలీ పాలనలో ఉండేది. 1792 ఒప్పదంతో నిజాం ఆధీనంలోకి వచ్చింది. ఆ తర్వాత క్రీ.శ. 1792-99 సంవత్సరాల మధ్య టిప్పుసుల్తాన్‌కు తూర్పు ఇండియా కంపెనీ సైన్యానికి మధ్య జరిగిన యుద్ధంలో టిప్పుసుల్తాన్ ఓడిపోయాడు. ఆ తర్వాత టిప్పుసుల్తాన్ పాలన కింద ఉన్న నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు మొదలైన ప్రాంతాలను నిజాం నవాబు పరిపాలించేవాడు. ఈ ప్రాంతాన్ని నిజాం సీడెడ్ జిల్లాలను తూర్పు ఇండియా వారికి (బ్రిటిష్ వారికి) అప్పజెప్పాడు. ఫలితంగా దత్తమండలాలు లేదా సీడెడ్ జిల్లాలుగా వ్యవహరింపబడుతున్న ఈ ప్రాంతాలు బ్రిటిష్ ఆధీనంలోకి వెళ్ళాయి.

18వ శాతబ్దంలో పాలెగాళ్ల అరాచక పాలనలో రాయల సీమ ప్రజలు చితికిపోయారు. భద్రత కరువై సాంఘిక జీవితం అల్లకల్లోలమైంది.తూర్పు ఇండియా పరి పాలనలో రాయలసీమ నిత్య కరువు కాటకాలకు నిల యంగా మారిపోయింది. రాయలసీమ ప్రాంతంలోని కరు వులు రైతాంగానికి జీవన్మరణ సమస్యగా తయారయ్యాయి. జాతీయోద్యమం దేశమంతటా వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయోద్యమం రగులుకుంటున్న రోజులవి. తెలుగువారు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించడం కూడా ప్రారంభించారు. తెలుగు ప్రజలకు "దత్త" అనే మాటపై ఏవగింపు కలిగింది. దత్త అనే పేరు బానిసత్వానికి మారుగా ఉపయోగిస్తున్నట్లు అనిపిస్తుండేది. ఈ సమయంలోనే చిలుకూరి నారాయణరావు ఉద్యోగం కోసం రాజమహేంద్రవరం నుంచి అనంతపురం వచ్చారు. అప్పటికే 'దత్త' అనే మాటపై ఉన్న వెగటును విని అర్థం చేసుకున్నారు. సీమ ఘనతను మంజరీ ద్విపదలో పొగిడారు.

"దత్తనందురు నన్ను దత్తనెట్లగుదు
రిత్త సమాటల చేత చిత్తము కలిగే
....... ....... .......... ....... .....
యమర జేసెనటన్న మట్లన్నదిది
ఆధుని చరిత్రలో 'రాయలసీమ'

దత్తమండల ప్రజలు తమ హక్కులు, అవసరాల కోసం, సంఘటితమై రాయలసీమ అభివృద్ధిని గురించి ఆలోచిస్తున్న రోజులవి. అలాంటి సమయంలో క్రీ.శ.1928 నవంబర్ 18న కడప కోటిరెడ్డి అధ్యక్షతన ప్రథమ సమా

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


వేశం జరిగింది. ఈ సమావేశంలో దత్త మండలానికి ఏ పేరు పెడితే బాగుంటుందనే చర్చ జరిగింది. దత్త మండలాలు అన్న పేరు రాయలసీమ వాసులకు ఏవగింపుగానే ఉంటూ వచ్చింది. కానీ దానికి ప్రత్యామ్నాయాన్ని ఎవరూ ప్రతిపాదించలే మొట్ట మొదటిసారిగా ఆ పని చేసినవారు చిలుకూరి నారాయణరావుగారు. 1928 నవంబర్ 17,18 తేదీలలో నంద్యాల ఆంధ్ర మహాసభ జరిగింది. రెండవ రోజు కడప కోటిరెడ్డి అధ్యక్షతన మొదటి దత్తమండల ప్రతినిధుల సమావేశం జరిగింది. అందులో దత్తమండలాలు అన్న పేరుకు ప్రత్యామ్నాయం ఏమిటనే చర్చ వచ్చింది. చిలుకూరి నారాయణరావుగారు "రాయలసీమ" అన్న పేరును సూచించారు. అది వెంటనే ఆమోదాన్ని పొందింది. "వదురుబోతు" పత్రిక సంపాదకుడు పప్పూరి రామాచార్యులుగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

గుత్తికేశవ పిళ్ళై, కడప కోటిరెడ్డి, పప్పూరి రామాచార్యులు, కల్లూరి సుబ్బారావు, గాడచర్ల హరిసర్వోత్తమ రావు, టి.ఎన్. రామకృష్ణరెడ్డి మొదలైన మొదటి తరం రాయలసీమ నాయకులూ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, గడియారం వేంకటశేషశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు, విద్వాన్‌విశ్వం, తిరుమల రామచంద్ర వంటి కవులూ, విద్వాంసులు "రాయలసీమ" అన్న పేరుకు విస్తృతమైన ప్రచారాన్ని తెచ్చి పెట్టారు. గతంలో హిరణ్యక రాష్ట్రం, ములికినాడు, రేనాడు మొదలైన అనేక పేర్లు కలిగిన ఈ ప్రాంతం ఆధునిక చరిత్రలో "రాయలసీమ"గా స్థిర పడింది.

03.01.1946లో చిలుకూరివారు "మన రాయలసీమ భాషా సంపద" అనే అంశం మీద రేడియో ప్రసంగం చేస్తూ "రాయలసీమ" పేరు పెట్టినందుకు గర్విస్తున్నట్లు చెప్పుకుంటున్నారు.

**రాయలసీమ మంగలి వృత్తి కథలు - విశ్లేషణ :**

రాయలసీమలో మంగలి వృత్తిని ఇతివృత్తంగా ఎన్నుకొని 26 కథలు వచ్చాయి. అయితే ఈ వ్యాసంలో 4 కథలను (తలలేనోడు, అడపం, అతడు బయలుదేరాడు, అడివోడు.) విశ్లేషించాను. మొదటి కథ రాసిన వ్యక్తి కొలుకలూరి ఇనాక్. ఈయన రాసిన కథ తలలేనోడు. ఈ శీర్షికను ఎన్నుకోవడంలోనే కథకుని ప్రతిభ కనిపిస్తుంది. ఈ కథ మొదట భారతి పత్రికలో 1972లో అచ్చయింది. ఆ తర్వాత ఊరబావి అనే కథల సంపుటిలో ముద్రణ పొందింది. ఈయన ఈ కథలో ఏమి చెప్పాలనుకున్నాడు అని మనం ప్రశ్నించుకున్నట్లయితే సమాజంలో పెద్ద కులాల వారు చిన్న కులాల వారితో ఎలా వ్యవహరిస్తున్నారనే విషయం చాలా స్పష్టంగా తెలుస్తుంది. వీరన్న లాంటి వ్యక్తులు ప్రతి గ్రామంలో ఇప్పటికి ఉన్నారు.

సూర్యోదయ వర్ణనతో కథ ప్రారంభమవుతుంది. ఈ వర్ణన కూడా చాలా సహజంగా 'రాత్రంతా నిద్రపట్టక తల నొప్పితో, కళ్ళనొప్పితో చలికి వణుకుతూ నిద్రలేచిన ముసలవాళ్ళా కళ్ళు మూస్తూ, తెరుస్తూ కంది చేలోంచి కప్పుకున్న మంచు దుప్పటి దులుపుకుంటూ కోటి కిరణాలతో వస్తున్నాడు సూర్యుడు'. పల్లెలలో రోజు ఎదురయ్యే సన్నివేశంతో ప్రారంభం అవుతుంది. ఈ కథలో కథానాయకుడు కోటి. అందుకే కోటిని సూర్యుడితో పోల్చాడు. (కోటి, సూర్యునిలా దుప్పటి ఎగవేసుకుంటూ డొంకలోకి దిగాడు.) సూర్యుడు చీకటిని చెరిపేసి వెలుతురును తెస్తుంది. కోటి పాత్ర కూడా అన్యాయం అనే చీకటిని పారద్రోలి న్యాయం అనే వెలుతురును నింపడానికి ప్రయత్నిస్తాడు. ఈ కథలో కోటి కొడుకు నాగలింగం. ఈ నాగలింగం వీరన్న పన్నిన వలలో పడి చివరికి తన ఆస్తినే కోల్పోయిన దౌర్భాగ్యపు వ్యక్తి. వీరన్న కేసు గెలిచే వరకు తన గడ్డం గీయించుకోడు అంటే రాయలసీమలో పగ ఎలా ఉంటుందో కథకుడు తెలియచేశాడు. అలాగే వీరన్న మోసం చేసింది కోటికి తెలుసు, నాగలింగంకు తెలుసు అయితే మళ్ళీ నాగలింగం దగ్గరే వీరన్న క్షౌరం చేయించుకున్నాడు. అంటే మంగలి కులంలో పుట్టిన నాగలింగం ఆ కులానికే పేరు తెచ్చాడు. అది ఎలా అంటే నాగలింగం చేతిలో కత్తి ఉంది. అది శత్రువు

మెడ మీద కత్తి ఉంది. కానీ చిన్న గాటు కూడా పెట్టకుండా పనిచేశాడు. కానీ, వీరన్నని చంపలేదు.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 

కథకుడు పాఠకుడిని వస్తుగత ఉత్సుకతకు గురి చేసి ఆలోచింపజేయడం చేయడం కోసం ముగింపులో 'అయి పోయింది' అన్నాడే గాని వీరన్నని చంపలేదు. ఎందుకంటే మంగలి కులంలో ఇప్పటివరకు మంగలి కత్తితో గొంతు కోసిన దాఖలాలు లేవు. ఎందుకంటే మంగలి కులంలో వృత్తినే దైవంగా భావించి నీతి, నిజాయితీగా బతుకుతారు కాబట్టి. ఈ విధంగా నాగలింగం మంగలి కులానికి మంచి పేరు తెచ్చి పెట్టాడు. ఓ వ్యవస్థ చేతిలో మరోవ్యవస్థ తలను అప్పగిస్తే ఏం జరుగుతుంది. అనే ప్రశ్నను రేకెత్తించి కథను ఆపకుండా చదివే విధంగా 'తలలేనోడు' కథను ఇనాక్ తీర్చిదిద్దాడు.

**వాళ్లకి రెక్కలున్నాయి :**

వాళ్ళ రెక్కల కష్టం ఈ దేశానికి తలకట్టు నిచ్చింది
నాగరికత నిచ్చింది
కులవృత్తి వాళ్ళ మెళ్ళో గుదిబండ
మనుషుల ఎదుగుదలకి
అడ్డంకి అయిదేదయినా
అంతరించి పోవాల్సిందే

ఈ మూడు కథల్లోని జీవితం ఆ కులపోళ్ళు ఆత్మ గౌరవం కోసం పడుతున్న సంఘర్షణే". అన్న వాక్యాలతో మొదలైన ఈ సంకలనం పై వాక్యాల్లో ఈ వృతుల వల్ల దేశ నాగరికత పెరిగింది. దేశానికి అభివృద్ధి నిచ్చింది. ఈ వృత్తులతో మానవుల యొక్క శుచి, శుభ్రతలు తీసు కొచ్చింది. ఈ వృత్తుల వల్ల ఎదుగుదలకి సాధ్యం.అది అడ్డంకిగా మారినప్పుడు కులవృత్తులు అంతరించిపోవాలి. అన్న అర్థం గ్రహించవచ్చు. వృత్తి ద్వారానే జీవనం సాగిం చాలి. లేకపోతే ప్రత్యామ్నాయం లేదు. ఆత్మహత్యే శరణ్యం అన్న వాదన తప్పు. ఇది కాకపోతే ఇంకో వృత్తి చేసుకొని బ్రతకవచ్చు అనే ఒక ఆశను కూడా ఈ సంకలన ముందుమాట ద్వారా గ్రహించవచ్చు.

**అడపం :**

'పల్లె మంగలి కతలు' అన్న సంకలనంలో తుమ్మల రామకృష్ణ గారు రాసిన 'అడపం' కథలో మొగిలప్ప కుల వృత్తినే దైవంగా భావించేవాడు. చుట్టుముట్టు పల్లెల్లో ఆ వృత్తిలో అతనంత చెయ్యి తిరిగిన మరో వ్యక్తి లేడంటే అతిశయోక్తి కాదు. కత్తిని నూరడం కానీ కత్తిని తీడడం గాని చాలా నేర్పుగా చేసేవాడు. అతను ఉదయం లేచి సద్దితాగి అడపం సంకకు తగిలించుకొని పల్లెల్లోకి వెళ్లి బ్రాహ్మణలిండ్లలో పని చూసుకొని వాళ్ళిచ్చిన కాఫీ తాగి వీధిలోకిచ్చి అలుపు సొలుపు లేకుండా పొద్దుపోయేదాకా గడ్డాలు గీసి, జుట్లు కత్తిరించేవాడు. మొగిలప్ప మంచి తనం చూసి రామన్న బిడ్డ సరోజనిచ్చి ఇరవై గుంటలు మడి, ఎకరా చేను ఇచ్చి పెళ్లి చేశాడు. నరసయ్య యాభై ఎకరాల ఆసామి. పెద్ద కుటుంబం. ఆయనకు ఎదురు తిరిగే వారు లేరు. ఊరిలో వర్షం పడి ఊరంతా సందడి, సందడిగా ఉంటుంది. మొగిలప్ప చేను దున్నడానికి పొలానికి వెళితే నరసయ్య పిలిపిస్తాడు. వెళ్తే నరసయ్య నారాయణ్ణి పిలిపించి క్షౌరం చేయించుకున్న వాడికి సౌరం వాడికి ఏ ఆదరవా లేదంటే ఈడే గుడిసేసుకోమని చెప్పి నానని మొగిలప్పతో చెప్తాడు. ఇద్దరి మధ్య మాటలు పెరిగి "నాలుగు చినుకులు పడితే నీకు తెగె మడక నాకు తెగుతుంది అని మొగిలప్ప ఆడపం సంచిని సత్తువ కొద్దీ కాలువలోకి విసిరి అక్కడి నుండి వెళ్ళిపోతాడు". స్థూలంగా ఇదీ కథ.

చిత్తూరు జిల్లా మాండలికంలో రచించిన ఆడపం అనే కథలో వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న మొగిలప్ప తన వృత్తిలో నైపుణ్యం చేత అందరి మన్ననలు పొందుతూ తన పని తాను చేసుకుంటాడు. జమీందారీ వ్యవస్థకు ప్రతీకగా నరసయ్యను చూపిస్తూ నరసయ్య దౌర్జన్యాన్ని కూడా రచయిత చెప్పాడు. మొగిలప్ప తన మామ ఇచ్చి నటువంటి ఇరవై గుంటల మడి, ఎకరా పొలం చినుకులు పడి పొలం దున్నడానికి వెళ్ళిన మొగిలప్పను నరసయ్య రమ్మంటాడు. ఇక్కడ నరసయ్య రమ్మనటానికి కారణం మొగిలప్ప సేద్యం చేసుకోవటం ఇష్టం లేదు. వాడు ఊరూరు తిరిగి గడ్డం గీకి, జుట్టు కత్తిరించుకుంటూ బత కాలి. మొగిలప్ప కాస్త బాగుపడితే చూడలేని నరసయ్యకు కడుపు మంట. సేద్యం చేసుకుంటాడని తెలిసిన వెంటనే

ఊళ్లోకి నారాయణ్ణిని పిలిపించి క్షవరం చేయించుకున్నానని చెప్పగానే 'అదేంది సామి యింటి పనోడుండగా' అన డిగితే 'వాడికి ఏ ఆదరవా లేదంటే ఊళ్లోనే గుడిసెసుకోని వుండమని చెప్పిన' అంటాడు. వ్యవహారం చాలా దూరమొచ్చింది ఏంది సామి తిక్కతిక్కగా మాట్లాడ్తాం డావు అని ఇలా మాటల దూరం పెరిగి నీయబ్బ సొత్తా అని నరసయ్య అంటే నాయబ్బ సొత్తే అంటాడు మొగి లప్ప ఇలా అడపం సంచిని కాలువలోకి విసిరికొట్టి వెళ్తాడు.

నరసయ్య ఎదుటివాళ్ళు బాగుపడితే చూడలేడు. పేదవాడు పేదోడుగానే ఉండాలి. ధనవంతుడు ధన వంతుడుగానే ఉండాలని సమాన స్థాయికి రాకూడదని, అధిక వర్గం వారు కింది కులాల వారిని ఎలా దోపిడి చేస్తున్నారో రచయిత ఈ పాత్ర ద్వారా చూపించాడు. పల్లెటూళ్ళో పొద్దున్నె సద్దితాగి వాళ్ళ పెద్దలు చేస్తున్నటు వంటి వృత్తి వారి ఆస్తిగా భావించి వృత్తి చేసుకునేవారు. ముందుగా బ్రాహ్మణుల ఇండ్లలో చేసిన తర్వాతనే ఊళ్లోకి వెళ్లాలనే ఆధిపత్య ధోరణి కూడా కనిపిస్తుంది. రెండు, మూడు తరాలుగా మొదట ఊళ్ళో మల్లప్పోల్ల పొలం దున్నిన తర్వాతనే ఊళ్ళోవాళ్ళు దున్నకుంటే వానలు బాగా వచ్చి పంటలు బాగా పండుతాయనే నమ్మకం. పల్లె టూళ్ళలో ఇలాంటి నమ్మకాలు ఉంటాయని చెప్పారు. పల్లెటూళ్ళలో వర్షం పడితే రైతులు కూలివాళ్ళు అందరూ హడావిడిగా తిరుగుతుంటే పొలాల్లో పిల్లలకు మడక దున్నడం, ఎద్దుల్ని తిప్పడం పెద్దవాళ్లు నేర్పిస్తుండే దృశ్యాలను కళ్లకు కట్టినట్లుగా చూపించాడు రచయిత.

మొగిలప్ప కొడుకు నరసింహులుకి సేద్యం నేర్పిం చడం ద్వారా ముందు ముందు వృత్తుల ద్వారా జీవనం గడుస్తుందో లేదో అన్న సందేహాన్ని రచయిత చెప్పకనే చెబుతున్నాడు. ఏ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నవారు ఆ వృత్తిలోనే జీవించాలి అని భావించే నరసయ్య పాత్ర ద్వారా తిరోగమనాన్ని చూపితే, ఆ వృత్తి కాకపోతే మరోకటి చేసుకొని బతుకుతాను అని మొగిలప్ప పాత్రద్వారా పురో గమనాన్ని చూపించారు.

అప్పటిదాకా తన సొంత ఆస్తి అనుకొన్న ఊళ్ళో నరసయ్య నారాయణ్ణిని పిలిపించి క్షౌరం చేయించు కోవటం ద్వారా నరసయ్యను ఎదిరించి నాలుగు చిను కులు పడితే నీకు తెగే మడక నాకూ తెగుతుంది అని సంకనున్న అడపం సంచి తీసి పక్కనున్న కాలువలోకి సత్తువ కొద్దీ విసిరేశాడు అన్నవి చివరి వాక్యాలు. ఈ వాక్యాల్లో కింది కులాల వారిని చూస్తున్నంత కాలం దోపిడి చేస్తూనే వుంటారు. ఎదిరిస్తే అభివృద్ధి సాధించవచ్చని మొగిలప్ప, నరసయ్య పాత్రల ద్వారా రచయిత ఎంతో అద్భుతంగా చెప్పారు. వృత్తిని వదులుకునే పరిస్థితి వచ్చినప్పుడు మొగిలప్ప ఎంత బాధపడ్డాడో చివరి వాక్యాల ద్వారా అర్థం చేసుకోవచ్చు.

## అతడు బయలుదేరాడు :

పల్లె మంగలి కతలు సంకలనంలో రాప్తాడు గోపాల కృష్ణ రచించిన 'అతడు బయల్దేరాడు' అనే కథలో పండుగ రోజు అని కూడా విశ్రాంతి లేకుండా తన వృత్తి చేస్తూ జీవనం చేస్తుంటాడు. నాగన్న తండ్రి అక్కులప్ప మేన మామ బిడ్డనే ఇచ్చి పెళ్లి చేస్తాడు. పోతూ, పోతూ గోడకు తగిలించిన తోలు సంచి, గూడు కొట్టమూ, రెండెకరాల పొలం నేనిచ్చే ఆస్తి అంటూ జాగ్రత్తలు చెప్పి చనిపోతాడు. ఆ ఊళ్లో ఫ్యాక్షన్ గొడవల్లో కొండారెడ్డి కుడిభుజమైన నరసన్నను ఉగాది పండక్కి, యల్లారెడ్డి కుడిభుజమైన రంగన్నను పీర్ల పండగకి చంపేశారు. నాగన్న ఇద్దరి రెడ్ల దగ్గర పని చేస్తుండగా కొండారెడ్డిని క్షౌరం చేసేటప్పుడు గొంతు కోసి చంపెయ్ నీకు 10 ఎకరాలు, డబ్బు ఇస్తాను కేసు నీ మీదకు రాకుండా చూసుకుంటాను అని యల్లారెడ్డి చెబుతాడు. నాగన్న కొడుకు రమేష్‌ను డిగ్రీ చదివిస్తాడు. రమేష్ టైపిస్ట్‌గా సెలెక్ట్ ఐతే పట్నంలోనే కాపురం వుంటారు. ప్రతీ పండక్కి నాగన్నే వెళ్ళి తీసుకొచ్చే వాడు. కొడుకు, కోడలిని ఆప్యాయంగా తాటి మంజలు, తేనె కోసుకొచ్చి బాగా చూసుకొనేవారు. ఊళ్ళో ఎలక్ట్రికల్ బల్బులు, రంగు కాగితాలు కట్టడం అందరూ కలిసి సరదాగా ఉండేవాళ్ళు. ఒకరోజు పండక్కి పిల్చుకొద్దామని వెళ్లిన నాగన్నకు కోడలు మేము కమ్మొల్లమని చెప్పి ఇల్లు

అద్దెకు తీసుకున్నామని, మంగలోల్లమని తెలిసేసరికి ఇల్లు ఖాళీ చేయమంటున్నారు. బాబు ఊళ్ళో మాట్లాడే అధ్వానపు మాటలు మాట్లాడుతున్నాడు మేము ఊరికి రాలేమని చెబుతుంది. నాగన్న చేసేదేమిలేక బాధతో ఇంటికి వెళ్ళి బాధపడుతూ భార్యకు పండుగ రోజు వస్తారు ఆరోగ్యం బాగాలేదంట అని చెప్తాడు. రమేష్ పార్కులోకి వెళ్ళి ఒంటరిగా కూర్చొని అన్ని గుర్తుచేసుకొని బాధతో ఊరికి వెళ్ళడానికి బయలుదేరుతాడు. ఇదీ స్థూలంగా కథ.

కథలో పండుగ రోజు అని కూడా చూడకుండా వృత్తిని చేసుకుంటున్న నాగన్న బతుకును చిత్రించాడు. తన తండ్రి చనిపోతూ ఆస్తిగా తోలుసంచి వృత్తి మీద ఆధార పడి జీవించమని చెబుతాడు. ఏది తమ తరాల ఆస్తిగా గుర్తుచేశాడు. రాయలసీమ ప్రాంతాల్లో ఫ్యాక్షన్ గొడవలను ఈ కథలో చెప్పాడు. యల్లారెడ్డి కొండారెడ్డిని చంపమని పొలం, ఆస్తి ఆశ చూపిన కూడ తన వృత్తిపై గౌరవంతో తన తండ్రి మాటలను గుర్తు చేసుకోవడం ద్వారా వృత్తిపై ఉన్న గౌరవం, నాగన్న వ్యక్తిత్వం అవగతం చేసుకోవచ్చు. రమేష్‌ను నాగన్నను ఊళ్ళో ఒరేయ్ మంగలోడ అని పిలవనివ్వడం యిష్టం లేక డిగ్రీ చదివించి ఉద్యోగంలో స్థిరపడినందుకు నా వృత్తిని నమ్ముకొని జీవనం సాగించ కుండా ఉద్యోగంలో స్థిరపడ్డాడని సంతోషపడటం, టౌన్‌లో కమ్మొల్లమని చెప్పి ఇల్లు అద్దెకు తీసుకున్నాం. మంగల్లోలైతే ఇల్లు అద్దెకివ్వరని చెప్పడం ద్వారా కుల వివక్షను రచయిత చెప్పాడు. మంగలొల్లు అంటే ఇంత అవమానంగా వుంటుందంటే వాన్ని చదివించే వాన్నికాను అని బాధ పడతాడు. కన్నపేగును దూరం చేసే చదువులు వుంటే ఎంత లేకపోతే ఎంత అనుకుంటాడు. ముందు ఉద్యోగం వచ్చిందని సంతోషపడ్డ నాగన్న ఇల్లు ఇవ్వరనే విషయంలో ఎంతో మదనపడ్డాడు. పండుగలు వస్తే పల్లెటూళ్ళలో బంధువులతో వీధుల్లో రంగు కాగితాలు అంటించడం, ఎలక్ట్రిక్ బల్బులు వేయించడం ఎంతో ఆనందంగా వుంటుందని పల్లెటూరి వాతావరణం గురుకు చేశాడు. తమ జీవితాలను మార్చుకొని, ఆచార వ్యవహారాలను మార్చుకొని వుండటం అనేది సాధ్యపడని విషయం అని ఆ మట్టివాసనలు వెంటాడుతూనే వుంటాయని చెప్పాడు. రమేష్ పార్కులో కూర్చొని ఊరివాళ్ళను, ఊరి సంబరాన్ని గుర్తుచేసుకుంటూ తమది కాని జీవితం కోసం కన్నవాళ్ళని దూరం చేసుకొని బతకడం ఎంత కష్టమో, పొద్దున లేచినప్పటి నుండి తమ ఆలనా పాలనా చూసుకునే తల్లిదండ్రులను కన్నబిడ్డలను వేరు చూసే జీవితం అవసరం లేదని, చివరికి మనకు చదువు వున్నా, ఉద్యోగం చేసినా, చేయకపోయినా, ఇల్లు అద్దెకిచ్చినా, ఇవ్వకపోయిన చెమటోడ్చి తాగి తందనాలడే, ఆవేశాలను, ఆనందాలను, స్నేహాన్ని, ద్వేషాన్ని కలబోసుకుని స్వచ్ఛంగా, నగ్నంగా బతికే అలగా జనం కావాలని రమేష్ ఊరికెళ్ళామని బయలుదేరుతాడు. డబ్బు, హెూదా ఎన్ని వున్నా ఊరు కన్నతల్లిని మరువకూడదని, బాధలు పంచుకునే మనవాళ్లు లేకపోతే జీవితం ఎందుకు అని రమేష్ పాత్ర ద్వారా ఆలోచింపచేశాడు.అలాగే నాగన్న మంగలోల్లమని ఇల్లు అద్దెకి ఇవ్వట్లేదని గుర్తు చేసుకొని బాధపడుతూ ఆడపం సంచిని విసిరి కొడతాడు. ఇక్కడ కూడా కులం నశించిపోవాలని నాగన్న పాత్ర ద్వారా చెపుతాడు.

**అడివోడు :**

శ్రీనివాస మూర్తి రచించిన 'అడివోడు' అనే కథ 'పల్లె మంగలికతలు' లోనిది. ఈ కథలో గూని మాదన్న ఊరి పెద్దలు చెప్పిన కట్టుబాట్ల ద్వారా వృత్తికి అడ్డుపడింది. మాదన్నకి అడివోడు స్నేహితుడు. తల్లిదండ్రులు చనిపోయిన తర్వాత బడిమానేసినప్పట్నుంచి ఉప్పిరి కృష్ణన్న అన్న పేరు కాసత్ అడివోడుగా పిలవటం మొదలు పెట్టారు. అడివోనికి రాని విద్య లేదు. ఏ పనిలో నేర్పరి ఎవరుంటారో వాళ్ళ వెంటపడి మరీ పని నేర్చుకుంటారు. ఎద్దు నేలబడితే ఊళ్ళో ఎంతమంది ఎన్నో ప్రయత్నాలు చేసినా లాభం లేకపోతే అడివోడు వచ్చి వానికి తెలిసిన నాటు వైద్యం చేసి ఎద్దును పరిగెత్తేలా చేస్తాడు. ఊరంతా అడివోన్ని మెచ్చుకుంటారు.

ఆ ఊరి మాదిగలు పక్కురికెళ్ళి క్షౌరం చేయించుకోస్తూ మాదన్న కనబడి నువ్వే చేస్తే మేము నీదగ్గరికే

వస్తాం కదా అని వాళ్ళంటే ఊరి కట్టుబాటు కాదంటే ఊరెళ్ళ గొడతారని మాదన్న అంటాడు. నీకు వచ్చే లాభం నువ్వు చేసుకొ. అంటే మాదన్న రెడ్డి దగ్గరికి వెళ్లగానే ఏందిరే. పోయినా ఆదివారం పిలిస్తే రాలేదు అనడిగితే జ్వరం వస్తే టౌన్‌కి పోయుంటి రెడ్డి అంటాడు. మాదన్న వచ్చిన విషయం తెలిసిన రెడ్డి "ఊరి కట్టుబాట్లు కాదనే ధైర్యం ఎవరికి ఉందిరా కాళ్ళు ఇంచుతా మాదిగ నా కొడకా" అంటూ మాదన్నను తమ్ముని దగ్గర తీసుకున్న ఐదువేల రూపాయలు ఇమ్మంటాడు అని చెప్పగానే మాదన్న గొంతులో భయంతో మాటరాక తిరిగివస్తాడు. ఎలక్షన్లలో రెడ్డి బ్యాలెట్‌లోకి నీళ్ళు పోయడం, పోలీ సోనికైతే కొమ్ములు వచ్చాయా అంటూ దౌర్జన్యం చేశారు. మాద్దన్న రెడ్డి దగ్గర జరిగిన విషయం తెలుసుకొని అడి వోడు మాదన్న వెంట తిరిగి పని నేర్చుకొని టౌన్‌కెళ్ళి రాత్రికి రాత్రి మంగలి షాపు పెట్టి రెడ్ల యిల్లు పేల్చివేత ప్రయత్నం, మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం నలుగురికి గాయాలు అన్న వార్తలతో షాపు బయట పేపర్లు అంటించ డానికి మాదిగలు అందరూ కలిసి సహాయం చేస్తారు. షాపు ఓనర్ మాదన్న నీ కింద నేను పనిచేస్తున్న అని అంటాడు. క్షౌరం కోసం షాపు ముందు ఉన్న జనాలను చూసి మాదన్న కడుపు నిండినంత సంతోషం అయింది.

ఈ కథలో మాదన్న రెడ్డి దగ్గరకు వెళ్ళినప్పుడు రెడ్డి మాటల ద్వారా దౌర్జన్యం, దోపిడిని గురించి రచయిత చెప్పాడు. రెడ్డితో పనుండి వెళితే సూటిపోటి మాటలతో భయపెట్టడం, డబ్బు అడిగి భయపెట్టడం వంటి మాటల ద్వారా ఊరి జనాలను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవడం గమనించవచ్చు. ఇలా రెడ్ల ఆధిపత్యం ప్రతి ఊరిలోనూ ఇలాంటి సంఘటనలు, అనగారిన కులాలకు ఆధిపత్య కులాలకు మధ్య జరుగుతున్న సంఘటనలు రచయిత చెప్పాడు. మాదన్న వృత్తిని ఊరి కట్టుబాట్ల కోసం మానే యడం అది ఇతరులు చెప్తే గుర్తు చేసుకోవడం వంటివి కదిలించే సంఘటనలు.

స్నేహితుడి బాధ చూడలేక అడివోడు పని నేర్చుకొని రాత్రికి రాత్రి మంగలి షాపు పెట్టి రెడ్లపై జరిగిన సంఘటనల పేపర్లను షాపు బయట అతికించడం, మాదిగలు సహాయం చేయడం వంటి సంఘటనల ద్వారా అడివోడు రెడ్లకు వైరం పెట్టుకునేందుకు సిద్ధపడి షాపు పెట్టి స్నేహితుడికి గొప్ప సహాయం చేశాడు. షాపు పెట్టేటప్పుడు కింది వర్గాల వారందరూ సహాయపడటం ద్వారా ఆధిపత్య కులాల వారిని ఎదిరించడానికి కింది వర్గాల వారందరు ఏకమవుతారనే ప్రతీకను చూపాడు. మాదన్న అడివోనికి ఊరి కట్టుబాట్లు గుర్తుచేస్తే నువ్వు షాపు ఓనర్ నేను కూలి చేస్తున్నానంతే అన్న మాటల ద్వారా అడివోని చాకచక్యం గమనిస్తాం. షాప్ ముందు లైన్లో నించోని ఉన్న జనాలను చూసి మాదన్న సంతోష పడ్డాడు. మాదన్న పాత్ర ద్వారా వృత్తులు నశించకూడదనే అభిప్రాయాన్ని చెప్పాడు.

'పల్లె మంగలి కతలు' కథా సంకలనంలో ఉన్న మూడు కథలు కూడా ముందుమాటలో చెప్పినట్టు మను షుల ఎదుగుదలకి అడ్డంకి అయినదేదయినా అంతరించి పోవాల్సిందే అన్నట్టు. వృత్తులను తమ తండ్రులు ఇచ్చిన ఆస్తిగా భావించి జీవనం చేసే మొగిలప్ప, నాగన్న పాత్రల ద్వారా ఆడపం సంచిని కాలువలోకి విసిరిన మొగిలప్ప, మంగలి సంచిని విసిరేసిన నాగన్నలు వృత్తులు వివక్షకు గురవుతూ తమ ఎదుగుదలకి అడ్డంకి అయిన వృత్తులు నశించిపోవాలని కోరుకున్నట్టు రచయితలు చెప్పడం గమనించవచ్చు. షాపు పెట్టిన మాదన్న బంకు ముందు లైన్లో నించున్న వారిని చూసి మాదన్నకు ఆనందం కలగటం గమనించవచ్చు. మాదన్న పాత్ర ద్వారా వృత్తులు నశించకూడదనే విషయాన్ని చెబుతున్నాడు.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# చింతకింది శ్రీనివాసరావుకథలు - భాషావిశేషాలు

- **యస్. మాధవీలత,** స్కూల్ అసిస్టెంట్ (తెలుగు), పి.సి.ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చిత్తూరు.

ఆంగ్లసాహిత్య ప్రభావంతో భారతదేశంలో అనేక సాహిత్యప్రక్రియలు వెలువడ్డాయి. అలాగే తెలుగులో కూడా కథానిక, నవల, నాటకం, కవిత, విమర్శ, వ్యాసం, సమీక్ష, జీవితచరిత్ర, స్వీయచరిత్ర మొదలైనవి పేర్కొన దగినవి. పురాణకాలంనుంచీ కూడా తెలుగు సాహిత్యంలో కథకు ఎంతో ప్రాధాన్యత వుంది. 1వ శతాబ్దానికి చెందిన గుణాఢ్యుని 'బృహత్కథ' కథయొక్క ప్రాచీనత్వాన్ని, విశిష్టతను తెలుపుతుంది.

ఆధునిక కాలంలో 1850 ప్రాంతంనుండి కథా సాహిత్యం ప్రారంభం అయింది. పూర్తి కథానిక లక్షణాలు కలిగిన రచన 1910 నుండి ప్రారంభమైందని చెప్పవచ్చు. తెలుగు సాహిత్యంలో కథానికకు శ్రీకారం చుట్టిన మొదటి కథకుడు గురజాడ అప్పారావు. ఈయన రాసిన తొలికథ దిద్దుబాటు. ఈ కథ 1910 ఫిబ్రవరిలో 'ఆంధ్రభారతి' పత్రికలో ముద్రించబడింది.

అన్ని సాహిత్య ప్రక్రియల్లాగానే కథకు కూడా నిత్య జీవితంలో మనం ఎదుర్కొనే సమస్యలు, ఆనందాలే కథావస్తువులు. ప్రతి పాఠకుడికి ఇది ఆనందాన్నిస్తుంది. ఆలోచన రేకెత్తిస్తుంది. దారి చూపిస్తుంది. సామాజిక ఇతి వృత్తాలే కథల్లో ప్రతిఫలించడంవల్ల కథకూడా సమాజాన్ని మరింత సరళం చేయడానికి, మనిషిని మరికాస్త మంచి తనంవైపు మళ్ళించడానికీ మార్గం చూపుతుంది.

## ఉత్తరాంధ్ర కథాసాహిత్యం :

తెలుగు సాహిత్యంలో ఉత్తరాంధ్రది ప్రత్యేకస్థానం. మరీ ముఖ్యంగా కథాసాహిత్యంలో ఉత్తరాంధ్ర రచయిత లది ప్రత్యేకముద్ర. ఉత్తరాంధ్రలో ఆధునిక తెలుగుకథకు 1910లో వచ్చిన గురజాడ దిద్దుబాటు శ్రీకారం చుట్టింది.

ఉత్తరాంధ్ర కథాసాహిత్యం అనగానే చాగంటి సోమ యాజులు, రావిశాస్త్రి, కాళీపట్నం రామారావులు గుర్తుకు వస్తారు. చాసో తన కథల్లో పీడితప్రజల బాధలు, సమస్యలు, ధనస్వామ్యవ్యవస్థను చూపెట్టారు. రావిశాస్త్రి బడుగుల సమస్యలనే కథలుగా మలచిన గొప్ప ఉత్త రాంధ్ర కథారచయిత. వీరు రచించిన ఆరు సారాకథలు, తెల్ల జరీచీర అంచు, మెరుపు మెరిసింది, వేతనశర్మ కథలు పేర్కొనదగినవి. వీరిశైలి సరళ సుందరంగా ఉండి సాధారణ జనజీవనాన్ని ప్రతిబింబిస్తాయి.

ఉత్తరాంధ్రకథకుల్లో మరో ప్రముఖవ్యక్తి కాళీపట్నం రామారావు. ఆయన రాసిన భయం, యజ్ఞం, చావు, శాంత, ఆర్తి మొదలైన కథల్లో జీవుల వేదన కనిపిస్తుంది. దానితోపాటు నిరాడంబరత, సంయమనం, నిజాయితీ, సాదాతనం కలిగి ఉంటాయి. వీరి కథలలో సామాజిక వ్యవస్థ ఆవిష్కరింపబడిన విధానం లోకాన్నే కుదిపేసింది.

తెలుగుకథకు హాస్యచతురత నేర్పిన భరాగో, వ్యంగ్యానికి ఒరవడులు దిద్దిన పతంజలి గార్లు ఉత్తరాంధ్ర వారే. అందరూ గొప్పగా చెప్పుకొనే తెలుగు కథల్ల పతంజలిగారి 'గోపాత్రుడు' ఒకటి. సామాజిక పరిస్థితులకు ఆధారంగా కథలు రాసిన బలివాడ కాంతారావు, అంగర సూర్యారావు, రచయిత్రులు ద్వివేదుల విశాలాక్షి, రంగనాయకమ్మ, చాగంటి తులసి, కుప్పిలి పద్మలు తమ రచనలతో ఉత్తరాంధ్రకు వన్నె తెచ్చారు.

## ఉత్తరాంధ్ర కథకుల్లో చింతకింది శ్రీనివాసరావు:

ప్రముఖ కథకులు రావిశాస్త్రి ప్రభావంతో కథలు రాస్తూ, ఉత్తరాంధ్ర కథాసాహిత్యంలో గొప్ప కథకునిగా పేరు తెచ్చుకున్నారు చింతకింది శ్రీనివాసరావు. వీరి కథలను పరిశీలించినట్లయితే పేదలపక్షం వహిస్తూ, సమాజంలోని అసమానతలను, దుర్మార్గాన్ని, మహిళలపట్ల సాగే అరాచకాన్ని కథల్లో చొప్పిస్తూ, పాత్రల్ని చైతన్యవంతంగా నడిపిస్తూ సాగుతాయి.

పత్రికాలోకాన మానవీయ కథనాల రచయితగా సుపరిచితమైన శ్రీనివాసరావు జర్నలిస్టుగా ఉంటూనే కథా

రచయితగా కళింగాంధ్ర మాండలికానికి పెద్దపీట వేశారు. పాఠకలోకంలో తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకున్నారు. పేదల గాథలనే కథావస్తువులుగా రాసే రావిశాస్త్రి గారంటే శ్రీనివాసరావుకి ఎంతో ఇష్టం. శ్రీనివాసరావు "నా నరనరాల్లోనూ, నా అక్షరాల్లోనూ రావిశాస్త్రి కలిసిపోయారు" అంటారు.

## చింతకింది శ్రీనివాసరావు కథల్లో భాషావిశేషాలు:

కోస్తాభాషకు కొడవటిగంటిలా, రాయలసీమ నుడికారాలకు నామినిలా, తెలంగాణాకు దాశరథి రంగాచార్యులా, ఉత్తరాంధ్రకు రావిశాస్త్రిలా వస్తువులు వెలిగినప్పుడే భాషాభోగాన్ని పరామర్శించగలం. ఆ అర్హత చింతకింది కథలకు ఉందని 'దాలప్పతీర్థం', 'కాన్పుల దిబ్బ', 'కప్పస్తంభం' కథాసంపుటిల్లోని భాష సాక్షీభూతంగా నిలిచింది.

చింతకింది శ్రీనివాసరావు కథల్లోని భాషావిశేషాలను క్రింది విధంగా పరిశీలించవచ్చు.

**అ) జాతీయాలు :**

'విరుచుకు పడింది' అనే జాతీయాన్ని శ్రీనివాసరావు 'కప్పస్తంభం' అనే కథాసంపుటిలోని 'మానరస కనిపించిందా?' అనే కథలో ప్రయోగించాడు. 'పేగుబంధం ఎరుగని పిదపకాలం వెధవల్లారా! అంటూ సోవమ్మ పిల్లలపై 'విరుచుకుపడింది' అనేది ఆమె కోపతీవ్రతను తెలియజేసేవిధంగా రచయిత ప్రయోగించాడు.

'అనుపానులు' అనే జాతీయాన్ని రచయిత "గుడ్డముక్కలు" అనే కథలో 'ఒక్క సిలపరశెట్టి తాతయ్యలు గాడికి తప్పనిచ్చి మరెవడికీ వాటి అనుపానులు అంతుబట్టేవి కావు" అంటూ పూర్తి వివరాలు అనే అర్థంలో ఆ జాతీయాన్ని అక్కడ ప్రయోగించాడు.

'బుగ్గలునొక్కుకున్నారు' అనే జాతీయాన్ని 'జలగల డాక్టరు' అనే కథలో 'నాయుడుకు లొంగని జబ్బా! అంటూ అంతా బుగ్గలు నొక్కుకున్నారు' అని ఆశ్చర్యపోయాడు అనే అర్థంలో రచయిత ప్రయోగించాడు.

'గుండెలవిసిపోయేలా' అనే జాతీయాన్ని 'దాలప్పతీర్థం' కథాసంపుటిలోని 'దాలప్పతీర్థం' కథలో "అక్కడ చేరిన వారంతా అయ్యో అయ్యో అన్నారు. గుండెలవిసిపోయేలా ఘొల్లుమన్నారు" అని చాలా ఎక్కువ బాధను తెలియజేసేలా అనే అర్థంలో రచయిత ప్రయోగించాడు.

**ఆ) సామెతలు :**

"ఆడింది ఆట - పాడింది పాట - గోకింది తీట" అనే సామెతను రచయిత 'దానాదీనా నరసింహమూర్తి లాంటి వాళ్ళకి ఆడింది ఆట - పాడింది పాట - గోకింది తీట అన్నట్టుగా గడిచిపోతుంది' అని 'పంటపూజ' అనే కథలో చాలాహాయిగా సాగిపోతుంది అనే సందర్భంలో ప్రయోగించాడు.

"ఎద్దుపుండు కాక్కి నొప్పా" అనే సామెతను 'పరీచ్చల కోసం పిల్లని సోడారం గవర్మెంటు ఆస్పత్రికి తీసికెళ్ళాలి. పంపించీండి" అని ఎద్దుపుండు కాక్కి నొప్పా.. అన్నట్టుగా చెప్పాడు. అని 'ఘోరం' కథలో ఎదుటివారి బాధతో సంబంధం లేనట్లు ప్రవర్తించడం అనే సందర్భంగా ప్రయోగించాడు.

"పైన పటారం లోన లొటారం" అనే సామెతను 'దివాణంలో కొత్తగా కట్టిన ఆ గదుల తీరే అంత. పైన పటారం లోన లొటారం అని 'నిదర్శనం' కథలో పైపై మెరుగులే అనే సందర్భంలో ప్రయోగించాడు.

"అడ్డాలనాడు బిడ్డలయ్యా, గెడ్డాలొచ్చాక బిడ్డ లేటయ్యా' అనే సామెతను "'ఏం పాలమ్మా! ఎలా వున్నారు పిల్లలు' అని ఎవరయినా అడిగితే అడ్డాలనాడు బిడ్డలయ్యా! గెడ్డాలొచ్చాక బిడ్డలేటయ్యా" అనేది. అంటే పట్టించుకోరు అన్న సందర్భంలో 'పాలమ్మ' కథలో ప్రయోగించాడు.

**ఇ) జంటపదాలు :**

'అవాకులు - చవాకులు' అనే జంటపదాన్ని రచయిత 'ఎప్పుడో పోవాల్సింది. ఉండి మాత్రం ఏం లాభం' అంటూ అవాకులు - చవాకులు పేలేవాడు" అంటూ 'శిఖండిగాడు' కథలో ఏదిపడితే అది మాట్లాడటం అన్న సందర్భంలో ప్రయోగించాడు.

'అర్తమూ - పర్తమూ' అనే జంటపదాన్ని 'మాటాడితే అర్తమూ - పర్తమూ ఉండాలి' అంటూ 'మూడుగుర్రాలు

- మూడు అయిదులూ' కథలో అర్థములేకపోవడం అన్న సందర్భంలో ప్రయోగించాడు.

**ఈ) ధ్వన్యనుకరణపదాలు :**

'కళకళలాడు' అనే పదాన్ని 'నాగరత్నమ్మ రోజూ కళ కళలాడుతూ గుమ్మం దగ్గర కూర్చుని ఉండాలి' అని 'బుక్కావీథి' కథలో బావుండటం అన్న అర్థంలో రచయిత ప్రయోగించాడు.

'గడబిడపడు' అనే పదాన్ని 'గడబిడపడిపోయారు' అంటూ కప్పస్తంభం కథలో 'హైరానాపడ్డారు' అనే అర్థంలో ప్రయోగించాడు.

**ఉ) సాదృశ్యములు :**

'కప్పస్తంభం' కథలో కప్పస్తంభం కన్పించకుండా పోయినపుడు పూజారిమొహం 'పుష్కరిణి ఎండిపోగా మట్టి కొట్టుకుపోయిన తామరతూడులా తయారైంది' అని ప్రయోగించాడు.

'పాపం పాకా విలాస్' కథలో ఇడ్లీల తీరును చెబుతూ పచ్చళ్ళమీద పడిపోయిన ఇడ్లీలు ఎలావుండేవంటే "గంధాలు మెప్పిన సింహాద్రప్పన్నలాగా నిత్యరూపంలో ఉండేవని" చక్కగా ప్రయోగించాడు.

**ఊ) మాండలికాలు :**

చింతికింది శ్రీనివాసరావు కథలలో మాండలికాలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. అతను ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో మాట్లాడే భాషను ఉపయోగించడం, పాత్రలను ఎక్కడినుంచి తీసుకున్నామో ఆ పాత్రల చేత వారి భాషలోని యాసనే పలికించడంవల్ల ఆ పాత్రలకొక సజీవత్వం ఏర్పడిందని చెప్పవచ్చు.

'కాన్పుల దిబ్బ' కథలో ఊరిపెద్ద మాణిక్యాలు అన్యాయాన్ని ఎదిరిస్తూ "మరయితే చిట్టబ్బాయిగోణ్ణి పట్టుకొనే దెందుకు, ఆడి ఎంట్రూముక్కయినా తెంపనేదెందుకు నాయం ఉన్నోడికి ఒక తీరు నేనోడికి ఒక తీరూ తగలడ తాదేటి గుడ్లురుమాడు" అంటూ చైతన్యంతో ఆ పాత్ర మాండలికయాసతో రచయిత ప్రయోగించాడు. "గుడ్డ ముక్కలు" కథలో తాతయ్యలు 'మూడు ఏభైలు వావుడు బతికేడెహె. ఉన్నన్నాల్లూ మంచిగా ఉండి సస్తే మంచిది కదేటి' వేదాంతం వల్లించేవాడు. రచయిత తాతయ్యలు పాత్రద్వారా మాండలికయాసతో వారి నిత్యజీవితాను భవంగా ప్రయోగించాడు.

'మేస్టు బాబు మరినోరు' కథలో పట్నవాసం నచ్చని మేస్టారు "పులితోక గొర్రి కరిసినట్టయిందిరా. నడిసీ వోణ్ణి బంగరుతున్నట్టుందిరో. నలుగుర్లో నాడెంగా బతికీ మనిసిగ్రా. కలీగట్టి తెచ్చీసి ఒంటరోన్ని సేస్సేవురో" అని కొడుకు దగ్గిర మొత్తుకునేవారట అంటూ బ్రతుకు చిత్రాన్ని మాండలికభాషలో ప్రయోగించాడు.

"పేనం తీసుకున్న పాల్తేరు సిన ఎంకటి" కథలో అగ్ర వర్ణానికి చెందిన అప్పారావు పాలేరు ఎంకటిగాడిమీద కోపంతో 'పతివ్రత యేసాలేత్తన్నావేట్రా కసకంత్రీ యెదవా. నా సొమ్ముదిని నాకు నీతులు సెప్తావేట్రా పోరంబోకెదవ. నరికినన్నాల్లూ నరికీసి ఇప్పుడు బగవదగీత వొల్లిత్తావేట్రా బాడుకావా. నీతులు సెప్పి నావంతే టపాకీతో కాల్సి పారెత్తానెదవ' అంటూ ఇరుసుకుపడీ పోనాడు అంటూ ఉత్తరాంధ్ర మాండలిక యాసతో పాత్రచేత ప్రయోగించాడు చింతకింది శ్రీనివాసరావు.

**ముగింపు :**

చింతకింది శ్రీనివాసరావు కథలతో భాషలతో, మాండలికాలతో, శైలితో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిగల భజనల్ని, యానాదుల చావు గీతాల్ని, పాకీవాళ్ళ భుజాల బరువుల్ని కథావస్తువులుగా స్వీకరించిన రచయిత శ్రీనివాసరావు.

శ్రీనివాసరావు కథకునిగానే కాక, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, తెలుగుభాషా వికాసానికి కృషి చేస్తూ, పూర్తి కాలపు వర్కింగ్ జర్నలిస్ట్‌గా పత్రికారంగంలో గుర్తింపు పొందారు. రచయితగా తన ప్రతిభతో ఎన్నో అవార్డులను, పురస్కారాలను సొంతం చేసుకున్నారు. శ్రీనివాసరావు కథల్లో వ్యక్తి చైతన్యంతోపాటూ, సమాజచైతన్యం తీసుకొచ్చినట్టు కనబడుతుంది. కథల్లోని బడుగు, బలహీనవర్గాల పక్షపాతిగా శ్రీనివాసరావు కనబడతారు.

❀ ❀ ❀

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# జానపద కథలు - పుట్టు పూర్వోత్తరాలు

- **ఉమ్మడి రవీంద్రా రెడ్డి,** పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు.

ఏ సాహిత్యంలోనైనా కథ విడదీయరాని భాగంగా ఉంటుంది. చాలా వరకు కథ ప్రసక్తిలేకుండా సాహిత్యాన్ని చూస్తే నిస్సారమనిపిస్తుంది. కాబట్టి సాహిత్యంలో కథల స్థానం ఎలాంటిదో ఊహించుకోవచ్చు. "కథ్" అను మూల ధాతువు నుంచి కథ పుట్టింది. కథకు నివేదించు, ప్రకటించు, ప్రదర్శించు, సంభాషించు, చెప్పుట అను అర్థాలు చెప్పుకోవచ్చు. కథలు ముఖ్యంగా మనస్సును రంజింపచేయడానికి, ఉల్లాసానికి ఉద్భవించాయి. అందుకే వీటిలో అద్భుత విషయాలు. రోమాంచక వృత్తాంతాలు, కాల్పనిక సంఘటనలు ఎన్నో ఉంటాయి. ఈ కారణాల వల్ల ఐతిహ్యాల కంటే కథలు ఎక్కువ జనప్రియమైనవి. కథలు చెప్పడం, వినడం ఈ నాటివికావు. మనకు తెలిసిన కొన్ని వేల సంవత్సరాల నుండి కథలు చెప్పే పద్ధతి ఉంది. మానవ సంస్కృతి చరిత్రలో పిరమిడ్లు అత్యంత ప్రాచీన కాలానికి చెందినవని మనం చెప్పుకుంటాం. కథలు పిరమిడ్ల కంటే ఇంకా ఎన్నో వేల ఏళ్ళు ప్రాచీనమైనవి. 5000 సంవత్సరాలకు ముందు పిరమిడ్లు కట్టిన చియొప్స్ (CHEOPS) దగ్గర కథకులుండే వారట. కథకు భీజాలు వైదికవాఙ్మయంలోనే కనిపిస్తాయి. ఋగ్వేదంలోనే ఊర్వశిపురూరవసంవాదం, విశ్వామిత్రసంవాదం, శునస్సేపుని వృత్తాంతం లాంటి కథలు కన్పించటం విశేషం. లిఖిత సాహిత్యంలోనే కాదు. మౌఖిక సాహిత్యంలో కూడా కథకు సముచితస్థానం ఉంది. జానపదాల్లో ఒకరి నుంచి మరొకరికి సంక్రమించేది మౌఖికసాహిత్యం రాత చేతలతో పనిలేకుండా కేవలం జానపదుల నాలుకల మీద నర్తించే ఏకథనైనా జానపదకథగానే చెప్పుకోవచ్చు. ఊహకందని అద్భుతాలు, గుండెను అలరించే శృంగార చిత్రణలు జానపదుని గుండెలోతుల్లోంచి పెల్లుబికి వచ్చేదే జానపదకథ అనిచెప్పుకోవచ్చు.

**కథ - జానపదకథ :**

శిష్టసాహిత్యంలోని కథకు, జానపదకథకు మూలకంగా కొన్ని పోలికలున్నప్పటికి జానపదుల కథ తీరువేరు, శిష్టులకథ వేరు. శిష్టుల కథకు , జానపదకథకు తేడాలు ఉన్నాయి.

1. శిష్టుల కథలకు పండితులు కర్తలుగా ఉంటారు. జానపదకథలకు కర్తలు పామరులే.
2. శిష్ట కథ లిఖితంగా ఉంటుంది. కాబట్టి దీనికి ప్రత్యేకించి పాఠకులు ఉంటారు. జానపదకథ మౌఖికం కాబట్టి దీనికి శ్రోతలు మాత్రమే ఉంటారు.
3. శిష్ట కథల్లో స్థానికేతర వస్తువుకే ప్రాదాన్యత హెచ్చు. జానపద కథల్లో స్థానిక వస్తువుకే ప్రాదాన్యత.
4. ప్రణాళికా బద్ధంగా రచనసాగడం శిష్టకథలక్షణం. కాబట్టి రచనకు కొంతకాలం పడుతుంది. జానపద కథ ఎప్పుడు ఆశువుగానేపుట్టుకొస్తుంది. కాబట్టి కథ అల్లడానికి ఎక్కువ సమయం అవసరం లేదు.
5. శిష్టకథల్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నం అవసరం. జానపదకథల్ని అర్థం చేసుకోవడానికి ప్రత్యేకించి ప్రయత్నం చేయాల్సిన అవసరంలేదు.

**పోలికలు :**

లిఖిత , మౌఖిక కథల్లో విలక్షణం ఉన్నప్పటికి మౌలికమైన కథ నిర్మాణసూత్రం మాత్రం ఒకటిగానే ఉంటుంది. లిఖిత కథకు సత్యంతోపాటు కల్పన ఎట్లా తోడ్పడుతుందో జానపద కథకు జానపదుని స్వయం సంఘటనలు, కల్పనలు, ఆలంబనాలు అవుతాయి. శిష్టకథ, జానపదకథల మద్య అంతర్గతముగా వైవిద్యం ఉన్నప్పటికి బాహ్యంగా చూస్తే ఒకేరకంగా గోచరిస్తుంది. రెండు కథల్లోనూ సందేశం ఉంటుంది. నీతి ఉంటుంది. అద్భుత విషయాలు ఉంటాయి. అలౌకిక అంశాలుంటాయి. ఆహ్లాదింపచేసే గుణం ఉంటుంది. రెండు కథలు జీవితం నుంచేపుట్టుకొస్తాయి. కాబట్టి జీవంతో ఉంటాయి. పురాణాల ప్రభావం రెండింటి మీద ఉండవచ్చు.

రెండింటిలోను చరిత్రకు స్థానం ఉంటుంది. ఉన్నత విలువలకే రెండు ప్రాధాన్యతనిస్తాయి. మంచిచెడుల సంఘర్షణ రెండు కథల్లోను ఉంటుంది. ఏకథలోనైనా మంచికి గెలుపు చెడుకు ఓటమి ఆదర్శంగా ఉంటుంది.

**జానపదకథల పుట్టుక :**

జానపదకథకు లిఖితరూపం లేక పోవడం వలన అది చరిత్రకు నోచుకోలేదు. కాబట్టి తొలి జానపద కథ ఎప్పుడు పుట్టింది? ఎక్కడపుట్టింది? ఎలాపుట్టింది? అనే ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేము. " జానపదకథలు స్థూలంగా మానవుని వైయుక్తికములు మరియు సామాజికములైన ఆవశ్యకతలో సృష్టి ఐనప్పటికి ఏదేని ప్రదేశంనకో తెలిసిన కాలమునకో ముడి పెట్టుట సాద్యం కాదు దేశంనకు, జనులకు, సంస్కృతికి మరియు భాషకు అనుగుణముగా రూపాంతరము లేదా పాతంతరమునకు యీకథలు ఉత్పత్తి ప్రసార వికాసములు గూర్చి నిర్ణయము చేయుట శులభం కాదు. దీనిని గురించి మనకు తెలిసిన విషయం యింకను శైశవావస్థలో ఉన్నదనియే చెప్పవచ్చును." అన్న డాక్టర్ కె.సుమతిగారి అభిప్రాయం గమనించదగ్గది. ఆదిమ మానవుడు తాను చూసిన వింతలను, దృశ్యాలను తనతోటి మానవుడికి రమణీయంగా చెప్పడానికి ప్రయత్నించటంలో కథ కథనం ప్రారంభమై ఉంటుందని ఊహించవచ్చు. లేదా తన అనుభవాలను తనతోటి వారితో చెప్పి వాటి నుంచి గ్రహించదగ్గ వాటిని సూచించడంతో కథకథనం ప్రారంభమై ఉండవచ్చు. కథపుట్టుక గురించి పరిశోదకులు అనేక విభిన్న సిద్ధాంతాలు చేసారు. యీ సిద్ధాంతాల్లో ఇండో -యూరోపియన్ సిద్ధాంతం, పురాణ మూల సిద్దాంతం ప్రముఖమైనవి. ప్రపంచంలోని కథలన్నింటికి ఇండో-యూరోపియన్ కథలే మూలం అనేది ఇండో యూరోపియన్ సిద్దాంత సారాంశం. మాక్స్‌ముల్లర్, కాక్స్ మొదలైన ఐరోపా పరిశోధకులు యీసిద్ధాంతాన్ని బలపరిచారు.

ఐరోపా విద్వాంసులు కొందరు భారతకథలన్నింటికి ఐరోపా కథలేమూలం అని నిర్ధారించారు. మరికొందరు ఐరోపా కథలన్నింటికి భారతీయ కథలు మూలం అని నిరూపించటానికి ప్రయత్నించారు. జానపదకథల్లో పురాతన భావాలు చోటు చేసుకోవడం వలన అవి పురాతన కాలపు కథలని ఆండ్రూల్యాంగ్ భావించాడు. జానపద కథల మూలాన్ని తెలుసుకోవడానికి తోడ్పడే అంశాల్లో స్వప్న మూలసిద్ధాంతం ఒకటి. లైస్నర్ ఈ సిద్దాంతాన్ని ప్రతిపాదించాడు. ఇతని ప్రకారం కథల్లో కనిపించే అనేక సంఘటనలకు స్వప్నాలే కారణం. జానపద కథ సిద్దాంతాన్ని ఒక వైపు నుంచి ఆలోచిస్తే ఈ కథ మానవుని తొలిదశలోనే రూపొందించినట్లు ఊహించవచ్చు. మానవనాగరికత సంస్కృతి వికాసానికి అనుగుణంగా కథల వికాసం కూడా జరుగుతూవచ్చింది. " ముఖేముఖే సరస్వతి " అన్నట్లు ఒకరి నుంచి మరొకరికి, వీరినుంచి మరొకరికి మౌఖికంగానే ప్రాకింది. ఇలా జానపదకథల పుట్టుక తెలుసుకోవచ్చు.

**జానపద కథా లక్షణాలు :**

ఆక్సెల్ఓల్రిక్ నిర్దేశించిన జానపదలక్షణాలను డాక్టర్ కె.సుమతి తమ "తెలుగు జానపదకథలు" అను గ్రంధంలో చక్కగా పొందుపరిచారు.

1. కథలు ముఖ్యమైన క్రియతో ప్రారంభంకావు. ఉన్నట్టుండి ముగిసిపోవు.
2. పునరావృత్తి అన్ని చోట్లా కనిపిస్తుంది. అదే కథకు నిండుదనాన్నిస్తుంది.
3. విభిన్న పాత్రల కలయిక కనిపిస్తుంది. ఉదా : నాయకుడు , ప్రతినాయకుడు, శిష్టుడు - దుష్టుడు
4. పాత్ర చిత్రణ సరళంగా ఉంటుంది. కథకు నేరుగా సంభందించిన పాత్రలు, సంఘటనలు చిత్రిత మౌతాయి.
5. అన్ని విషయాలు సరళంగా ఉంటాయి. వైవిధ్య భరితంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నంకనిపించదు.

**జానపద కథకుని లక్షణాలు :**

జానపదాల్లో ఉబుసుపోకకోసంగాని లేదా ఒక చోట కూర్చోని చేసేపనుల వలన కలిగే శ్రమను మరచిపోవడం కోసంగాని కథలు చెబుతుంటారు. మొత్తం మీద పరిశీలిస్తే జానపద కథకునికి కొన్ని సహజ లక్షణాలు గోచరిస్తాయి.

1. జానపద కథకుడు సహజంగా మాటకారి తనం కలిగి ఉంటాడు.
2. కళాత్మకంగా కథ చెప్పే నేర్పు ఇతనికి ఉంటుంది.
3. తన అనుభవాలను కథలుగా అల్లి శ్రోతలను ఆకట్టుకునే నైపుణ్యం ఇతనికి ఉంటుంది.
4. శ్రోతల మనస్తత్వాన్ని కూడా తెలిసి ఉంటాడు.
5. కథ నిర్మాణంలో అడుగడుగునా అడ్డంకులు తారస పడు తున్నప్పుడు వాటిని నైపుణ్యంగా చేదిస్తూ పరిష్కార మార్గాలు అన్వేషిస్తూ గమ్యం చేరటానికి పూనుకుంటాడు.

**శ్రోత లక్షణాలు :**

జానపద కథ వ్యాప్తికి, వికాసానికి కథకుని పాత్రకూడా ముఖ్యమే. కథకునికి, శ్రోతకు వున్న సంబందాన్ని చంద్రునికి కిరణానికి, నీటికి చేపకు ఉన్న సంభందం చెప్పవచ్చు. కథకుడు శ్రోతనాణేనికి రెండు ముఖాల వంటి వారు. జానపదకథకుడు, శ్రోత జానపద కథా రథానికి రెండు చక్రాల వంటివారు. శ్రోత మీద ఆధారపడి కథకుని ఉత్సాహం పెరుగుట , విరుగుట జరుగుతుండును. నిజ జీవితంలో శ్రోత ఒకరికొకరు తెలియని వారైనప్పటికి కథలు చెప్పుకునే సందర్భంలో మాత్రం శ్రోత తాదాత్మ్యాన్ని పొంది కథ వింటాడు. ఎప్పుడు కూడా శ్రోతల శ్రద్దాసక్తులు మీదనే కథకుని ఉత్సాహం ఆదారపడి ఉంటుంది. శ్రోత తాను విన్న కథలందలి నీతిని, లోకరీతిని, పూర్వీకుల ఖ్యాతిని వీరుల ప్రఖ్యాతిని అంచనావేసుకుని తులనాత్మక పరిశీలన చేసుకుని తన ప్రవర్తనలో పరివర్తన కల్పించు కుంటాడు.

**కథలు చెప్పుకునే సందర్భం :**

నగరాల్లో అయితే నాటకాలు సినిమాలు ప్రధర్శించ బడుతుంటాయి. కాబట్టి నగరవాసులకు వినోదాలకు కొదవ వుండదు. వీరు శులభంగా పొద్దుపుచ్చుతారు. అయితే పల్లెల్లో ఇది సాద్యంకానిపని. కష్టపడి పొట్ట పోసుకునే పల్లెవాళ్ళకు కథలు చెప్పడమో, పాటలు పాడటమో, ఆడుకోవడమో ఒక గొప్పవినోదం. ఆ వినోదంలో వారు పనుల వలన పడినశ్రమ మరచి పోతారు. పనులకు వెళ్ళి ఇళ్ళకు వచ్చిన శ్రామికులు సాయంకాలం పూట ఒక చోట చేరుతారు. ముఖ్యంగా వయసు మల్లిన వాళ్ళు, పనిపాటలేనివాళ్ళు ఇలా చేరడం ఎక్కువగా జరుగుతుంటుంది. పొలాల దగ్గర, కుప్ప నూర్పిల్ల దగ్గర, ఆవుల్ని, గొర్రెల్ని కాపలా కాచుకునే దగ్గర కథలు చెప్పుకుంటారు. శీతాకాలంలో చలిమంటలు వేసు కునే సమయంలో మంటచుట్టూ కూర్చుని చలికాచు కుంటా పొద్దుపోవడం కోసం రకరకాల కథలు చెప్పు కుంటారు. కాశి మజిలీ కథలు ఇలా వచ్చినవే అని చెప్పు కోవచ్చు. జొన్నగూళ్ళు, సద్దగూళ్ళు కోసుకునే సమయంలో శ్రమను మరిచిపోవడానికి కథలు చెబుతుంటారు. అన్నం తినిపించడం కోసం, పిల్లల్ని నిద్ర పుచ్చడం కోసం కూడా కథ చెప్తారు. ఇవి విజ్ఞానదాయకం గాను, అద్భుతంగాను ఉంటాయి.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. తెలుగు జానపదకథలు - డా॥ కె.సుమతి
2. ఆంధ్రుల జానపదవిజ్ఞానం - డా॥ ఆర్వీయస్ సుందరం
3. తెలుగుసాహిత్య సమీక్ష - డా॥ జి.నాగయ్య
4. జానపదవిజ్ఞానవ్యాసావళి - డా॥ ఎస్.మోహన్

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# చైతన్య స్రవంతి - తెలుగు నవలలు

- డా॥. ఎ. బాలకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, జి.వి.యస్.యమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడు, ప్రకాశం జిల్లా.

సృజనాత్మక వచన సాహిత్య ప్రక్రియల్లో ముఖ్యమైనది నవల. గొప్ప సాహిత్య ప్రక్రియ ప్రయోజనాన్ని సమ కూర్చింది. సామాజిక మానవ శక్తుల విన్యాసాన్ని చిత్రించే ఆధునికేతిహాసంగా ఆవిర్భవించింది.

కాలం మార్పుతో మారుతున్న ప్రపంచంతోపాటు నవల రచనా స్వరూపం కూడా మారిపోయింది. దేశం లోనూ దేశం బయటా మారుతున్న భావాల ప్రభావం తెలుగు నవలపై ఉంది. నవలా రచయిత కథ చెప్పే విధానం నుండి బయటపడి కథను ప్రదర్శించాలన్న ధోరణిని అలవరచుకొనే వరకు నవలకు అసలు ప్రత్యేక మైన శిల్పకళ అనేది ప్రారంభం కాలేదు. ఆ తర్వాత కథను బహిరంగంగా కాక పాత్రల అంతరంగాల నుండి ప్రదర్శించాలన్న ఆలోచన కలిగిన దశలో చైతన్య స్రవంతి ఒక రచనా శిల్పంగా ఆవిష్కృతమైంది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత నవలా రచనలో వచ్చిన గొప్ప పరి ణామాల్లో ఒకటి చైతన్య స్రవంతి ధోరణి.

చైతన్య స్రవంతి భావన మొదటిసారిగా విలియం జేమ్స్ రాసిన మనస్తత్వ సూత్రాలు (principles of psychology 1890) అనే గ్రంథంలో కనబడుతుంది. జేమ్స్ చేతన, సుప్తచేతన అనే రెండు మానసిక దశలను పేర్కొని కొన్ని జ్ఞాపకాలు, భావనలు చైతన్యస్థితిలో కాక సుప్తచేతనలో ఉంటాయని అభిప్రాయపడ్డాడు. సుప్త చేతనలో ఉండే ఆ జ్ఞాపకాల, భావనల, ఆలోచనలు తగిన ప్రేరణ పొందికాని, పొందకగాని ఒక క్రమంలో కాక అన్ని ఒక్కుమ్మడిగా స్రవంతిగా బయటకు దూకుతా యని చెప్పి అట్లా ప్రవాహగతిలో ఆలోచనా తరంగాలు కదలి పోవడాన్ని చైతన్య స్రవంతిగా పేర్కొన్నాడు. ఇది నవలా సాహిత్యంలో ఒక విశిష్ట కథన పద్ధతిగా రూపొంద టానికి బెర్గ్ సన్ ప్రతిపాదించిన స్మృతుల సిద్ధాంతం కూడా దోహదం చేసింది. జ్ఞాపకాలు సంకల్పిత, అసంకల్పిత భేదాలతో రెండు రకాలుగా ఉంటాయి. జీవిత వాస్తవికత ప్రేరేపించినపుడు అప్రయత్నంగా మనిషి మెదడులో తిరుగాడే జ్ఞాపకాలు అసంకల్పిత స్మృతులు. ప్రయత్న పూర్వకమైన జ్ఞాపకాలు వచ్చినపుడు అవి అదృశ్యం కావడం, ఒక్కోసారి సంకల్పిత స్మృతులలో కంటే అసంకల్పిత స్మృతులలోనే సృజనాత్మక స్వభావం ఉం టుందని బెర్గ్ సన్ ప్రతిపాదించాడు. చైతన్య స్రవంతిలో ఒక్కుమ్మడిగా బయటకు దూకి ప్రవాహగతిలో కదలి పోయే ఆలోచనా తరంగాలు చాలా వరకు అసంకల్పిత మైనవే కావడం గమనించవచ్చు. ఆ రకంగా ఇది చైతన్య స్రవంతికి పరిపోషకమైంది. మనిషిలో మనిషికి తెలియని ఎన్నో అంశాలు ఉండి అతణ్ణి నడిపిస్తున్నాయన్న విషయం అవగాహనకు వచ్చింది. ఈ విజ్ఞానం ప్రచారం పొందుతూ సాహిత్యకారుల ఆలోచనా ప్రపంచాన్ని కుదిపివేసింది.

జేమ్స్ జాయిస్ ఈ ధోరణిని సాహిత్యంలో పోషించ డాన్ని ఒక తపస్సులా భావించాడు. ఆయన రచించిన యులిసెస్ నవల సాధారణ బాహ్య సంఘటలను అంత రంగ ప్రపంచంలో ప్రేరణల్ని సృష్టించాయన్న అంశం మీద కేంద్రీకరిస్తూ రాయబడింది.

మానవుడి బాహ్యరూపం నిజం కాదు. అతణ్ణి లేక ఆమెను అర్థం చేసుకోవాలంటే వాళ్ళ లోపలి రూపాలను కూడా చూపించాలి. లోపలి ప్రపంచమే సాహిత్యానికి వేదిక కావాలి. అప్పుడే రచయిత మానవజీవితాన్ని సంపూర్ణంగా చిత్రించిన వాడవుతాడు అన్న ఆలోచన చైతన్య స్రవంతి నవలకు పునాది అయ్యింది.

సంప్రదాయక నవలా రచనా విధానం మీద తిరుగు బాటుగా వచ్చిన ఈ ప్రయోగాత్మక శిల్పం అటు సంప్ర దాయం నుండి ఇటు ఆధునిక సాంకేతిక కళారంగాల నుండి అవసరమైన అంశాలను స్వీకరిస్తూ తగు మోతాదులో సమ్మిశ్రితం చేసుకుంటూ విస్తృతినీ,

వైవిధ్యాన్ని సంతరించుకుంటూ అభివృద్ధి చెందింది. సంప్రదాయ సాహిత్య రచన నుండి స్వగతం, నాటకం నుండి విషయాన్ని ఏ వ్యాఖ్యానం లేకుండా ప్రదర్శించడం ప్రధానంగా ఈ శిల్పంలో ప్రవేశించాయి. అట్లాగే విష యాన్ని దృశ్యమానం చేసే సినిమా నుండి ఫ్లాష్‌బ్యాక్, క్లోజప్, పెడవుట్, స్లోఅప్, పనోరమా, మాంటెన్, కటింగ్, మల్టిపుల్ వ్యూ వంటి టెక్నిక్‌లు వచ్చి చేరాయి. ఇవన్నీ కలసి వస్తు కథనాన్ని శిల్పాభిరామంగా చేసుకోవటానికి ఉపయోగపడితే అక్షరాల కూర్పుకు ముద్రణా విధానానికి వాచక విధానానికి సంబంధించిన అనేకాంశాలు కలిసి రూప రచనను శిల్పాభిరామంగా చేశాయి.

తెలుగు నవలా సాహిత్యంలో చైతన్య స్రవంతి ధోరణి 1940 ప్రాంతాల్లో కనబడుతుంది. తెలుగులో నవలా సాహిత్యం కంటే ముందుగా కథా సాహిత్యంలో ప్రారంభ మైంది. ప్రారంభకుడు శ్రీశ్రీ.

తెలుగు నవలల్లో చైతన్య స్రవంతి విధానం రెండు రకాలుగా కనబడుతుంది. మొదటిది కథకు ప్రాధాన్యత ఇవ్వకుండా కొన్ని గంటల వ్యవధిలో ఆలోచనల రికార్డును గాని సంఘటనల సమాచారాన్ని గాని అందించిన నవలలు. రెండోది మామూలు సంప్రదాయ ధోరణిలోనే నవలను రాసి అవసరానుగుణ్యంగా అక్కడక్కడ పాత్రల అంతఃకరణను తెలపడానికి చైతన్య స్రవంతి విధానాన్ని ఉపయోగించడం. మొదటి తరహా ధోరణి కన్నా రెండో తరహా ధోరణిలో చైతన్య స్రవంతి విధానాన్ని తెలుగు నవలాకారులు అధికంగా ఉపయోగించారు.

నవీన్ రాసిన అంపశయ్య నవల 1969లో వెలు వడింది. రవి అనే హాస్టల్ విద్యార్థి దినచర్యలో 16 గంటల కాలం ఈ నవలకు ఇతివృత్తం. ఉదయం అయిదున్నరకు లేచింది మొదలు రాత్రి తొమ్మిదిన్నర గంటలకు అంప శయ్య లాంటి పక్కమీదకు చేరుకునే వరకు ఒక విద్యార్థి మస్తిష్కంలో చెలరేగే ఆలోచనలను చైతన్య స్రవంతి ధోరణిలో చెబుతుంది ఈ నవల. కథానాయకుడు రవి పల్లెటూరిలో పుట్టి పెరిగి వరంగల్లులో డిగ్రీ చదువుకొని ఎం.ఏ. చదవడానికి ఉస్మానియా యూనివర్శిటీలో చేరతాడు. పాతభావాలు పోక, కొత్త భావాలకు ఇంకా ఒక సమగ్ర రూపం ఏర్పడక సంధి దశలో కొట్టుమిట్టాడు తుంటాడు. ఈ దశలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో మార్క్స్, ఫ్రాయిడ్ లాంటి వాళ్ళ ప్రభావం కొద్దోగొప్పో ఉంటుంది. వివాదాస్పదమైన విషయంలో ఏదీ ఇదమిద్ధమని నిర్ధా రించుకోలేని స్థితి ఉంటుంది. పరస్పర విరుద్ధ భావాల మధ్య సంఘర్షణ ఉంటుంది. అంతేకాక రవి అంత రంగంలో పేరుకు పోయిన శృంగారభావాలు అచేతనం లోంచి చేతనలోకి తొంగి చూస్తూ గగ్గోలు పెడుతుంటే వాటిని చేతనలోకి రాకుండా అణచలేక అణిచివేయాలన్న కోరికను చంపుకోలేక సంక్షోభపడతాడు. కిరణ్మయి లాంటి అమ్మాయిల ఆకర్షణ వంటివి వేడెక్కిస్తుంటే ఇప్పుడిప్పుడే తలెత్తి చూస్తున్న యవ్వనం కొత్త కోరికల్ని రెచ్చగొడుతూ వుంటే ఇంటి దగ్గర నుంచి అమ్మానాన్న అష్టకష్టాలుపడి అప్పులూ తాకట్లతో డబ్బును పంపుతున్నారన్న స్పృహ గుండెల్ని పిండేస్తుంటే ఏదో ఆరాటం, ఆవేదన, సొంత డబ్బా వాయించుకోవడం మినహా మరేమీ లేని ప్రొఫెసర్ల విద్యాబోధన, విశ్వవిద్యాలయాల్లో పేరుకుపోతున్న కుల తత్త్వం, లంచగొండితనం భవిష్యత్తు పట్ల నిర్వేదం కలిగి స్తుంటే, పెట్టుబడిదారీ వర్గానికి ప్రతినిధులైన రెడ్డి, శ్రీశైలం ఇత్యదులు దోచుకోవడాన్నే నీతిగా ప్రచారం చేస్తుంటే, మండే హృదయంలో ఏదో ఆవేశం ఏదో ఆక్రందనా ఇదంతా కలిస్తే ఆలోచనా తరంగాలు.

ఈ చైతన్య స్రవంతుల్లోనే మనకు బజారు మనిషిగా ముద్రవేసుకున్న రత్తికి ఆఠాణా ఇచ్చి రవి సాగించిన రొమాన్స్ - బీద బిచ్చగత్తెకు అర్ధరూపాయి ఇచ్చి తీసిన న్యూడ్ ఫోటో, కిరణ్మయితో నడిచిన ప్రేమ కథ, గుర్నాథం గారి పెళ్ళాం వ్యవహారం, మనకు పరిచయం అవుతాయి. అంతేకాక శ్రీశైలంతో పెట్టుకున్న తగవు కూడ తెలుస్తుంది.

అస్తవ్యస్తమైన ధోరణిలో కనబడే రవి అనే విద్యార్థి ప్రవర్తనను ప్రాతిపదికగా చేసుకుని నేటి యువతరం సమస్యలన్నింటిని అంతర్లీనంగా కలుపుతూ ఒక రోజు కథలో సమకాలీన విద్యార్థుల జీవితాల కథను చెప్పడంలో రచయిత నేర్పు కనబడుతుంది. ఇందుకు నవీన్

ఉపయోగించిన చైతన్య స్రవంతి విధానం బాగా ఉపయోగపడింది.

వినుకొండ నాగరాజు గారు కూడా ఈ మాదిగరిగా కొన్ని గంటల కాలాన్ని కథాకాలంగా తీసుకొని కొన్ని నవలలు రాశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుతున్న ఒక విద్యార్థి దినచర్యలోని మూడున్నర గంటల కాలాన్ని చిత్రిస్తూ ఈయన ఎంతదూరం అనే వనలను, అదే సంవత్సరం నాలుగు గంటల కథాకాలంతో ప్రేమికుడు అనే మరో నవలను రచించాడు.

నాగరాజు గారి మరో ప్రఖ్యాతిగాంచిన చైతన్య స్రవంతి పోకడులున్న నవల ఊబిలోదున్న. కొర్రాజు డామ్ దగ్గర ఒక ఊబిలో దున్నపోతు కూరుకుపోయింది. దాన్ని పైకి తీయడానికి మానవతా దృక్పథంగల రాఘవులు అనే యువకుడు పూనుకున్నాడు. కొన్ని గంటలపాటు ఒళ్ళు హూనం చేసుకొని పైకి లాగాడు. అంతేకాదు దానికి చైతన్యం తీసుకొచ్చి గ్రామం దాకా నడిపిద్దామనుకుంటాడు. అది నడవదు. దాన్ని గట్టిగా సదుద్దేశంతోనే అదిలిస్తాడు. దున్నపోతుకు కోపం వస్తుంది. రాఘవుల్ని అది పొడవబోతుంది. చావుతప్పి కన్ను లొట్టబోయిన రాఘవులు ఎంతలో ఎంత జరిగింది చచ్చిపోయేవాణ్ణి. దాని తప్పేమీ లేదు. అది దున్నపోతు, నేనే ఇంకాస్త జాగ్రత్తగానూ మెలకువగానూ ఉండాల్సింది అని అనుకుంటాడు.

ఈ నవలల్లో రచయిత ఊబిలోంచి దున్నను లాగండం సుదీర్ఘంగా చాలా వివరాల్తో వర్ణించారు. దున్నపోతను ఊబిలోంచి లాగేటప్పుడు రాఘవుల ఆలోచనలు చైతన్య స్రవంతి ధోరణిలో సాగుతాయి. జ్ఞాపకాల్లోనే మనకు రాఘవులు కథ తెలుస్తుంది. ఆ జ్ఞాపకాలు అతను చదువుకునే రోజులనాటివి. నిరుద్యోగపు కష్టదినాల నాటివి, పెళ్లి నాటివి, రంగమ్మ గారి రొమాన్సుకు సంబంధించినవి ఎన్నో మరెన్నో. రాఘవులి ఆలోచనలకు ఊబిలో దున్న కేంద్రం. అక్కడి నుండి తన స్వీయజీవితపు గత జ్ఞాపకాలకు - భవిష్యత్తు ప్రణాళికలకు - సమాజ భవితవ్యానికి - అన్ని వైపులకు ప్రయాణం చేసి మళ్ళీ దున్న దగ్గరకు అతని ఆలోచనలు చేరుకుంటాయి. ఇదే చైతన్య స్రవంతి టెక్నిక్.

శ్రీమతి పరిమళ సోమేశ్వర్ గారి నవల అంతరంగ తరంగాలు. ఈ నవలలో రచయిత్రి ఒక గుమస్తా దిన చర్యని వర్ణిస్తారు. పదిహేను పదహారు గంటల కాలాన్ని కథాకాలంగా తీసుకున్నారు. ఒక వ్యక్తి యొక్క నిజ స్వరూపం సమాజానికి తెలియాలంటే అతనిలోని అంతర్వ్యక్తిని దర్శింపజెయ్యాలి. ఇలా చెయ్యడం వల్ల ఎన్నో చేదు నిజాలూ జుగుప్సాకరమైన భావాలు, భయాలు, బలహీనతలు రహస్యాలు బయటపడే అవకాశం ఉంది.

ఈ నవల నాయకుడు ఎల్.డి.సి శర్మయ జీవితంలో గతంలోనూ, వర్తమానంలోనూ నవరసాలున్నాయి. చదువుకునే రోజుల్లో మొగ్గతొడిగిన ప్రేమ ఉంది. బతుకు తెరువు భుజాన పడ్డ తర్వాత భార్య సాన్నిధ్యంలో వికసించిన వైవాహిక ప్రేమ ఉంది. కాకపోతే చినపాటి మొగ్గ ఆపైన వికసించిన పుష్పమూ ఒకటి కాకపోవచ్చును. ఇంతేకాదు శర్మ జీవితంలో ఆఫీస్ సూపర్నెంటు చిటపటలున్నాయి. మహానగర వరప్రసాదాలైన ఇరుకు కొంపలూ, కిక్కిరిసిన బస్సులూ ఉన్నాయి. రోకలిబండ కాళ్ళ మీద పడేసుకున్న చంటివాడి ఏడుపు కూడా ఉంది. ఇలాంటి స్థితిలో పొద్దున్నే లేచినప్పటి నుంచి ఆపీసు నుంచి సాయంత్రం తిరిగొచ్చే వరకూ ఒక గుమస్తా ఆలోచనలు ఎలా ఉంటాయన్న విషయాన్ని అతడి అంతరంగంలోకి చొచ్చుకుపోయి రచయిత్రి ఈ నవలలో పరిశీలన చేయడానికి ప్రయత్నించారు.

చైతన్య స్రవంతి రెండో తరహా నవలల్లో పాత్రల అంతరంగాన్ని పరామర్శించవలసిన అవసరం కలిగినప్పుడు మాత్రం రచయిత చైతన్య స్రవంతి విధానాన్ని అవలంభిస్తాడు. కథ నుండి చైతన్య స్రవంతిని నవలలోకి తీసుకవచ్చిన బుచ్చిబాబు గారి చివరకు మిగిలేది నవల పూర్తిగా చైతన్య స్రవంతి టెక్నిక్‌లో రాయబడిన రచన కాదు. చివరకు మిగిలేది నవలలో దయానిధి అంతరంగాన్ని ప్రదర్శించటంలో భాగంగా చైతన్య స్రవంతి

శిల్పంలో అంతర్భాగాలైన ప్రత్యక్ష ఆంతరిక సంభాషను స్వగతాన్ని కలిపి చక్కగా వాడుకున్నాడు. చివరకు మిగిలేది ఏమిటి అన్న ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలన్న జిజ్ఞాసతో దయానిధి తనలో తాను చేసుకునే తర్కాన్ని పాఠకుడికి సరాసరి అందించటానికి ఈ శిల్పం ఉప యోగపడింది. చైతన్య స్రవంతి పద్ధతిలో దయానిధి ఆలోచనా స్రవంతిని చూపడం రెండు చోట్ల జరిగింది. కోమలి ఇంటికి వెళ్ళి తలుపు సందు నుండి ఆమెను చూస్తున్నపుడు ఒకసారి, కోమలి కృష్ణమాచారితో కలిసి సర్కస్‌కు వస్తుందేమోనని సర్కస్ దేవా దగ్గర ఎదురు చూపులు చూస్తునపుడు మరొకసారి. బాహ్య ప్రపంచంలోని తాకిడులకు సుప్తచేతనలోని ఏ జ్ఞాపకాలో అసంకల్పిం తంగా కదలి దయానిధి ఆలోచనా స్రవంతిలో భాగంగా కనబడతాయి. బాహ్య ప్రపంచంలో తనకు కనబడ్డ గాడిద నిమిత్తంగా ఎనాటమీ ప్రొఫెసర్ గుర్తుకు రావడంగానీ, ఆకలి దాహం వల్ల శరీరంలో కలుగుతున్న రసాయినిక మార్పులు ఆలోచనా స్రవంతిని తెగ్గొడుతూ అసంకల్పి తంగా ఆకలిని దాహాన్ని గుర్తుకు తేవడం ఇలాంటివే.

చివరకు మిగిలేది అనుసరిస్తూ వచ్చిన అసమర్థుని జీవయాత్ర నవలలో సీతారామారావు అంతరంగ ప్రపంచం పాఠకులకు పరిచయం చేయబడినా ఆ అంతరంగంలో తిరుగాడే ఆలోచనలు సుప్తచేతనలోనివి కావు. అయి నప్పటికీ చైతన్య స్రవంతి రచనా శిల్పంలో భాగమైన పద్యం అసమర్థుని జీవయాత్రలో చోటు చేసుకుంది. సీతారామారావు మనస్సంక్షోభాన్ని చూపడానికి గేయాన్ని వాడుకున్న సందర్భాలున్నాయి. పడగొట్టండోయ్ తాజ్ మహల్.... చిదిమేయ్యండోయ్ స్త్రీ సౌదర్యం ఈ విధ్వంసన భావాలతో కూడిన పాట రాశాడని పాట మొత్తాన్ని ఇస్తాడు రచయిత. ఇంతవరకు చైతన్య స్రవంతి రచనా శిల్పంలోని భేదాలుగా ఎవరూ పేర్కొనని రేఖా చిత్ర రచనా శిల్పాన్ని సీతారామారావు మానసికోద్రిక్తతలను ప్రదర్శించే సందర్భంలో మూడుసార్లు అర్థవంతంగా వాడుకున్నారు గోపీచంద్. భార్య పిల్లల పోషణ కోసం మామగారిప్పించిన ఉద్యోగం చేయాల్సిన పరిస్థితులలో మామగారికి బానిస నయ్యానే అని తనలోతాను మధనపడుతూ ఆఫీసు ఫైలులో మామగారి రేఖాచిత్రం గియ్యడం, తాను ద్వేషించే మేనమామతో మామ తన అసమర్థత గురించి చెప్పుకొన్నాడని తెలిసినపుడు మామ మేనమామల కుట్ర అంటూ వాళ్ళిద్దరిని కలిపి ఒక రేఖాచిత్రం గీయ్యడం, వీధినపడి పోతున్నప్పుడు కాలికి తగిలిన బొగ్గుముక్కను తీసి తాను, భార్య, తల్లి, తండ్రి, మేనమామ, మేనత్త అంగాలుగా మరొక బొమ్మ గీయడం అనే మూడు సంఘటనలను సీతారామారావు అచేతన మేల్కొన్న చర్య లుగా సుప్తచేతనలో వాళ్ళ గురించిన ఆలోచనలకదొక అసంకల్పిత అభివ్యక్తిగా అర్థం చేసుకోవచ్చును.

రాచకొండ విశ్వనాథశాస్త్రి అప్పజీవి నవలలో బుద్ధి గడ్డితిని లంచం తీసుకున్న పిరికి సుబ్బయ్య - గుమస్తా సుబ్బయ్య గుండెదడ వివరించడానికి రా.వి. శాస్త్రి గారు చైతన్య స్రవంతి విధానాన్ని ఉపయోగించుకున్నారు. లంచం నేరం.. శిక్ష జెయిల్ సుబ్బయ్య కళ్ళు తెరిచాడు దేవా నాకు భయంగా ఉంది నాకు మతిపోతుంది దేవదేవ లేడి పిల్లలు లేటుగా ఇంటికి వెడుతున్నాయి. లంచం పుచ్చుకున్న తర్వాత ఏమవుతుందోనన్న భయంతో తన ఇంటి అరుగు మీద కూర్చొని రోడ్డు మీద వచ్చే పొయ్యే వాళ్ళను చూస్తూ ఆలోచించుకుంటున్నాడు పిరికి సుబ్బయ్య. చేతనలో భావాలు ఒకవైపు, అచేతనలో భావాలు ఇంకోవైపు తన భయం ఒకవైపు. రోడ్డమ్మట పోతున్న అమ్మాయిలు మరోవైపు ఈ చైతన్య స్రవంతిలో కలగాపులగంగా కనబడతాయి.

వడ్డెర చండీదాస్ గారు హిమజ్వాలలో అస్థిత్వవాదానికి చైతన్య స్రవంతిని చక్కగా జతచేశారు. గీతా ఎవరు గీత మీరు గీతాదేవి గారు కాదా నేనా నేను గీతనా హాహా మరి మీ పేరేమిటి రిత- కాదు మీ పేరు గీతాదేవి. ఎక్క డుంటున్నారో చెప్పండి. మార్స్‌లో. మార్స్‌లోనా అను కుంతా అయింది. ఎవరు తీసుకెళ్ళారు. రోడెస్. బొమ్మ చెక్క తనని తీసుకెళ్ళి చెక్కలేక తల రాతికేసి కొట్టుకుని చచ్చిపొయ్యాడు పాపం - ఏం చేస్తున్నారు మీరు అక్కడ ఏం చేస్తాను యాంటోనీని కౌగిట్లో బిగిస్తాను మరి

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


క్లియోపాత్ర ఇంకెక్కడి క్లియో పక్షవాతంతో తీసుకు ఛస్తోంది. ఆయుర్వేద వైద్యం చేయించుకోంటోంది. ఇలాంటి సబ్ కాంషన్ స్వగతాలు ఈ నవలలో కనబడ తాయి. చైతన్య స్రవంతి నవలను పఠించడం చాలా కష్టం. పాఠకులలో ఓపికా, సాహిత్యాభిరుచి ఉండాలి. కలక్షేపా నికి మాత్రమే చదివే పాఠకులు ఈ గందరగోళాన్ని అంతా బుర్రకెక్కించుకోవడానికి ఇష్టపడరు. ఈ విధానాన్ని అను సరించే రచయితకు కొన్ని బాధ్యతలున్నాయి. పాత్రల అంతరంగంలోనికి చొచ్చుకుపోయి సభ్య, అసభ్య భావాలతో సహా పాత్రల అచేతనలో కదలాడుతున్న భావాలను బయట పెట్టగల సామర్థ్యం ఉండాలి. ఉద్రిక్తతలకు లోనై సంక్షోభానికి గురి అవుతున్న మనుషుల ఆలోచనల్లో ఒక విధమైన డిజార్డర్ ఉంటుంది. ఈ డిజార్డర్‌ను యధాతథంగా పాఠకుల ముందు ఉంచడం చైతన్య స్రవంతి లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరాలంటే రచయితకు మంచి రచనా సామర్థ్యం, క్లిష్టమైన భావాలను వ్యక్తీకరించగలిగిన శక్తి ఉండాలి. పాత్రల అంతరంగాన్ని మదించేందుకు కావలసిన జీవితానుభవం ఉండాలి. వీటిల్లో ఏది కొరవడినా చైతన్య స్రవంతి విధానం సరైన ఫలితాన్ని సాధించలేకపోయవడమే కాదు, నవ్వులపాలు కూడా అవుతుది. మనిషి చేతపై ఉన్న పొరను తొలగించి అచేతన ఆ మరో మనిషిని మన ముందు ఉంచేందుకు, అతడి మనస్తత్వాన్ని సమగ్రంగా పరిచయం చేసేందుకు ఈ విధానం బాగా ఉపకరిస్తుంది.

**ఆధార గ్రంథాలు :**

1. Principles of psychology ‘The pelican guid to English literature’ volume 7 (1975)
2. Bergson and the stream of conscious novel (1962) Shiv. K. Kumar.
3. తెలుగు నవలా సాహిత్యంలో మనో విశ్లేషణ, కోడూరి శ్రీరామమూర్తి.
4. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు, ఆంధ్ర సారస్వత పరిషత్.
5. తెలుగు నవల - మనో విశ్లేషణ, జి. విద్యేశ్వరి.

❀ ❀ ❀

# "అపరాజితుడు - ఓ నిసర్గ మానవుడి అపురూప జితాన్వేషణ"

- డా॥. స్వర్ణలత గొట్టిముక్కల, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), గుంటూరు.

"ఎక్కడ కన్నీరు తొణికినా
తుడిచేయాలనే తహతహ తన వేళ్ళకు
ఏ హృదిలో చితి రగిలినా
ఆర్పేయాలనే తన కన్నీటి జల్లులకు
ఎవరో తన గుండెను చీల్చి నెత్తురు తాగేస్తుంటే
పోనీపాపం దాహం తీర్చుకోనీ అనే
సముదార సానుభూతి తనది
భూమ్యాకాశాల లాలనలో పెరిగిన బిడ్డ కదా
ఆ క్షమాగుణం ఆ దయాగుణం ఎక్కడికి పోతాయి"
- సినారె.

ఉదాత్త మానవుడి లక్షణాలన్నీ కలగలిసిన ప్రేమమూర్తి 'అపూ' కథే 'అపరాజితుడు' పరుల కష్టాలకు చలించిపోయే మానవత్వం, పసితనం వీడని నిర్మలమైన మనస్సు, కష్టాలకు వెరవని ధీరత్వం అపూ సొంతం. వరుస పరాజయాలు దాడి చేస్తున్నా పడిలేచే కెరటంలా అపరాజితుడై నిలిచిన అపూర్వ గాథే 'అపరాజితుడు'.

బిభూతి భూషణ్ బంధోపాధ్యాయ జగమెరిగిన రచయిత. 17 నవలలు, 20 కథాసంకలనాలతోపాటు 50 పుస్తకాలను రచించిన భిభూతి భూషణ్ 'పథేర్ పాంచాలి', 'అపరాజితో', 'అరణ్యక' లాంటి క్లాసిక్ నవలలతో ప్రసిద్ధి పొందారు. మొదటి రెండు నవలలనూ సృజనాత్మక దర్శకుడు సత్యజిత్ రే 'పథేర్ పాంచాలి', 'అపూర్ సంసార్', 'అపరాజితో' అనే మూడు దృశ్య కళాఖండాలుగా మలిచాడు. భారతీయ సినీ ప్రపంచంలో అవి ఈనాటికీ చెప్పుకోదగ్గ చలన చిత్రాలు.

జీవన సమరంలో ఎదురయ్యే కష్టసుఖాలు, జానపదుల నిసర్గ స్నేహతత్వం, బెంగాల్ కరువు, గనుల తవ్వకం పేరుతో ప్రకృతి విధ్వంసం, బలహీనపడుతున్న బంధాలు, బంధుత్వాలు... వీటన్నిటి మధ్యా ఏ క్షణంలోనూ, ఎంతటి విపత్కర పరిస్థితుల్లోనూ తన జీవన లాలసను కోల్పోని వ్యక్తిగా, జీవితం దానికదే ఒక అద్భుతంగా భావించే వ్యక్తిగా 'అపూ' జీవితాన్ని ఆవిష్కరిస్తారు రచయిత.

T.S. Eliot క్లాసిక్ అనదగ్గ కావ్యానికి చెప్పిన నాలుగు లక్షణాలూ ఈ నవలకు నిర్ద్వంద్వంగా అన్వయిస్తాను. "Maturity of mind, Maturity of manners, Maturity of language and Perfection of the common style" మేథోపరిణతి, వ్యక్తీకరణలో పరిణతి, భాషా పరిణతి, సాధారణ శైలిలో పరిపూర్ణత సాధించడం అపరాజితుడు అనే నవలను అసామాన్యం చేశాయి. అనువాదకురాలు కాత్యాయని ప్రతిభ కలిగిన విదుషీమణి కావడం చేత, స్వతహాగా మంచి రచనాశైలి కలిగి ఉండడం వలన భిభూతి భూషణ్ హృదయాన్ని చక్కగా ఆవిష్కరించి ఎక్కడా అనువాదాన్ని చదువుతున్నామనే ఊహ రానీయ లేదు. పాఠకులు మాతృకను చదివినంత సంతృప్తిని పొందుతారు.

భవిష్యత్తును అన్వేషిస్తూ నిశ్చిందిపురం నుండి కాశీకి తరలివెళ్ళిన కుటుంబం హరిహరుడిది. భార్య సర్వజయ, కుమారుడు అపూర్వ కుమార్ రాయ్. హరిహరుడి హఠాన్మరణం తర్వాత సర్వజయ రాయ్ చౌదరి ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తూ అపూని చదివిస్తుంటుంది. చిన్నవాడే అయినా అపూ తల్లి పడే కష్టానికి చలించి తాను కూడా పనిచేసి డబ్బు సంపాదించి తల్లిని అపురూపంగా చూసుకోవాలని తపిస్తుంటాడు. దూరపు బంధువు భవతారణ్ చక్రవర్తి చొరవతో వారిద్దరూ 'మన్‌సాపోతా' గ్రామానికి వెళ్తారు. పౌరోహిత్యం చేస్తూనే నాలుగుమైళ్ళ దూరం నడిచి బడికి పోతుంటాడు అపూ.

స్కూల్లోనూ, కళాశాలలోనూ అందమైన రూపంతోనూ, తెలివితోనూ, మంచితనంతోనూ తోటివారిలో ప్రత్యేకంగా నిలబడతాడు అపూ. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా

వాటికి ఎప్పటికప్పుడు పరిష్కారాలు వెతుక్కోవడం, అడుగంటుతున్న ఆశలను తనకు తానే చిగురింప చేసుకోవడం తప్ప ఎవరినీ యాచించని బలమైన వ్యక్తిత్వం అపూది. జీవితం దానికదే ఒక వరమని భావిస్తాడు. సంపన్నురాలైన బాల్య స్నేహితురాలు లీల లాంటి స్నేహితులు చూపించే సానుభూతినీ, సహాయాన్నీ కూడా అపూ సున్నితంగా తిరస్కరిస్తాడు. గోల్డ్ మెడల్‌తో పాసైనా కూడా పై చదువులకు వెళ్ళకపోవడానికి కారణం కూడా ఇదే.

స్నేహితుడు ప్రణయ్‌తో కలిసి పెళ్ళికి అపూ అనుకోని పరిస్థితుల్లో పెళ్ళి కూతురినే వివాహం చేసుకోవలసి వస్తుంది. అలా అతనికి అయాచితంగా లభించిన అపురూప బహుమతి అపర్ణ. తల్లిని కోల్పోయిన దుఃఖాన్ని మరిపించిన మంత్రజాలం అపర్ణ. ఆమెతో కలిసి కలల లోకంలో దట్టమైన హరితారణ్యాలతో, ఆహ్లాదకరమైన సాగర తీరాలలో, మార్మిమ సౌందర్యంతో వెలిగిపోయే వెన్నెల మైదానాల్లో విహరించడానికి అతడికి పేదరికం అడ్డు రాలేదు. అపూ మీద అపర్ణ కున్న ప్రేమ ప్రత్యేకమైనది. భర్తపై భార్యకు ఉండే అనురాగం కన్నా అపూలోని ఉత్సాహం, అల్లరి, జీవన సంక్లిష్టతను గ్రహించలేని పసితనం... ఇవన్నీ ఆమెలోని మాతృ హృదయాన్ని మేల్కొల్పాయని చెప్పవచ్చు. జీవితం పరిచిన ఇరుకుదారుల్లో నడవాల్సి వచ్చినా అపర్ణ సమేతం అతడిని సేద తీరుస్తున్న తరునంలో ఆమె పిల్లవాడిని ప్రసవించి, శాశ్వతంగా వీడ్కోలు తీసుకోవడం అపూ జీవితంలో అతిపెద్ద విషాదం.

ఆ తర్వాత నాగపూర్ అటవీ ప్రాంతంలో 4 సంవత్సరాలపాటు రాగి గనులలో పర్యవేక్షణ చేసే ఉద్యోగిగా పనిచేస్తాడు అపూ. శ్రమతో కూడుకున్న పనే అయినా నిశ్చిందిపురాన్ని వీడిన తర్వాత మళ్ళీ ప్రకృతి ఒడిలో సర్వం మరిచి ఆనందాన్ననుభవిస్తాడు అపూ.

తిరిగి కలకత్తా చేరిన అపూ కొడుకును తన దగ్గరకు తెచ్చుకుంటాడు. తండ్రిగా, ఆ చిన్నారికి ఓర్పుగా, అనుకూలంగా ఉండే సహచరుడిగా ప్రతి క్షణాన్నీ అస్వాదిస్తాడు అపూ. నిశ్చిందిపురం తనకందించిన అపురూప జ్ఞాపకాల సంపత్తిని, ప్రకృతి ఒడిని కొడుకుకు అందించాలన్న ఆశయంతో నిశ్చిందిపురానికి తిరిగి వెళ్తాడు అపూ. కాజల్‌ను రాణూదీ సంరక్షణలో ఉంచి విదేశాలకు వెళ్తాడు. అతని అపురూప బాల్యం కాజల్‌లో అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తుంటుంది. ఇదీ స్థూలంగా 'అపరాజితుడు' కథ.

అపూ జీవన చిత్రణలోని గాఢమైన తాత్త్వికత కేవలం ఒక పాత్ర యొక్క తాత్త్వికతను బోధపరిచినట్టుగా కాక రచయిత తనకు తానే తన జీవితానుభవాల సారాన్ని వ్యక్తపరిచినట్లుగా ఉంటుంది. అంటే అపూర్వకుమార్ రాయ్ ఎవరో కాదు విభూతి భూషణుడే. బిభూతి భూషణుడి జీవన దృక్పథానికి అచ్చమైన ప్రతిబింబమే అపూ. "బళ్ళో కూర్చున్నంతసేపూ ఏదో పరాయిదేశంలో ఉన్నాననిపిస్తుంది అపూకి. ఆఖరిగంట మోగి, ఇంటికి బయల్దేరే క్షణం కోసం ఆత్రంగా అసహనంగా ఎదురు చూస్తాడు. ఈ పాటికి చెట్లనీడలు పొడుగ్గా వ్యాపిస్తుంటాయి. అస్తమయ భానుడికి వీడ్కోలు చెప్తూ పొడవాటి ఆకులను ఊపుతాయి తాటిచెట్లు. గూళ్ళకు చేరే తొందరలో పక్షులు కిలకిల్లాడుతుంటాయి. పంట పొలాల్లోంచి వీచేగాలి మార్మికమైన ధ్వనులు చేస్తుంది... ఒక స్వేచ్ఛాభావన ఆ గాలిలో నిండి ఉంటుంది. అతని కంటికి ఎదురయ్యే ప్రతి చిన్న వస్తువూ ఏదో ఆశను కలిగిస్తూ ఉంటుంది". అంటూ ప్రకృతితో మమేకమయ్యే అపూ నిసర్గమనస్తత్వాన్ని వ్యక్తీకరిస్తారు రచయిత. చిన్నప్పుడు నిశ్చిందిపురంలో అనుభవించిన ఆనందం తాలూకు పరిమళం అతడెక్కడికి వెళ్ళినా వీగిపోలేదు. బహుశా ఈ లక్షణమే ధూళిధూసరిత లౌకిక ప్రపంచంలో సైతం అపూ మకిలి అంటని మాణిక్యంగా తన అస్తిత్వాన్ని అలాగే నిలుపుకోగలగడానికి కారణం కావచ్చు.

అన్యాపదేశంగానే విభూతిభూషణ్ ధనవంతుల పటాటోపాలు, వస్తు సంస్కృతిని విమర్శిస్తాడు. "అతడెందరో ధనవంతుల జీవితాలను పరిశీలించాడు. భవనాలనిండా రకరకాల వస్తు సామగ్రిని పేర్చుకొని, తలుపులు మూసుకుని తమకుతామే బందీలుగా ఉండిపోతారే తప్ప, ప్రపంచాన్ని చూడాలన్న ఆకాంక్ష వాళ్ళలో ఏ కొద్దిమందికో

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

తప్పు లేకపోవడం అతనికి ఆశ్చర్యంగా ఉంటుంది. అంత డబ్బు తనకే గనక ఉంటేనా! జీవితపు ప్రతి గవాక్షాన్నీ తెరిచి విశ్వసౌందర్యాన్ని అవలోకించేవాడు" అన్న రచయిత వ్యాఖ్యానంలో అపూ అభిరుచి, జీవితం పట్ల ఉన్న ఒక అపురూప భావన, ప్రపంచంలోని వివిధ విషయాల పట్ల ఆసక్తి వెల్లడై పాఠకులు అపూని ప్రేమించడం మొదలు పెడతారు లేదా తామే అపూలా మారాలనుకుంటారు.

కలకత్తా నుండి అపూని నాగ్‌పూర్ గనుల తవ్వకాల వరకు నడిపించడంలో రచయిత సామాజిక దృష్టికోణాన్ని గమనించవచ్చు. మనదేశంతో పాటు కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిటాండ్, ఆఫ్రికా దేశాలలో సహజ వనరుల దోపిడి కోసం భూమిని ధ్వంసం చేస్తున్న ఉదంతాలు అపూని అసంతృప్తికి గురిచేస్తాయి. ఇంతేకాక జంతువుల్ని, పక్షుల్ని వ్యాపార సరుకులుగా వినియోగించడం, మహారణ్యాలను ధ్వంసం చేసి ఫ్యాక్టరీలుగా కట్టడం లాంటి విషయాలన్నీ ప్రకృతిని నాశనం చేస్తున్న మానవుడి స్వార్ధమేనంటూ ప్రకృతి తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటుందని అపూ ద్వారా విభూతి భూషణ్ పాఠకులను హెచ్చరిస్తారు.

అపూ జీవితంలోని స్త్రీ పాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. స్వచ్ఛమైన ప్రేమమూర్తులుగా ఆయా పాత్రల రూపకల్పనలో రచయిత చూపించిన ఆపేక్ష అతని సున్నిత హృదయ సంస్కారాన్ని చాటుతుంది. సర్వజయ, దుర్గ, అపర్ణ, లీల, రాణూదీ, లీలాదీ, నిరుపమ, నిర్మల మొదలైన పాత్రలన్నీ అపూని అమితంగా ప్రేమించేవే. అతడి ఆనందానికి ఆనందించడం, కష్టానికి చేయూతనివ్వాలని చూడడం తప్ప ఏదీ కోరుకోని నిస్వార్ధ పాత్రలు. సర్వజయ మాతృహృదయమంతా అపూర్వతోనే నిండిపోతే ఈలోకం విడిచివెళ్ళిన అతని సోదరి దుర్గ ప్రేమకోసం జీవితాంతం అలమటిస్తాడు అపూ. అపర్ణ ప్రతి పనిలోను అతడి ఆనందం కోసమే తపిస్తుంది. కలవారి కుటుంబంలోని లీల స్నేహితుడిలా భావించి ఎల్లప్పుడూ అతని హితాన్ని కోరుతుంది. కష్టాల నుండి తప్పించాలని ప్రయత్నించింది. అపూ ఆమె అలౌకిక సౌందర్యాన్ని ఆస్వాదించినా పవిత్ర భావన తప్ప అన్యభావన మనస్సులోకి రానీయని ఉన్నత వ్యక్తిత్వం కలవాడు. లీల, అపర్ణల గురించి చెబుతూ "నేనొక నూతన స్వర్గాన్నీ, నూతనమైన భూలోకాన్ని కూడా చూశాను" అన్న బైబిల్ వాక్యపు అర్థాన్ని ఈ స్త్రీలిద్దరూ నాకు బోధపరిచారు అంటూ తన హృదయంలో వారికి విశేష స్థానాన్ని కల్పిస్తాడు అపూ. సరైన జీవిత భాగస్వామి దొరక్కపోతే అందమైన జీవితం నరకాన్ని తలపిస్తుందన్న నిజానికి లీల బలమైన ఉదాహరణ. మరణశయ్యపై ఉన్న లీలని చూసి అపూ తల్లడిల్లిపోతాడు. రాణూదీ, లీలాదీ సాధారణ స్త్రీలే అయినా నిర్వ్యాజంగా ప్రేమను పంచడంలో అసాధారణ మహిళలు. అపూకు ఆప్యాయత పంచడంతో పాటు అతని కొడుకులు అమ్మలా అక్కున చేర్చుకున్న రాణూదీ ఎన్నటికీ మరుపురాని వ్యక్తి. అవసరమైన సమయంలో ఈ స్త్రీలందరూ చూపించిన కరుణ గొప్పదని అపూకి తెలుసు. అందుకే స్త్రీ జాతిపైనే అతనికి ప్రత్యేక కృతజ్ఞత ఉంది అంటారు విభూతి భూషణ్.

నవలా ప్రక్రియ గురించి Henry James "The house of fiction has the possibility of millions of windows, any of which can be fashioned to open on the spreading field of the human scene by the pressure of an individual will and vision".... నవల అనే భవనానికి అనేక కిటికీలు ఉండే అవకాశం ఉంది. వ్యక్తిగతమైన ఆసక్తి, దృష్టి ద్వారా మానవ జీవితాన్ని చూడడానికి ఏ కిటికీనైనా సరే తెరవడానికి వీలుగా ఉండే అమరిక కలిగి ఉంటుంది నవల అంటాడు. అపరాజితుడు నవలలో బిభూతి భూషణ్ అపూ ప్రాతిపదికగా మానవుడి బహుముఖాలను ప్రతిఫలిస్తారు. వ్యక్తిగతమైన ఆనంద విషాదాలూ, ప్రకృతి భాష నేర్పిన స్వచ్ఛమైన మానవుడి అంతరంగంలోని పలు భావాలేకాక సమాజం లోని అపసవ్యతలనూ ప్రతిబింబిస్తారు. నవల సమాహార ప్రక్రియ కావడంతో అనుభూతి ప్రధానమైన కవిత్వం, చింతన ప్రధానమైన వ్యాసం లాంటి ప్రక్రియల లక్షణాలు అనివార్యంగా జత కూడాయి. ఉదాహరణకు ఢిల్లీలోని చారిత్రక ప్రదేశాలను దర్శించిన అపూ అనుభూతిని కవిత్వీకరిస్తారు రచయిత. "అనేక సామ్రాజ్యాల

ఉత్థాన పతనాల గాథను తన అగ్ని కిరణాల అక్షరాలతో ఆకాశంపై లిఖించడం పూర్తి చేసిన సూర్యుడు, పడమటి దిక్కున విశ్రమించటానికి వెళ్తున్నాడు. ఆ క్షణాల ప్రకృతి సౌందర్యంలో అలౌకికమైన అనుభూతిని పొందాడు అపూ" అంటూ నవలకు కవితాలంకారాన్ని జత చేస్తారు. ఈ శైలి వల్లనే అపూ కంటికి కనబడే ప్రతి అంశానికీ కాల్పనికతను జోడించి దర్శించే ప్రవృత్తి కలిగినవాడిగా కనిపిస్తాడు. లౌకిక దృష్టికి అందని మార్మికలోకమొకటి అపూని ఎల్లప్పుడూ ఆకర్షిస్తూ కవిత్వం చెప్పమని ప్రేరేపిస్తుంది.

తన స్నేహితుడు ప్రణయ్‌కి రాసిన లేఖలో అపూ / రచయిత జీవితాన్ని అర్థం చేసుకున్న తీరు ప్రతి అక్షరం లోనూ వ్యక్తమౌతుంది. ''ఒక వ్యక్తి అనుభూతులూ, ఆశలూ, ఊహాలూ, స్వప్నాలూ తప్ప జీవితమంటే మరేమీ కాదన నాకిప్పుడు అర్థమయింది'' అంటూ జీవితాన్ని ఎంతో సరళంగా నిర్వచిస్తాడు అపూ. లౌకిక ప్రపంచపు కాఠిన్యాన్ని మనసుకు ఎక్కించుకోకపోతే జీవితమెపుడూ అందమైనదే కదా!

''జీవితం తెచ్చే ఆనంద విషాదాలనూ, ఆశ నిరాశ లనూ మానవ హృదయం అనుభవిస్తుంది. ఐతే వాటిని సంపూర్ణంగా అర్థం చేసుకోవడానికి మాత్రం మనిషికొక ప్రత్యేక దృక్పథం ఉండాల్సిందే. అంతుతెలియని జీవన యానంలోని అలౌకిక సౌందర్యాన్ని అవగాహన చేసు కోవడం ద్వారా మాత్రమే ఆ లోచూపు సిద్ధిస్తుంది'' అంటూ జీవన సారాన్ని తన దోసిళ్ళతో పాఠకులకు అందిస్తాడు అపూ. జుర్రుకోవడం, ఆనందించడం మాత్రమే మనం చేయవలసిన పని.

చిన్నపాటి వైఫల్యానికే భంగపడి బ్రతుకుదీపాన్ని గాలికొదిలేసే నేటి యువతకు బిభూతి భూషణ్ చక్కటి సందేశమిస్తాడు. కటిక పేదరికపు రాక్షస కౌగిలిలో సైతం అచంచలంగా, ఆత్మవిశ్వాసంతో నిటారుగా నిలబడ్డ అపూ స్ఫూర్తి ప్రదాత. లౌకిక జీవితంలో ఎన్ని ఒడిదుడుకు లెదురైనా ఆ దుఃఖచ్ఛాయలేవీ తన మనసును అంట నీయని నిశ్చలత అపూకి ఒక ప్రత్యేక వ్యక్తిత్వాన్నిచ్చింది. అదే అతడి ఆనందానికి మూలం. ఆనందం వ్యక్తి మనసు లోని శక్తే తప్ప బయటి పరిస్థితుల దాన్ని ప్రభావితం చేయలేవనడానికి అపూ ఒక ఉదాహరణ. చిన్ననాటి నుండి తాను నేర్చుకున్న జీవిత పాఠాలను చక్కని రచనలుగా మలుస్తాడు అపూ. జీవికను సాధించడంతోపాటు మంచి రచయితగానూ పేరు తెచ్చుకుంటాడు. విదేశాలకు వెళ్ళే అవకాశాన్నీ పొందుతాడు.

జీవితం పట్ల అమితమైన ప్రేమ, కనిపించిన ప్రతి కొత్త విషయం పట్ల ఆశ్చర్యం, విభ్రాంతి, పసితనం వీడని భావ సౌకుమార్యం, కనిపించని మార్మిక జగత్తులకోసం అన్వేషణ అపూలో అవిభాజ్యంగా నిండిపోయి జీవనకళను అభ్యసించడంలో అపరాజితుడయ్యాడు అపూ. సినారె వర్ణించిన ఉదాత్త మానవ లక్షణాలు అపూ జీవితంలోని ప్రతి సన్నివేశంలోనూ స్ఫురణకు వస్తాయి. ఇలా స్ఫురింప చేయడమే ఒక నవలా రచయితగా బిభూతి భూషణ్ గొప్పతనం.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# ఆధునిక తెలంగాణ మొదటి గేయకావ్యం - నాగార్జున సాగరం

- డా॥. కసప నరేందర్, సహాయ ఆచార్యులు, తెలుగు శాఖ, నిజాం కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

నాగార్జున సాగరం గేయ కావ్యం తెలుగు సాహిత్యంలో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. తెలంగాణ ప్రాంత మొదటి గేయ కావ్య కవిగా సినారెను, మొదటి గేయ కావ్యంగా నాగార్జునసాగరం పేర్కొనాలి. నాగార్జున సాగరం కంటే ముందు 'గేయాలు' చాలా ఉన్నాయి కానీ, గేయ కావ్యాలు రాలేదు. అక్షరాలను లెక్కించి కవిత్వ నిర్మాణం చేస్తూ వాటిని మాత్రా ఛందస్సులో కూర్చటం గేయ లక్షణం. ఆధునిక తెలంగాణ కవిత్వంలో కూడా గేయ రచనలు చాలా ప్రాచుర్యం పొందాయి. గేయాన్ని దీర్ఘకావ్యంగా మార్చి వస్తువును చేర్చి చారిత్రక కోణంలో రచించబడిందే నాగార్జున సాగరం. వస్తు వైవిధ్యంలోను, పాత్ర పోషణలోను సముచితంగా ఉన్న రచన నాగార్జున సాగరం. గేయాలు, త్రస్య, చతురస్ర, ఖండ, మిశ్రగతిలతో పాటు ఖండగతిలోనూ ఉన్నాయి. అక్కడక్కడ కొన్ని పదాలు కఠినంగా ఉన్నా చాలా వరకు సులువుగా అర్థమయ్యే రీతిలో సాగిన రచన ఇది. నాగార్జున సాగరం పూర్తిగా వచన గేయకావ్యం. ఇందులో వస్తువు ఇద్దరి ప్రేమికుల ప్రణయం తారా స్థాయికి చేరి విఫలమైన సందర్భం. ఈ కావ్యాలలో ప్రధాన పాత్రలు పద్మదేవుడు, శాంతశ్రీ, బౌద్ధాచార్యుడు.

| | | |
|---|---|---|
| శాంతశ్రీ | : | ఈమె బౌద్ధ విశ్వవిద్యాలయంలో విద్యార్థిని. |
| పద్మదేవుడు | : | యువశిల్పి. |
| బౌద్ధాచార్యుడు | : | ఈయన విశ్వవిద్యాలయంలో ఆచార్యుడు. శాంతశ్రీకి గురువు. బౌద్ధమత ఆరాధకుడు, ప్రచారకుడు. |
| ప్రదేశం | : | కథకు మూలం శ్రీ పర్వతకేంద్రం అంటే ఇప్పటి నాగార్జున కొండ ఉన్న ప్రదేశం. |

నాగార్జునుడు అనే ఆచార్యుడు స్థాపించిన విశ్వవిద్యాలయంలో బౌద్ధ భిక్షువులు విద్యను అభ్యసించేవారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయాలల్లో నాగార్జున కొండపై ఉన్న ఈ విశ్వవిద్యాలయం ఒకటి. విశ్వవిద్యాలయం మూల కేంద్రంగా చారిత్రక సన్నివేశాల కల్పనతో రూపుదిద్దుకున్న కావ్యం 'నాగార్జున సాగరం' ఇది పూర్తిగా కల్పిత కావ్యం, ఇందులో ప్రదేశం తప్ప అన్నీ కల్పితాలే. ఈ కావ్యం 1955లో రచించబడింది. అప్పటికి నాగార్జున సాగరం డామ్ నిర్మానం కాలేదు. అయితే నిజాం కాలంలోనే 'నాగార్జున సాగర్' నిర్మించడానికి ప్లాన్ రచించారు అధికారులు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని 'నాగార్జున సాగరం' అనే పేరు పెట్టి ఉండవచ్చు.

నాగార్జున సాగరం కావ్యం ఐదు తరంగాలు (భాగులు)గా విభాగించి వర్ణించబడిన కావ్యం. మొదటి భాగం ఇక్ష్వాకులు బౌద్ధమత వ్యాప్తికి చేసిన కృషిని వర్ణిస్తూ బుద్ధుని అంతర్యాన్ని నాగార్జునుడు ఆవిష్కరించిన విధానాన్ని చెప్పాడు సి.నా.రె.

నాగార్జునుని బోధనలు శ్రీ పర్వతంలో అమృత వాక్కుల వెలుగులై వికసించెనని, ఉన్నత విద్యాపీఠాలు అవతరించెనని. బౌద్ధ సంఘ ఆచారములు అవతరించాయని చెప్పాడు. దీనివల్ల శ్రీ పర్వతం, ఆ చుట్టూరా బౌద్ధం వ్యాపించి ప్రాచుర్యం పొందిన తీరు కన్పిస్తుంది. అమరావతి బౌద్ధ ధర్మానికి, మతానికి, పతాకగా కనిపించడం ప్రత్యేకత.

శ్రీపర్వతంలో ఒకవైపు ఉన్నత విద్య వికసించడం ఇంకోవైపు బౌద్ధ ఆరామాలు నిర్మాణం కావడం రెండిటిని సమానావిష్కృతం చేశాడు సి.నా.రె. పాయగా పారుతున్న కృష్ణానది బౌద్ధ రసోత్తతిదాల్చి తరలివస్తుందని వర్ణించాడు సి.నా.రె. అంటే కావ్యం రచించేనాటికి నాగార్జున సాగరం

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

లేదు. కృష్ణానది ఉత్తుంగ ప్రవాహమూ లేదు. కానీ కృష్ణా నదికి బౌద్ధం అనే రస ప్రవాహంతో పొంగిపొరలుతున్న చైతన్య దీప్తిని ఆపాదించాడు.

ఆమె కెరటాలు ది
వ్యాతి దివ్యములైన
రూపరేకల దాల్చు
చూపుకందక నిల్చు

అని కృష్ణానదిని వర్ణిస్తాడు. ముడి బండలలో మానవ రూపాన్ని ఆవిష్కరిస్తున్న పద్మదేవుడనే యువశిల్పిని ప్రవేశపెట్టాడు. కథ అక్కడినుంచి రక్తికడుతుంది.

కళాతపస్వుల ఉలిత్రు
ప్పుల దుల్చిన చైత్యరాజ
మగుపించెను మహాబుద్ధ్య
నంతర శౌద్ధోదనివలె...
చైత్యోపరి శిలాఫలక
జాలమ్మున నిదురించెదు
కళాత్యలము ఉలితో మే
ల్కొలిపెన యువకుడు

బండరాయి 'జడము' దానికి కళాత్మక సౌందర్యాన్ని కల్గించి ఉలితో చైతన్యాన్ని కల్గిస్తున్న శుద్దోదనునిగా పద్మదేవున్ని వర్ణిస్తాడు.

ఆ యువశిల్ప ఆంధ్రుడు, విశ్వాత్మజుడు, గాంధ ర్వుడు, అతని హృదయం స్వచ్ఛమైంది. అందుకే కఠిన శిలలో కదలే శిల్పాన్ని ఆవిష్కరిస్తాడు.

కఠిన శిలల నవనీతము
గా మార్చెడు తాంత్రికుడు
విష ధరముల తల లూపెడు
రసవత్తర మాంత్రికుడు

అంతేకాడు అతను కఠిన శిలలను మెత్తటి వెన్నల మార్చగలిగే నైపుణ్యం గలవాడు. అతని ప్రతిభ ముందు ఏది నిలబడదు...

అతడు సుందరుడు, అతని మనసు సుందరం... అలాంటివాడు నాగార్జున కొండపై అత్యంత గొప్పనైన శిల్పములను ఆవిష్కరించి అజంతాగుహలాగ, ఎల్లోరా మందిరాలలా మార్చివేశాడు. బుద్ధుని అంతరంగాన్ని తనవేళ్లు, రాయిని తాకడం వల్ల స్వచ్ఛమైన రూపాలు ఆవిష్కృతం అయినాయి. మూడుకోట్ల మంది దేవతలు బుద్ధుని దగ్గరకు వెళ్లి నమస్కరిస్తూ భూలోకంలో మానవ త్వాన్ని పరిమళింపజేయుటకు జన్మమెత్తిండనీ అని కోరిన చిత్రము కూడా ఉంది. అపుడు బుద్ధుడు మాయాదేవి గర్భమున జన్మించి లుంబినీవనంలో ప్రసన్నుడౌతాడు. అతని ప్రతి అడుగులో అబ్జము నిలిచే. అంటే బుద్ధుడు బాహ్మ సమాజాన్ని చూడడం అక్కడ కనిపించిన దీనుల యందు అనురక్తుడు కావడం... చివరికి మహాసౌధాన్ని రాజ్యాన్ని వదలివెళ్లడం లాంటి విషయాలను సి.నా.రె.గారు చరిత్ర నిర్మాణం నుండి కథను తీసుకున్నారు.

ఇలాంటి ఎన్నో విషయాలు జాతక కథలవల్ల తెలు స్తాయి. పద్మదేవుడు ఇలాంటి దృశ్యాలను శిల్పాకృతిలో చెక్కాడు. ఆ శిల్పాలను చూడడాన్ని దేశవిదేశాల నుంచి ప్రజలు రావడం, పద్మదేవుని శిల్పకళా నైపుణ్యాన్ని వెల్లడి స్తుంది. అంతటి అద్భుత శిల్పి. ఒకనాడు యశోదర గౌతముల ప్రణయ చిత్రము సృష్టించే సందర్భంలో శాంతశ్రీ ఆ అపురూపం ప్రణయ చిత్రాన్ని చూసి ఆశ్యర్య పోతుంది. పద్మదేవుడు శాంతశ్రీని చూసి ఆశ్చర్యపోతాడు. ఆమె సౌందర్యం అతన్ని మైమరిపిస్తుంది. పద్మదేవుడు తేరుకొని మీరెవరిని ప్రశ్నిస్తాడు. అపుడు ఆమె 'నా పేరు శాంతశ్రీ నేను విశ్వవిద్యాలయ విద్యార్థిని' అని చెబు తుంది. పద్మదేవుడు కొంచెం చనువు పెంచుకుని..

మత పాకములు తప్ప
ఇతర అంశములు మీకు
ఆస్వాదనీయమ్ము
లైనట్లు కన్పదవు....

అంటాడు శాంతశ్రీతో కారణం ఆమె అత్యంత కఠినమైన విశ్వసనీయత కల్గిన బౌద్ధమత విద్యార్థిని కావటం బాహ్య సౌందర్య ఆరాధన ఉండని మతం, నిరాడంబరమైన జీవన విధానం ఆ విషయాలు నేర్చు కుంటున్న విద్యార్థి శాంతశ్రీ.

పద్మదేవుడు ఆగక మరో ప్రశ్న వేస్తాడు.

రాతి బొమ్మలు మిమ్ము రంజింప జేయునెట్లు?

అపుడు శాంతశ్రీ ఏ మహాత్ముని బోధనలు మాకు వేదమా? ఏ మహాత్ముని ధ్యాస

మే మాకు ప్రాణమో - ఆ మహాత్ముని బ్రతుకునంతా

చిత్రకళా మనోజరూపంలో చిత్రించినారు అందుకే మాకు కళలా స్వాదనీయములు

శాంతశ్రీ పూర్తిగా మారిన బౌద్ధ సాధువుకాదు కానీ విశ్వసనీయత పెంచుకున్నది బౌద్ధమతంపైన ఆమె. ఆ సందేహంతోనే శిల్పి అయిన పద్మదేవుడు ఆమె అంతరంగ తత్వాన్ని వెల్లడించడానికి ప్రేరణ కల్పించే మాటలు అంటున్నాడు. ఇక ద్వితీయ తరంగం ప్రారంభంలో ప్రభాత సమయం, రావడం, పక్షులు, పరి సరాల శబ్దం కృష్ణానది తరంగాల కోలాహలం తూర్పున సూర్యుడు ఉదయించడం అంటే లోకోదయానికి సంకే తాలు ఇవన్ని కూడా. యథాప్రకారం శాంతశ్రీ నదీ స్నానం ఆచరించి పద్మదేవుడు ఉన్న ప్రదేశానికి వెళ్తుంది.

పద్మదేవుడు మధ్య రాత్రి వరకు అలుపు లేకుండా తన వృత్తికి బద్దుడైనాడు. సూర్యుడొచ్చాడు అయినా పద్మదేవుడు నిద్రనుండి మేల్కొనలేదు. ఆ రాత్రి అతను శిల్ప నిర్మాణంలో ఎంతలోనై ఉన్నాడో అని చెప్పడానికి పద్మదేవుని చేతిలో కుంచె ఉంచాడు కవి అంతేకాదు కుడ్యముకు వివిధ రంగులు కనిపించేలా కూడా దృశ్య మానం చేశాడు. అతడు నిద్రలో ఉన్నాడు. శాంతశ్రీ అతన్ని చూస్తూ ఉంది ఎదురుగా నిలబడే ఉంది. అతడు నిద్రలోనే ఉన్నాడు కొంతసేపు తర్వాత అతనికి తాను కుడ్యముపైన గౌస్తుని చిత్రం స్ఫురణకు వచ్చింది. ఉలికిపడినట్టుగా లేచాడు. ఎదురుగా శాంతశ్రీ మీరా అని లేచాడు.

అప్పుడు శాంతశ్రీ మేమా శాంతశ్రీలము మీరు అదిగో కుడ్యముపై నిలిపారు శాంతశ్రీని అంటుంది.

ఆ శాంతశ్రీ బౌద్ధ జాతక కథలో ఉన్న పాత్ర. కానీ పద్మదేవునికి ఎదురుగా కనిపిస్తుంది శాంతశ్రీ అది సజీవంగా, అప్పుడంటాడు పద్మదేవుడు.

సజీవముగా కన్పించెడు

శాంతశ్రీ యెదుటనుండ

జాతక గాథలలోపలి

జలజాక్షిని వెదకనేల

పద్మదేవుడు కుడ్యముపై గీసిన 'శాంతశ్రీ' ప్రస్తుతం తనకళ్ళ ముందుఉన్న యువతి శాంతశ్రీ చెప్పినది జాతక కథలో వున్న పాత్ర. అందుకే పద్మదేవుడు తన మనో ఫలకంలో స్థిరమైన బౌద్ధ శాంతశ్రీ గురించే చెప్పాడు.

శాంతశ్రీ కొంత మానసిక ఉద్వేగానికి లోనవుతుంది. పూజ్యంచే బుద్ధుని జాతకకథలోని చిత్రములు వేయుట మీ కర్తవ్యము. అలాంటి మాలాంటి వారి బొమ్మలు గీసి శిల్పకళకు మచ్చ తెస్తున్నారు. ఇది మర్యాద కాదు ఆ బుద్ధ మహాత్ముని మనస్సును వర్ణించాలి. అతని వ్యక్తీకరణ చిత్రములు మాత్రమే గీయాలి. మీ లాంటి వారికి ఇది తగునా అంటుంది.

ఆమె స్థితిని గ్రహించిన పద్మదేవుడు అయ్యో! మీరెంత అమాయకులు శిల్పకళ కేవలం మతానికి సంబంధిం చినది కాదు. అన్నింటికి మతము మూలం కాదు. కళ సౌందర్యాత్మకం. అయినా నేను బౌద్ధ సన్యాసిని కాదు, కానీ బౌద్ధమతంపై అభిమానమున్నది. నా కళా జీవితము బుద్ధమూర్తికే అంకితం.

శాంతశ్రీ ఆశ్చర్యంగా మీరు బౌద్ధ సన్యాసి కావచ్చుకదా అంటుంది. నేను బౌద్ధ సన్యాసిని కాదు, బౌద్ధ మతా చార్యుల అభిప్రాయాలు ఆలోచనలు వేరు, నేను విలాస వంతమైన జీవితాశయుడను బౌద్ధాచార్యులు నన్ను 'కళా'కారుడిగానే గుర్తిస్తారు. అంతేకాదు కరుణామయుడైన బుద్ధుని గాథలన్ని నాకు 'కళా'ఖండరూపంలో కనిపిస్తాయి.

ప్రకృతిలో ప్రతీది సౌందర్య శోభను కల్గి వుంటుంది. అది నిర్లిప్తంగా ఉంది. నిద్రించినట్లుగా ఉంటుంది, అట్టి దాన్ని సున్నిత సౌందర్యమును కల్గించును. అంటే శిల్పాచార్యుని సౌందర్యత శిలకు ప్రాణం పోయును, అలాగే దాని సౌందర్యాన్ని శోభాయమానం చేసేది కుంచె చిత్రకారుడి మధురమైన ఊహా సౌందర్యాన్ని కల్గించును.

శిల్పికైనా, చిత్రకారునికైనా, సృజనాత్మకమైన హృదయ చిత్తమైన చిత్రములుగా సజీవంగా ఉంటాయి. కనుక రెండింటిని తనలో సమన్వయం చేసుకున్న శిల్పి, చిత్రకారుడు పద్మదేవుడు. అందుకే నిన్ను మిమ్మల్ని చూసిన వెంటనే నా హృయదంలో కల్గిన రూపాన్నే నేను కుడ్యముపై వేసాను అంటాడు పద్మదేవుడ. పద్మదేవుని మాటల ప్రవాహానికి లోనవుతుంది శాంతశ్రీ. పద్మదేవుడు గాంధర్వుడిలాగ శాంతశ్రీ అప్సరసలాగ ఆ స్థితికి తీసు కెళ్తాడు పద్మదేవుడు. అంటే అతని మాటలు ఒక హిప్నాటి జంలా పనిచేశాయి. భూమి స్వర్గంగా మారిపోయింది. మెల్లమెల్లగా ఆ స్థితిలోకి జారుకున్న శాంతశ్రీ వెంటనే తేరుకుంటుంది. తనకు తోచిన ఆ సన్నివేశంకు సిగ్గు పడుతుంది. వెంటనే ఆమె వెళ్లవలసిన ఆశ్రమానికి దారి ఎటు అంటుంది.

ఆ సందర్భంలో ఇద్దరి మనఃస్థితికి అద్భుతంగా వర్ణించారు సి.నా.రె.

ఆమె గుండెలోన వీణి
యలుకదిలి నట్లు తోచె
అతని నమసులోన మల్లియలు
నవ్వినట్లు తోచె

ఇక్కడ ఇద్దరి హృదయరూపం ఉత్తేజం. శాంతశ్రీ ఆశ్రమానికి వెళ్తుంది. పద్మదేవుడు కుడ్యచిత్రం దగ్గరికి వెళ్ళి చిత్రమును ఆస్వాదిస్తాడు. దీంతో ద్వితీయ తరంగం ముగస్తుంది. మూడవ తరంగం ప్రారంభంలో ఆచార్య నాగార్జునుడు స్థాపించిన విశ్వవిద్యాలయం అందులో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన యువతి, యువ కులు అంటే విద్యార్థులు వివిధ విజ్ఞాన సుధాధారలను అందుకుంటున్నారు.

ఒక బౌద్ధాచార్యుడు వారికి బోధనలు చేస్తున్నాడు. అక్కడ శాంతశ్రీ కూడా ఉంది. ఆమె ముందు వరుసలో ఆచార్యునికి సమీపంలో కూర్చుంది. లోకము మిథ్యా పరివర్తన పదార్థమే శాశ్వతం. శరీరం నీటి బుడగలా కనిపించని క్షణంలో మాయం అవుతుంది. అరిశడ్వర్గాలను బంధించుకొని ఉండాలి. ఎండమావిలాంటి సుఖాన్ని అస్వాదిస్తే తర్వాత దుఃఖమే మిగులుతుంది. అలాగే అహం మంచిది కాదు. అది ఆత్మజ్ఞానాన్ని నాశనం చేస్తుంది. మమకారం విషం లాంటిది. అది మనకు తెలియకుండానే మనసు సర్వం కోల్పోయేలా చేస్తుంది, అంటే దహించి వేస్తుంది. యజ్ఞయాగాలు చేసి, వారికి ఉన్న అన్ని ఆశలను వదులుకున్నవారే ఆచార్యులు. అలాంటి వాడినైన నేను మాట్లాడే మాటలు బాకులవలె కఠినంగా ఉన్న అవి మీకు పువ్వులవలె తాకును. కరుణను చూపించును.

కత్తితో జయించని చాలా పనులు కరునతో సాధిస్తాం. అలాగే ద్వేషంతో ఏదికాదు ప్రేమతో అన్ని సాధిస్తాం. మీకు కనిపించే స్త్రీలు మాతృ సమానులు. మనసులో కలిగే కోరికలు హృదయాన్ని తాకే కాలుష్యం అని తెలుసుకోండి. జన్మ ఒక శూన్యం, మరణం ఒక శూన్యం. అందుకే మీలో కలిగే భావనలు వీడి ఆనందంగా ఉండండి. త్రికరణశు ద్ధితో ఉండండి. అష్టాంగ మార్గాన్ని అనుసరించి చివరికి నిర్వాణమహ శిఖరం నారోహించుము. బుద్ధ, ధర్మ, సంఘ శరణు వేడండి. మీమీ జన్మను సార్ధకం చేసుకోండి అంటూ.. విరామం లేని బోధనలు చేస్తాడు ఆచార్యుడు.

ఇక విద్యార్థులు తమ తమ హృదయాలను, మనస్సును ఆచార్యుని బోధనలవైపే మరలి ఉంటారు. ఆ సమయంలో ఒక వేణువు శబ్దం వినిపిస్తుంది. అది నాగార్జున కొండ చుట్టూరా కృష్ణా నదీతరంగాలను దాటి విశ్వవిద్యాలయంలోకి ప్రవేశిస్తుంది. అటూ ఇటూ చూసి పద్మశ్రీని కనిపెట్టి ఆమె హృదయపు తలుపు పక్కలు తీసి ఆ హృదయంలోకి చొరబడుతుంది ఆ మృదు స్వరము. అంటే పద్మదేవుడు ఎవరి కోసం వేణువును ఆలపించాడో ఆ ఆలాపన ఎక్కడికి చేరాలో అక్కడికి చేరింది. ఎవరి మనసును, హృదయాన్ని తట్టాలో వారిని తట్టింది. ఇందులో కవి అజ్ఞాత మాంత్రికుడిలా పని చేశాడు.

ఆ సమయంలో శాంతశ్రీ హృదయాన్ని రెండు నదులు కలిచి వేస్తాయి. లేదా ఆందోళన కల్గిస్తాయి. 1. బౌద్ధా చార్యుడు ప్రవచించే బోధనలు ఇది గంగా ప్రవాహం

వలె ఉత్తుంగమై ఉంటుంది. 2. పద్మదేవుడు వినిపించే వేణుగానము. ఇది యమునా తరంగం వలె ఉప్పొంగింది. ఈ రెండు సమఉజ్జీగా ఆమెను చేరుతున్నాయి. అక్కడ ఎందరో విద్యార్థులు ఉన్నా కేవలం శాంతశ్రీ మనో నివాసములోనే అవి ఉన్నాయి.

గురుబోధనలు అయిష్టమయినాయి. మనోజ్ఞమైన వేణుగానమనే మకరందం ఆమె హృదయంలో జ్వాలలు రేపాయి ఆ సందర్భంలో.

బౌద్ధాచార్యుని ప్రబోధములు నైతిక, చిత్త సంస్కార ఆచరణపై ఉపదేశాత్మకంగా సాగుతున్నాయి.

ఎల్ల జీవకోటులపై
చల్లుము ప్రేమామృతమ్ము
ప్రత్యేక ప్రాణి పైన
పనికిరాదు మమతత్వమ్ము

ఆ మాటలు బల్లెములవలె తాకుతాయి శాంతశ్రీకి. ఆమె ప్రేమ రసములో మునిగిపోయింది. వేణుగానం ఆమెలో ప్రేమను కదలిస్తుంది. కానీ గురుదేవుని మాటలు బాకుల్లా తాకుతూనే ఉన్నాయి. శాంతశ్రీ నిజంగానే నాలో ఒక ప్రాణిపైన అనురాగము వికసిస్తున్నది అనుకున్నది. గురుదేవుడు నన్నే హెచ్చరిస్తున్నాడు అనుకుంది. ఆ సమయంలో శాంతశ్రీ మానసిక స్థితిని వర్ణించాడు సి.నా.రె.

మురళిపాట కామె యెడద
మురజమ్మై మారుమ్రోగె
ఆమెలోన సమస్త వాద్య
సమ్మేళనమ్ము సాగె (మురజము = మద్దెల)

పద్మదేవుని వేణుగానానికి ఆమె హృదయం మద్దెల వలెమోగింది, అంతేకాదు వాయిద్య సమ్మేళనంగా మారింది, వేయి రాగాలు ఆమెను పద్మదేవుని వైపు పరిగెత్తేలా చేస్తున్నాయి. ఆమె లేచింది కృష్ణా తీరము వైపు నడిచింది. బౌద్ధాచార్యుని మొఖం సంధ్యాకాలపు ఎరువుగా మారింది. అయినా ఆమె వసంతంలా, మేఘంలా వెళ్తుంది ఇంకా చల్లని గాలిలో కదిలిన తరంగంలా వెళ్తుంది. ఆమె కళ్ళల్లో కాంతి వికసించింది. ఆమె చెవులలో పద్మదేవుని వేణుగానం వినిపిస్తూనే ఉంది. అతడెలా ఉన్నాడు నెమలి కన్నులు గలవాడే వేణువు మోగిస్తున్నాడు అనేక గీతాలు కంభోజరాగంలో ఆలపిస్తున్నాడు ఆమెవైపు తిరిగి చూస్తున్నాడు. అతని గానానికి కృష్ణాతరంగాలు గల గల పారుతున్నాయి. అతడు సప్త స్వరాలు ఉండే గానాన్ని వినిపిస్తున్నాడు. శాంతశ్రీ ప్రవేశించింది. ఆమె నెమలివలె నాట్యం చేస్తుంది.

ఆయన పాడుతూనే ఉన్నాడు, ఆమె కోకిలగా మారింది, అతని స్వరానికి వరస కలిపింది, ఇద్దరు మైమరచిపోయారు, లోకాన్ని మరచిపోయారు ఇద్దరు ఒక్కరే అయ్యారు. నేలపై కదులుతున్న నురుగుల ఆకాశంలో నుండి వస్తున్న వెన్నెల అస్త్రములవలె, ఇంకా మబ్బులో ఉన్న చుక్కల్లా, అమృతబిందువుల్లా, అలల లాగా, కళలలాగ మధురానుభూతిలో మునిగిపోతారు. స్వేచ్ఛగా రెక్కలొచ్చిన పక్షుల్లా ఎగిరిపోతారు. అంటే తనువులు ఏకం అయిన మనస్సు ఎగిరిపోయిందని అర్థం. చాలా సమయం గడిచింది, సంధ్యావేళ అయి పోయింది, వెన్నెల విరుస్తున్నా చివరికి చాలా కఠినంగా వజ్రదళం నెమలి కన్నులా ఉన్న శాంతశ్రీ కన్నులపై వాలగా గిలిగింతలు పెడితే ఎలా ఉలికి పడతాయె ఆమె అలా మేల్కొంది.

ఆమె ఎక్కడ ఉంది కృష్ణా నదీ తీరంలోని ఇసుక తిన్నెలపై ఉంది, పైగ పద్మదేవుని వడిలో దాడి ఉంది. సాధ్వీ అయిన శాంతశ్రీలో జాగురూకత మొదలయింది.

ఇక పద్మదేవుడు కూడా కెరటంలా ఉలికిపడి లేస్తాడు. చుట్టుముట్టూ చూస్తారు పూర్వస్థితిని గుర్తు తెచ్చుకుంటారు. కొంత సిగ్గుతో ఉంటాడు. ఆమె భయపడుతూ వెళ్తుంది. ఇతను తన గృహానికి వెళ్లాడు. ఇలా మూడవ తరంగం ముగుస్తుంది.

ఆమె ఆశ్రమంలో ఉంది మనసు పద్మదేవునిపై ఉంది మధుమాసంలో వికసించిన మల్లికవలె ఉన్న ఆమె పద్మదేవుని స్నేమం చేత ఉత్తేజితురాలైంది, అంటే ప్రేమాస్వాదన ఎక్కువైంది.

పారిజతములోన
సౌరభ పరాగములు
దినదినము విలసన
మ్మును పొందెడు విధాన

అంటే పారిజాత పుష్పములోని పుప్పొడిల సువాసన మిక్కిలి వెదజల్లినట్లు, శాంతశ్రీలో ప్రేమ పద్మదేవునిపై రోజు రోజుకు మిక్కిలి కనబరుస్తున్నది, అది విడదీయ రాని బంధంగా రూపుదిద్దుకుంటుంది. ఆమె కేవలం చదువుకోవటానికి వచ్చిన విద్యార్థి, కానీ ఇప్పుడు ప్రేమాస్వాధితమైన యువతి అప్పటి శాంతశ్రీకి ఇప్పటి శాంతశ్రీకి భిన్నత్వం ఉందంటాడు సి.నా.రె.

ఆమె గురుదేవుని ముందు కూర్చుంది. కానీ మనసు పద్మదేవుడిపై ఉంది. మత విషయాలు పెడచెవిన పెట్టింది. ప్రేమ విషయాలపై మనస్సు నిలిపింది. ఆశ్రమం ఆమెకు ప్రతికూలంగా మారిపోయింది. అయినా గురుదేవుని బోధనలు విస్మరించడానికి మనసు చూపడం లేదు. మనసు కృష్ణాతరంగాలలాగా పరుగెత్తుతుంది.

తోటి స్నేహితుల మాటల ముళ్లలాగ గుచ్చు కుంటాయి, సుజాత తన స్నేహితురాలు శోకతప్త అయిన శాంతశ్రీని ఓదార్చుతుంది.

అంతలో పద్మదేవుడు ప్రవేశిస్తాడు అతన్ని పరి త్యజిస్తుంది, నీవు నాపైకి ఎందు ప్రేమ చూపిస్తున్నావు అంటుంది. పూర్వ దృశ్యాన్ని జ్ఞాపకం చేసుకొని గురుదేవ క్షమించండని నన్ను అంటూ విలపిస్తుంది. ఆరోజు బుద్ధ పూర్ణిమ. బుద్ధని జయంతి ఆ ఏర్పాట్లన్ని చేశారు విశ్వవిద్యాలయంలో గురుదేవుని ముందు కూర్చున్న ఆమె పద్మదేవుని ప్రేమ ఆవహిస్తుంది.

'పద్మదేవా' యంచు మెల్లగా పలవరిస్తుంది. వెంటనే బౌద్ధాచార్యుడు. ఈరోజు మహాత్యాగి బుద్ధుని జయంతి మహోత్సవము మీ మనస్సులను పవిత్రంగా ఉంచు కునేరోజు గత మీ మనస్సులను పవిత్రంగా జేసుకోండి. మీలో ఎవరైనా కల్మశ హృదయులైతే ఈరోజు మీరు పవిత్ర మనస్సుతో ఉండండి.

ఆత్మ క్షాళనముకన్న
అమల సాధనమ్ములేదు
పాప గోపనమ్ముకన్న
పరమ నైచ్యమేది లేదు

అని ప్రవచిస్తాడు. గురుదేవుని కళ్ళను పెద్దగా జేసి చూస్తుంది శాంతశ్రీ. గురుదేవుని మాటలు ఆమె ఎదురు మంటలతో అంటించినట్లుగా ఉన్నాయి. నేను పద్మ దేవునితో వెళ్లిపోతే లోకుల దృష్టిలో తప్పు జేసిన దానినైతాను.

ఒకవేళ విశ్వవిద్యాలయం విడిచి వెళ్లిపోతే నిందల పాలవుతాను అని వివిధ రకాలుగా ఆలోచిస్తూ గురు దేవున్ని చూసి....

నేను ఏ పాపము ఎరుగని దానను. నేను పూర్తిగ మతదీక్ష కోసమే ఇక్కడికి వచ్చాను. ఒకప్పుడు నాలో ఉన్న చిత్తచాంచల్యం నశించిపోయింది.

గురుదేవ గురుదేవ
గురుదేవ నా పైన
కరునామృతము చల్లి
కాపాడుమయ్యా.....

అంటూ....... శాంతశ్రీ బౌద్ధ దీక్షలో మునిగిపోయింది.

ఒక శాంతశ్రీకి క్షణక్షణం ఒక యుగంగా మారి పోయింది.

ఇక పద్మదేవుని హృదయం ఎలా ఉందో చూస్తే....

పద్మదేవుడు శాంతశ్రీ ఇంక నాకు దూరమైపోతుంది అనుకుంటాడు. మెల్లగా విశ్వవిద్యాలయం వైపు నడు స్తాడు.

ద్వారం దగ్గర నిలిచి అక్కడ ఉన్న బౌద్ధ భిక్షువులతో గొంతెత్తి శాంతశ్రీని పిలవండి అంటాడు.

వెడలిపొమ్ము శాంతశ్రీ రాదు
విడవదామె మత దీక్షను నేడు

అంటాడు బౌద్ధ భిక్షువులు. నేను ఆమెను బౌద్ధ దీక్ష విడువమని చెప్పుటకు రాలేదు అంటాడు పద్మదేవుడు, అతని మాటలు విని బౌద్ధాచార్యుడు దగ్గరికి వస్తాడు.

అప్పుడు పద్మదేవుడు ఆచార్య! అత్యవసరంగా శాంతశ్రీతో ఆమెను పంపించండీ అని వేడుకుంటాడు.

కోపంతో బౌద్ధాచార్యుడు శాంతశ్రీ నీ ముకం చూడనని బుద్ధుని పాదాల మీద పడి ప్రమాణం చేసింది. కనుక ఆమె రాదు నువ్వు ఇక్కడినుంచి వెళ్లు. ఆ మాటలు పద్మదేవునికి బల్లెంలాగ పొడుచుకుంటాయి. వెంటనే ఆయన ఆచార్య! మీ మాటలు వింటుంటే మ మీ అంతరం తెలుస్తుంది నాకు.

మతం అనేమందుతో ఆమె జీవితాన్ని మీరు నాశనం చేస్తున్నారు. స్త్రీలను సన్యాసులుగ మారిస్తే అది గొప్ప పని అనుకుంటున్నారు మీరు.

మానవత్వ సంరక్షణ
మహాప్రయోజనము కొరకు
మతముగాని మీరేమో
మతం కొరకు మతమందుకు

అని గట్టిగా అరుస్తాడు. దూరం నుంచి చూస్తున్న శాంతశ్రీ భయంతో వణుకుతుంది. బౌద్ధాచార్యున్ని, పద్మదేవుని సంవాదము తారాస్థాయికి చేరుతుంది, పద్మదేవుని నిష్కమిస్తాడు అలా కాలం గడిచిపోయింది. నాగార్జున సాగర తీరం వెంట తిరుగుతున్న ఒక వ్యక్తిని చూస్తుంది శాంతశ్రీ. పద్మదేవుని, బౌద్ధాచార్యుని సంవాదం వరకు జరిగిందంతా యదార్థము. ఆ తర్వాత ఇద్దరు దూరమవుతారు. శాంతశ్రీలో కల్గిన చివరి భావన స్వప్నంగా చిత్రించారు సి.నా.రె. నాగార్జున సాగరం విఫలమైన ప్రేమకావ్యం.

**ఆధార గ్రంథాలు :**

1. నాగార్జున సాగరం - డా॥ సి.నారాయణరెడ్డి, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్.
2. ఆధునికాంధ్ర కవిత్వం - సాంప్రదాయములు - ప్రయోగములు - డా॥ సి. నారాయణరెడ్డి
3. తెలుగు సాహిత్య సమీక్ష - డా॥ జి. నాగయ్య
4. ఆధునిక తెలుగు కవిత్వం - భారతీయ సంస్కృతి - ఆచార్య కె. యాదగిరి.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# సంచార జాతులు - సాంస్కృతిక జీవనం

- డా॥. గుడికాడి ఆంజనేయులు గౌడ్

భారతదేశం అనేక మతాలు, కులాలు, జాతులకు నిలయం. వీటన్నిటి మధ్య సామరస్యపూర్వక వాతావరణం కల్పించడం తద్వారా జాతీయ సమైక్యతను పెంపొందించడం ఎంతో బాధ్యతతో కూడుకున్నపని. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా కాని వారి నిరక్షరాస్యతకు, వెనుకబాటు తనానికి నిదర్శనంగా ఆ పథకాల ఫలాలు వారు అందుకోలేకపోయారు. ఎందుకంటే వారికి స్థిరనివాసాలు కాని, గుర్తింపుకాని లేదు. ఇలాంటివారే సంచార జాతులు (De notified Tribes)

సంచార జాతుల జనాభా దేశవ్యాప్తంగా 80 కోట్ల వరకు ఉంటుందని జస్టిస్ యం.యస్. వెంకటాచలయ్య జాతీయ మానవ హక్కుల కమీషన్ చైర్మన్‌గా ఉన్నప్పుడు 2011 ప్రాంతంలో గుర్తించడం జరిగింది. గురజాత్‌లో బహురూపులుగా, మహారాష్ట్రలో బంజారాలుగా, తెలంగాణలో వివిధ సంచార జాతులవారు, పటం కథల వారీగా, గంగిరెద్దుల వారిగా, వీర ముష్టిలుగా, డక్కల వారుగా, రుంజవారిగారి, కాకి పడిగల వారిగా వివిధ కులాలను ఆశ్రయించే అనేక ఉప కులాలవాళ్ళు, కళాకారులుగా, దేశ దిమ్మరులుగా, సంచార జాతులుగా పిలువబడుతున్నారు.

బ్రిటీషు ప్రభుత్వం సంచార జాతులు వారిపై క్రిమినల్ ట్రైబ్స్ ఏక్ట్ 1871ని ఏర్పాటు చేసి వారిని దొంగలుగా, పనిపాటలేనివారిగా గుర్తించి, వారి జీవితాన్ని అంధకారం చేసింది. ఆ తర్వాత కొంతకాలానికి వారి పరిస్థితిని చూసిన మానవతావాదులు వారి జీవితాల్లో మార్పు తెచ్చుటకు కృషి చేసి పునరావాస చట్టం తెచ్చి 1908 నుండి ప్రోత్సహించడం మొదలయ్యింది.

1937లో కె.యం. మున్షి, 1952లో అనంతశయనం అయ్యంగార్ 1968లో జస్టిస్ లోకూర్ కమిటి యస్.సి., యస్.టి కులాలకు అనుబంధంగా ఉన్నా సంచార జాతుల్ని గుర్తించింది. 2015లో శ్రీ బ్రికు రాంజి ఇదాట్ కమీషన్, దేశంలోని రాష్ట్రాలలో ఉన్న సంచార జాతుల జనాభా వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాలను కోరింది. కమ్యూనిటీ, లీడర్‌లను, రిసెర్చ్ స్కాలర్‌లను ప్రోత్సహించి సంచార జాతుల వారికి మేలు చేయాలని సూచించింది.

తెలంగాణా రాష్ట్రంలో 87 రకాల సంచార జాతుల వారు సుమారుగా 30 లక్షల వరకు ఉన్నారు. 90% మంది పేదరికంలో గుడిసెలలో నివసిస్తున్నారు. 70% మంది స్కూలుకు వెళ్ళడంలేదు. వీరిలో బాల్య వివాహాలు అధికంగా ఉన్నాయి. తెలంగాణాలోని అన్ని జిల్లాలలో వివిధ పేర్లతో సంచారం చేస్తూ కళా ప్రదర్శనల ద్వార మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ ధర్మ ప్రచారకులుగా, కుల గురువులుగా ఉంటున్నారు. ఈ కళల్ని ప్రదర్శించడం ఆస్థులుగా భావించడం వల్ల సొంత చిరునామా లేకుండా ఉన్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పాశ్చ్యాత్య సంస్కృతి, పారిశ్రామిక కారణాల వల్ల వీరి కళలకి, వృత్తికి కరువై కుల గురవులుగా ఉన్నవాళ్ళు బిక్షగాళ్ళుగా మార్చబడ్డారు. "బడితె ఉన్న వాడిదే బర్రె" అన్న చందంగా మనదేశంలో, రాష్ట్రంలో అధికారం అనుభవిస్తున్న కులాలే విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాలలో అభివృద్ధి చెందుతున్నారు.

ఒకప్పుడు కుల గురువులుగా, వృత్తి కళాకారులుగా గౌరవం పొందిన సంచార జాతులవారు రోడ్ల ప్రక్కన, రైల్వే ట్రాక్‌ల ప్రక్కన గుడిసెలు వేసుకొని దుర్భరమైన జీవితం గుడుపుతున్నారు. విద్యకు, ఉద్యోగానికి పౌష్టిక ఆహారానికి స్థిరనివాసానికి దూరమై భిక్షగాళ్ళుగా, రోజువారి కూలీలుగా జీవనం గడుపుతూ వైద్యం లేక అకాల మరణాలు పొందుతూ దారుణమైన బ్రతుకులు బ్రతుకుతున్నారు.

భారతదేశం అనేక రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలు కల్గి వుంది. గ్రామ పల్లె సీమల్లో మన సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఇవి ఆచార వ్యవహారాలకు నిలువు టద్దాలు, సంప్రదాయాలకు మూల స్థంభాలు. ఆ గ్రామ పల్లె సీమలలోని సంస్కృతిని, వారసత్వాన్ని, కళల్ని, ప్రద ర్శించి అదే జీవనోపాధిగా, వృత్తి కళాకారులుగా సంచార జాతుల వారు మారినారు. వారిలో కొందరు...

1. పట ప్రదర్శన కళాకారులు
2. మందహెచ్చు కళాకారులు
3. తోలుబొమ్మలాట కళాకారులు
4. గంగిరెద్దులాట
5. దొమ్మర కళాకారులు
6. బాగోతుల కళాకారుల
7. రుంజ కళాకారుల
8. బుడగ జంగం కళాకారుల
9. బుర్ర కథ కళాకారులు
10. యక్షగానాలవారు

వీరేకాకుండా కొందరూ తమ పోషక కులాల్ని మాత్రమే ఆశించే ఆశ్రిత కళారూపాలున్నారు.

సంచార జాతికి చెందిన పటం కళ కళాకారులనున పరిశీలిస్తే తమకు హక్కుగా గల గ్రామాలకు వెళ్ళి, తమకు హక్కుగా ఉన్న రాగి (సన్నత) శాసనం చూపించి మిరాశి గురించి తెలిపి త్యాగం మాట్లాడుకుంటారు. ప్రదర్శన ఇచ్చే గ్రామంలోనే నివసించి, నకాషి వారిచే రూపొందించ బడిన పటాన్ని చూపెడుతూ నవరసాలను ప్రదర్శిస్తూ ప్రధాన కథకుడు, వంతల సహకారంతో కథ చెపుతారు. కథలో సందర్భానికి తగ్గట్లు వేషాలు గూడ వేస్తారు. డక్కలి వారు చెప్పే జాంబ పురాణంలో బలభద్రుని కళ్ళం దగ్గరో భార్యను తోలుకొని వెళ్తూ తన గొప్పతనాన్ని చెబుతూ

కొలువులో నా డప్పే ఉన్నది
పెండ్లికాడ నా డప్పే ఉన్నది
సావుకాడ నా డప్పే ఉన్నది
శివునికాడ డప్పే ఉన్నది
డప్పుల ఉన్నది గొప్పతనంగా

అవునో కాదో? చెప్పండి. అంటూ పాట పాడి ఆరు గాలం చేసిన కష్టం నీ దగ్గర నాకో హక్కుగా ఉంది అని పాట పాడతాడు.

దొడ్డిలోన పుట్టినావూ - దొడ్డిలోనా పెరిగినావు - 2
దొడ్డి పూజలు గొన్నా - దానగొండ గంగా
.... ఓ యాదవులా గంగా అంటా

సల్ల మజ్జిగలో గొల్లోల్ల కన్న తల్లి ఎట్లా పుట్టింది, గోవు నుంచి గోపాలుడు ఎట్టా పుట్టిండు అని వివరిస్తారు.

విశ్వకర్మలోని అయిదు వృత్తుల గొప్పతనాన్ని వర్ణిస్తూ మనిషి పుట్టినప్పటి నుంచి చచ్చేవరకు అయిదు వృత్తులు వారి అవసరాన్ని రుంజవారు ఈ క్రింది విధంగా చెప్తారు.

ఇండ్లకట్టిదెట్లో పెండ్లి చేయుటమెట్లో
కూపఖననంబెట్లో ఘోరసార్జన మెట్లో
దేవతార్చనవమెట్లో, దేవాలయములెట్లో
మహాళ సూత్రాలు మెట్టిలెట్లా అని విశ్వకర్మ పద్యం పాడతారు.

మాలవారిని ఆశ్రయించే గుర్రం మల్లయ్యలు కరియా వుల రాజుతో బేతాళుడు ద్వంద్వ యుద్ధం సందర్భంగా...

పూడోటలో పాదము మోపెను / పువ్వులుగాత్రాలు తానుకోసెన్
ఆశ్వంబుకు అలంకరించెను / కావలివారు ఊరికి వచ్చిరి
భేతాలుడు బలాడ్యుడనిరి / దిగ్గున లేచి రానేవచ్చెను

అంటూ అభినయిస్తారు.

కుమ్మరి గుండ బ్రహ్మపురాణంలో

ప్ర.కా సంపద సౌఖ్యములన్నవి మనకు శాంతిలేదు నాదా!
వంతలు తందానా! తందానా! దేవనందనానా
ప్ర.కా పుట్టగతాలు లేవందుర్ పుడమిన పుత్రులు లేకున్న

తందానా! తందానా! దేవనందనానా! అని
కర్రను చేతబట్టెర సై
గిరగిర తిప్పుతూ కొట్టెరా సై

భలేనంటిబై తమ్ముడా ఓయ్ మెలు బాళానోయ్
తందానా! తరిగిత దిందరితా అని చెప్పి

దీవినార్తే ఇస్తారు. బ్రహ్మాండంగా బోనాలు చేయించి, సంచార జాతులకు చెందిన ఆశ్రిత కులాలవారు ఆయా కులాల వారిగా పండుగలు చేయిస్తారు.

| | |
|---|---|
| గౌడ జెట్టిలువారు | ఎల్లమ్మ పండుగ |
| కొర్రాజు వారు | లక్ష్మీదేవిర పండుగల |
| కాకి పడగలవారు | పెద్దమ్మ పండుగ |
| గుర్రపు మల్లయ్యలు | భేతాళుని పండుగ |
| డక్కలివాళ్ళు | ఆదిశక్తి పూజ |
| మాపయ్యలు | ఈదమ్మ పండుగ |
| అద్దపువారు | ఆదిశక్తి పూజ |
| కునపులివారు | మార్కండేయ పూజ |
| ఎనోటివారు | ఎల్లమ్మ పండుగ |

బోనాలు చేసి, జంతు బలిస్తారు. వారి వృత్తి పని ముట్లపై, పొలిమేర చివరి వరకు బలి చల్లడం, పండుగలు నిర్వహించడం ఒక్కొక్కరూ ఒక్కో రకంగా నిర్వహిస్తారు. తద్వారా గ్రామంలో సామాజిక సాంస్కృతితో చైతన్యాన్ని జాతీయ భావనను పెంపొందిస్తారు.

ప్రపంచీకరణ నేపథ్యంలో దృశ్య శ్రవణ పరికరాల పుణ్యమా అని వీరి జీవితాలలో కూడ మార్పులొస్తు న్నాయి. పుట్టుకపెళ్లి, ఆచారాలు, సంప్రదాయాలు నూతన పోకడలకు చేరుకుంటున్నాయి. 20, 30 ఏళ్ళకు ముందు వారి సొంత వైద్యం, సొంత ఆహార నియమాలు, వేష భాషలు అమలులో ఉండేటివి. సొంతంగా చేపలు పట్టడం, ఉడములు పట్టడం, వాటిని అమ్మడం, కంజులు, కుందేల్లు వేటాడి జీవనం సాగించేవారు. వృత్తి కళాకారులుగా వారికి ఆదరణ లేనప్పుడు మిగతా సమ యాలలో వేటను ఆధారం చేసుకొని జీవిస్తున్నారు. వారి జాతిలోని వారినే పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. క్రమ క్రమంగా ఇతర జాతుల వారితో కలిసిపోయే ప్రయత్నం చేస్తూ కొందరు మంచి జీవితాన్ని గడపగా, కొందరు యాచనతో కాలం గడుపుతున్నారు.

ప్రభుత్వ పరంగా అందుతున్న సహాయ సహకరాలు

1. తెలంగాణ ప్రభుత్వం ఎంతోకాలంగా అణచివేతకు, అనాదరణకు గురియైన సంచార జాతుల వారికి స్థితిగులు, జనాభా వివరాలు సేకరించాలని సమగ్ర కుటుంబ సర్వే 19-08-2014లోనే ఆదేశించింది.
2. వారి జనాభాపై ప్రదేశాలలో వారికి పక్కా ఇళ్ళు కట్టించి వారి కళను ప్రోత్సహించాలని చూస్తుంది.
3. ప్రత్యేకమైన ప్రదేశాలలో వారికి పక్కా ఇళ్ళు కట్టించి వారి కళను ప్రోత్సహించాలని చూస్తుంది.
4. సంచార జాతులందరికి ఆధార్ కార్డులు, ఓటరు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు ఇవ్వాలని తద్వారా కళ్యాణలక్ష్మి, స్కాలర్‌పిప్‌ల వంటి వాటికి అవరోధం కాకూడదని కలెక్టర్లు ఆదేశించారు.
5. శాసనసభలో కూడ సంచార జాతులప చర్చ జరగడం వల్ల ప్రభుత్వం ముమ్మర చర్యలు గైకొనే అవకాశం కలిగింది.
6. సంచార జాతులకు చెందిన విద్యార్థికి ఎక్కడైనా, ఎప్పుడైనా పాఠశాలలోఅడ్మిషన్ ఇవ్వాలని అధికారు లను కోరింది.
7. సంచార జాతుల వారికి ఆదాయ అవకాశాలు లేనం దున వారి కళను ప్రోత్సహించాలని అనుకుంటుంది. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వాల ద్వారా అందింది చాల తక్కువనే చెప్పాలి. సమాజంలో వారు కూడా మనుషులుగా గుర్తించబడలే.

భారత రాజ్యాంగంలో పౌరులందరికీ సమాన హక్కు కల్పించినట్లయితే ఆ హక్కులు సంచార జాతులకు వర్తించవా? 71 సంవత్సరాల ప్రజాస్వామ్యంలో వీరి స్థానం ఎక్కడ? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్షలాది కోట్ల బడ్జెట్‌ల వీరి వాటా ఎంత? 1947లో ఏర్పాటు చేసిన క్రిమినల్ ట్రైబ్స్ ఎంక్వైరీ కమిటి 1949లో అనంతశయనం అయ్యంగార్ కమిటి, లోకూర్ కమిటి బి.పి. మండల్ కమీషన్, జస్టిస్ వెంకటా చలయ్య కమీషన్ బాలకృష్ణ రేణకే కమీషన్ వంటి ఎన్ని కమీషన్లు వేసిన ప్రభుత్వాలు పట్టించుకున్న

పాపాన పోలేదు. 2015 తర్వాతనే వీరిపై చలనం మొదలైంది.

8. తెలంగాణ ప్రభుత్వం సంచార జాతుల పిల్లలు విద్యాభ్యాసానికి 718 గురుకుల పాఠశాలలో అవకాశం కల్పిస్తున్నారు. 14 జులై 2018 నాడు 35 సంచార జాతులకు చెందిన కులాన్ని బి.సి. ఉపకులాల్లో చేర్చారు.

## ఇంకా గుర్తింపు లేని కులాలున్నాయి

అవి 1. బాగోతులవారు, 2. బొప్పలవారు, 3. గంయి రైటివారు, 4. శ్రీక్షత్రియ రామజోగి, 5. ఏనూటి, 6. గౌడ జెట్టి, 7. గుర్రపువారు, 8. అద్దపువారు, 9. కడారి తైద రోళ్లు, 10. ఓడ్, 11. సరగాని, 12. మాసయ్యలు, 13. సాధనాశూరులు 14. రుంజ, 15. పనస, 16. పెక్కర, 17. పాండవులవారు, 18. కాకి పడగలు, 19. తెరబీరలు మొదలగు ఇతర సంచార జాతుల వారిని గుర్తించాలి. సంచార జాతులవారికి ప్రత్యేకంగా ఓ కమీషన్ వేసి వారిని గుర్తించి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రత్యేకంగా 10% రిజర్వేషన్ కల్పించాలి. సంచార జాతులవారు ఇతర కులాల్లోకి వెళ్ళకుండా గుర్తింపు కార్డు ఇచ్చి, వారి కళను ప్రోత్సహించి, స్థిరగృహ నిర్మాణం ఏర్పరచి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఋణాలు అందజేయాలి.

సంచార జాతుల కళాకారులకు గౌరవభృతి కల్పించి అర్హత గల యస్సీ, యస్టీ, బి.సి. లేదా ప్రత్యేకంగా ఒక గ్రూపుగా ఏర్పరచి రిజర్వేషన్లు అమలు చేయాలి.

సంచార జాతులకు విద్య ఉపాధి అవకాశాలు ఏర్పరచి, తమ కులం గురించి, తమ కళ గురించి గొప్పగా చెప్పుకొనే విధంగా సౌకర్యాలు కల్పించి చరిత్ర, సాహిత్యం, సంస్కృతి అంతరించిపోకుండా (అటు ప్రభుత్వం, ఇటు సంచార జాతుల సంఘం నాయకులు, ప్రజలు) కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆకారాలు :**

1. కుల పురాణాలు గౌడ పురాణం - పటం కథలు - డా॥. గుడికాడి ఆంజనేయులు, 2009.
2. తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం సమావేశం, తేది. 21.12.2015.
3. వివిధ సంచార జాతులతో క్షేత్ర పర్యటనలు, 16.01.203, 24.05.2005, 17.08.2017 మొదలైనవి.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# సామాజిక ప్రేమికుడు - గురజాడ

- డా॥ జి. వెంకట రమణ, తెలుగు అధ్యాపకులు, అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ, కృష్ణా జిల్లా.

గురజాడ అత్యంత ఆధునిక దృక్పథంతో సాహిత్యాన్ని సృజించిన గొప్ప సృజనశీలి. భాషా విప్లవానికీ, సంఘ సంస్కరణకీ తన రచనల ద్వారా కృషి చేసిన సంస్కరణ వాది. గురజాడ పేరెత్తగానే మనకు "దేశమును ప్రేమించుమన్నా మంచియన్నది పెంచుమన్నా" అనే గేయం మనస్సులో మెదులుతుంది.

గురజాడ తన దేశభక్తి గేయంలో విశ్వమానవ ప్రేమను చాటిచెప్పాడు. అది ఆయనకున్న విశాల దృక్పథం, విశాల హృదయం. తెలుగు పాఠకులకు, రచయితలకు, విమర్శకులకు ఉన్న అవగాహన కొంచెం గొప్పదనే చెప్పాలి. అయితే కొన్ని సార్లు మన వాళ్ళ పరిస్థితి ఎలా ఉందంటే 'ఎద్దు ఈనిందంటే గాట్లో కట్టేయి అనేరకం'గా ఉంటుంది. దాన్ని ఆలోచించాలి.

గురజాడ ప్రేమను గురించి చాలా అద్భుతమైన విషయాలను చెప్పాడు. ప్రేమ హృదయమున వికసించిన కోమల పుష్పం. అది అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి వెలుగునిస్తుంది. అంటే గురజాడ దృష్టిలో మనుషులు అంతా చీకటిలో తడుములాడుకుంటున్నారు. మనుషులు మనసులు చీకటితో నిండిపోయాయి. అంధకారంలో కొట్టు మిట్టాడుతున్నాయి. అందుకే ఆ చీకటి పోవాలంటే వెలుగు రావాలి. ఆ వెలుగే ప్రేమ. ప్రేమ ఆ చీకటి హృదయాల్లో వికసించినప్పుడు వెలుగు వస్తుంది. వెలుగు జ్ఞానానికి ప్రతీక. ఆ జ్ఞానమే స్థిరంగా నిల్చిపోయింది.అందుకే గురజాడ

"మతములన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును" అంటాడు.

గురజాడ నిజమైన వెలుగును కనుక్కున్నాడు. ఆ వెలుగే జ్ఞానమై మనిషిని నడిపిస్తుంది. మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని విశ్వసించాడు.

గురజాడ ప్రేమను గురించి యింకా ఇలా అంటాడు.
"ప్రేమ యిచ్చిన ప్రేమ వచ్చును"

ముందు ప్రేమించమన్నాడు. దేశమంటే మట్టికాదు. మట్టిని కాదు ప్రేమించవలసింది. దేశమంటే మనుషులు. ముందు మనుషుల్ని ప్రేమించాలి. తోటి మనిషిని మనిషిగా గుర్తించి, ప్రేమించాలి. గురజాడ ప్రేమించమన్నాడు.

గురజాడ తన జీవితంలో ప్రేమను గురించి చెప్పడంతో ఆగిపోలేదు. ఆయన చేసి చూపించాడు. ఆయన పనులే మనకు సాక్ష్యం.

గురజాడ విషయానికొస్తే దేశభక్తి గేయంలో విశ్వమానవ ప్రేమను చాటి చెబుతూనే అదే విశ్వమానవ ప్రేమతో పొరుగువానిని నిజంగా ప్రేమించాడు. దానికి ఋజువు కన్యాశుల్కం నాటకరచనే. గురజాడకు తన కళింగ మాండలిక భాషన్నా, కళింగ ప్రజలన్నా, వారి జీవన విధానాలన్నా, ఆచార వ్యవహారాలన్నా ఎంతో ఇష్టం. తన పొరుగు వాన్ని ప్రేమించడమంటే ఏంటో కన్నాశుల్కం ద్వారా చూపించారు. సాధారణంగా మనం మన పక్క వారిని దోచుకోవాలనుకుంటాం.

బైబిల్‌లో ఎస్తేరు గ్రంథం అనే చిన్న విభాగం ఉంది. అందులో రాజైన అహష్వరోషు 108 సంస్థానాలను ఏలుతూ ఉంటాడు. అతడు జారీ చేసిన ఆజ్ఞలన్నీ ఆయా స్థానిక భాషల్లో ఉంటాయి. అట్లాగే ప్రతిపౌరుడు తన స్వంత ఇంటి భాషనే మాట్లాడాలనే శాసనం చేస్తాడు. బహుశా గురజాడ దీన్ని గమనించేనేమో తన స్వంత ఇంటి భాషలో, ప్రపంచ సాహిత్య నాటకాల వరుసలో నిలువ దగిన నాటకం 'కన్నాశుల్కం' అందించాడు. కన్నాశుల్కం స్థానిక భాషలో వెలువడిన గొప్ప నాటకం. ఇదే విషయాన్ని 'రీస్ అండ్ రయ్యత్' పత్రిక సంపాదకుడు శంభుచంద్ర ముఖర్జీ గురజాడను తన స్వంత భాషలో రాయమని

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


సలహా ఇస్తాడు. ఎలాగైతేనేం స్థానికతలో సార్వజనీనతను, సార్వకాలికతను సాధించిన మహానుభావుడు గురజాడ.

ప్రేమించడమంటే ఏంటో గురజాడ తను సృష్టించిన మధురవాణి పాత్ర ద్వారా చూపించాడు. నిజానికి మధుర వాణి వేశ్య కదా! ఆమె పురుషుల్ని ఆకర్షిస్తుందే తప్ప ప్రేమించదే? అనే సందేహం కలుగవచ్చు. కానీ ఆమె ప్రేమించింది. వృత్తి రీత్యా ఆమె వేశ్య అయినప్పటికీ మనుషులపట్ల ఆమెకున్న గౌరవం, ప్రేమ నాటకంలో మరే యితర పాత్రకు లేవు. ఇక్కడొక మాట గుర్తుకొస్తూ ఉంది. ఆమెకున్న నీతినిబట్టి, పరుల బలహీనతల్ని సహించే గుణాన్నిబట్టి, ఆమెకున్న నిజాయితీనిబట్టి నిస్సందేహంగా ఆమె గొప్ప ప్రేమ గల మనిషి అని చెప్పవచ్చు. అన్నిటికన్నా ముఖ్యం ప్రేమించే గుణాన్ని బట్టి, ఆమె కున్న నీతినిబట్టి, నిస్సందేహంగా చెపపవచ్చు..

కన్యాశుల్కం నాటకంలో మధురవాణి పలికిన మాట “ఆడదానికైనా మొగవానికైనా నీతి ఉండాలి”. నీతి ప్రతి మనిషికి తప్పక ఉండాలి. రామప్పంతులు అందుకే “ఏమి నీతైనా మనిషిరా యిది” అననుకుంటాడు. కాబట్టి మధుర వాణి నీతిమంతురాలు. రామప్పంతులు బతుకు పైకి పటారం లోన లొటారం అని తెలిసినా అతన్ని భరిస్తుంది, సహిస్తుంది. అది ఆమెసహనానికి నిదర్శనం. చెడని వారిని చెడగొట్టద్దనీ తన తల్లి చెప్పిందనీ చివరి వరకూ ఆ మాట కామె కట్టుబడి ఉంటుంది. నాటకం చివర్లో సౌజన్యారావు పంతులు ఆమెను ముట్టుకోబోయినప్పుడు ఆమె ఇదే మాటని చెప్పి తాకనియ్యదు. అదీ ఆమె నిజాయితీ. చివరిగా ఆమె నాటకంలోని ప్రతి మనిషిని ప్రేమిస్తుంది. ప్రేమ అంటే ఇవ్వడం. మధురావాణి అన్నీ యిచ్చేసిందే తప్ప తనకంటూ ఏమీ దాచుకోలేదు పాపం. ఏమి మిగుల్చుకోకుండా అందరికీ యిచ్చేసి పైకి ఏమి లేని స్థితిలో ముధురవాణి ఉందని మనమనుకుంటాం. కానీ అందర్నీ తన చుట్టూ కట్టేసుకుని ప్రేమ ఖైదీల్ని చేసి, తన ప్రేమను పంచి యిస్తుంది.

వేషధారుల విషయాలకొస్తే కన్యాశుల్కం నాటకంలో గిరీశం మొదటి వరుసలో నిలబడి అడక్కపోయినా తనను తాను పరిచయం చేసుకుని, ఏం దొరుకుతుందా దోచేసు కుందాం అనుకుంటూ సమయంకోసం ఎదురుచూస్తూ ఉంటాడు.

నాటకంలో గిరీశం బారిన పడని వాళ్ళుండరు. అందరినీ బురిడీలు కొట్టించి తన పబ్బం గడుపుకుంటాడు. గిరీశానికి ఉచితంగా తిండి, డబ్బు, సెక్సు కావాలి. ఎక్కడ దొరుకుతాయా అని వెతుకుతూనే ఉంటాడు. శిష్యుడు వెంకటేశం ఇంట్లో ఈ మూడు దొరుకుతాయని నిదానంగా తెలుసుకుంటాడు. ఊరికేనే తిండి జరిగిపోతుంది. సిగ రెట్లకు డబ్బులు వెంకటేశం తెస్తాడు. సెక్స్‌ని ఎంజాయ్ చేయడానికి, మాటల ద్వారానైనా ఆ అనుభూతిని పొంద డానికి బుచ్చమ్మ అమాయకురాలు ఉండనే ఉంది. మనుషుల్లో ఉండే సర్వ బలహీనతల్ని కుప్పపోస్తే గిరీశం అవుతాడు. గిరీశం ఒక వేషధారి. అందులోనూ అప్పుడే వస్తున్న క్రైస్తవ మతవ్యాప్తికి లోనైనవాడు. అందుకే నేను కిరస్తానీ నీకు ఆ పట్టింపులేమీ లేవంటాడు మధుర వాణితో. క్రైస్తవ మత ప్రభావానికి లోనైన గిరీశం బతుకు వేషధారణ బతుకయ్యింది. ఇక్కడి మనిషైనా మధురవాణి సంస్కార భావాల్ని పునికిపుచ్చుకుని తన జీవితంలో అక్ష రాల నెరవేర్చింది. అందుకే గురజాడ మధురవాణిని చూసి ముచ్చట పడ్డాడు. ఎందుకంటే తాను చేయాలను కుంటున్న పనిని ముధువాణి చేసి చూపింది. లోకంలో ఉండే ప్రతి మనిషిని ప్రేమించింది. గిరీశం ప్రతి మనిషిని దోచుకుని తిన్నాడు. వీనికి తాను బతకడం ఒకటే ముఖ్యమనుకున్నాడే కానీ, పొరుగువాన్ని బతక నిద్దామనే ఆలోచనలేదు. పొరుగువాన్ని ప్రేమించిన మధురవాణే గొప్పది. మధురవాణి చివరిగా మంచి మనిషిగా నిరూపించ బడింది. సౌజన్యారావు భవద్గీతనిస్తే ‘మీ కృష్ణుడు వేశ్యల్ని ప్రేమిస్తాడాండీ? అనడుగుతుంది. ఔనంటాడు.అట్లాగే ఆయన నాచ్చా? యాంటి నాచ్చా? అని కూడా ప్రశ్నిస్తుంది. పైకి కనిపిస్తున్న వాటిని అడ్డం పెట్టుకుని సంస్కార భావాల్ని, ఆలోచనల్ని, ప్రేమని కన్యాశుల్కం నాటకంలో నిరూపించాడు. లోకాన్ని దోచుకోవడానికి గిరీశం “గామిట్ కథ అడ్డం తిరిగింద’ని చివర్లో చెప్పి లోకం మీద పడతాడు.

ఒక వేషధారైన కొత్తగా కన్వర్ట్ అయిన క్రైస్తవునికి ప్రతీకే ఈ గిరీశం.

గురజాడ ఎక్కడ తన భావజాలాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించినట్లు కనబడదు. ఆయనకు హిందూ భావ జాలం అంటే మహా చిరాకు, కోపం, అసహ్యం. వీటిని అడ్డం పెట్టుకునే ఆయా పాత్రల ద్వారా, విశ్వమానవ ప్రేమను, విశ్వమానవుని ప్రేమను ఋజువు చేశాడు.

గురజాడకు విగ్రహారాధన అంటే గిట్టదు. అందుకే

"మనిషి చేసిన రాయి రప్పకు

మహిమ కలదని సాగి మొక్కే" అని నిరసిస్తాడు. విగ్రహం మనిషి చేత చేయబడింది. దానికే మహిమా ఉండదు అని బోధిస్తాడు.

'కన్యక' గేయంలో దేవుడున్నాడనే విషయాన్ని గుర్తు చేస్తాడు.

"పట్టమేలే రాజువైతే

రాజునేలే దైవముండదో"

రాజు అహంకారంతో కన్యకను చెరపట్టాలని పట్టపగలే ఆమెను సమీపించినప్పుడు

పట్టమేలే రాజువైతే

పట్టునన్నిప్పుడనుచు కన్యక

అని అగ్నిగుండంలో దూకేస్తుంది. కండకావరంతో రాజు చేసిన దుష్కార్యం గురించీ చెప్పుకుంటున్నాం. కన్యక చేసిన ప్రాణత్యాగాన్ని గురించి మాట్లాడుకుంటున్నాం. అందుకే చివర్లో

కోట పేటలు కూలి పోయెను

పదం పద్యం పట్టినిలిచెను

కీర్తులపకీర్తుల్, అని చెబుతాడు.

కీర్తి, అపకీర్తి రెండూ నిలుస్తాయి. అయితే కీర్తిని సంపాదించుకోవాలని హితబోధ చేస్తాడు. చివరగా చెప్పా చ్చోదేమంటే, ఇంత గొప్ప మానవీయ తను, విశ్వమానవ ప్రేమను తన రచనల ద్వారా చూపిం చిన గురజాడ గొప్పవాడే. నిస్సందేహంగా ప్రేమ కలిగిన వాడే. కానీ ఒక్క మాట. ఆయన మాటల్ని, అడుగుజాడల్ని గమనించకుండా మనం మాత్రం మన స్వార్థం చూసు కుంటాం. ప్రేమను మనుషులకు పంచివ్వాలను కున్నాడు. తన రచనల ద్వారా, తన జీవితం ద్వారా గురజాడ ఆ పని చేసి చూపించారు.

గురజాడ చూపించిన ప్రేమను, దేశభక్తిలో ఆయన చెప్పిన ప్రేమను అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆయన రచనలన్నీ చదవాలి.

ఒక వేళ గురజాడ ఈ సంగతులన్నీ తెలిసి రాసినా, తెలియక రాసినా, ఒక సంగతి మాత్రం వాస్తవం. అదే మంటే గురజాడ బైబిల్ చదవకుండా, వాటిలో కొన్ని అంశాల్ని పాటించకుండా మాత్రం రాయలేదు. ఎందు కంటే ఆయనకు చాలా మంది క్రిష్టియన్ స్నేహితు లుండేవారు.

గురజాడ క్రియాశీలి. తాను చెప్పకుండా, చేతల ద్వారా చేసి చూపించాలను కునే మనస్తత్వం కలవాడు. చాలా బలహీనమైనవాడు గురజాడ. తాను చెప్పాల్సినవి చెప్పడానికి ఏమీ భయపడలేదు. సందేహపడలేదు. అందుకే కొన్ని రచనల్ని చేసి విశ్వఖ్యాతిని గడించాడు గురజాడ. దీనికి కారణం ఆయనకున్న కమిట్‌మెంట్. మతాల్ని ఆయన మన్నించలేదు. కిరస్తానాన్ని ఒక క్రైస్తవ మతంగా చూస్తే గురజాడను తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది. దానిలోని లోపాలను కూడా వదల లేదు. అందుకే గురజాడ గొప్ప సంస్కరణవాది. అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందుకే ఈ రోజు మనం ఆయన్ని ఫాలో అవుతున్నాం.

ఆయన రాసిన మాటల్ని సభల్లో సమావేశాల్లో చెప్పు కుంటూ మన మనసుల్లో ముద్రించుకున్నాం. అందుకే గురజాడ గొప్ప సామాజిక ప్రేమికుడయ్యాడు.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC Approved Journal No. 42500

# Translating Anantajeevanam into Awakened Soil : Themes and strategies of translation deployed by Kolakaluri Enoch

- ***Mohan Banothu***, Research Scholar, Centre for Applied Linguistics and Transalation Studies, University of Hyderabad, Telangana.

**Abstract :**

This paper will briefly examine the strategies deployed by Sahitya Akademi winner author-translator Kolakaluri Enoch in translating his work *Anantajeevanam* from Telugu to English, wherein it is known by the title *Awakened Soil*. Such a study is incomplete without at least a partial engagement with the themes that form the basis of the text and the nature of the translation undertaken here. This research has several implications for the mutually entangled fields of literary and translation studies. It enables us to understand the entrenched relationship between language and contexts, whether they be social, historical, political or cultural. The paper also engages with the political implications of the various translation strategies deployed, for instance the relationship between the author, text and translator, especially when the author and the translator are embodied by the same. We also deal with the adjustments made in the structure of the novel to ensure of 'ease' of expression and narrativization for a an English readership. Finally, Kolkakaluri's work as both author and translator establishes both the located nature of his knowledge upon which such a novel is written in the first place, and his ability to shape it in terms of a new and different readership, that is very likely removed from the social and cultural contexts of the place and history, which forms the core of his work.

**Key word :**

linguistic, seminal text Dalit literature, analysis, sef- teanslation.

**Introduction :**

A literary text is an important cultural artefact because it emerges out of complex socio-political contexts. The study of a novel may be significant to us for many reasons. It may be taken as a reflection of not only the historical context that informs its existence (which itself has multiple entry-points for an informed engagement) but as a cumulative product of the political economy that goes in to the production of a literary text. The study of a work of translation therefore throws up further possibilities of research in terms of identifying the strategies involved in recontextualizing the Source Text in to a different language, its readership and its multifaceted cultures. This paper studies some of the themes and strategies of translation deployed by Kolakaluri Enoch in translating his original *Anantajeevanam*, a Telugu language novel in to its English version I.e. *Awakened Soil*. It briefly engages with the political implications of the specific strategies of translation.

This paper will attempt a brief textual analysis of the English translation of the novel *Anantajeevanam* (Awakened Soil) written by Sahitya Akademi writer Kolakaluri Enoch. The sections that follow will primarily engage with the structure of the novel, the depictions of the characters, its primary themes and modes of executing these themes, the form of

iconography, symbolism and figurations deployed by the author Enoch. One of the attempts will be to understand the ways in which he has attempted to to make an 'alien' theme, context, society and culture 'legible' to his English readers. The author, we will see, has retained some of the Telugu words and terminology. On encountering these in the course of reading the novel, we, as readers and critiques, study the possible relevance of retaining the original terms. In some instances the author has explained the meanings of the original terms, while in others he has not. This then raises some questions. Are some of the Telugu words then untranslatable? Would this mean that the English language is 'inadequate' in 'accurately' depicting the themes and sensitivity of the Telugu words used? Or would it mean that by retaining some of these words the author 'intends' to assert the specificity of the social, cultural and the linguistic context within which these words not only make the most amount of sense but remain 'truly' emotive and communicative? Enoch, as we know has himself translated the novel from Telugu to English, which one may presume has given him the autonomy and freedom to determine the process of translation. We therefore encounter Enoch in a dual capacity, that of author as well as translator. Does having a text that is translated by the author himself (I.e. self-translation) put to rest some of the anxieties regarding 'authenticity'? Cultural elitism, and elitism amongst readers of literary texts normally attribute greater value on the Source Text than the Target Text. The TT is generally considered a derivative and therefore a lesser form of the 'original'. The politics of 'authenticity' prevents the TT from being considered an autonomous text with its own literary and market value. Often, the TT is considered a means to expand the circulation of the ST. Although this may largely be true within a capitalist economy, it is also important to consider the TT as an autonomous work of literature. As students of the social and political relevance of translation we are aware that any text exists within contexts of socio-political and cultural history, thereby drawing on pre-existing systems of knowledge, specific norms of literature, such as prior conventions of narration, characterisation, thematics etc. Every work of literature in that sense exists within a context and a history including the specificities of literary production itself, and a history that may be considered to 'exist' outside the processes of literary production itself . Therefore, every work of literature is an adaptation and a translation, especially in contemporary circumstances of global connectivity where we are reading, consuming and drawing on literatures, themes, narrative styles and politics from across the world. Autonomy in the field of literature therefore does not preclude what is grossly described as derivativeness and what we understand as socio-political, cultural and historical located-ness. We therefore attempt to understand the form and content of Enoch's novel *Awakened Soil* and the politics of its construction.

As a self-translating author, Enoch has both an advantage as well as a limitation. He is in a position to determine the nature of the translation, what should be translated, how and why. He is familiar with the local culture, history, politics, social norms and practices in addition to being rooted in and well-versed in the specificity of the language and its idioms.

The limitations he faces are the limitations that are imposed by the norms of the language that he is translating it into, i.e. English. Here I quote from the translator's note, where Enoch specifies the ways in which he is enabled and limited:

While translating my Telugu novel, Anantajeevanam, I took liberty with its framework. In doing so, I faced both advantages and disadvantages and I enjoyed both of them. I deleted some sections and incorporated few others to facilitate its English rendering. In view of its complexity, I divided each chapter into three sections for achieving a vivid presentation. To clarify the portrayal of a character or of an incident, I added a sentence or two. I enjoyed the unhindered freedom to include the changes I felt necessary to make it more clear for the English readers (Translator's Note).

Enoch explains the alterations he makes to the 'original' structure of the Telugu novel to facilitate the meaning of the text in English. For readers who are proficient in both the Telugu and the English languages, the additions, deletions and alterations produce the ST and the TT as two 'distinct' texts with similarities in theme, content and narrative. The author-translator has also restructured the form of the chapters (divided them into three sections) for a more "vivid presentation". It is clear from the treatment of the two related texts that the author treats the two languages (Telugu and English) not only as means of communication but as 'processes' that both embody as well as produce contextual specificities. The knowledge of a language, as we know, also entails the knowledge of the society and the culture within which the language is produced. It would therefore appear that Enoch is not only shifting the location of the narrative from one language to another but he has to re-contextualizing and re-narrativize the text for his 'new' readership, so that the 'new' readership may be able to access the specific meanings and 'innuendoes' of the story he is trying to tell. As a result, we will see that the English text comes across as descriptive, because the author has taken the effort to 'explicate' certain things to a readership that is not familiar with the nuances of the source language i.e. Telugu.

**Themes and Form :**

The chapters of the book are cut out into separate sections. Enoch follows a specific pattern. His narrative, unlike, the usual form of novels does not centre itself around a specific protagonist. In one way, we may describe the narrative as dispersed across several characters, their life histories and experiences of the devastating flood that struck Anantapur town. The novel describes the struggles of the people of Anantapur. The narrativization of these struggles is made complex by the diversity of experiences of people belonging to different caste and class positions. If one were to abstract from the novel its primary objective then one may describe it as a narration of the downfall of caste feudalism, brought to its completion by the natural disaster of the cyclones, the rains and the floods. The narrative is multi-layered in the way it combines not only the incidents of the flood and the cyclone but becomes a rich history of the town and its people. Enoch gives us a complex picture of a society and how it has come to acquire the form that it has. No two people and their histories are the same, although all are enjoined in their suffering by the flood. The author

weaves in to the narrative historical myth, fact and oral practices. Although it would appear that the novel is about a specific event, Enoch artfully draws in narratives of everyday life, anecdotes of familial and communitarian intimacy and trajectories that link the past to the present. As much as this is a story of human struggles, it is also a moment in the history of the relationship between humankind and nature. It is also a story of oppression. On the one hand, it narrates the ways in which people in positions of power take for granted and exploit others who are in marginalized positions. On the other hand, it also narrates the rage evoked in nature, when it is taken for granted and left unattended by man.

The following passage, quoted from the *Awakened Soil* is an interesting example of the ways in which Enoch has gone into detailed descriptions of adjectives in the Telugu language and that he has retained in the English translation. For a Telugu readership, this description would not have been necessary because one may largely assume that members of this readership would be able to grasp the idiomatic nuances, the multiple implications of an adjective and the local specificity of words and phrases used:

The people used to call him Rampu Roddy, or Rampe Roddy or Rompi Roddy, but not Ram Paramdhama Reddy which was the name given to him in his early childhood. Roddy was the colloquial form of Reddy but Rampu, Rampe and Rompi were derogatory words in Telugu, the mother tongue of the people of the area. Rampu meant squabble, wrangle, scrape and plague, whereas Rampe meant the cobbler's knife, while Rompi meant mud or mire and figuratively refers trouble or to struggle. Neither Ram P. Reddy nor anybody objected or corrected innocent vile utterances of the people. Hence his name in these disgusting words became popular.

This explanatory aspect of the passage goes to great extents to explain the different adjectives the locals had given to the landlord Ram P. Reddy. These adjectives describe to us the nature of the relationship between Ram P. Reddy and his subjects. They clearly abhorred him and were terrified him. Nevertheless, by the use of such derogatory adjectives, they were also making fun of him amongst themselves. Although Ram P. Reddy was aware of his subjects using these descriptions for him. Feudal power is such that it does not need to heed or resist the derogatory terms that its own subjects are using against them.

The territorial limits of this dynasty extended up to Penugonda in the south; Kadiri and Hindupur in the west; Dharmavaram in the east; and Anantapur in the north. Taxes were regularly collected and Karnams were obedient and hence the treasury was always full. The word of the Nelagallu rulers was taken as an 'order' and the ruler was looked upon as god.

As we have seen in the earlier passage. Enoch uses various tropes to describe the measure of the feudal power exercised by the three Reddy brothers and their families. In this passage taken from page 13, he describes the geographical expanse of the Reddy regime and how they sustained their financial power through taxation and by enforcing obedience from the "karnams".

Now the past glory of the bungalow was a part of history. Devoid of any honour or respect, it stands isolated. Urchins call the bungalow as 'Booth bungalow' to show that it

had been a residence of ghosts and devils. Some called it 'Butu bungalow' to indicate that it used to be a bungalow for sexual obscenity and others named it 'Boot bungalow' to express their contempt. The bungalow and its surroundings were evidences of utter neglect. Ram P. Reddy lived with his wife in this dilapidated structure in his old age.

Yet again, Enoch deploys strategies of explanation in his process of translation. What is also interesting is how he shifts the 'agency' of description from himself (as narrator) to others who are part of the text. He writes, "some called it 'Butu bungalow'" and the "urchins call the bungalow as 'Booth bungalow'". (13) It reflects his knowledge of the people's language and their feelings. Additionally, it positions him as one of the people. His gaze is one that originates from the people and is directed towards ones who obviously occupy the position of power.

The narrative strategy deployed in this novel is 'unusual' in the way it breaks from 'normative' narrative styles, especially those that are deployed in the genre of novels. The literary tradition of novels, especially those emerging from the West, privileges a singular protagonist, whose location often coincides with that of the narrator. In novels where the protagonist and the narrator occupy distinct positions, the hierarchization of the characters continues. In such instances the sensitivities, emotions and feelings of the central characters are prioritized. This effectively produces a binary separation of subject and object. Within this system, the action and voice emerges from the subject and is 'subjected' to others. Enoch however effectively dismantles the predominant and pre-existing model of the novel. *Awakened Soil* does not have a singular subject or protagonist. The narrative is constructed through the experiences and agencies of multiple characters across the narrative. However, the history of the feudal Reddy family and the three Reddy brothers are a returning story across the novel. The prior feudalism therefore forms a rich tapestry to the novel. One could maybe argue that the purpose of the 'omniscient' narrator is created in this novel to enable the diversification of narrative voices and agencies. The truth about the Reddy bungalow lay not with its feudal occupants, but also with the people, some of whom 'knew' it was a residence of ghosts, others 'knew' of its history of sexual obscenities and excesses while the narrator was one of those who recognised in its dilapidated state the degeneration of the feudal and cruel power of those who occupied it.

Cyclones of this nature in this region were very rare. In the 600 years long history of the tank, cyclone of this type had occurred only twice. On both the occasions the northern bund of the tank had breached. Fearing death, people moved out terrified. They tried to close the breach, but could not. They started praying to all gods, including of river Goddess Ganga, the river goddess in vain. When they contemplated human sacrifice, a young lady by the name Musalamma came forward to offer her life as sacrifice. She stood in the opening of the breach and people filled the breach with branches of trees, boulders and stones and earth and closed the breach, burying the young lady Musalamma.

In this passage, Enoch describes a history of the Musalamma tank, a significant 'character' of the novel. The author deploys subjec-

tivity to both human and non-human characters. The history, cited in the narrative is not only 'factual' but also combined with 'myths' passed down through generations via oral discourses. Enoch therefore does not make a distinction between written history and oral narratives. He does not privilege written truth over that which is told, spoken or sung. For him, it would appear that the history of Anantapur is as much in what is 'said' as it is 'written', if not more. Enoch effectively recognizes the importance of oral histories as histories of the people. Contemporary historical studies have failed to take into account the multiple narratives of history, produced by the people, in the process prioritizing only written records that have been compiled by the ruling classes and castes, the colonizers, state agencies etc. Most of these historians were far removed from the experiences, struggles and achievements of the people they were ruling, governing over and exploiting. Having been written down, printed out and circulated, these narratives and records have gained a primacy that oral narratives have lost with time and the passing away of generations. Enoch, through this novel has done the significant work of writing down some of the oral discourses that constitute the history of the town of Anantapur. The fact that Enoch is proficient in both Telugu and English, in the skills of writing history and fiction is an important factor that must be taken into consideration when we consider the function of translation and translated works. *Awakened Soil* makes available to us a history that would otherwise be lost under the baggage of written documents that silence the rich oral culture of the town of Anantapur and its people. It is the people's Anantapur that we are introduced to.

The rain water from Raptadu, Engineering College, SBI colony, Tarakarama nagar and the Housing Board would have joined the flow of Pandameru near the Collector's office, but the heavy flow of Pandameru, instead of allowing it to merge with its flow, disturbed it, and raised the level of the stagnant water. The rise in water levels caused the low lying areas to submerge in the water. The downstreams from Kripananda Nagar, Jesus Nagar, Vidyut Nagar, Sai Nagar and Asoka Nagar were to join the canal but the level of the canal was rising and forcing itself against the rushing streams. So the level of the water logging increased and nearby houses faced the threat of submersion. The water flowing from Rama Nagar, Sita Nagar, Lakshmana Nagar and Maruthi Nagar moved along Kovvur Nagar dividing itself into two streams-one encircling the house of Neelam Sanjiva Reddy, which was built on a hillock, and another encircling the P.T.C. and it joined again to form a single stream of Nadimivanka near the Bellary road. It crossed Yuvajana colony and Santhi Nagar to move forward via Rajaka Nagar into Tadikaleru. The rain water of Aravinda Nagar, cleared the Government HQ Hospital and Collector's camp office before it crossed police quarters and Gulzarpet. The flow was obstructed in Kamala Nagar, as it was full with west canal water of the tank. As the level of the water was rising, it seeped into the closed doors and windows of the houses in Gulzarpet and Kamala Nagar. It was raining unabated. The water flow was continuous and the level of the water logging was increasing. The rain water that was flowing from Prabhakar Street, Ambedkar Nagar, Gandhi Road, Niruganti Street stagnated in Rani Nagar causing destruction to the houses.

One of the significant aspects of Enoch's narrative is his skill in visual depiction of the landscape and demography of Anantapur town. When one reads this passage, it appears to locate the reader on an aerial paradigm from which she looks down at a 'live' map of the town and its residential areas. The flooding water is depicted as a force of nature, as if with a life of its own, rushing and seeping through the smallest of available spaces, as if intruding into and destroying the life-worlds of the people residing in and around the town. Enoch appears to give nature a similar agency of action and resistance as he gives to the human residents of Anantapur who appear as characters in the novel. If we acknowledge the 'live-ness' of nature, then the question to ask would be "why would nature want to harm the people of Anantapur?" Enoch in his novel addresses the havoc done by modernity to nature, and constructs the destructions caused by the floods as an enraged reaction. At the same time, the flood is a moment of death as well as rejuvenation; the death of feudal power and the possibility of revival of people's power and life in a drought-afflicted terrain.

**Conclusion :**

This paper has then engaged very briefly with the translation strategies of Kolakaluri Prasad and the literary form deployed in the TT *Awakened Soil*. Kolakaluri's work as both author and translator is clearly reflected in the TT, where the form of the text and the style of narration itself reflects the nature of the work that has gone in to appropriately contextualising the themes and idioms to a non-Telugu readership. Effectively, it shows the ways in which translation involves not only a conversion of language but that of cultures and contexts as well, which further becomes a commentary on the function of language as not only a medium of communication but that of expression and as a living artefact of cultures, societies and politics.

**References :**

1. Andrew Wilson, Translators on Translating: Inside the Invisible Art, Vancouver, CCSP Press 2009.
2. Bassnett, Susan . Translation studies. London & New York: Routledge. 1990.
3. Baker, Mona; Saldanha, Gabriela. Routledge Encyclopedia of Translation Studies. New York: Rutledge2008.
4. Billiani, Francesca, "Ethics", in Baker, Mona, Routledge Encyclopedia of Translation Studies, New York: Routledge 2001.
5. Bell, Roger T. (Roger Thomas). "Translation and translating theory and practice"1938.
6. Enoch, Kolakaluri,. Anantajeevanam,(Awakened Soil) Hyderabad. 2007.
7. Lakshmi H. (Haribanda Lakshmi). "Problems of Translation"D.K.Fine Arts Press, 1993.
8. Venuti, Lawrence . The translator's invisibility. New York: Rutledge1994.
9. Uma Alladi & Sridher M. Untouchable spring (translation of 'Antarini vasantham'). Delhi: Orient Blackswan. 2011.
10. Yagati Chinna Rao, ed.,Dividing Dalits writings Sub- Categorisation of Scheduled Castes, New Delhi: Rawat Publications. 2009.

BHAVAVEENA
Vol. 16, Issue. 11(2), November - 2019
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

భావవీణ
UGC Approved Journal No. 42500

# జన రంజక కవి ప్రతిభా పురస్కారాలు 2019

స్పష్టంగా, సూటిగా, నిరాడంబరంగా, భావయుక్తంగా, శక్తివంతంగా ఉండే జన సంక్షేమ కవిత్వం రాసే కవులు "జన రంజక కవి ప్రతిభా పురస్కారాల కోసం" కవితల సంపుటాలు పంపించవలసినదిగా కోరుతున్నాం. వచన కవితలు / పద్యాలు / గేయాలు / లఘు కవితలు / బాల గేయాల సంపుటాలు ఏవైనా ఒక పుస్తకం పంపితే చాలు. 2015 నుండి 2019 వరకు ప్రచురించిన పుస్తకాలు పంపవచ్చు. ఎంపికైన పుస్తకాల కవులకు ఒక్కొక్కరికి రూ. 2000 నగదు, శాలువా, జ్ఞాపికతో "రావి రంగారావు సాహిత్య పీఠం" పక్షాన గుంటూరులో బృందావన్ గార్డెన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నమయ్య కళా వేదిక మీద ఫిబ్రవరి 10 సాయంత్రం 6 గంటలకు జరిగే సభలో ప్రముఖుల సమక్షంలో సత్కరించటం జరుగుతుంది.

**2019 డిసెంబర్ 31 లోగా పుస్తకాలు పంపించవలసిన చిరునామా :**

## నర్రా ప్రభావతి

కన్వీనర్, రావి రంగారావు సాహిత్య పీఠం (రి.నం. 6/2016), గుంటూరు.

## రావి రంగారావు సాహిత్య పీఠం

**(రిజిస్టర్డ్ నం. 6/2016)**

101, శంఖచక్ర నివాస్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్ తూర్పు, గోరంట్ల, గుంటూరు - 522034.

సెల్ : 92475 81825. వాట్సప్ నెం : 9493686165 మెయిల్ : raavirangarao@gmai.com

భావవీణ

# BHAVA VEENA

ISSN No. : 2456-4702
RNI No. APTEL/2003/12253

Journal of Telugu Literary, Culture & Language Study

తెలుగు సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

November(2) 2019




Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002.
Andhra Pradesh. Cell : 7386529274, 7989781963. E-mail : parisodhanatelugu@gmail.com.
Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.